అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
బుధవారం 12-02-2025
సంపుటి : 11 సంచిక : 43 Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar 16 పేజీలు వెల : 6.50



ఇది 'లౌకిక' రాజ్యం
మతోన్మాదుల దాడులు అడ్డుకోవాలి

పరమత సహనం కలిగిన గొప్ప అర్చకులు రంగరాజన్
దళితులను దేవాలయంలోకి ప్రవేశం కల్పించిన లౌకికవాది
అతనిపై దాడిని సీపీఐ(ఎం) తీవ్రంగా ఖండిస్తోంది
ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి నిందితులను శిక్షించాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి
భారతదేశం లౌకిక రాజ్యమని, మత సామరస్యం కలిగిన దేశంలో మతోన్మాదుల దాడులను లౌకిక శక్తులు అడ్డుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ పిలుపునిచ్చారు. పరమత సహనం కలిగిన చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకులు రంగరాజన్‌పై జరిగిన దాడిని సీపీఐ(ఎం) తీవ్రంగా ఖండిస్తోందన్నారు. దళితులకు దేవాలయంలోకి ప్రవేశం కల్పించిన గొప్ప లౌకికవాది రంగరాజన్ అని, ఆయనపై మతోన్మాదులు కక్షగట్టి దాడులు చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ ...15లో



దలాల్ స్ట్రీట్‌కు ట్రంప్ టారిఫ్‌ల దడ
సెన్సెక్స్ 1000 పాయింట్ల పైగా పతనం
రూ.9 లక్షల కోట్ల సంపద ఆవిరి
తరలిపోతున్న ఎఫ్ఐఐలు ...6లో

కుంభమేళాకు వెళ్లొస్తూ...
మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్ సమీపంలో మినీ బస్సును ఢీకొట్టిన లారీ

ఎనిమిది మంది హైదరాబాద్ వాసులు మృతి



నవతెలంగాణ-చర్లపల్లి
మధ్యప్రదేశ్ జబల్‌పూర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రయాగ్‌రాజ్‌లోని మహాకుంభమేళాకు వెళ్లిన వారు తిరిగొస్తుండగా సిహెూరా ప్రాంతంలో హైవే వంతెనపైకి రాంగ్ రూటులో వచ్చిన సిమెంట్ లోడ్ లారీ మినీ బస్సును ఢీకొట్టింది. దాంతో మినీ బస్సులో ప్రయాణిస్తున్న ఎనిమిది మంది అక్కడికక్కడే మృతిచెందారు. వారంతా హైదరాబాద్‌లోని నాచారం వాసులుగా పోలీసులు గుర్తించారు. ఈ హృదయ విషాదకర ఘటనతో నాచారంలోని పలు కాలనీల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుల కుటుంబాలను స్థానిక నేతలు, బంధుమిత్రులు ఓదార్చారు. వివరాల్లోకి వెళితే హైదరాబాద్ నుంచి ఈ నెల 9న 14 మంది ప్రయాణికులు మినీ బస్సులో కుంభమేళాకు వెళ్లారు. అక్కడ పుణ్య స్నానాలను ఆచరించి మంగళవారం తిరుగు ప్రయాణమయ్యారు. ఉదయం 8.30 గంటలకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని జబల్‌పూర్ జిల్లా కేంద్రానికి 65 కిలోమీటర్ల దూరంలో ఉన్న సిహెూరా పట్టణానికి సమీపంలో ప్రమాదానికి గురయ్యారు. వంతెనపై వీరు ప్రయాణిస్తున్న మినీ బస్సును సిమెంట్ లోడ్ లారీ రాంగ్ రూట్‌లో వచ్చి బలంగా ఢీకొట్టింది. దాంతో మినీ బస్సు (టెంపో ట్రావెల్లర్ బస్సు) నుజ్జునుజ్జయింది. అందులో ప్రయాణిస్తున్న ఎనిమిది మంది అక్కడికక్కడే మృతిచెందారు. మరికొందరు దాంట్లో ఇరుక్కుపోయారు. వెంటనే స్పందించిన స్థానికులు వారిని బయటకు తీసి సిహెూరా ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని అధికారులు తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాలు హైదరాబాద్‌కు బుధవారం మధ్యాహ్నం వరకు రావచ్చని తెలిసింది. మృతిచెందిన వారు ...15లో

సీఎం రేవంత్ సంతాపం
కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి దిగ్భ్రాంతి
వివరాలు 15లో



ఎస్సీ వర్గీకరణ లోపాలను సవరించండి
1,2,3 గ్రూపులుగా కాకుండా ఏబీసీడీలుగా వర్గీకరించాలి : సీఎం రేవంత్‌రెడ్డికి మందకృష్ణ విజ్ఞప్తి

అభ్యంతరాలుంటే ఉపసంఘానికి, కమిషన్‌కు తెలపండి : సీఎం రేవంత్‌రెడ్డి సూచన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్
ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణలోని లోపాలను సవరించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం హైదరాబాద్‌లోని సీఎం ...6లో

16 లేదా 17న ఎలక్షన్ షెడ్యూల్?
వారంలోగా ఎన్నికల ప్రక్రియ పూర్తికి సన్నాహాలు

పద్దు కాదు.. 'పంచాయతే' ముందు..

- ఆ తర్వాతే బడ్జెట్ అంటున్న ఉన్నతాధికారులు
- మార్చి మొదటి వారంలో అసెంబ్లీ?



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్
కోడి ముందా? గుడ్డు ముందా? అనే సామెతను మనందరం విన్నాం కదా? ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం కూడా బడ్జెట్‌ను ముందు ప్రవేశపెట్టాలా? లేక పంచాయతీ ఎన్నికలను నిర్వహించాలా? అనే మీమాంసలో పడింది. అయితే రాజకీయ ప్రయోజనాల రీత్యా ముందుగా పంచాయతీ ఎన్నికలనే నిర్ణయానికి వచ్చింది. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించటం, ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో తీర్మానించటం, రైతు భరోసా నిధులను విడతల వారీగా విడుదల చేయటం తదితర సానుకూలాంశాలున్న ప్రస్తుత తరుణంలోనే 'స్థానిక' పోరును ముగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. అందులో భాగంగా మరికొద్ది రోజుల్లోనే పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేయాలని ఆయన భావిస్తున్నట్టు సమాచారం. ఆ తర్వాత వారం, పది రోజుల వ్యవధిలో ఎన్నికల ప్రక్రియను ముగించి, అనంతరం బడ్జెట్‌ను ప్రతిపాదించేందుకు ఆయన సమాలోచనలు ...6లో

15న మంత్రివర్గ భేటీ
మరోవైపు పంచాయతీ ఎన్నికలపై చర్చించేందుకు వీలుగా ఈనెల 15న ముఖ్యమంత్రి రేవంత్ అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఇందిరమ్మ ఇండ్లకు జాబితాను రూపొందించటం, రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ప్రారంభం కావటం తదితరాంశాలు తమకు సానుకూలంగా ఉన్నాయని అధికార పార్టీ భావిస్తోంది. అందువల్ల ఈ సమయంలోనే ఎన్నికలకు వెళితే బాగుంటుందనే అభిప్రాయాన్ని ఇటీవల నిర్వహించిన సీఎల్పీ సమావేశంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే ఎన్నికల ప్రక్రియలో వేగం పెంచాలంటూ సీఎం, ఉన్నతాధికారులను ఆదేశించారు. బుధవారం నిర్వహించబోయే సమావేశం అనంతరం పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధి కారులు... జిల్లా కలెక్టర్లతో ఇదే అంశంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు.

బీమాలో వంద శాతం ఎఫ్‌డీఐలను వెనక్కి తీసుకోవాలి
పాలసీ కమీషన్ పెంచాలి
ఉపాధి రక్షణకు పార్లమెంట్‌లో బిల్లు ఆమోదించాలి : సీఐటీయూ ఆధ్వర్యంలో ఎల్‌ఐసీ ఏజెంట్ల సంఘం భారీ ధర్నా



నవతెలంగాణ - న్యూఢిల్లీ బ్యూరో
ఎల్‌ఐసీలో వంద శాతం ఎఫ్‌డీఐను వెనక్కి తీసుకోవాలని సీఐటీయూ జాతీయ ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగం సంస్థ అయిన ఎల్‌ఐసీని దెబ్బతీసే చర్యలకు ముగింపు పలకాలని డిమాండ్ చేశారు. అలాగే ఎల్‌ఐసీ ఏజెంట్లకు ఇచ్చే పాలసీ కమిషన్‌ను పెంచాలన్నారు. మంగళవారం ఎల్‌ఐసీ ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఎల్‌ఐసీఏఓఐ) ఆధ్వర్యంలో పార్లమెంట్ మార్చ్ జరిగింది. ఎంపీలు బికాస్ రంజన్ భట్టాచార్య, జాన్ బ్రిట్టాస్, వి శివదాసన్, ఎ.ఎ రహీం, సీహెచ్ కిరణ్ కుమార్ రెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా తపన్‌సేన్ మాట్లాడుతూ 1938లో నిర్ణయించిన ఏడు శాతం కమిషన్ ఇప్పటికీ ...6లో

ఫార్మాకు మా భూములివ్వం
ఫార్మా రద్దని.. మళ్లీ భూ సేకరణా..?





భూములివ్వొద్దన్నోళ్లే.. మళ్ళీ గుంజుకుంటుండ్రు
మేడిపల్లి, కుర్మిద్ద, నానక్‌నగర్, తాడిపర్తి రైతులు
రైతులతో మహేశ్వరం డీసీపీ సునీతారెడ్డి సమావేశం

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి (ఇబ్రహీంపట్నం)
'ఫార్మా రద్దని చెప్పి.. మళ్లీ భూ సేకరణ ఎలా చేస్తారు.. ఫార్మాకు మా భూములివ్వం.. నిషేధిత జాబితా నుంచి మా భూములు తొలగించాలి' అంటూ ఫార్మా భూ బాధితులు డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని నక్కర్త మేడిపల్లి, కుర్మిద్ధ, నానక్ నగర్, తాడిపర్తి గ్రామాల్లో మరో 2,500 ఎకరాల భూ సేకరణ కోసం రైతులకు అధికారులు నోటీసులు జారీ చేశారు. దాంతో రెండు రోజుల క్రితం రంగారెడ్డి కలెక్టరేట్‌ను గ్రామస్తులు ముట్టడించారు. తమ భూముల జోలికి రావొద్దని హెచ్చరించారు. ఆ సందర్భంగా ఇబ్రహీంపట్నం ఏసీపీ రాజు జోక్యం చేసుకుని రైతులతో మాట్లాడారు. కలెక్టర్‌తో మాట్లాడించే ప్రయత్నం చేస్తానని చెప్పడంతో రైతులు శాంతించారు. ఈ మేరకు మంగళవారం ఇబ్రహీంపట్నం ఏసీపీ కార్యాలయంలో మహేశ్వరం డీసీపీ సునీతారెడ్డి ఆధ్వర్యంలో రైతులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. రైతుల ఆందోళనకు గల కారణాలపై ఒక్కొక్క రైతు నుంచి అభిప్రాయాలు ...15లో

విదేశీ అవినీతి చర్యల చట్టానికి బ్రేక్
ట్రంప్ నిర్ణయంతో అదానీకి ఊరట ?



వాషింగ్టన్ : అమెరికా వ్యాపారవేత్తలు విదేశీయులకు ముడుపులు ఇవ్వడాన్ని నేరంగా పరిగణించే విదేశీ అవినీతి చర్యల చట్టం (ఎఫ్‌సీపీఏ) అమలును నిలిపివేస్తూ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆదేశాలు జారీ చేశారు. ఈ చట్టం కిందనే పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీపై అభియోగాలు మోపారు. ఎఫ్‌సీపీఏ కారణంగా అంతర్జాతీయ వేదికపై అమెరికా వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని ట్రంప్ చెప్పారు. ఎఫ్‌సీపీఏ కింద చేపట్టిన చర్యలన్నింటినీ వెంటనే నిలిచివేయాలని ఆయన అటార్నీ జనరల్ పామ్ బాండీని ఆదేశించారు. విదేశాల్లో వ్యాపార ప్రయోజనాలు పొందేందుకు వీలుగా అమెరికన్లు, ఆ దేశ కంపెనీలు ఆయా దేశాలకు చెందిన ప్రభుత్వాధికారులకు ముడుపులు ఇస్తుంటాయి. అలా లంచాలు ఇచ్చే వారిని ప్రాసిక్యూట్ చేసేందుకు ఎఫ్‌సీపీఏ వీలు కల్పిస్తుంది. చట్టం అమలులో ఉంటే అమెరికన్లతో ఏ ఒక్క విదేశీ సంస్థ వ్యాపారం చేయాలని అనుకోదని ట్రంప్ వ్యాఖ్యానించారు.
ఎఫ్‌సీపీఏ చట్టం ఉల్లంఘన, 250 మిలియన్ డాలర్ల ముడుపుల ఆరోపణలకు ...15లో

వలసదారుల అణచివేత తగదు



ట్రంప్ డిపోర్టేషన్ సక్సెస్ కాదు : పోప్
వివరాలు 15లో

15 లోగా బందీలను విడుదల చేయండి
హమాస్‌కు ట్రంప్ డెడ్‌లైన్
లేకుంటే కాల్పుల విరమణ ఒప్పందాన్ని రద్దు చేస్తామని హెచ్చరిక
వివరాలు 15లో

కృత్రిమ మేథస్సుతో సుపరిపాలన



ప్రామాణికాల నిర్దేశనకు అంతర్జాతీయ స్థాయిలో ఒప్పందం
ఏఐపై నైపుణ్యాలను పంచుకోవడానికి భారత్ సిద్ధం
పారిస్‌లో ఏఐపై సదస్సులో ప్రధాని మోడీ
6లో..

ప్రాథమిక భాష సంస్కృతం..
ఇది ఆర్‌ఎస్‌ఎస్ భావజాలం : లోక్‌సభలో



స్పీకర్..డీఎంకే ఎంపీ మధ్య వాగ్వాదం
ప్రతిపక్షాల వాకౌట్
వివరాలు 15లో

జేఈఈ మెయిన్ ఫలితాల్లో తెలుగు విద్యార్థుల సత్తా





తెలంగాణకు చెందిన బనిబ్రత మాజీ, ఏపీకి చెందిన సాయి మనోజ్ఞకు వంద పర్సెంటైల్ స్కోర్
దేశవ్యాప్తంగా 14 మందికి కూడా...

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్
దేశంలో ఎన్ఐటీలు, ట్రిపుల్‌ఐటీల్లో ప్రవేశంతోపాటు ఐఐటీల్లో బీటెక్ ప్రవేశాల కోసం నిర్వహించే జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు ఎంపిక కోసం నిర్వహించే జేఈఈ మెయిన్ ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) మంగళవారం విడుదల చేసింది. ఈ ఫలితాల్లో తెలుగు విద్యార్థులు సత్తాచాటారు. వంద పర్సెంటైల్ స్కోర్ సాధించిన వారిలో ఇద్దరు తెలుగు విద్యార్థులున్నారు. తెలంగాణకు చెందిన బనిబ్రత మాజీ, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సాయి మనోజ్ఞ గుత్తికొండ వంద పర్సెంటైల్ స్కోర్ సాధించిన ...6లో

ఈవీఎంల డేటా జోలికెళ్లొద్దు
ఈసీని ఆదేశించిన సుప్రీం కోర్టు



న్యూఢిల్లీ : ఎన్నికలు ముగిసిన వెంటనే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల నుంచి సమాచారాన్ని తొలగించడానికి ఎలాంటి పద్ధతులు పాటిస్తున్నారో తెలియచేయాల్సిందిగా భారత ఎన్నికల కమిషన్‌ను సుప్రీం కోర్టు మంగళవారం కోరింది. కోర్టు ఉత్తర్వులకు అనుగుణంగా ఇవిఎంల్లోని మెమోరీ లేదా మైక్రో కంట్రోలర్లు, పార్టీ చిహ్నాల లోడింగ్ యూనిట్ (ఎస్ఎల్‌యూ)లను దర్యం చేశారా లేదా నిర్ధారించాలని ...6లో

ఈ పెద్దోళ్లున్నారే..!
రోగం ఒకటైతే మందు మరోటి...
దాక్టరుతో మాకేం పని అంటున్న వృద్ధులు
సొంత పరిజ్ఞానంతో విచక్షణారహితంగా ఔషధాల వినియోగం

మన దేశంలో ప్రతి వంద మంది వృద్ధుల్లోనూ 28 మంది అవసరం లేని, వ్యాధితో సంబంధం లేని మందులు వాడుతున్నారని ఓ అధ్యయనం తెలిపింది. కోల్‌కతా, చెన్నయ్, ఢిల్లీ, గౌహతి, పాట్నా, ఉజ్జయిని నగరాల్లో ఇంటింటికీ తిరిగి అభిప్రాయాన్ని సేకరించిన పరిశోధకులు ఈ మేరకు నిర్ధారణకు వచ్చారు. వృద్ధులు తమ వ్యాధిని నివారించే మందులకు బదులు వేరే వాటిని వాడుతున్నారని, వైద్యుల సలహాలతో నిమిత్తం లేకుండా సొంతగా మందులు కొని ఉప యోగిస్తున్నారని వారు చెప్పారు. వ్యాధి నివారణకు అవసరమైన కీలక మందు లను వాడకపోవడాన్ని కూడా వారు గుర్తించారు. అవసరమైన మందులు వేసుకోకపోవడం, సొంత పరిజ్ఞానం తో మందులు వాడడం ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయని ఆందోళన వ్యక్తం చేశారు.



న్యూఢిల్లీ : ఆరు నగరాలకు చెందిన 600 మంది అభిప్రాయాలను పరిశోధకులు సేకరించారు. వీరిలో

నాడకం ఇలా...
173 మంది (28.8 శాతం) అవసరం లేని మందులే వాడుతున్నారు. వైద్యుల సలహాలు తీసుకోకుండా మితిమీరి వినియోగిస్తున్నారు. డోసు పెంచడం, వైద్యులు సూచించిన కాలానికి మించి ఉపయోగించడం సర్వ సాధారణమై పోయింది. కొందరు వృద్ధులు సుదీర్ఘకాలం పాటు మత్తు మందులు వాడుతున్నారు. ఎసిడిటీని నివారించే మందులను కూడా విచక్షణ రహితంగా వినియోగి స్తున్నారు. ప్రతి ముగ్గురు వృద్ధుల్లో ఒకరు ఒకే ఫలితాన్ని అందించే రెండు మందుల్ని కలిపి వాడేస్తున్నారు.

ఇదేమి వాడకం?
పరిశోధకులు ఇంటర్వ్యూ చేసిన వృద్ధులందరూ తమకు వచ్చిన వ్యాధిని నయం చేసే మందును కాకుండా కనీసం ఒక వేరే మందును వాడు తుండగా 23.7 శాతం మంది రెండు మందులు, 13.3 శాతం మంది మూడు మందులు, 5.2 శాతం మంది నాలుగు లేదా అంతకంటే ఎక్కువ మందులు వాడుతున్నారు. మందు అవసరమే అయినప్పటికీ అది ప్రిస్క్రిప్షన్‌లో కనిపించకపోవడంతో ...6లో

అందరికీ అందని 'ఉపశమన' మందులు
వ్యాధిని పూర్తిగా నయం చేయకపోయినప్పటికీ దాని నుంచి ఉపశమనం కలిగించే మందులు ఉంటాయి. దేశంలో 70 లక్షల నుండి కోటి మంది వరకూ ఈ తరహా మందులు అవసరమవుతాయి. అయితే వివిధ కారణాలతో వారిలో నాలుగు శాతం మందికి కూడా అవి అందుబాటులో ఉండడం లేదు. నొప్పి నివారణ మందుల విషయంలో వైద్యులు రాసే ప్రిస్క్రిప్షన్లపై కొన్ని ఆంక్షలు ...6లో

జర జాగ్రత్త
తీవ్రమైన అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న వారికి ప్రిస్క్రిప్షన్లు ఇచ్చే సమయంలో వైద్యులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, తద్వారా సైడ్ ఎఫెక్టులను నివారించవచ్చునని పరిశోధకులు సూచించారు. మందులు ఎలా పనిచేస్తాయన్న విషయంపై వైద్యులు, రోగులకు అవగాహన కలిగించాలని అన్నారు. 'అరవై సంవత్సరాల వయసు దాటిన వారికి యువకులతో పోలిస్తే వివిధ అనారోగ్య సమస్యలు అధికంగా ఉంటాయి. కాబట్టి వారికి వేర్వేరు రకాల మందులు ఇవ్వాల్సి ఉంటుంది. ఆ సమయంలో వైద్యులు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది' అని పరిశోధక బృందం సభ్యుడు సంతను త్రిపాఠీ చెప్పారు. ఎక్కువ మందులు వాడినప్పుడు వాటి మధ్య చర్యలు జరుగుతుంటాయని, అందువల్ల సరైన మందులు ఇవ్వాల్సి ఉంటుందని అన్నారు.

మహిళల భద్రతే ధ్యేయంగా ముందడుగు

- ఆకతాయిలు, పోకిరీల ఆగడాలకు చెక్
- మీ కోసం మేమున్నామని భరోసా ఇస్తున్న షీ బృందాలు
- ఒకే నెలలో 163 మంది అరెస్ట్

నవతెలంగాణ-సిటీబ్యూరో

మహిళల భద్రతకు షీటీమ్స్ భరోసానిస్తున్నాయి. ఎక్కడ ఎలాంటి ఘటన జరిగినా వెంటనే అక్కడికి చేరుకుని ఆకతాయిలు, పోకిరీల ఆగడాలకు చెక్ పెడుతున్నాయి. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో షీటీమ్ బృందాలు నిరంతరం నిఘా నేత్రంలా పనిచేస్తున్నాయి. ఇంటి నుంచి కాలు బయటపెట్టిన మహిళలు, యువతులు తిరిగి సురక్షితంగా ఇంటికి చేరే వరకు భద్రత కల్పిస్తున్నాయి. రక్షణగా ఉండాల్సిన తండ్రే వేధింపులకు గురిచేయడం, రెండేండ్ల పరిచయాన్ని అడ్డుపెట్టుకొని వివాహితను పెండ్లి చేసుకోవా లంటూ వెంటపడుతున్న నిందితులను తాజాగా షీ బృందాలు అదుపులోకి తీసుకున్నాయి. అంతే కాకుండా ప్రేమ, పెండ్లి పేరుతో మోసం చేసిన నిందితులను కూడా అదుపులోకి తీసుకున్నాయి. బస్టాండ్‌లో, మెట్రోరైల్‌లో వేధింపులకు గురిచేస్తున్న ఆకతాయిలనూ వదిపెట్టలేదు.



నెల రోజుల్లో 163 మంది..

బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు, మెట్రో స్టేషన్లు, స్కూళ్లు, కాలేజీలు, కూరగాయల మార్కెట్ల వద్ద ప్రత్యేక నిఘా వేసిన షీ బృందాలు నెల రోజుల్లో 163 మంది పోకిరీలను అదుపులోకి తీసుకున్నాయి. బహిరంగ ప్రదేశాల్లో మఫ్టీలో తిరుగుతూ డెకాయ్ ఆపరేషన్లు చేస్తున్నాయి. బాలికలను, మహిళలను వెంబడించే, వేధించే పోకిరీల చేష్టలను సాక్ష్యాధారాలతో పట్టుకొని వారికి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇస్తున్నారు. ఆ తర్వాత కోర్టులో హాజరుపరుస్తున్నారు. యువతులను వేధింపులకు గురిచేస్తున్న 163 (మేజర్స్-98, మైనర్స్-65) మందిని షీ టీమ్స్ పట్టుకున్నాయి. వారికి ఎల్‌బీ నగర్ (ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆఫీసు)లో, కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారు. గత నెల 1 నుంచి 31 తేదీ వరకు 170 ఫిర్యాదులు రావడంతో షీటీమ్స్ సభ్యులు ప్రత్యేక నిఘా వేసి ఆకతాయిల ఆటకట్టించారు. ఫోన్ల ద్వారా వేధించిన 33 మందిని, సోషల్‌మీడియా యాప్ ద్వారా వేధించిన 40 మందిని, నేరుగా వేధించిన 97 మందిని అదుపులోకి తీసుకున్నారు. వాటిలో 18మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేయగా, 58 పెట్టి కేసులు నమోదు చేశారు. 94 మందికి కౌన్సెలింగ్ ఇచ్చారు. మరోసారి తప్పుచేస్తే చట్టప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని పోకిరీలను విమెన్ సేఫ్టీ వింగ్ డీసీపీ టి.ఉషా విశ్వనాథ్ హెచ్చరించారు.

కూతుళ్లతోనే అసభ్య ప్రవర్తన

ఒక మహిళకు 16 సంవత్సరాల కిందట పెండ్లయింది.నలుగురు కుమార్తెలు. పెద్ద కూతురు ఇంటర్మీడియట్, ముగ్గురు పాఠశాల విద్య చదువు తున్నారు. రాత్రి నిద్ర పోతున్న సమయంలో కుమార్తెల పట్ల కొద్దిరోజులుగా తండ్రి అసభ్య కరంగా ప్రవర్తిస్తున్నాడని షీ టీంకు ఫిర్యాదు చేశారు. నిందితుడిపై క్రిమినల్ కేసు నమోదు చేసి జైలుకు పంపించారు.

పనిచేసే చోట వేధింపులు

ఓ మహిళ ప్రయివేటు సంస్థలో పని చేస్తోంది. ఆమెకు భర్తతో విభేదాలు రావడంతో తల్లిదండ్రుల వద్ద ఉంటోంది. అయితే, ఆమె పనిచేసే చోట ఓ వ్యక్తితో పరిచయం ఏర్పడింది. అతను కొద్ది రోజుల నుంచి తనను పెండ్లి చేసుకోవాలంటూ ఆమెను వేధింపులకు గురిచేస్తున్నాడు. విసిగిపోయిన ఆమె షీటీమ్స్‌ను ఆశ్రయించింది. దాంతో నిందితుడిపై క్రిమినల్ కేసు నమోదు చేశారు. నర్స్‌గా పని చేస్తున్న ఓ యువతికి అదే హాస్పిటల్లో పనిచేస్తున్న ఒక వ్యక్తితో పరిచయం ఏర్పడింది. ఆ వ్యక్తి ఆమెను ప్రేమిస్తున్నానని, పెండ్లి చేసుకుంటానని నమ్మించాడు. అతని కుటుంబ సభ్యులతో కూడా మాట్లాడించి పెండ్లికి ఒప్పుకున్నారని చెప్పాడు. ఈ క్రమంలో పలుమార్లు ఆమెపై లైంగికదాడి చేశాడు. పెండ్లి చేసుకోవాలని అడిగితే నిరాకరించాడు. ఈ విషయం ఎవరికైనా చెప్తే ఆమె వ్యక్తిగత ఫొటోలను అందరికీ పంపించి పరువు తీస్తానని బెదిరించాడు. దాంతో భయాందోళనకు గురైన బాధితురాలు షీ బృందానికి ఫిర్యాదు చేసింది.

సోషల్ మీడియా ద్వారా వేధింపులు

బాలిక తన నానమ్మ ఫోన్‌లో సోషల్ మీడియా యాప్ డౌన్‌లోడ్ చేసుకుంది. అందులో ఓ వ్యక్తి ఫ్రెండ్ రిక్వెస్ట్‌ని పంపగా దానిని యాక్సెప్ట్ చేసింది. ఆ సమయంలో ఆమెకు సంబంధించి కొన్ని ఫొటోలను స్క్రీన్ షాట్ తీసుకున్నాడు. వాటిని మార్ఫింగ్ చేసి ఆ అమ్మాయికి తిరిగి పంపించి.. ప్రయివేటు ఫొటోలు పంపాలని, లేకపోతే ఈ ఫొటోలన్నింటినీ సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేస్తానంటూ బెదిరించాడు. ఈ విషయాన్ని ఆ అమ్మాయి వెంటనే తల్లిదండ్రులతో చెప్పగా.. షీ టీమ్‌కు ఫిర్యాదు చేశారు. క్రిమినల్ కేసు నమోదు చేశారు.

బస్ స్టాండ్‌లో న్యూసెన్స్ పోకిరీల అరెస్ట్

భువనగిరి బస్‌స్టాండ్ వద్ద న్యూసెన్స్ చేస్తున్నారన్న సమాచారం రావడంతో వెంటనే స్పందించిన షీ టీమ్.. యువకుడిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసింది. ఇదిలావుండగా మెట్రో రైళ్లలో డెకాయ్ ఆపరేషన్స్ నిర్వహించి, మహిళా కంపార్ట్‌మెంట్‌లో ప్రయాణిస్తున్న 13 మంది పురుషులను పట్టుకుని మెట్రో స్టేషన్ అధికారుల ద్వారా జరిమానా వేయించారు.

అవగాహన కార్యక్రమాలు

గత నెల 1వ తేదీ నుంచి 31 తేదీ వరకు షీ టీమ్స్ ఆధ్వర్యంలో రాచకొండ కమిషనరేట్ పరిధిలో 97 అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. దాదాపు 24330 మందికి మహిళా చట్టాలు, వారి హక్కులు, శిక్షలు, జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో మహిళల రక్షణకు పెద్దపీట వేస్తున్నామని సీపీ సుధీర్‌బాబు తెలిపారు. బాలికలను, మహిళలను వేధించే పోకిరీలను వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. మహిళలు నిర్భయంగా షీ బృందాలకు, పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

డీఎస్సీ-2008 అభ్యర్థులకు కొలువులు

- నేడు ఉత్తర్వులు వచ్చే అవకాశం
- 33 జిల్లాల ప్రాతిపదికన నియామకాలు
- విద్యాశాఖ కసరత్తు వేగవంతం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

డీఎస్సీ-2008 అభ్యర్థులకు కొలువులు రానున్నాయి. సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్జీటీ)లుగా కాంట్రాక్టు పద్ధతిలో వారికి ఉద్యోగాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు బుధవారం వెలువడతాయని తెలిసింది. రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న దృష్ట్యా ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నది. దీంతో డీఎస్సీ-2008 అభ్యర్థులకు కొలువులు ఇచ్చేందుకు ఎన్నికల కమిషన్ (ఈసీ) కూడా అనుమతి ఇచ్చింది. వారికి ఉద్యోగాలు కల్పించే దస్త్రంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంతకం చేశారు. ఇక ఉత్తర్వులు విడుదల కావడమే మిగిలి ఉన్నది. 1,382 మంది అభ్యర్థులకు ఉద్యోగాలు రానున్నాయి. డీఎస్సీ-2008 అభ్యర్థుల నియామకం పట్ల సోమవారం హైకోర్టులో విచారణ జరిగిన విషయం తెలిసిందే. మూడు రోజుల్లో నియామకాల ప్రక్రియను చేపడమని పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈవి నరసింహారెడ్డి కోర్టుకు నివేదించారు. ఈ నేపథ్యంలో ఆ నియామకాలకు సంబంధించిన కసరత్తును విద్యాశాఖ వేగవంతం చేసింది. ఉత్తర్వులు ఇచ్చిన వెంటనే వారికి కౌన్సెలింగ్ ద్వారా పోస్టింగ్‌లను ఇస్తారు. ఆ జాబితాను 33 జిల్లాల కలెక్టర్లు, జిల్లా విద్యాధికారి (డీఈవో)లకు విద్యాశాఖ పంపిస్తుంది. 2008లో డీఎస్సీని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పరీక్ష రాశారు. అప్పుడు తెలంగాణలో పది జిల్లాలున్నాయి. పరిపాలనా సౌలభ్యం కోసం జిల్లాల సంఖ్య 33కు పెరిగింది. దీంతో 33 జిల్లాల ప్రాతిపదికన నియామకాల ప్రక్రియను కలెక్టర్లు, డీఈవోలు చేపడతారు. ఒకవేళ ఉమ్మడి జిల్లాను ప్రాతిపదికగా తీసుకుంటే పాత జిల్లా కేంద్రాల్లోనే వారికి ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉంటుంది. దానివల్ల రాబోయే డీఎస్సీపై ప్రభావం పడుతుంది. నిరుద్యోగులకు నష్టం కలుగుతుంది. అందుకని 33 జిల్లాల ప్రాతిపదికన డీఎస్సీ-2008 ఉద్యోగాలను ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. 1,382 మందికి ఎస్జీటీ కొలువును కాంట్రాక్టు పద్ధతిలో ఇస్తారు. వారికి ఎస్జీటీలకు ఇచ్చే మూలవేతనం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. హెచ్‌ఆర్‌ఏ, ఇతర అలవెన్సులు వారికి వర్తించవు. దీంతో వారికి నెలకు రూ.31,040 వేతనం అందుతుంది. హైకోర్టులో తదుపరి విచారణను ఈనెల 17వ తేదీకి వాయిదా పడింది. అప్పటిలోపు నియామకాల ప్రక్రియను పూర్తి చేసే దిశగా విద్యాశాఖ చర్యలు తీసుకుంటున్నది.

జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో నారాయణ ఆల్‌టైమ్ రికార్డు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

జేఈఈ మెయిన్స్ మొదటి విడత ఫలితాల్లో నారాయణ విద్యాసంస్థ ఆల్‌టైమ్ రికార్డును సృష్టించింది.ఈ మేరకు నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ పి సింధూర నారాయణ, పి శరణి నారాయణ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు.300 మార్కులకుగాను 300 మార్కులతో పాటు వంద పర్సెంటైల్‌ను నారాయణ విద్యార్థి బనిబ్రత మాజి సాధించారని తెలిపారు. దేశ వ్యాప్తంగా 14 మంది వంద పర్సెంటైల్ సాధిస్తే వారిలో ఐదుగురు నారాయణ విద్యార్థులేనని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఎనిమిది రాష్ట్రాల్లో స్టేట్ టాపర్లుగా నిలిచారని వివరించారు. బనిబ్రత మాజి చరిత్రను సృష్టించారని తెలిపారు. ఆయుష్ సింఘాల్, కుషాగ్ర గుప్తా, విషద్ జైన్, షివిన్ వికాస్ వంద పర్సెంటైల్‌ను సాధించి పూర్తి ఆధిపత్యం ప్రదర్శించారని పేర్కొన్నారు. టాపర్లలో ఎక్కువ మంది నారాయణ స్కూల్‌లో చదివిన వారే ఉన్నారని తెలిపారు. ఆన్‌లైన్ పరీక్షల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఎన్ లెర్న్ యాప్ ద్వారానే ఈ విజయం సాధ్యమైందని వివరించారు.



ఢిల్లీ పీఠం దక్కినా...

దళితుల్లో పట్టు సాధించని బీజేపీ

న్యూఢిల్లీ : 27 సంవత్సరాల విరామం తర్వాత ఢిల్లీలో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటికీ దళితుల్లో తనకు పట్టుందని చెప్పుకునే పరిస్థితి లేదు. ఢిల్లీ శాసనసభలో 12 ఎస్సీ రిజర్వ్‌డ్ స్థానాలు ఉండగా ఆప్ ఎనిమిది స్థానాల్లో విజయం సాధించింది. ఢిల్లీ అసెంబ్లీలోని 36 స్థానాల్లో దళితుల ప్రభావం అధికంగా ఉంది. ఆయా స్థానాల్లో వారి జనాభా 15 శాతం కంటే ఎక్కువే. వీటిలో బీజేపీకి 21 సీట్లు లభించాయి. వీటిలోనూ ఎనిమిదింటిలో దళితులు 20 శాతం కంటే ఎక్కువగానే ఉన్నారు. దళితులు 25 శాతం కంటే ఎక్కువగా ఉన్న స్థానాల్లో కేవలం మూడింటిలో మాత్రమే బీజేపీ విజయం సాధించగలిగింది.

ఇక ఆప్ విషయానికి వస్తే దళిత జనాభా 20 శాతానికి మించి అధికంగా ఉన్న 10 స్థానాలను ఆ పార్టీ గెలుచుకుంది. దళితులు 25 శాతానికి పైబడి నివసిస్తున్న ఏడు స్థానాల్లోనూ ఆప్ విజయకేతనం ఎగరేసింది. త్రిలోక్‌పురి నియోజకవర్గం జనాభాలో నాలుగో వంతు కంటే ఎక్కువగానే దళితులు ఉన్నారు. అక్కడ ఆప్‌పై బీజేపీ అభ్యర్థి కేవలం 392 ఓట్ల మెజారిటీతో గట్టెక్కారు. 2020 శాసనసభ ఎన్నికల్లో దళితుల ప్రాబల్యం అధికంగా ఉన్న 36 స్థానాల్లోనూ బీజేపీ గెలిచింది కేవలం ఒకటే. గత ఎన్నికల్లో ఎస్సీ రిజర్వ్‌డ్ స్థానాలన్నింటినీ ఆప్ గెలుచుకుంది. ఎస్సీ రిజర్వ్‌డ్ స్థానాలతో పాటు మరో ఆరు స్థానాల్లో కూడా దళితుల ఉనికి అధికంగా ఉంది. ఆయా నియోజకవర్గాల్లో వీరు 20 శాతానికి పైబడే ఉన్నారు. మరో 18 చోట్ల దళితుల జనాభా 20 శాతం కంటే తక్కువగా ఉంది.

రాజధాని ఢిల్లీలో నివసిస్తున్న దళితులు తొలుత కాంగ్రెస్‌కు అండగా ఉండేవారు. ఆ తర్వాత ఆ ఓటు బ్యాంక్ ఆప్ వైపు మళ్లింది. 1998 ఎన్నికల్లో బీజేపీ 15 స్థానాలు గెలిచినప్పటికీ వాటిలో ఒక్కటీ రిజర్వ్‌డ్ స్థానం కాదు. 2003లో ఆ పార్టీ 20 స్థానాల్లో విజయం సాధించగా వాటిలో రెండు ఎస్సీ రిజర్వ్‌డ్ స్థానాలు ఉన్నాయి. 2008, 2013 ఎన్నికల్లో కూడా బీజేపీకి రెండు రిజర్వ్‌డ్ స్థానాలు మాత్రమే దక్కాయి. దళిత ఓటర్లను తన వైపు తిప్పుకోవాలన్న ఉద్దేశంతో బీజేపీ ఈసారి వ్యూహాత్మకంగా వ్యవహరించింది. రిజర్వ్‌డ్ స్థానాలు కాని రెండింటిలో ఎస్సీ అభ్యర్థులను నిలిపింది. అయితే వారిద్దరూ ఆప్ అభ్యర్థుల చేతిలో ఓటమి పాలయ్యారు. ఆప్ ప్రభుత్వం చేపట్టిన అనేక పథకాలు, కార్యక్రమాలు దళితులకు ఎంతో మేలు చేశాయని, కాబట్టే వారు ఆప్‌ను విశ్వసించారని దళిత సంఘాల జాతీయ సమాఖ్య ఛైర్మన్ అశోక్ భర్తీ తెలిపారు. అయితే ఈ వాదనతో వాయవ్య ఢిల్లీకి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ దళిత ఎంపీ యోగేంద్ర చండోలియా విభేదించారు. బీజేపీ దళితులు, ఎస్టీలకు వ్యతిరేకమంటూ కాంగ్రెస్ దశాబ్దాల తరబడి చేస్తున్న ప్రచారం కారణంగానే తాము రిజర్వ్‌డ్ స్థానాలను ఎక్కువగా గెలుచుకోలేకపోయామని ఆయన చెప్పుకొచ్చారు.

శ్రామిక, అణగారిన వర్గాలకు
కేంద్ర బడ్జెట్ వ్యతిరేకం

- రాష్ట్ర ప్రయోజనాలకు తూట్లు
- నిధులు తేలేని కేంద్ర మంత్రులు రాజీనామా చేయాలి :

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న జాన్‌వెస్లీ, చెరుపల్లి సీతారాములు

నవతెలంగాణ-చౌటుప్పల్

కేంద్ర బడ్జెట్ శ్రామిక, అణగారిన వర్గాలకు వ్యతిరేకంగా ఉందని, రాష్ట్ర ప్రయోజనాలకు తూట్లు పొడుస్తోందని, దాన్ని పూర్తిగా సవరించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో మంగళవారం ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములుతో కలిసి ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను సీపీఐ(ఎం) తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు. బడ్జెట్‌ను పూర్తిగా సవరించి తగిన పద్ధతుల్లో నిధులు కేటాయింపులు చేసేట్టుగా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తోందన్నారు. రూ.50 లక్షల 65వేల కోట్ల బడ్జెట్‌ను కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిందన్నారు. శ్రామిక ప్రజల కోసం నిర్దిష్టమైన ప్రతిపాదన లేదన్నారు. దేశవ్యాప్తంగా 30 కోట్లకు పైగా ఉన్న గ్రామీణ ఉపాధి కూలీల కోసం రూ.85వేల కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. వ్యవసాయ రంగానికి పది వేల కోట్లను తగ్గించారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ల చేతుల్లో పెట్టి రైతులను కూలీలుగా మార్చే కుట్రకు మోడీ సర్కార్ పావులు కదుపుతోందని విమర్శించారు.

రాష్ట్రంలో ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఉండి నిధులు తీసుకురావడంలో విఫలం చెందారన్నారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం జరిగినా కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌కుమార్ ఎక్కడా ప్రస్తావించక పోవడం బాధాకరమన్నారు. నిధులు తీసుకురాని కేంద్ర మంత్రులు, బీజేపీ ఎంపీలు తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే వారిని ప్రజలే వెంటపడి తరిమికొట్టే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు.

రాష్ట్ర బడ్జెట్‌లో ఆరు గ్యారంటీలకు నిధులివ్వాలి

రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చాక అమలు జరపడం లేదని జాన్‌వెస్లీ విమర్శించారు. రైతు రుణమాఫీకి రూ.పదివేల కోట్లు ఇప్పటికీ కేటాయించ లేదన్నారు. రైతు భరోసాకు సంబంధించి అరకొర నిధులు ఇస్తున్నారని, కూలీలకు భరోసా ఇవ్వడం లేదన్నారు. దళితులకు రూ.12 లక్షల దళిత బంధు ఊసే ఎత్తడం లేదన్నారు. రానున్న రాష్ట్ర బడ్జెట్‌లో ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలకు నిధులు కేటాయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. పేదలకు ఉపయోగపడే విధంగా ఈ రాష్ట్ర బడ్జెట్ ఉండాలని సూచించారు. లేదంటే కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ప్రజలు నిరసనలు ఎలా చేస్తున్నారో.. రాష్ట్ర ప్రభుత్వానికీ వ్యతిరేకంగా సీపీఐ(ఎం) పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి శాసనసభలో మొదటగా బిల్లు పెట్టాలని ముఖ్యమంత్రిని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తోందన్నారు.

చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందన్నారు. అమెరికాలో ట్రంప్ పాలనలో భారతీయులకు అవమానాలు, అన్యాయాలు జరుగుతుంటే పార్లమెంట్‌లో ప్రధాని ఒక్క మాటా మాట్లాడకపోవడం విచారకరమన్నారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి.జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, పైళ్ల ఆశయ్య పాల్గొన్నారు.

పీజీ మెడికల్ సీట్లలో స్థానికత కోటాపై
విచారణకు సుప్రీంకోర్టు గ్రీన్‌సిగ్నల్



విచారణ ఏప్రిల్ 24 కు వాయిదా

నవతెలంగాణ - న్యూఢిల్లీ బ్యూరో

పీజీ మెడికల్ సీట్లలో స్థానికత కోటాపై పూర్తి స్థాయి విచారణకు సర్వోన్నత న్యాయస్థానం అంగీకారం తెలిపింది. ఈ పిటిషన్‌ను త్రిసభ్య ధర్మాసనానికి బదిలీ చేసే ముందు, తాము విచారణ చేపడతామని స్పష్టం చేసింది. తదుపరి విచారణను ఏప్రిల్ 24 కు వాయిదా వేసింది. ఆర్టికల్ 371(డి) ప్రకారం ఏపీలో ఎంబీబీఎస్ చేసిన విద్యార్థులకూ పీజీలో స్థానికత కోటాలో సీట్లు కేటాయించాలని సుమారు 100 మంది తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు.

ఈ పిటిషన్లపై వాదనల సందర్భంగా... విభజన తర్వాత ఆర్టికల్ 371(డి) పదేండ్ల పాటు మాత్రమే వర్తింపజేయాలన్న నిబంధన ఉందని తెలంగాణ ప్రభుత్వం వాదనలు వినిపించింది. దీని ప్రకారం 9వ తరగతి నుంచి 12 వరకు తెలంగాణలో చదివిన విద్యార్థులకు మాత్రమే స్థానిక కోటా వర్తిస్తుందని పేర్కొంది.

ఆర్టికల్ 371(డి) ఉమ్మడి ఏపీకి వర్తిస్తున్నందున, అందులో సవరణలు చేసేంత వరకు ఏపీ, రాయలసీమలో ఎంబీబీఎస్ చదివిన విద్యార్థులూ తెలంగాణలో స్థానిక కోటాకు అర్హులేనని తేల్చి చెప్పింది. హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ.. గతేడాది డిసెంబర్ 18న తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వంతో పాటు సుప్రీంకోర్టులో మరిన్ని పిటిషన్లు దాఖలయ్యాయి. జస్టిస్ బి.ఆర్. గవాయి, జస్టిస్ కె. వినోద్ చంద్రన్ ధర్మాసనం ఈ పిటిషన్లను మంగళవారం విచారించింది.

తెలంగాణ తరపు న్యాయవాదులు ఇటీవల జస్టిస్ సుధాంశ ధులియా నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం తీర్పును రాష్ట్రానికి వర్తింప చేయొద్దని కోరారు. తమ పిటిషన్‌పై విచారణను విస్తృత ధర్మాసనానికి బదిలీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ వాదనలపై స్పందించిన జస్టిస్ బి.ఆర్. గవాయి, బదిలీకి ముందు తాము విచారణ చేపడతామని స్పష్టం చేస్తూ ఏప్రిల్ 14కి కేసు వాయిదా వేశారు.

అవినీతి సూచీలో దిగజారిన భారత్ ర్యాంకు

- 2024లో 38 పాయింట్లతో మొత్తం 180 దేశాల్లో 96వ స్థానంలో..





న్యూఢిల్లీ: అవినీతి సూచీలో భారత్ స్థానం మరోసారి దిగజారింది. 2024లో 38 పాయింట్లతో మొత్తం 180 దేశాల్లో 96వ స్థానంలో నిలిచింది. 2023లో 39 పాయింట్లతో 93వ స్థానంలో, 2022లో 40 పాయింట్లతో 85వ స్థానంలో నిలవగా.. తాజాగా 96వ స్థానంలో నిలవడం గమనార్హం. ప్రభుత్వ స్థాయిలో అవినీతి ఏ మేరకు ఉందో నిపుణులు, వ్యాపారవేత్తల అభిప్రాయాలు తీసుకుని 'ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్'.. సున్నా నుంచి 100 మధ్య పాయింట్లను కేటాయించింది. సున్నా అయితే అవినీతి ఎక్కువని, 100 అయితే అవినీతి రహితమని పేర్కొంది.అవినీతి తక్కువగా ఉన్న దేశంగా 90 పాయింట్లతో డెన్మార్క్ మొదటి స్థానంలో నిలిచింది. ఫిన్లాండ్ (88 పాయింట్లు), సింగపూర్ (84), న్యూజిలాండ్ (83), లక్సెంబర్గ్ (81) టాప్‌- 5లో చోటుదక్కించుకున్నాయి. భారత్ పొరుగు దేశాలైన పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్‌లు అయితే వరుసగా 135, 121, 149 ర్యాంకుల్లో నిలిచాయి. చైనా 76వ స్థానంలో ఉంది. అత్యంత అవినీతిమయమైన దేశంగా సౌత్ సూడాన్ (08) మిగిలింది. ప్రపంచంలోని ప్రతీ ప్రాంతంలో అవినీతి ఓ సమస్యగా ఉందని.. పర్యావరణ చర్యలకు ప్రధాన ముప్పుగా మారిందని సంబంధిత నివేదికలో వెల్లడైంది.

గాడి తప్పుతున్న పట్టణాభివృద్ధి

బడ్జెట్ కేటాయింపుల్లో కోతలు | వాటినీ ఖర్చు చేయని కేంద్రం

మెట్రో ప్రాజెక్టులపై మోజు
వనరుల సమీకరణ కోసం ప్రజలపై పన్నుల భారం

అభివృద్ధి వ్యూహానికి పట్టణాభివృద్ధి కీలకమని 2015లో మోడీ ప్రభుత్వం తెలిపింది. జీడీపీలో సుమారు 67 శాతం వాటాను కలిగిన పట్టణాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉన్నదని చెప్పింది. కానీ మాటలకు, చేతలకు మధ్య పొంతనే కుదరడం లేదు. ప్రధాని మోడీ ఎంతో గొప్పగా చెప్పుకునే 'వికసిత్ భారత్'లో నగరాభివృద్ధిని విస్మరించారు. తాజా బడ్జెట్‌లో పట్టణాభివృద్ధి కోసం రూ.96,777 కోట్లు కేటాయించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేటాయించిన రూ.82,576.57 కోట్ల కంటే ఇది ఎక్కువే. అయితే ద్రవ్యోల్బణ రేటును పరిగణనలోకి తీసుకుంటే వాస్తవానికి కేటాయింపులు తగ్గాయి. మార్చి నాటికి రూ.63,699.93 కోట్లు మాత్రమే ఖర్చు చేస్తామని సవరించిన అంచనాల్లో తెలిపారు. అంటే కేటాయించిన నిధుల కంటే ఇది 22.9 శాతం తక్కువ.

న్యూఢిల్లీ : ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం అమలు పరిస్థితి అత్యంత దయనీయంగా ఉంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఈ పథకానికి కేటాయించిన మొత్తం రూ.30,170.61 కోట్లు. సవరించిన అంచనాల్లో భారీగా కోత పెట్టి ఖర్చును కేవలం రూ.13,670 కోట్లుగా చూపారు. విధానపరమైన లక్ష్యాలకు, వాస్తవ అమలుకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ఇది సూచిస్తోంది. నగరాల్లో మౌలిక సదుపాయాల కల్పనలో ఉన్న తారతమ్యాలను పూడ్చేందుకు పట్టణాభివృద్ధికి కేటాయింపులను పెంచామని ప్రభుత్వం చెబుతోంది. అయితే ఉపాధి కల్పన, సుస్థిర అభివృద్ధిపై దృష్టి సారించడం లేదు. ప్రభుత్వ దృష్టంగా మూలధన ప్రోత్సాహక ప్రాజెక్టుల పైనే ఉంటోంది.

కేంద్ర ప్రాయోజిత పథకాల్లోనూ కోతలే

కేంద్ర ప్రాయోజిత పథకాలకు కేంద్రం, రాష్ట్రాలు, స్థానిక ప్రభుత్వాలు తమ తమ వాటాలు అందజేస్తాయి. ఈ పథకాల్లో ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై), స్వచ్ఛ భారత్ మిషన్ (ఎస్‌బీఎం), అటల్ మిషన్ ఫర్ రిజువనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్‌ఫర్మేషన్ (అమృత్) ప్రధానమైన పట్టణ కార్యక్రమాలు. అయితే వీటికి బడ్జెట్ కేటాయింపుల్ని బాగా తగ్గించారు. గత సంవత్సరంతో పోలిస్తే పీఎంఏవైకి కేటాయింపులు 30 శాతం మేర తగ్గాయి. అమృత్, స్మార్ట్ సిటీస్ మిషన్‌కు కలిపి గత బడ్జెట్‌లో రూ.10,400 కోట్ల కేటాయింపు జరిగింది. ఈ ఏడాది స్మార్ట్ సిటీస్ మిషన్‌కు కేటాయింపులే లేవు. ఇక ఎస్‌బీఎం (అర్బన్)కు గత సంవత్సరం కేటాయించిన రూ.5,000 కోట్లనే ఇప్పుడూ కేటాయించారు. అయితే సవరించిన అంచనాల్లో ఖర్చును రూ.2,159 కోట్లుగా చూపడం గమనార్హం. అంటే కేటాయించిన సొమ్ములో 56 శాతం తక్కువ ఖర్చు చేశారు.

మెట్రోలకే ప్రాధాన్యం

కేంద్ర రంగ పథకాలు నేరుగా కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోనే ఉంటాయి. రాజకీయ అవసరాలు, లక్ష్యాల మేరకు వీటికి కేటాయింపులు జరగడం కద్దు. ఇందులో అధిక భాగం మూలధనపు ప్రోత్సాహక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు...ముఖ్యంగా మెట్రో రైలు విస్తరణ వంటివి ఉంటాయి. ఇతర పట్టణాభివృద్ధి చర్యల మాదిరిగా కాకుండా మెట్రో ప్రాజెక్టులకు కేటాయింపులు పెరిగాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో మాస్ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్స్, మెట్రో ప్రాజెక్టులకు రూ.21,335.47 కోట్లు కేటాయించారు. సవరించిన అంచనాల్లో దానిని రూ.24,691.47 కోట్లకు పెంచారు. 2025-26 బడ్జెట్‌లో రూ.31,239.28 కోట్ల కేటాయింపును ప్రతిపాదించారు.



మూడు విధానాలుగా పట్టణాభివృద్ధికి నిధులు కేటాయిస్తారు. పట్టణ స్థానిక సంస్థలకు (యూఎల్‌బీలు) నేరుగా బదిలీలు, కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలు (సీఎస్‌-ఎస్‌లు), కేంద్ర రంగ పథకాలు...వీటి ద్వారా నిధులు ఖర్చు చేస్తారు. యూఎల్‌బీలకు నేరుగా బదిలీల విషయంలో కేటాయింపులను తగ్గించారు. నగరాలకు కీలక ఆదాయ వనరు అయిన ఆక్ట్రాయ్‌ని రద్దు చేశారు. కేంద్ర నిధుల ద్వారా ఈ లోటును పూడ్చుకోవచ్చునని భావించారు. అయితే జీఎస్టీని ప్రవేశపెట్టడంతో యూఎల్‌బీల ఆదాయ వనరులు 21 శాతం మేర తగ్గిపోయాయి. యూఎల్‌బీలకు మద్దతును పెంచాల్సింది పోయి వాటి వాటాను 26,653 కోట్ల (గత సంవత్సరం) నుంచి రూ.26,158 కోట్లకు తగ్గించారు. దీంతో నగరాలు, పట్టణాలకు సొంత వనరులను సమీకరించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఫలితంగా అదనపు పన్నుల భారంతో ప్రజలు కుదేలవుతున్నారు.

అంటే గత సంవత్సరంతో పోలిస్తే కేటాయింపులు 46 శాతం పెరిగాయి. సమగ్ర పట్టణ మొబిలిటీ కంటే మెట్రో రైలుకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం దీర్ఘకాలిక పట్టణాభివృద్ధి లక్ష్యాలపై ప్రభావం చూపుతుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

మూలధనపు ప్రోత్సాహక ప్రాజెక్టులపైనే దృష్టి

తాజా బడ్జెట్‌లో కొత్తగా రూ.10,000 కోట్లతో అర్బన్ ఛాలెంజ్ ఫండ్‌ను ప్రవేశపెట్టారు. పట్టణ పునరాభివృద్ధి కార్యక్రమాల అమలుకు ప్రభుత్వం రూ. లక్ష కోట్ల లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. అయితే ఇందులో సగం నిధులు ప్రయివేటు పెట్టుబడుల రూపంలోనే రాబోతున్నాయి. మొత్తంగా చూస్తే పట్టణాభివృద్ధి విషయంలో ప్రభుత్వ వైఖరి స్పష్టంగా ఉంది. ఉపాధి కల్పన, గ్రీన్ జాబ్స్, సుస్థిర ఆర్థిక విధానాలపై కాకుండా ప్రభుత్వం మూలధనపు ప్రోత్సాహక ప్రాజెక్టులపై దృష్టి పెట్టింది. మౌలిక సదుపాయాల కల్పనకు పెట్టుబడులు అవసరమే కానీ సామాజిక, ఆర్థిక సమానత్వాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల ప్రస్తుత అసమానతలు మరింత పెరుగుతాయే తప్ప తగ్గవు.



ఆకాశమే హద్దు

మైనారిటీలపై విషం చిమ్ముతున్న హిందూత్వ నేతలు

అడ్డూ అదుపూ లేని విద్వేష ప్రసంగాలు
ఎన్నికల ఏడాదిలో ఏకంగా 74 శాతం పెరుగుదల
ఎత్తిచూపిన 'ఇండియా హేట్ ల్యాబ్' అధ్యయన నివేదిక

న్యూఢిల్లీ : హిందూత్వ శక్తులు అడ్డూ అదుపూ లేకుండా చెలరేగిపోతున్నాయి. మైనారిటీలపై విషం చిమ్ముతూ విచ్చలవిడిగా విద్వేష ప్రసంగాలు చేస్తున్నాయి. మోడీ హయాంలో ఇలాంటి ప్రసంగాల సంఖ్య భారీగా పెరిగిపోతోంది. ఉదాహరణకు గత సంవత్సరం విద్వేష ప్రసంగాలు అంతకుముందు సంవత్సరంతో పోలిస్తే ఏకంగా 74.4 శాతం పెరిగాయని వాషింగ్టన్ డీసీకి చెందిన పరిశోధక గ్రూప్ 'ఇండియా హేట్ ల్యాబ్' తెలిపింది. ఈ అధ్యయన నివేదికను సోమవారం ప్రచురించారు. 'సోషల్ మీడియా అండ్ హేట్ స్పీచ్ ఇన్ ఇండియా' పేరిట రూపొందించిన ఈ నివేదిక ప్రకారం... గత సంవత్సరం దేశంలో మైనారిటీలు ముఖ్యంగా ముస్లింలు, క్రైస్తవులను లక్ష్యంగా చేసుకొని 1,165 విద్వేష ప్రసంగాలు జరిగాయి.

ఇవీ లెక్కలు...

'2023లో 668 విద్వేష ప్రసంగాలు చేశారు. గత సంవత్సరం 1,165 ప్రసంగ కార్యక్రమాలు జరిగాయి. అంటే ఆ తరహా ఉదంతాలు 74.4 శాతం పెరిగాయన్న మాట. వీటిలో 1,147 కార్యక్రమాలు (98.5 శాతం) ముస్లింలను లక్ష్యంగా చేసుకొని సాగినవే. వీటిలోనూ 1,050 ప్రసంగాలు ప్రత్యేకించి ముస్లింలనే ఉద్దేశించి చేయగా 97 ప్రసంగాలు ముస్లింలు, క్రైస్తవులను కలిపి విమర్శిస్తూ సాగినవి. ఇక క్రైస్తవులను కించపరుస్తూ 115 ప్రసంగాలు చేశారు. వీటిలో కేవలం క్రైస్తవులనే ఉద్దేశించి చేసినవి 18 ఉండగా క్రైస్తవులు, ముస్లింలను కలిపి విమర్శిస్తూ జరిగిన కార్యక్రమాలు 97 ఉన్నాయి' అని ఆ అధ్యయన నివేదిక వివరించింది.

బీజేపీ ఏలుబడిలోనే అధికం

దేశంలో చోటుచేసుకున్న ప్రతి 10 విద్వేష ప్రసంగాలలో ఆరు రాజకీయ నాయకులు చేసినవేనని నివేదిక ఎత్తిచూపింది. వీటిలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ, ప్రధాని నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్ షా చేసిన ప్రసంగాలు ఎక్కువగా ఉన్నాయి. ఆదిత్యనాథ్ 86 (7.4 శాతం), ప్రధాని మోడీ 67 (5.7 శాతం) ద్వేషపూరిత ప్రసంగాలు చేశారు. విద్వేష ప్రసంగాల గుట్టు రట్టు చేయడంలో సోషల్ మీడియా వేదికలు కీలక పాత్ర పోషించాయి. బహిరంగ సభలు, ర్యాలీలు, ఎన్నికల ప్రచార కార్యక్రమాలు, మత ప్రదర్శనలు, నిరసనల సందర్భంగా నేతలు చేసిన ద్వేషపూరిత ప్రసంగాలను సామాజిక మాధ్యమ వేదికలు రికార్డు చేసి ప్రసారం చేశాయి. ఇక్కడ గమనించాల్సిన ముఖ్య విషయమేమంటే విద్వేష పూరిత ప్రసంగాల కార్యక్రమాల్లో 79.9 శాతం...అంటే 931 బీజేపీ పాలిత రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో చోటుచేసుకున్నవే. రాజకీయ నియంత్రణ, విద్వేష ప్రసంగాల మధ్య బలమైన సంబంధాలు ఉన్నాయని ఈ గణాంకాలు రుజువు చేస్తున్నాయని పరిశోధక బృందం వ్యాఖ్యానించింది.

గత సంవత్సరం ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల్లో 234 (20 శాతం) విద్వేష ప్రసంగాల కార్యక్రమాలు జరిగాయి. బీజేపీ పాలిత ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లోనే అత్యధికంగా ద్వేషపూరిత ప్రసంగాలతో కూడిన కార్యక్రమాలు జరిగాయి. 2024లో దేశం మొత్తంమీద జరిగిన ఈ తరహా కార్యక్రమాల్లో కేవలం ఈ మూడు రాష్ట్రాల వాటాయే 47 శాతం ఉండడం గమనార్హం. విద్వేష ప్రసంగాల కార్యక్రమాలను ఎక్కువగా నిర్వహించింది కూడా బీజేపీయే. ఆ పార్టీ పోయిన సంవత్సరంలో ఇలాంటి 340 కార్యక్రమాలను ఏర్పాటు చేసింది. ముఖ్యంగా సార్వత్రిక ఎన్నికల సమయంలో...అంటే మార్చి-జూన్ మధ్యకాలంలోనూ, కీలక రాష్ట్రాలైన జార్ఖండ్, మహారాష్ట్రలో ఎన్నికల ప్రచార సందర్భంగానూ ఈ తరహా కార్యక్రమాలు ఎక్కువగా జరిగాయి. 2023తో పోలిస్తే గత సంవత్సరం ఆ సమయంలో ఏకంగా 580 శాతం అధికంగా అలాంటి కార్యక్రమాలు జరిగాయి.

ఉద్దేశపూర్వకంగా చేసినవే

మైనారిటీలకు వ్యతిరేకంగా చేసిన ప్రసంగాలు ఏదో యాదృచ్ఛికంగా జరిగినవి కావని, అవి ఉద్దేశపూర్వకంగా చేసినవేనని 'సెంటర్ ఫర్ ది స్టడీ ఆఫ్ ఆర్గనైజ్డ్ హేట్' సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రఖీబ్ హమీద్ నాయక్ తెలిపారు. నివేదికను రూపొందించిన ఇండియా హేట్ ల్యాబ్‌ను ఈ సంస్థే నిర్వహిస్తోంది. 'మతపరమైన ఏకీకరణకు ఇలాంటి ప్రసంగాలు ఇంకెంతో కాలం సాధనం కాబోవు. అవి భారతీయ రాజకీయ సంస్కృతి, ఎన్నికల ప్రచారం, సంస్థాగత నిర్మాణాలు, సామాజిక చట్రానికి ఓ ప్రామాణికతను ఇవ్వబోవడం దిగ్భ్రాంతి కలిగించే విషయం' అని ఆయన ఓ ప్రకటనలో తెలిపారు.

హ్యూమన్ రైట్స్ వాచ్ ఏమంది?

గత సంవత్సరం జరిగిన సార్వత్రిక ఎన్నికల సమయంలో ప్రధాని మోడీ 110 ముస్లిం వ్యతిరేక ప్రసంగాలు చేశారని హ్యూమన్ రైట్స్ వాచ్ గత ఆగస్టులో ఓ నివేదికను వెలువరించింది. రాజకీయ ప్రత్యర్థులు కేవలం ముస్లింల హక్కుల కోసమే గళం విప్పుతున్నారని, తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తూ మెజారిటీ హిందువుల్లో భయాందోళనలు రేకెత్తిస్తున్నారని ఆయన ఆరోపించారు. మోడీ ఎన్నికల ప్రచారం తరచుగా ముస్లింలు, ఇతర మైనారిటీల వ్యతిరేక ప్రసంగాలతోనే సాగిందని హ్యూమన్ రైట్స్ వాచ్ తన నివేదికలో ఎత్తిచూపింది. లోక్‌సభ ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం కోసం బీజేపీ నేతలు అణగారిన వర్గాలకు వ్యతిరేకంగా వివక్షా పూరితంగా, శతృత్వ ధోరణితో, హింసను ప్రేరేపించేలా ప్రకటనలు చేశారని కూడా తెలిపింది. ముస్లింలను చొరబాటు దారులుగా అభివర్ణిస్తూ, వారిని అధిక సంతతి కలిగిన వారిగా ఎత్తిపొడుస్తూ ఏప్రిల్ 21న రాజస్థాన్‌లోని బన్స్‌వారాలో మోడీ చేసిన ప్రసంగాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించింది. ప్రచార సమయంలో ఆయన అనేక సందర్భాలలో ఇలాంటి వ్యాఖ్యలే చేశారని హ్యూమన్ రైట్స్ వాచ్ తన నివేదికలో గుర్తు చేసింది.

కులోన్మాదం

సంపాదకీయం



కుల ఉన్మాదం ముందు ప్రేమ ఓడిపోతోంది. కన్న బిడ్డల రక్తాన్నే కండ్ల చూస్తోంది. పరువు పేరుతో నిండు ప్రాణాలను బలితీసుకొంటోంది. తక్కువ కులం వ్యక్తిని ప్రేమించారని, పెండ్లి చేసుకున్నారని కనీ పెంచిన మమకారాన్ని మరిచి కత్తులతో దాడి చేసే దుస్థికి దిగజారుతున్నారు. ఎంతో భవిష్యత్తు ఉన్న తమ పిల్లల జీవితాలను కడతేరుస్తున్నారు. రోజురోజుకి ఘనీభవిస్తున్న కుల వ్యవస్థ వల్లే ఇటువంటి ఘటనలు నిత్యకృత్యమవుతున్నాయనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇటీవలే సూర్యాపేట జిల్లా, తుంగతుర్తిలో వడ్లకొండ కృష్ణ అనే దళిత యువకుడిపై కులదురహంకారం చేసిన అమానుష హత్య మరువక ముందే, ఆంధ్రప్రదేశ్‌లో దళిత యువకుడిని ప్రేమించినందుకు ఓ ఆడబిడ్డ తన తండ్రి చేతిలోనే హతమైన ఘటన వెలుగులోకి వచ్చింది. ప్రకాశం జిల్లా, తాళ్లూరు మండలం, కొత్తపాలం గ్రామానికి చెందిన కోట వైష్ణవిని అర్థరాత్రి గొంతు నులిపి చంపేసిన తండ్రి, అనారోగ్య సమస్యలతో చనిపోయిందని అందరినీ నమ్మించేందుకు ప్రయత్నించాడు. చివరకు నిజం బయటపెట్టాడు.

కులాంతర, మతాంతర ప్రేమ వివాహాలు చేసుకోవడానికి ముందుకొస్తున్న యువతను అభినందించి, అండగా నిలబడాల్సిన పౌర సమాజమే వారిపై కక్ష గట్టినట్టుగా తరుముతున్నది ఆదరించే అండ కరువైన ఇలాంటి జంటలు ఒంటరిగా మిగిలిపోతున్నాయి. ఆ కుటుంబాలను సైతం సమాజం అవమానిస్తూ వేధింపులకు గురిచేస్తోంది. 'మన కులం పరువు పోతోంది, వాళ్లను పట్టుకుని చంపండి' అంటూ కులోన్మాదాన్ని రెచ్చగొడుతున్నాయి. ఇలాంటి అవమానాలను ధైర్యంగా ఎదుర్కోలేని కుటుంబాలు కడకు కత్తులు పట్టి హత్యలను ప్రేరేపిస్తున్నాయి, హతమరుస్తున్నాయి. సూర్యాపేట కృష్ణ, ప్రకాశం జిల్లా వైష్ణవి విషయంలో అక్షరాల జరిగిందిదే.

ఒకప్పుడు కేవలం ఉత్తర భారతదేశానికి మాత్రమే పరిమితమైన ఈ దారుణాలు మనువాదుల పాలనలో దేశమంతా వ్యాపిస్తున్నాయి. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో ఈ కులదురహంకార హత్యలు నానాటికీ పెరిగిపోతున్నాయి. మహిళలను సొంత ఆస్తిగా, ఇంటి పరువుగా భావించే ఈ మనువాద, పితృస్వామ్య వ్యవస్థలో మహిళలు తమ జీవిత భాగస్వామిని ఎన్నుకునే స్వేచ్ఛ లేకుండా పోయింది. ఇతర కులాలకు, మతాలకు చెందిన యువకులను ప్రేమించడం, పెండ్లి చేసుకోవడం నేడు ప్రాణాంతకంగా మారింది. ప్రేమించిన వ్యక్తితో జీవితాంతం కలిసి బత కాలనుకుంటున్న వారిపై కన్న తల్లిదండ్రులే కక్ష కట్టేలా నేటి సమాజం చేస్తోంది. అయితే ఈ సమస్య ఏ ఒక్క కులం వారిదో కాదు. అన్ని కులాలల్లోనూ, మతాల్లోనూ ఈ దురహంకార హత్యలు జరగడం ఆందోళనాకరం.

కులం, వర్గం, మతం అని చూడకుండా ఒక అమ్మాయి తనకు నచ్చిన యువకున్ని ఎంచుకుని, ప్రేమించి పెండ్లి చేసుకోవడానికి కుటుంబ సభ్యులు, కుల సమూహం అంగీకరించడం లేదు. వ్యక్తి గుణం కంటే కులానికి, మతానికే ప్రాధాన్యమిస్తూ ఇతర కులాలు, మతాల వారితో పెండ్లికి నిరాకరిస్తున్నారు. వాస్తవానికి కులాంతర, మతాంతర ప్రేమ వివాహాలు చేసుకోవడానికి ముందుకొస్తున్న యువతను అభినందించి, అండగా నిలబడాల్సిన పౌర సమాజమే వారిపై కక్ష గట్టినట్టుగా తరుముతున్నది ఆదరించే అండ కరువైన ఇలాంటి జంటలు ఒంటరిగా మిగిలిపోతున్నాయి. ఆ కుటుంబాలను సైతం సమాజం అవమానిస్తూ వేధింపులకు గురిచేస్తోంది. 'మన కులం పరువు పోతోంది, వాళ్లను పట్టుకుని చంపండి' అంటూ కులోన్మాదాన్ని రెచ్చగొడుతున్నాయి. ఇలాంటి అవమానాలను ధైర్యంగా ఎదుర్కోలేని కుటుంబాలు కడకు కత్తులు పట్టి హత్యలను ప్రేరేపిస్తున్నాయి, హతమరుస్తున్నాయి. సూర్యాపేట కృష్ణ, ప్రకాశం జిల్లా వైష్ణవి విషయంలో అక్షరాల జరిగిందిదే.

ఒక పరంపరగా సాగుతున్న ఇలాంటి హత్యా సంస్కృతి ఆందోళన కలిగిస్తోంది. కులదురహంకారంతో ఇలాంటి హత్యలు చేస్తున్న వారిని సమర్థించే వైఖరి సైతం సమాజంలో పెరిగిపోవడం పరిస్థితులను మరింత దారుణంగా తయారుచేస్తోంది. హత్యలను సమర్థించడం కోసం ప్రేమికులను నేరస్తులుగా చిత్రీకరిస్తూ వారి వ్యక్తిత్వ హననానికి సైతం పాల్పడుతున్నారంటే మనిషి ఆలోచనలు ఎటుపోతున్నాయనే ఆలోచన రాకమానదు. తక్కువ కులానికి చెందిన యువకులను క్రూరంగా హింసించి దారుణంగా హత్య చేస్తున్నారు. అదే యువతి అగ్రకులానికి చెందిన యువకున్ని ప్రేమిస్తే ఆమె వ్యక్తిత్వాన్ని కించపరుస్తూ తీవ్రంగా అవమానిస్తున్నారు. ఇప్పటి వరకు జరిగిన ఘటనలను పరిశీలిస్తే ఇది స్పష్టంగా కనిపిస్తున్నది.

ఇటువంటి దారుణ హత్యాకాండలకు వ్యతిరేకంగా ముందుండి పోరాడాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉన్నది. ఇవి పునరావృతం కాకుండా చూడాలి. కుల దురంహంకార హత్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పాలకులను నిలదీయాలి. కులతత్వాన్ని, మతతత్వాన్ని రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తున్న ఉన్మాద గుంపులను ప్రతి ఘటించాలి. మనుషులంతా ఒకటేననే భావనకు దోహదపడే కులాంతర, మతాంతర ప్రేమ వివాహలను ప్రోత్సహించాలి. అలాగే కులాంతర వివాహితుల రక్షణ కోసం ప్రభుత్వం తక్షణమే ప్రత్యేక చట్టం చేయాలి. ఇలాంటి కేసుల విచారణ కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి నిందితులకు వెంటనే శిక్షపడేలా చేసినప్పుడే కొంతైనా మార్పు వచ్చే అవకాశం ఉంటుంది. మరీ ముఖ్యంగా తల్లిదండ్రుల ఆలోచనా ధోరణిలో మార్పు రావాలి. పిల్లల ప్రేమను గౌరవించాలి. కులమతాలకు అతీతంగా మనిషి వర్ధిల్లే రోజు రావాలి. ఇందుకు అవసరమైన మార్పు సమాజంలో రావాలి. దీనికి ప్రజలు, ప్రభుత్వాలు బాధ్యతగా కృషి చేయాలి.

ట్రంప్ తీరుతెన్నులు : నరనరాన భారత్‌పై విద్వేషం!



ఎం కోటేశ్వరరావు
8331013288

మేకతోలు కప్పుకుంటే పులి చారలు కనిపించవు తప్ప దాని స్వభావం మారుతుందా? నరేంద్ర మోడీని డోనాల్డ్ ట్రంప్ మరోసారి ఆలింగనాలతో ముంచి తేల్చవచ్చు తప్ప అతగాడి అంతరంగం బయటపడ కుండా ఉంటుందా ! మన దేశమన్నా, మన పౌరులన్నా విద్వేషం వెళ్లగక్కేవారు అమెరికాలో ఎందరో ! వారిలో ఒకడైన మార్కో ఎలెజ్(25) అనే సాఫ్ట్‌వేర్ ఇంజనీరు అమెరికా మీడియాను ఆకర్షించాడు. సామాజిక మాధ్యమంలో అతగాడు పెట్టిన పోస్టుల్లో " భారతీయుల మీద విద్వేషాన్ని సాధారణీకరించండి " అన్నది ఒకటి. శ్వేతజాతి దురహంకారులు ఇలాంటి పోస్టులు పెట్టటం సర్వసాధారణం, ప్రతిదాన్నీ పట్టించుకోనవసరం లేదు. మరి మార్కో ప్రత్యేకత ఏమిటి? అమెరికా అసలైన అధ్యక్షుడిగా అధికారం చెలాయిస్తున్న ఎలన్ మస్క్, ఆంధ్రా అల్లుడు అంటూ మన జనాలు పొంగిపోయిన ఉపాధ్యక్షుడు జెడి వాన్స్, చివరిగా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అందరూ వాడిని సమర్థించారు, ఉద్యోగానికి రాజీనామా చేసి ఇంటికి పోతే పిలిచి తిరిగి ఇవ్వాలని చెప్పారు. కొద్ది రోజుల్లో భారత ప్రధాని నరేంద్రమోడీ అమెరికా పర్యటనకు వస్తున్నాడని వారికి తెలుసు, అయినా భారత్ మీద విద్వేషం వెళ్లగక్కిన వ్యక్తిని సమర్థించటమేమిటి ? ఈ పరిణామం మీద ఆత్మగౌరవం గురించి కబుర్లు చెప్పే కాషాయ దళాలుగానీ, కేంద్ర ప్రభుత్వం గానీ నోరు మెదపలేదు. దీన్ని లొంగుబాటు అనాలా? బానిస మనస్తత్వం అనాలా!

సామర్థ్యం లేని ప్రభుత్వ ఉద్యోగులందరనీ ఊరికే కూర్చో పెట్టి మేపుతున్నాం, వారందరినీ ఇంటికి పంపిస్తాం అని డోనాల్డ్‌ట్రంప్ చెప్పాడు. అందుకు గాను ప్రపంచ కుబేరుడు, మనందరికీ తెలిసిన సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్' అధిపతి ఎలన్ మస్క్‌ను కొత్తగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ సామర్థ్య శాఖ మంత్రిగా నియమించాడు. అతగాడు ఇప్పుడు 23లక్షల ప్రభుత్వ సిబ్బందికి ఒక ఆదేశం జారీ చేసి స్వచ్ఛందంగా తప్పుకొనేవారికి ఒక అవకాశం ఇస్తున్నాం, మిగిలిన వారి సంగతి తరువాత చూస్తాం అని ప్రకటించాడు. అమెరికాలో వాల్‌స్ట్రీట్ జర్నల్ అనే దినపత్రిక అత్యధికంగా కాపీలు ముద్రించేదిగా ముందున్నది. అది డోనాల్డ్ ట్రంప్ చర్యల పట్ల విమర్శనాత్మక వైఖరిని ప్రదర్శిస్తుంది గనుక వ్యతిరేక పత్రికగా ముద్రవేశారు. ఆ పత్రిక ఎలన్‌మస్క్ కంపెనీ స్పేస్ ఎక్స్‌లో పనిచేసిన మార్కో ఎలెజ్‌కు ఎలన్ మస్క్ తన శాఖలో ఎందుకు ఉద్యోగమిచ్చాడనో, ఇతర కారణాలతో గానీ సమాచారాన్ని సేకరించి మార్కో ఎలెజ్ ఒక జాత్యహంకారి అని అతడు గతంలో పెట్టిన పోస్టులను ఉటంకిస్తూ, ప్రస్తుతం వాటిని సామాజిక మాధ్యమం నుంచి తొలగించినట్లు ఆ పత్రిక ఒక వార్తను ప్రచురించింది. అలాంటి వారికి ప్రభుత్వ ఉద్యోగాలివ్వకూడదు. వార్త ప్రచురణ తరువాత తనను తొలగిస్తారనే అంచనాతో తానే రాజీనామా చేశాడు. అతగాడు గాజా, ఇజ్రాయిల్ అనే రెండింటినీ భూమ్మీద నుంచి లేపేసినా నేను పట్టించుకోను, స్వజాతి(మన దేశంలో కులం, గోత్రం, మతాలను పరిగణనలోకి తీసుకుంటారు) వారిని వివాహం చేసుకున్నందుకు ప్రతిఫలం చెల్లించాల్సిన అవసరం లేదు వంటి పోస్టులు పెట్టాడు.

అలాంటివాడిని వాడి మానాన వదిలేస్తే వేరు. మానవులు తప్పులు చేస్తే దేవతలు క్షమిస్తారు అంటూ ఎలన్ మస్క్ వెనకేసుకు రాగా, కుర్రాడికి రెండో అవకాశమివ్వాలి అంటూ జెడి వాన్స్ సమర్థించాడు. బుద్ధిహీన సామాజిక మాధ్యమంలో కార్యకలాపాల కారణంగా ఒక పిల్లవాడి జీవితాన్ని నాశనం చేయకూడదు అన్నాడు. మార్కో రాజీనామా గురించి విలేకర్లు అడగ్గా దాని గురించి తనకు తెలియదని ట్రంప్ చెప్పాడు, అయితే మీ ఉపాధ్యక్షుడు తిరిగి తీసుకొనేందుకు అంగీకరించాడు కదా అని విలేకర్లు చెప్పగా అలానా అయితే ఒకే అన్నాడు. మార్కోను తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలా వద్దా అన్న సర్వేలో పాల్గొన్న వేలాది మందిలో 78శాతం అనుకూలంగా ఓటు వేసినట్లు తేలిసింది. గత పదకొండేండ్లుగా నరేంద్రమోడీ అమెరికా నేతలతో రాసుకుపూసుకు తిరిగి మనదేశ ప్రతిష్ట, పలుకుబడిని పెంచినట్లు ఊదరగొట్టిన తర్వాత అమెరికాలో మనదేశం పట్ల వెల్లడైన విద్వేషతీరు ఇది.అయినా సరే దాన్ని పట్టుకువేలాడేందుకు పడుతున్న తాపత్రయాన్ని ఎలా అర్థం చేసుకోవాలో ఎవరికి వారే నిర్ణయించుకోవచ్చు.

మార్కో ఎలెజ్ ఉదంతాన్ని అమెరికాలోని భారతీయ సంతతి వారు జీర్ణించుకోలేకపోతున్నారు. వుండు మీద కారం చల్లినట్లుగా ఎలెజ్‌ను సమర్థించటంతో మండిపడుతున్నారు. జెడి వాన్స్ సతీమణి భారతీయ సంతతికి చెందిన చిలుకూరి ఉష. అందుకే కొందరు జెడి వాన్స్‌ను ఆంధ్రా అల్లుడు అని కూడా వర్ణించారు.తనను భార్యను కూడా తూలనాడినప్పటికీ ఆ పెద్దమనిషి ఎలెజ్‌ను పల్లెత్తుమాట అనకపోగా విమర్శకులు తనను భావోద్వేగాలతో బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని ఎదురుదాడి చేశాడు.రిపబ్లికన్ పార్టీకి చెందిన పార్లమెంటు సభ్యుడు రో ఖన్నా అమెరికన్ ఇండియన్. ఎలెజ్‌ను తిరిగి తీసుకొనే ముందు అతడి చేత క్షమాపణ చెప్పిస్తావా ? ఇది మన బిడ్డల కోసం అని వ్యాఖ్యానించాడు. వాన్స్ కబుర్లు చెప్పటం సరే, రోజంతా ఆయన బిడ్డలకు భద్రత ఉంటుంది. ఇంటర్నెట్‌లో వేధింపులకు గురయ్యే అవకాశం ఉన్న భారతీయుల పిల్లల సంగతేమిటి ? అంటూ అనేక మంది ప్రశ్నించారు. మార్కో ఎలెజ్‌ను పిలిచి మరీ ఉద్యోగమివ్వటం అంటే జాత్యంహంకార, భారత్ వ్యతిరేక శక్తులను బహిరంగంగా ప్రోత్సహించటం తప్ప మరొకటి కాదు. గాయపడిన భారతీయుల మనోభావాలను నరేంద్రమోడీ పరిగణనలోకి తీసుకుంటారా? డోనాల్డ్ ట్రంప్‌తో ఆలింగనాల్లో అన్నీ మరచిపోతారా?

అమెరికాలో ఇప్పుడు రెండు పరిణామాలు జరుగుతున్నాయి. ఒకటి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు సమర్థవంతంగా పనిచేయటం లేదనే పేరుతో వారి సంఖ్యను తగ్గించటం, తద్వారా మిగిలే సొమ్మును కార్పొరేట్లకు,దుర్మార్గాలకు పాల్పడుతున్న ఇజ్రాయిల్ వంటి వాటికి మళ్లించేందుకు లేదా బడ్జెట్ లోటును పూడ్చేందుకు చూస్తున్నారు.ట్రంప్ సర్కార్ బెదిరింపులు, విసిగిపోవటం తదితర కారణాలో గడువులోపల 65వేల మంది ప్రభుత్వ ఉద్యోగులు స్వచ్ఛంద ఉద్యోగ విరమణకు అంగీకరించారు. అయితే దీని గురించి వాద ప్రతివాదనలు వినేందుకు ఒక కోర్టు ఇచ్చిన గడువు సోమవారంతో ముగిసింది. ప్రభుత్వ ఉద్యోగులు ఆఫీసుకు వచ్చేందుకు సిద్ధంగా లేరు, వారిని వదిలించుకుని ఉన్నత అర్హతలున్నవారిని నియమిస్తామని ట్రంప్ పత్రికా కార్యదర్శి కరోలిన్ లీవిట్ అన్నారు. స్వచ్ఛంద ఉద్యోగ విరమణకు అర్హత ఉన్న 23లక్షల మంది ఉద్యోగుల్లో 65వేలంటే చాలా తక్కువ అని చెప్పనవసరం లేదు. మిలిటరీ, పోలీసు వంటి కొన్ని తరగతులకు అనుమతి లేదు. మొత్తంగా పదిశాతం మంది ఉద్యోగుల తగ్గింపు విద్య, వైద్యం వంటి రంగాలను తీవ్రంగా ప్రభావితం చేస్తుందనే హెచ్చరికలు కూడా వెలువడ్డాయి.తాను తీర్పునిచ్చే వరకు స్వచ్ఛంద ఉద్యోగ విరమణ అమలు నిలిపివేయాలని ఒక కోర్టు ఆదేశమిచ్చింది.

అమెరికాకు అక్రమంగా వలస వచ్చిన వారిని వెతికి పట్టుకుని వారి దేశాలకు బలవంతంగా పంపటం ఇప్పటికే ప్రారంభమైంది. నిజానికి ఇది కొత్తేమీ కాదు, గతేడాది అక్రమంగా వలస వచ్చిన తొంభైవేల మంది భారతీయులను అరెస్టు చేసినట్లు వార్తలొచ్చాయి. 2022 నాటి సమాచారం ప్రకారం అక్కడ కోటీ పది లక్షల మంది అక్రమవలసదారులు ఉన్నారు. వారిలో 48లక్షల మంది పక్కనే ఉన్న మెక్సికోవారే. మూడింట రెండొంతుల మంది మెక్సికో, లాటిన్ అమెరికా దేశాల వారే ఉన్నారు. ఎల్ సాల్వడార్ నుంచి 7.5లక్షలు, భారత్ 7.25, గౌతమాలా 6.75,హోండురాస్ 5.25 లక్షల వంతున ఉన్నారు. ఇలా వచ్చిన వారు వ్యవసాయం,హోటల్,ఇతర చిన్న చిన్న పనులు చేస్తున్నారు. వీరందరూ ఇప్పుడు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఉన్నారు. ఎప్పుడేం జరుగుతుందో తెలియని స్థితి. అయితే వీరితో పని చేయించుకునే వారికి కూడా సమస్యే. ఒక్కసారిగా వీరంతా లేకపోతే ఏం చేయాలి? ఇప్పటికే అనేక ప్రాంతాల పొలాల్లో నిలువు మీద ఉన్న పంటలు దెబ్బతినట్లు వార్తలొచ్చాయి. వలసదారుల సమస్య ఫెడరల్ ప్రభుత్వానిది, అయితే తమ నేత ట్రంప్ మెప్పు పొందేందుకు రిపబ్లికన్ పార్టీకి చెందిన ఫ్లోరిడా రాష్ట్ర గవర్నర్(మన ముఖ్యమంత్రి మాదిరి) రాన్ డెశాంటిస్ హడావుడి చేస్తున్నాడు. ఆ రాష్ట్ర శాసన సభ్యులు తనకు సహకరించాలని కోరుతున్నాడు. ట్రంప్ సర్కార్ అక్రమ వలస దారులను బలవంతంగా తిప్పి పంపేందుకు తీసుకున్న కార్యక్రమానికి సహకరించని స్థానిక ఉద్యోగులను ఇంటికి పంపే అధికారం తనకు కావాలని కోరుతున్నాడు. ఫ్లోరిడాలో ఉంటూ విదేశాలకు డబ్బు పంపేవారు వాటి వివరాలను అందచేయాలని, తద్వారా వారి వలస స్థితిని గుర్తించవచ్చంటున్నాడు.

వలసదారుల సమస్య ఫెడరల్ ప్రభుత్వానిది, అయితే తమ నేత ట్రంప్ మెప్పు పొందేందుకు రిపబ్లికన్ పార్టీకి చెందిన ఫ్లోరిడా రాష్ట్ర గవర్నర్(మన ముఖ్యమంత్రి మాదిరి) రాన్ డెశాంటిస్ హడావుడి చేస్తున్నాడు. ఆ రాష్ట్ర శాసన సభ్యులు తనకు సహకరించాలని కోరుతున్నాడు. ట్రంప్ సర్కార్ అక్రమ వలస దారులను బలవంతంగా తిప్పి పంపేందుకు తీసుకున్న కార్యక్రమానికి సహకరించని స్థానిక ఉద్యోగులను ఇంటికి పంపే అధికారం తనకు కావాలని కోరుతున్నాడు. ఫ్లోరిడాలో ఉంటూ విదేశాలకు డబ్బు పంపేవారు వాటి వివరాలను అందచేయాలని, తద్వారా వారి వలస స్థితిని గుర్తించవచ్చంటున్నాడు.

రాన్ డెశాంటిస్ తీరుతెన్నులను చూసి అనేక మంది అపహస్యం చేస్తున్నారు. కొన్ని చట్టాలను చేసేందుకు అసెంబ్లీ ప్రత్యేక సమావేశాల ఏర్పాటుకు పరిశీలించాలంటూ ఒక జర్నలిస్టు వ్యంగ్యంగా రాసినప్పటికీ అక్రమవలసదారులను వెనక్కు పంపితే తలెత్తే పరిస్థితి ఎలా ఉంటుందో అర్ధం చేసుకోవచ్చు. వాటిలో కొన్నిలా ఉన్నాయి. ఫ్లోరిడాలో నమోదైన పౌరులకు " పొలాల్లో పనిచేసే స్వేచ్ఛా చట్టం 2025 " చేయాలి.తద్వారా పొలాల్లో మిరియాలు, చెరకు, ఇతర పంటలు ఎండి, చెడిపోకుండా ఎలా తీసుకురావాలో పౌరులకు శిక్షణ ఇవ్వాలి. "దేశభక్తులైన ఈ కార్మికులకు" పొలాల్లోకి రాను పోను బస్సులను ఏర్పాటు చేయాలి. అవసరం ఉన్నా లేకున్నా ప్రతి నాలుగు గంటలకు వారికి ఐదు నిమిషాల పాటు మంచినీరు తాగేందుకు విరామమివ్వాలి. పనిచేసే సమయాల్లో తగిలే దెబ్బలు, వడదెబ్బ లేదా తలెత్తే మానసిక ఒత్తిడితో భూ యజమానులకు ఎలాంటి సంబంధం లేదని పనిచేసే వారు హామీపత్రం మీద సంతకాలు చేయాలి. ఫ్లోరిడా చొరవలో సహాయకులు అనే పథకం కింద ఇండ్లల్లో పనిచేసే వారికి నైపుణ్యాల శిక్షణ ఇవ్వాలి. హోటళ్ల కార్మికుల కొరత ఎదుర్కొంటున్నప్పుడు అత్యవసర పని చేసేందుకు సిద్ధంగా ఉండాలి.అతిధ్య రంగంలో వారికి వారం పాటు శిక్షణ ఇవ్వాలి.మరుగుదొడ్ల శుభ్రం చేయటం, పరుపుల మీద దుప్పట్లు వేయటం, కార్పెట్ల మీద ఎలాపడిందో తెలియని మరకలను తుడిచివేయటం వాటిని వారు నేర్చుకోవాలి. ఈ దేశభక్తులైన ఫ్లోరిడియన్లు వలసదారులను పంపివేసినపుడు తలెత్తే కొరత లేకుండా ఆతిధ్య రంగంలో పనిచేసేందుకు రాష్ట్ర గవర్నర్ క్లీన్ స్వీప్ రియాక్షన్ ఫోర్సుగా పని చేయాలి. శిక్షణ తరువాత వీరికి ప్రతిష్టాత్మ మాగా (మేక్ ఎగైన్ (గ్రేట్ అమెరికా) మెయిడ్ అనే హోదాతో అవార్డు ఇవ్వాలి.

క్లీన్ ప్లేట్ ఫండ్(కంచాలను శుభ్రం చేసేందుకు నిధి) ఏర్పాటు చేయాలి. రెస్టారెంట్ల నుంచి తొలగించిన వలస కార్మికుల వలన ఏర్పడే కొరత నివారణకు నమోదైన ఫ్లోరిడియన్లకు అంట్లు తోమే సేవలను అప్పగించాలి.రెస్టారెంట్లలో భోంచేసిన వారు తాము తిన్న ప్లేట్లను తామే కడిగితే అలాంటి వారికి బిల్లులో 20శాతం రాయితీ ఇవ్వాలి.గమనిక కొత్తగా నియమితులైన కార్మికులు తొలగించిన వారి మాదిరి కష్టపడి పనిచేస్తారని భావించకూడదు. తొలగించిన ఒక్కొక్క హైతియన్ లేదా గౌతమాల కార్మికుడి స్థానంలో ముగ్గురు అంట్లు తోమే అమెరికన్ పౌరులను నియమించటం మంచిది. అక్రమ వలసదార్లను వెనక్కు పంపటాన్ని పండగ చేసుకుంటూ మంచాల మీద ఉన్న వృద్ధుల సేవకు సిద్ధం కావాలి. వారి పక్క బట్టలు మార్చటంతో పాటు బెడ్‌పాన్‌లు మార్చాలి. వృద్ధులను మంచాల మీదే ఉంచి పక్కలు మార్చటం మీకు తెలుసా, దీని గురించి ఫ్లోరిడా రాష్ట్రం ఇచ్చే నూతన శిక్షణ కార్యక్రమం ఎంతో ఉద్వేగపరుస్తుంది. ఇంటి ఆవరణలో పెరిగే గడ్డి మొక్కలను సంరక్షించటం, ఎక్కువగా పెరిగిన వాటిని కత్తిరించటం, రాలిన ఆకులను తొలగించటం, ఇంట్లో వంటగది, బాత్‌రూమ్‌లో మార్పులు, మరమ్మతులు, కప్పుల నుంచి నీరు కారటాల వంటి వాటిని కూడా స్వయంగా చేసుకుంటూ ఎంతో ఆనందాన్ని పొందవచ్చని మీరెప్పుడైనా అసలు ఊహించారా, ఇప్పుడు అలాంటి సదవకాశం వచ్చింది.ఈ క్రమంలో నిబంధనలను అతిక్రమించినా ఎలాంటి తనిఖీలు, జరిమానాలు ఉండవు, ఇది ఒక గోడకూలిన శబ్దం కాదు, స్వేచ్ఛా ధ్వని సంకేతం!





అరకొర బడ్జెట్‌తో వికలాంగుల సంక్షేమం సాధ్యమేనా?



కేంద్ర ఆర్థిక మంత్రి ఇటీవల పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో వికలాంగుల సంక్షేమానికి 0.025 శాతం నిధులు కేటాయించి దేశంలోని వికలాంగులందరినీ నిరాశ పర్చారు. 2016 వికలాం గుల హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం బడ్జెట్‌లో ఐదుశాతం నిధులు కేటాయించాలని డిమాండ్ ఉన్నా పట్టించుకోలేదు. వికలాంగుల సాధికారత శాఖకు కేటాయింపులు పెరిగినట్లు అంకెల్లో కన్పిస్తున్నా వాస్తవ పరిస్థితి అందుకు పూర్తి భిన్నంగా ఉంది. కేటాయించిన నిధుల్లో 2020-21లో 64శాతం, 2021-22లో 86శాతం, 2022-23లో 79శాతం, 2023-24లో 93 శాతం అసలు విడుదలనే చేయలేదు.2025-26బడ్జెట్‌లోనూ అదే పరిస్థితి ఎదురైనా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. అందుకే బడ్జెట్‌ను సవరించి ఐదు శాతం నిధులు కేటాయించి పూర్తిగా వాటిని వికలాంగుల కోసం ఖర్చు చేయాలని పోరాటం చేస్తున్నా కేంద్రం నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తున్నది. కేంద్రం అర్భాటంగా ప్రారంభించిన సుగమ్య భారత్ అభియాన్‌తో పాటు వికలాంగుల చట్టాలను అమలు చేయడంలో కీలక పాత్ర పోషించే స్కీం ఫర్ ది ఇంప్లిమెంటేషన్ ఆఫ్ పర్సన్ విత్ డిజేబుల్స్ యాక్ట్ పథకానికి కేటాయింపులు మరింత తగ్గించింది. ఇది ఆందోళన కలిగించే అంశం. 2024-25లో రూ.135.33 కోట్లు కేటాయిస్తే, 2025-26 బడ్జెట్‌లో రూ.115.10 కోట్లు అంటే గతేడాదితో పోలిస్తే దాదాపు ఇరవై కోట్లు తగ్గించింది.

వికలాంగుల మానసిక ఆరోగ్యం గురించి వరుసగా రెండోసంవత్సరం ఆర్థిక సర్వే చేసిన హెచ్చరికలను బడ్జెట్ పూర్తిగా విస్మరించింది. వీరికోసం ప్రత్యేకంగా అమలవుతున్న మెంటల్ హెల్త్ ప్రోగ్రామ్ కోసం గత బడ్జెట్‌లో రూ.90కోట్లు కేటాయిస్తే 2025-26 బడ్జెట్‌లో 79.60 కోట్లకు తగ్గించింది. ఉపాధి అవకాశాలు లేకపోవడం వలన తొంభై శాతం మంది వికలాంగులు పెన్షన్‌పై ఆధారపడి జీవిస్తున్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం వికలాంగుల జనాభాలో కేవలం 3.8 శాతం మంది వికలాంగు లకే వర్తించే ఇందిరా గాంధీ నేషనల్ డిసబుల్డ్ పెన్షన్ స్కీం పథకం పరిధిని పెంచడానికి కేంద్ర ప్రభుత్వం నిరాకరిస్తున్నది. ఇది వికలాంగుల పట్ల మోడీ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తున్న ది. 2016 ఆర్‌పిడి చట్టం గుర్తించిన 21రకాల వైకల్యాలకు ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడానికి ఎలాంటి చర్యలు బడ్జెట్‌లో ప్రస్తావించలేదు.ప్రతి వికలాంగునికి అంత్యోదయ రేషన్ కార్డు ఇవ్వాలని, ఉపాధి హామీ చట్టం కింద జాబ్ కార్డు ఇచ్చి 200రోజులు పనిదినాలు కల్పించాలని ఎన్నోరోజులుగా గల్లీ నుంచి ఢిల్లీ వికలాంగులు పోరుబాట పట్టినా వీటిని కనీసం పరిశీలనకు కూడా కేంద్రం తీసుకోలేదు.

ప్రస్తుతం దేశంలో 2011 జనాభా లెక్కల్ని బట్టి చూస్తే 2.68 కోట్ల మంది, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ పేర్కొన్నట్టు పదహారు శాతం మంది వికలాంగులు న్నారు. ఈ సంఖ్యను గుర్తించడంలో కేంద్రం మీనమేషాలు లెక్కిస్తోంది. 2012 నుంచి పెన్షన్స్‌లో కేంద్ర ప్రభుత్వం వాటా కేవలం రూ.300 మాత్రమే చెల్లిస్తున్నది. అదే సమయంలో నిత్యావసర సరకుల ధరలు 300 రేట్లు పెరిగినా, పెన్షన్ మాత్రం పెంచడం లేదు. వికలాంగులంటే మోడీ సర్కార్‌కు ఎందుకింత చిన్నచూపు? ధరల పెరుగుదల సూచికి పెన్షన్స్ అనుసంధానం చేయాలని విన్నవిస్తున్నా పట్టించుకోవడం లేదు. రాజస్థాన్ రాష్ట్రం మాదిరిగా పెన్షన్ పొందడం వికలాంగుల హక్కుగా కేంద్రం ప్రత్యేక చట్టం తేవాలి. కేంద్రం అసమర్థత వలన 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం, 2017మెంటల్ హెల్త్ కేర్ యాక్ట్, 2007 ఐక్య రాజ్యా సమితి హక్కుల ఒప్పంద పత్రం, నేషనల్ పాలసీ, నేషనల్ ట్రస్ట్ వంటి కీలక చట్టాలు అమలుకు నోచుకోవడం లేదు. 2016 ఆర్‌పిడి చట్టానికి సవరణ చేయడానికి విడుదల చేసిన గెజిట్‌ను రద్దు చేయాలి.2016 ఆర్‌పిడి చీఫ్ కమిషనర్, నేషనల్ ట్రస్టుకు పదకొండేండ్ల నుండి చైర్మన్లను నియమించడం లేదు.కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటుపరం చేయడం వలన రిజర్వేషన్స్ అమలయ్యే పరిస్థితి లేదు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో వికలాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులను గుర్తించి భర్తీ చేసేందుకు ప్రత్యేక నోటిఫికేషన్ విడుదలచేయాల్సి ఉన్నా ఆ ఊసే లేదు. కేంద్రం వికలాంగులకు చేస్తున్న అన్యాయానికి నిదర్శనం ఈ బడ్జెట్‌లో నామమాత్రపు కేటాయింపులు. అందుకే డిమాండ్ల సాధనకు వికలాంగులు దీర్ఘకాలిక ఉద్యమానికి సన్నద్ధమ వ్వాలి. హక్కుల్నినిధుల్ని సాధించుకోవాలి.

- యం.అడివయ్య
9490098713

జీవుల పుట్టుకను వివరించిన డార్విజం




సంపత్ రమేష్
7989579428

అనంతమైన ఈ విశ్వంలో జీవుల ఆవిర్భావం ఒక అంతుచిక్కని ప్రశ్నగా మిగిలింది. ఆ సమయంలో అనేకమంది శాస్త్రవేత్తలు పలురకాల ఆలోచనలను వెలిబుచ్చారు. కానీ అవి శాస్త్రీయతకు నిలబడలేకపోయాయి. ఈ క్రమంలో జీవుల పుట్టుకపై పెద్దఎత్తున చర్చకు దారితీసిన గొప్ప సిద్ధాంతం చార్లెస్ డార్విన్ జీవపరిణామ సిద్ధాంతం. ఇది జీవుల పుట్టుక పూర్వోత్తరాలను చేదించడంలో అగ్రభాగాన నిలబడింది. భూమిపై జీవజాలము ఏ విధంగా పరిణామ క్రమం చెందినదనే విషయమై పరిశోధనలు చేసి, జీవపరిణామ సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. ఈ సిద్ధాంతం సర్వత్రా ఆమోదం పొందింది. విజ్ఞాన శాస్త్రంలో దీన్ని ఒక మౌలికమైన భావనగా భావిస్తారు. చార్లెస్ రాబర్ట్ డార్విన్ ఇంగ్లాండ్‌కు చెందిన ఒక గొప్ప పకృతివాదిగా పేరుపొందాడు. ఆయన 1809 ఫిబ్రవరి 12 ఇంగ్లాండులో జన్మించాడు. ఈ రోజున ప్రతి యేటా ప్రపంచవ్యాప్తంగా డార్విన్‌డే గా జరుపుకుంటారు. పారిశ్రామిక విప్లవ కాలంలో చార్లెస్ డార్విన్ కన్నా ముందు జీవశాస్త్రంలో అనేక నూతన ఆవిష్కరణలు జరిగాయి. అయినప్పటికీ జీవుల పుట్టుక, పరిణామంపై సమగ్రమైన వివరణ ఇవ్వడంలో సఫలం కాలేకపోయారు. తదుపరి వచ్చిన చార్లెస్ సిద్ధాంతాలు మనిషి కోతి నుంచి వచ్చాడని, మనిషిని దేవుడు సృష్టించలేడనే ఆలోచన తెర మీదికి తెచ్చాడు. ఇది శాస్త్ర ప్రపంచంలో తీవ్రమైన వాదోపవాదాలకు దారితీసింది. సామాజికంగా, మతపరంగా విపరీతమైన వివాదాన్ని కూడా లేవనెత్తింది.

జీవుల పుట్టుకకు ఆధారం

డార్విన్ సిద్ధాంతం అనేక పరిశోధన, పరికల్పనలతో రూపుదిద్దుకున్నది. ఊహాత్మకమైన సిద్ధాంతం కాదు. బిగిల్ అనే నౌకలో డార్విన్ ప్రకఅతి పరిశీలన నిమిత్తం ప్రపంచయాత్ర చేసి జీవుల భిన్న లక్షణాలపై సమగ్రమైన వివరణ ఇచ్చారు. ఈ భూమ్మీద మానవునితో సహా ఇప్పుడున్న జీవజాతులు యధాతథంగా సృష్టించబడ్డా యన్న వాదనను సవాలు చేశాడు. దీనికి చార్లెస్ డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతం ఆధారంగా పరిష్కారం చూపాడు. అయితే అనాడు జీవులు జీవపరిణామం ద్వారా ఆవిర్భవించాయనే భావనను సాంప్రదాయ వాదులు తిరస్కరించారు. కానీ డార్విన్ జాతుల ఆవిర్భావం గ్రంథంలో పరిణామాల ద్వారా జీవులు ఆవిర్భవిస్తా యని చెప్పారు.1859 నవంబర్ 24న 'జాతుల పుట్టుక'(ది ఆర్జిన్ ఆఫ్ ది స్పేస్) అనే గ్రంథాన్ని విలువరించి సంచలనాన్ని సృష్టించాడు. ఇదీ 2015లో ప్రపంచంలోనే అత్యంత ప్రభావ వంతమైన విద్యా పుస్తకంగా ఓటు వేయబడింది. జీవ పరిణామానికి ప్రకృతి వరణం కారణమని తిరుగులేని విధంగా నిరూపించాడు. జీవుల్లో భిన్నత్వం ఉంటుందని, ఒక తల్లికి పుట్టిన బిడ్డల్లో కూడా భిన్నత్వం ఉంటుందని పేర్కొన్నాడు. సృష్టిలోని పర్యావరణ పరిస్థితులకు అనుకూలమైన లక్షణాలు గల జీవులు బతుకుతాయి. ఆ లక్షణాలను తమ సంతతికి కూడా ఇస్తాయని తన "ప్రకృతి వరణం" అనే సిద్ధాంతంలో వివరించాడు. అంటే, మనుగడ కోసం జరిగే పోరాటంలో ప్రకృతికి



తట్టుకోగల జీవులు బతుకుతాయని, మిగిలినవన్నీ నశిస్తాయనే సూత్రాన్ని ఆయన చెప్పాడు.

డార్వినిజం అవసరం

ఆనాటి మతగ్రంథాలు, సాంప్రదాయవాదులు చార్లెస్ డార్విన్ వాదనను ఎంతగా వ్యతిరేకించినా తన "పరిణామవాదం" జీవులను అవగాహన చేసుకోవడంలో ఎంతగానో దోహదపడింది. మరోవైపు అనేకమంది యువకులు జీవశాస్త్రం పట్ల ఆసక్తి పెంచుకుని ఆ దిశగా పరిశోధనలు ప్రారంభించడానికి డార్విన్ "నేచురల్ సెలక్షన్" గ్రంథం స్ఫూర్తినిచ్చింది. అదే విధంగా ఆధునిక జీవశాస్త్రంలో డార్వినిజం జీవుల పుట్టుక, పరిణామంపై ప్రజల్లో ఉన్న మూఢనమ్మకాలను విభేదించడంలో కీలకపాత్ర పోషిస్తూ శాస్త్రీయ ఆలోచనలకు పునాది వేసింది. కానీ భారత దేశంలో కొంతకాలంగా సూడో సైన్స్ మేధావి వర్గం, పాలకవర్గం పలు వేదికలపై భారతీయ శాస్త్ర విజ్ఞానంతో పాటు ప్రపంచ శాస్త్ర విజ్ఞానానికి వక్రభాష్యం వలకడం మొదలు పెట్టింది. గతంలో జరిగిన జలంధర్ సైన్స్ కాంగ్రెస్‌లో ఓ ప్రముఖ విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ చార్లెస్ డార్విన్ సిద్ధాంతం మన పురాణాల్లోని దశావతారంలో "మత్స్యావతారం"గా పేర్కొన్నారు. నాలుగేళ్ల క్రితం కేంద్ర మానవ వనరుల శాఖ సహాయ మంత్రిగా వున్న సత్యపాల్ సింగ్ డార్విన్ సిద్ధాంతం తప్పని, విద్యావ్యవస్థలో డార్విన్ సిద్ధాంతాన్ని సైన్స్ పాఠ్యపుస్తకాల నుంచి తొలగించాలన్నారు. ఇలాంటి అసత్య, సూడో సైన్స్ వాదనలు ప్రపంచ శాస్త్ర వారసత్వాన్ని అపహాస్యం చేయడమే. ఇలాంటి అశాస్త్రీయ భావజాలంతో మన శాస్త్ర ప్రగతి ఎటు పోతుందో అనే ఆందోళన వ్యక్తమవుతున్నది. మరోవైపు ఇటీవల నూతన విద్యా విధానానికి అనుగుణంగా కేంద్ర విద్యాశాఖ పాఠ్యాంశాల హేతుబద్ధీకరణ ప్రారంభించింది. మొన్న ఎన్సీఈఆర్టీ పదవ తరగతి సిలబస్ నుంచి డార్విన్ జీవపరిణామాల క్రమం, పునరుత్పత్తి పాఠ్యాంశాల తొలగించడం వివాదంగా మారింది. ఇందుకు అభ్యంతరం తెలుపుతూ 1800 మందికిపైగా శాస్త్రవేత్తలు, సైన్స్ అధ్యాపకులు, మేధావులు ప్రభుత్వానికి బహిరంగ లేఖలు రాశారు. శాస్త్రీయ దృక్పథం అలవరచుకోవడానికి డార్విన్ సిద్ధాంతం సెకండరీ స్థాయి పుస్తకాల్లో ఉంచాలని శాస్త్రవేత్తలు కోరారు. డార్విన్ పరిణామ క్రమాన్ని తొలగిస్తే భావి మస్తిష్కాలకు జీవుల పుట్టుక, ఆవి ర్భావం గురించి ఏమి చెప్పాలనేది ఇప్పుడు ప్రధానమైన ప్రశ్న. దీనికి సైతం దైవత్వాన్ని ముడిపెడతారేమోనని ఆవేదన అందరిలోనూ వ్యక్తమవుతున్నది. ప్రకృతికి, జీవుల మధ్య ఉన్న అవినాభావ సంబంధాన్ని శాస్త్రీయంగా, సైద్ధాంతికంగా నిరూపించి మానవ సమాజానికి అను వర్తనం చేసిన గొప్ప శాస్త్రవేత్త చార్లెస్ డార్విన్. ఆయన సిద్ధాంతం నేటికీ ఆచరణీయం. దాన్ని విద్యార్థుల పాఠ్యాంశంలో భాగం చేసి విస్తృత స్థాయిలో ప్రాచుర్యం కల్పించాలి. నేటి సాంకేతికయుగంలో భారత్ సుడో సైన్స్ వాదనల నుంచి బయటపడాలి. శాస్త్ర ప్రగతిని, సైంటిస్టుల సేవలను గుర్తించి, భావితరాలకు అందించాలి. ప్రశ్నించేతత్వంతో కూడిన పౌర సమాజానికి పునాది వేయాలి. అప్పుడే భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుంది.

తునికాకు సేకరణ పనులు చేపట్టాలి

- అటవీ శాఖ కార్యాలయం ఎదుట టీఏజీఎస్ నిరసన : పీసీసీఎఫ్‌కు వినతి పత్రం సమర్పణ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తునికాకు సేకరణ పనులను వెంటనే చేపట్టాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం(టీఏజీఎస్) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్‌లోని అటవీ శాఖ కార్యాలయం (అరణ్య భవన్) ఎదుట నిరసన కార్యక్రమాన్ని నిర్వహించింది. అనంతర ఆ సంఘం ప్రతినిధులు ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టుకు వినతిపత్రాన్ని సమర్పించారు. తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు, భద్రాచలం పార్లమెంట్ మాజీ ఎంపీ డాక్టర్ మిడియం బాబూరావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రతి ఏటా తునికాకు సేకరణ చేపట్టటం సహజమన్నారు. దీనిపై ఆధారపడి ప్రత్యక్షంగా ఐదు లక్షల మంది ఆదివాసులు, గిరిజనులు, గిరిజనేతర పేదలు లబ్ది పొందుతున్నారని తెలిపారు. పరోక్షంగా వేలాదిమందికి ఉపాధి లభిస్తుందన్నారు. ప్రతి ఏటా టెండర్ల ప్రక్రియ పూర్తి చేసిన తర్వాత ఫిబ్రవరి చివరి వారంలో కొమ్మ కొట్టుడు (ప్రూనింగ్) పనులను ప్రారంభిస్తారన్నారు. ప్రూనింగ్ తర్వాత 45 రోజులకు తునికాకు ఏపుగా పెరిగి కోతకు వస్తుందని తెలిపారు. సకాలంలో ఎక్కువ ప్రాంతాల్లో ప్రూనింగ్ జరిగితే ఎక్కువ ఆకు దిగుబడి వచ్చే అవకాశం ఉంటుందని చెప్పారు. తద్వారా ఉపాధి ఎక్కువగా దొరుకుతుందని తెలిపారు. ఇప్పుడు తునికాకు సేకరణకు సంబంధించిన ప్రక్రియలో జాప్యం నెలకొన్నదని వివరించారు. అటవీ శాఖ చొరవ తీసుకుని సరిగ్గా స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో కొమ్మ కొట్టుడు పనులు పూర్తి కాకుంటే పెద్ద ఎత్తున కార్మికులు ఉపాధి కోల్పోయే ప్రమాదం పొంచి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తునికాకు సీజన్‌లో ఒక్కో కుటుంబం రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు సంపాదించుకుంటుందని తెలిపారు. ఈ మొత్తాన్ని బోనస్ రూపంలో రాష్ట్ర ప్రభుత్వం వారికి ఇస్తుందన్నారు. తునికాకు సీజన్ ద్వారా వచ్చే ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకుని ఆదివాసీ గిరిజనులు పెళ్లి తదితర శుభకార్యాలను పెట్టుకుంటారని వివరించారు. దీనిపై ఆధారపడే సంతలో, మార్కెట్‌లో ఆర్థిక కార్యకలాపాలు బాగా పుంజుకుంటాయన్నారు. రవాణా రంగంలో గోడౌన్ల వద్ద లోడింగ్, అన్‌లోడింగ్ పనుల ద్వారా వేలాది మందికి ఉపాధి లభిస్తుందని తెలిపారు. ఇదంతా గొలుసు కట్టు చర్యనీ, టెండర్ల సమయంలో ప్రభుత్వానికి రాయల్టీ రూపంలో కాంట్రాక్టర్లు చెల్లించిన మొత్తాన్ని ఖర్చులు పోను మిగతా డబ్బులు కార్మికులకే తిరిగి బోనస్ రూపంలో చెల్లించడం ఆనవాయితీ అని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం బోనస్ విషయంలో తీవ్ర అన్యాయం చేసిందని గుర్తు చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు రవికుమార్ మాట్లాడుతూ.. ఫిబ్రవరి మొదటివారం నడుస్తున్నప్పటికీ నేటికీ తునికాకు టెండర్ల ప్రక్రియను ఎందుకు పూర్తి చేయలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సర్కారు నిర్లక్ష్యం వల్ల లక్షలాది మంది ప్రజల ఉపాధి దెబ్బతింటున్నదని చెప్పారు. గిరిజనులు, కార్మికులు ఉపాధి కోల్పోకుండా తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. టెండర్లు నిర్వహించకపోతే అటవీ శాఖ చొరవతోనైనా ఆకు సేకరించాలని సూచించారు. పది రోజుల్లో ప్రూనింగ్ పనులు ప్రారంభించకపోతే పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రధాన కార్యదర్శి పూసం సచిన్‌తో పాటు రాష్ట్ర సహాయ కార్యదర్శులు కారం పుల్లయ్య, ఆత్రం ధనుష్, ఎర్మ పున్నం, నాయకులు భాగాల రాజన్న, తొడసం శంభు, ఆత్రం కృష్ణన్న, పొలం రాజేందర్, మాడవి నాగోరావు, విష్ణు, దుగ్గి చిరంజీవి, జగిరి దామోదర్ తదితరులు పాల్గొన్నారు.



జిబ్రానిక్స్ నుంచి తొలి యుఎస్‌టి ప్రొజెక్టర్



చెన్నయ్ : ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కంపెనీ జిబ్రానిక్స్ దేశంలోనే తొలిసారి యుఎస్‌టి ప్రొజెక్టర్‌ను విడుదల చేసినట్లు తెలిపింది. 'జిబ్ పిక్సా ప్లే ప్రో 500' పేరుతో దీన్ని ఆవిష్కరించినట్లు పేర్కొంది. ఇవి గృహాల్లో పెద్ద స్క్రీన్ ఎంటర్‌టైన్ మెంట్‌ను అందించనున్నాయని ఆ కంపెనీ తెలిపింది. అతి తక్కువ దూరం నుంచే హెచ్‌డి 1080పి నేటివ్ రిసొల్యూషన్‌తో తక్కువ నుంచి 228 సెంటీమీటర్ల స్క్రీన్‌ను పొందవచ్చని వెల్లడించింది. క్వాడ్‌కోర్ ప్రాసెసర్ కలిగిన ఈ ప్రొజెక్టర్ ధరను రూ.69,999గా నిర్ణయించినట్లు తెలిపింది. ఇది ఆన్‌లైన్‌లో లభ్యం అవుతుందని పేర్కొంది.

పీఎంఎవై కింద అర్హులను బీఆర్ఎస్ సర్కారు గుర్తించలేదు

- రూ.190.79 కోట్లు విడుదల చేసినా వాడుకోలేదు
- ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం అడుగుతుంది కాబట్టి ఇస్తాం : ఖమ్మం ఎంపీ రఘురామరెడ్డి ప్రశ్నకు సమాధానమిచ్చిన కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ నిధులపై కేంద్రం తేటతెల్లం చేసింది. గత బీఆర్ఎస్ సర్కారు నిధులు మంజూరు కాకుండా మోకాలడ్డినట్టు స్పష్టం చేసింది. 'ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ కింద 2016-17, 2017-18లకు గానూ తెలంగాణకు 70,674 ఇండ్లను మంజూరు చేశాం. 2016-17లో ఇండ్ల నిర్మాణానికి కేంద్రం తమ వంతు వాటాగా రూ. 190.79 కోట్లు మొదటి విడత నిధులు విడుదల చేశాం. పీఎంఏవై-జీ పథకం అమలుకు నోచుకోకుండా, కేంద్రం ఇచ్చిన నిధులు వాడుకోకుండా రూ. 190.79 కోట్లు తిరిగి వెళ్లేంత వరకు బీఆర్ఎస్ సర్కారు నిర్లక్ష్యం చేసింది. దీంతో గత మూడేండ్లు తెలంగాణకు పీఎంఎవై జీ నిధులేవీ రాలేదు. కేంద్రం నిర్దేశించిన ఆవాస్-2018 సర్వేను కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వహించలేదు. పీఎంఎవై జీ కింద అర్హులైన కుటుంబాలను గుర్తించ లేకపోయింది. ప్రస్తుతం సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలోని ప్రభుత్వం రాష్ట్రంలో పీఎంఏవై-జీ పథకాన్ని అమలు చేసేందుకు సుముఖత వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో అర్హత కలిగిన గూడు లేని గ్రామీణ కుటుంబాలను గుర్తించే ఆవాస్-2024 సర్వేను నిర్వహించేందుకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తాం' అని కేంద్రం ప్రకటించింది. ఖమ్మం ఎంపీ రామసాయం రఘురామ్‌రెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానంగా లోక్‌సభలో కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఈ వివరాలను వెల్లడించింది.రాష్ట్రాలకు పీఎంఏవై కింద ఇండ్ల నిర్మాణాలకు కొంతమేర నిధులను కేంద్రం అందిస్తున్నది. దీని కోసం రాష్ట్రంలో ఎన్ని ఇండ్లను నిర్మించాల్సి ఉందనే అంశంతో పాటు, లబ్ధిదారుల వివరాలను తెలుపుతూ కేంద్ర ప్రభుత్వానికి సవివర నివేదికను అందించాలి. ఆ తర్వాత అందుకవసరమైన నిధులను కేంద్రం విడతల వారీగా రాష్ట్రానికి చెల్లిస్తుంది. కానీ, గత ప్రభుత్వ హయాంలో కేంద్రం నుంచి వచ్చే ఈ పథకం నిధులను వినియోగించుకోకపోగా, అసలు రాష్ట్రంలో నిర్మించాల్సిన ఇండ్ల నిర్మాణ జాబితాలను కూడా కేంద్రానికి అందించలేదు. ఫలితంగా 2017-18 తర్వాత పీఎంఏవై నిధులు రాష్ట్రానికి రాలేదు. 2015 తర్వాత నుంచి ఇంటి నిర్మాణాలకు అవసరమైన సామాగ్రి (సిమెంటు, ఐరన్, సహా ఇతరత్రా) ధరలు పెరగడంతో.. ఆ అంశాలను పరిగణనలోకి తీసుకుని ఆర్థిక సాయాన్ని పెంచి ఇస్తే పేదలకు న్యాయం జరుగుతుందని కేంద్రానికి వివరించనున్నట్టు సమాచారం. దీంతో రాష్ట్ర ఖజానాకు కొంత ఉపశమనం లభిస్తుందని సర్కారు యోచిస్తోంది.

ఎస్సీ వర్గీకరణ లోపాలను సవరించండి

(మొదటిపేజీ తరువాయి)

నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌తో పాటు మంత్రి వర్గ ఉపసంఘం చైర్మెన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదికపై ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేసినట్టు తెలిపారు. "సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే ఎస్సీ వర్గీకరణ చేశారు. ఇందులో సీఎం భాగస్వామ్యం అయ్యారు. అందుకే ధన్యవాదాలు తెలిపాం. అయితే, జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదికలో కొన్ని లోపాలున్నాయి. ఎస్సీలను 1,2,3 గ్రూపులుగా కాకుండా ఏబీసీడీలుగా వర్గీకరించాలి. ఎస్సీలలో అత్యధికంగా మాదిగలు ఉన్నారు. ఎస్సీ వర్గీకరణలో ప్రభుత్వం ఆమోదించిన నివేదికలో లోపాలను సవరించి అన్ని కులాలకు న్యాయం చేయాలి "అని విజ్ఞప్తి చేశారు. ఎస్సీ వర్గీకరణపై అభ్యంతరాలుంటే మంత్రి వర్గ ఉపసంఘంతో పాటు కమిషన్‌కు తెలపాలని సీఎం రేవంత్‌రెడ్డి మందకృష్ణ మాదిగకు ఈ సందర్భంగా సూచించారు. సీఎం చేసిన సూచన మేరకు మంత్రివర్గ ఉపసంఘం చైర్మెన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసిన అనంతరం ఎమ్మార్పీఎస్ లేవనెత్తిన అభ్యంతరాలపై మందకృష్ణ సీఎంకు లేఖ రాశారు."ఎస్సీ రిజర్వేషన్ల కేటాయింపులో గానీ, ఏ కులాలను, ఏ గ్రూపులలో చేర్చాలనే విషయంలో గానీ నిష్పక్షపాతమైన, శాస్త్రీయతను పాటించలేదు. వర్గీకరణలో గ్రూపు-1లో ఉన్న కులాలకు ఒక శాతం రిజర్వేషన్ కేటాయించడానికి తగిన జనాభా లేనప్పటికీ వెనుకబాటుతనం ప్రాధాన్యతగా తీసుకున్నారు. ఎస్సీ కులాల్లో అత్యధిక జనాభా (62శాతం) ఉండి, అన్ని రంగాల్లో వెనుకబడిన మాదిగ కులానికి 9 శాతం కేటాయించడం ముమ్మాటికి అన్యాయమే. రెండో స్థానం(29శాతం)లో ఉన్న మాల కులానికి జనాభా నిష్పత్తి కంటే ఎక్కువ (5శాతం) కేటాయించారు. గ్రూపు -1 లో పేర్కొన్న మన్నె, కొలుపుల వాండ్లు, పంబాడ, పంభాలా, ముండాల, సంబన్, కులాలు గతంలో లబ్ది పొందినందున వారిని గ్రూప్-3లో చేర్చాలి" అని సీఎంకు రాసిన లేఖలో మందకృష్ణ సూచించారు. "గ్రూపు-2లోని ఎల్లమ్మల్వార్, ఎలమ్మలవాండ్లు, పంచమ, పరయ కులాలను తిరిగి గ్రూప్-3 లో చేర్చాలి. గ్రూప్-3 లో పేర్కొన్న ధోర్ కులాన్ని, ప్రస్తుతం గ్రూప్-1 లో చేర్చిన మాంగ్ గరోడి కులాన్ని గ్రూప్-2 లో చేర్చాలి. గ్రూప్-3లో ఉన్న పాకి, మోటి, తోటి, రెల్లి కులాలను గ్రూప్-1 లో ఉంచాలి. నేతకాని, మహర్, హోలియదాసరి వంటి మరికొన్ని కులాలను కలిపి గ్రూప్-3గా ఏర్పాటు చేయాలి. సామాజిక, ఆర్థిక, విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో అత్యంత ప్రయోజనాలు పొందిన మాల, ఇతర కులాలన్నింటినీ కలిపి గ్రూప్-4 గా ఏర్పాటు చేయాలి" అని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎస్సీ రిజర్వేషన్లను జనాభా దామాషా ప్రకారం నాలుగు గ్రూప్‌లుగా (ఏబీసీడీ) వర్గీకరించాలనీ, ఒక వేళ వెనుకబాటుతనం ఆధారంగానే వర్గీకరణ చేస్తే ఆ సూత్రాన్నే గ్రూపు -1, గ్రూపు -2 గ్రూప్ 3లకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు .

బీమాలో వంద శాతం ఎఫ్‌డీఐలను వెనక్కి తీసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

ఇస్తున్నారని దీన్ని పెంచాల్సిన అవసరం ఉందని తెలిపారు. తక్కువ ఆదాయ వర్గాలకు బీమా కవరేజ్ ఉండేలా కనీస పాలసీ మొత్తాన్ని రూ.25 వేలకు పెంచడం దారుణమన్నారు. ఎల్ఐసీ, పాలసీదారుల మధ్య లావాదేవీలను ఆదాయపు పన్ను, జీఎస్టీ నుంచి మినహాయించాలన్నారు. ఎల్ఐసీ వడ్డీ రేట్లను తగ్గించేలా ఆదేశించాలని, ఏజెంట్లకు ఉపాధి రక్షణ కల్పించడానికి పార్లమెంటులో బిల్లును ఆమోదించాలని, ఎల్ఐసీని ప్రభుత్వ రంగ సంస్థగానే కొనసాగించాలని డిమాండ్ చేశారు.ఎల్ఐసీఏఓఐ అధ్యక్షుడు సుర్జిత్ కుమార్ బోస్ మాట్లాడుతూ దేశంలో ఉన్న 14 లక్షల మంది ఎల్ఐసీ ఏజెంట్లకు ఉపాధికి భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. దీనికి సంబంధించి గతంలోనే సీపీఐ(ఎం) ఎంపీ బాసుదేవ ఆచార్య పార్లమెంట్‌లో ప్రయివేట్ మెంబర్ బిల్లు పెట్టారని, దాన్ని చర్చకు పెట్టి ఆమోదించాలని కోరారు. అలాగే ఎల్ఐసీ పాలసీ తీసుకునే వయో పరిమితి 60 ఏండ్ల నుంచి 80 ఏండ్లకు పెంచాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ కోశాధికారి ఎం. సాయిబాబు, కార్యదర్శి కె ఎన్ ఉమేష్ మాట్లాడుతూ ఎల్ఐసీ ఏజెంట్ల సమస్యల పరిష్కారానికి కేంద్ర కార్మిక సంఘాలు ఆందోళనలో భాగస్వామ్యం కావాలని సూచించారు. ఐక్యం పోరాటాలతోనే కేంద్రం మెడలు వంచగలమని వెల్లడించారు. ఎల్ఐసీఏఓఐ ప్రధాన కార్యదర్శి పి.జి. దిలీప్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్. మంజునాథ్, అఖిల భారత ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ ఎ. సంపత్, ఎ.వి. బెల్లర్మిన్, సోమనాథ్ భట్టాచార్య, ఎం. సెల్వరాజ్, ప్రణవ్ శర్మ, మనోరంజన్ సర్కార్, గౌరీనంధి, తెలంగాణకు చెందిన తన్వీర్ కుమార్, రాంనరసయ్య, టి.శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సావిత్రి, పి.ఎన్. సుధాకరన్, ఎల్. నరసింహారావు, రవికుమార్, ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ నవీన్‌చంద్ తదితరులు మాట్లాడారు.

కృత్రిమ మేధస్సుతో సుపరిపాలన

- ఏఐపై నైపుణ్యాలను పంచుకోవడానికి భారత్ సిద్ధం :పారిస్‌లో ఏఐపై సదస్సులో ప్రధాని మోడీ

ప్రామాణికాల నిర్దేశనకు అంతర్జాతీయ స్థాయిలో ఒప్పందం



పారిస్ : కృత్రిమ మేధస్సు (ఏఐ) కోసం అంతర్జాతీయ స్థాయిలో ఒక ఒప్పందం కుదుర్చుకోవాల్సి వుందని, దీనికై ప్రపంచ దేశాలన్నీ కలిసికట్టుగా కృషి చేయాల్సి వుందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. దీనివల్ల విశ్వాసం, పారదర్శకత పెరుగుతుందని, వివక్ష రహితంగా వుంటుందని పేర్కొన్నారు. మంగళవారం పారిస్‌లో జరిగిన ఏఐ కార్యాచరణ సదస్సుకు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయెల్ మాక్రాన్‌తో పాటూ ప్రధాని మోడీ సహ అధ్యక్షత వహించారు. ఈ కృత్రిమ మేధస్సు వల్ల రాజకీయాలు, ఆర్థిక వ్యవస్థ, భద్రత, సమాజం మొత్తంగా అన్నీ మారిపోతున్నాయని అన్నారు. ఈ శతాబ్దంలో మానవాళి కోసం ఒక కోడ్‌ను ఏఐ రాస్తోందన్నారు.

"మన ఉమ్మడి విలువలను పరిరక్షించే, ముప్పులను ఎదుర్కొనే, విశ్వాసాన్ని పాదుకొల్పే మంచి పాలనను, ప్రమాణాలను నెలకొల్పేందుకు సమిష్టిగా అంతర్జాతీయ స్థాయిలో కృషి జరగాల్సిన అవసరం వుంది." అని మోడీ పేర్కొన్నారు. మంచి పరిపాలన అంటే కేవలం వచ్చే ప్రమాదాలను, ముప్పులను, శతృత్వాలను ఎదుర్కొనడమే కాదు, వినూత్నమైన ఆవిష్కరణలు జరిగేలా చూస్తూ, వాటిని కూడా పెంపొందించాల్సి వుంటుంది, పైగా ఆ ఆవిష్కరణలను అంతర్జాతీయ ప్రయోజనాలకు ఉపయోగించాల్సి వుంటుందని అన్నారు.

"సాంకేతికతను మనం ప్రజాస్వామీకరించాలి. అటువంటి సాంకేతిక పరిజ్ఞానంతో ప్రజల శ్రేయస్సే పరమావధిగా మనం పనిచేయాలి. సైబర్ భద్రత, తప్పుడు సమాచారం, డీప్ ఫేక్స్ వంటి వాటికి సంబంధించిన ఆందోళనలను కచ్చితంగా మనం పరిష్కరించుకోవాలి." అని ప్రధాని పేర్కొన్నారు.

ఎలాంటి పక్షపాతం, వివక్ష లేకుండా నాణ్యత కలిగిన డేటా సెట్‌ను అభివృద్ధిపరుచుకోవాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. విశ్వాసాన్ని, పారదర్శకతను పెంపొందించేలా ఓపెన్ సోర్స్ ఏఐ వ్యవస్థలను అభివృద్ధిపరుచుకోవాలని ఆకాంక్షించారు. స్థానికంగా వుండే వ్యవస్థల్లో ఇటువంటి సాంకేతికత పాతుకుపోయేలా వుండాలన్నారు. అప్పుడే అది సమర్ధవంతంగా, ప్రయోజనకారిగా వుంటుందన్నారు.

వైద్య రంగానికి చెందిన పారిభాషిక పదాలను ఛేదించి, సులభంగా అర్ధం చేసుకునే భాషలో వైద్య ప్రిస్కిప్షన్లను అందచేయగల సత్తా ఏఐకి వుందని చెబుతూ కృత్రిమ మేథస్సుకు వుండే సామర్ధ్యాలను మోడీ వివరించారు. ఇటువంటి సామర్ధ్యాలను పలు రంగాలకు వినియోగించుకోవచ్చన్నారు. అయితే అదే సమయంలో ఏఐకి గల పరిమితులను, వివక్షలను కూడా అర్ధం చేసుకోవాల్సిన అవసరం వుందని ఆయన స్పష్టం చేశారు.

పేద దేశాల ప్రయోజనాలకు వాడుకోవాలి

అందరికీ సమాన అవకాశాలు కల్పించడం ముఖ్యంగా ప్రపంచ పేద దేశాల్లో ఇటువంటి పరిస్థితులను సృష్టించడం సుపరిపాలన లక్ష్యమని చెప్పారు. పేద దేశాల్లో సామర్ధ్యాల కొరత వుందని, కంప్యూటర్లు, విద్యుత్, ప్రతిభ, డేటా లేదా ఆర్థిక వనరులు ఇలా పలు రంగాల్లో సరైన స్థాయిలో సామర్ధ్యం లేదన్నారు. అటువంటి చోట్ల ఈ కృత్రిమ మేధస్సు వల్ల ప్రయోజనాలు కలగాలన్నారు.

ఏఐ సాయంతో ఆరోగ్యం, విద్య, వ్యవసాయం ఇంకా అనేక రంగాలను మెరుగుపరచడం ద్వారా లక్షలాదిమంది జీవితాల్లో మార్పు తీసుకురావచ్చాన్నారు. సుస్థిర అభివృద్ధిని నెలకొల్పే లక్ష్యాలను సాధించే దిశగా ప్రయాణం సులభతరం, వేగవంతం అవుతుందన్నారు. ఇందుకోసం మనం తప్పనిసరిగా వనరులను, ప్రతిభను సమకూర్చుకుని, ఒక తాటిపైకి తేవాల్సి వుందన్నారు.

ఏఐదే భవిష్యత్ అంతా

ఏఐ వస్తే ఉద్యోగాలు పోతాయనే భయాందోళనలు ప్రజల్లో తీవ్రంగా నెలకొనడాన్ని ప్రస్తావిస్తూ, సాంకేతికత వల్ల పనేమీ అదృశ్యమై పోదు, కానీ ఆ పనితీరు మారుతుందని చరిత్ర మనకు చెబుతోందన్నారు. కొత్త కొత్త ఉద్యోగాలు సృష్టించబడతాయన్నారు. ఏఐ చాలా వేగంగా విస్తరిస్తోందన్నారు. అంతర్జాతీయంగా పరస్పరం ఆధారపడడం కూడా పెరుగుతోందన్నారు. అందువల్ల నైపుణ్యాలపై మరింత పెట్టుబడి పెట్టాల్సిన అవసరం వుందన్నారు. అలాగే మన ప్రజలకు వున్న నైపుణ్యాలను మరింత పదును పెట్టుకోవడానికి కూడా కృషి చేయాల్సి వుందన్నారు. ఏఐతో కూడిన భవిష్యత్ కోసం ఈ చర్యలు తప్పనిసరని మోడీ స్పష్టం చేశారు.

ముందంజలో భారత్

కృత్రిమ మేథస్సును అవలంబించడంలో, అలాగే డేటా గోప్యతపై సాంకేతిక-చట్టపరమైన పరిష్కారాలను రూపొందించడంలో భారత్ ముందంజలో వుందన్నారు. ప్రజా ప్రయోజనాల కోసం ఏఐ అప్లికేషన్లను అభివృద్ధిపరుస్తున్నామన్నారు. అవసరమైతే భారత్ తన అనుభవాలను, నైపుణ్యాలను పంచుకోవడానికి సిద్ధంగా వుందన్నారు. ఏఐ భవిష్యత్ అంతా ప్రజా శ్రేయస్సుకేనని మోడీ స్పష్టం చేశారు.

దలాల్ స్ట్రీట్‌కు ట్రంప్ టారిఫ్‌ల దడ



ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా ఐదో సెషన్‌లోనూ కుప్పకూలాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌ల పెంపునతో వాణిజ్య యుద్ధానికి తెరలేపడంతో దలాల్ స్ట్రీట్ బెంబేలెత్తుతోంది. ఎఫ్ఐఐలు తరలిపోవడం, రూపాయి పతనం, దేశీయంగా ఎలాంటి సానుకూలాంశాలు కానరాకపోవడంతో ఇన్వెస్టర్లు భారీ నష్టాలను చవి చూస్తున్నారు. మంగళవారం సెషన్‌లోనూ బ్యాంకింగ్, ఆటో, లోహ, ఐటి స్టాక్స్ నేల చూపులు చూడటంతో మార్కెట్లు భారీ నష్టాలను ఎదుర్కొన్నాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 1,018 పాయింట్లు లేదా 1.32 శాతం పతనమై 76,293కు దిగజారింది. ఇంట్రాడేలో ఏకంగా 1,281 పాయింట్లు క్షీణించి 76,030.59 కనిష్ఠ స్థాయిని తాకింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 310 పాయింట్లు లేదా 1.32 శాతం కోల్పోయి 23,071 వద్ద ముగిసింది. స్మాల్, మిడ్‌క్యాప్ స్టాక్స్ అమ్మకాల ఒత్తిడితో తీవ్రంగా నష్టపోయాయి. స్మాల్ క్యాప్ 3.40 శాతం, మిడ్‌క్యాప్ 2.88 శాతం చొప్పున పతనమయ్యాయి. రియాల్టీ 3.14 శాతం, ఇండస్ట్రీయల్ 2.87 శాతం, క్యాపిటల్ గూడ్స్ 2.59 శాతం, లోహ సూచీ 2.23 శాతం చొప్పున నష్టపోయాయి.

బీఎస్ఈలో లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.9 లక్షల కోట్లు పైగా హరించుకుపోయి రూ.408 లక్షల కోట్లకు పరిమితమయ్యింది. ఐదు సెషన్లలో మొత్తంగా రూ.16.97 లక్షల కోట్ల సంపద ఆవిరయ్యింది. దీంతో మదుపర్లు ఆ మొత్తాన్ని కోల్పోయినట్లయ్యింది.

సెన్సెక్స్-30 సూచీలో ఒక్క భారతీ ఎయిర్‌టెల్ మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. జొమాటో, టాటా స్టీల్, టాటా మోటార్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎల్అండ్‌టీ షేర్లు అధికంగా నష్టపోయిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. అంతర్జాతీయంగా ముడి చమురు బ్యారెల్ ధర 76 డాలర్ల వద్ద ట్రేడింగ్ కాగా.. బంగారం ఔన్సు 2932 డాలర్ల వద్ద నమోదవుతోంది. గడిచిన రెండు నెలల్లో స్మాల్ క్యాప్ స్టాక్స్ 17.5 శాతం పతనమయ్యాయి. 131 సూచీలు 52 వారాల కనిష్ఠ స్థాయిని తాకాయి.

ప్రధాన కారణాలు..

స్టీల్, అల్యూమినియం దిగుమతులపై 25 శాతం సుంకాలు విధిస్తామని ట్రంప్ ప్రకటించడంతో రెండో రోజు అంతర్జాతీయ, జాతీయ మార్కెట్లలో ప్రతికూలత నెలకొంది. విదేశీ సంస్థాగత మదుపర్లు (ఎఫ్ఐఐ) భారత మార్కెట్ల నుంచి ఈక్విటీ తరలించుకుపోవడం కొనసాగుతోంది. ఫిబ్రవరి 10న రూ.2,463 వేల కోట్ల విలువైన షేర్లను అమ్మేశారు. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 9.94 బిలియన్ డాలర్లు విలువ చేసే ఈక్విటీలను విక్రయించారు. ఫెడరల్ రిజర్వ్ ఛైర్మన్ జెరోమ్ పావెల్ టారీఫ్, ద్రవ్యోల్బణంపై సెనెట్ బ్యాంకింగ్, హౌసింగ్ అర్బన్ అఫైర్స్ కమిటీ ముందు మాట్లడనున్నారు. భవిష్యత్తులో వడ్డీ తగ్గింపునపై సంకేతాలు ఇవ్వొచ్చనే అంచనాలు ఇన్వెస్టర్లను అవిశ్వాసానికి గురి చేస్తోన్నాయి. ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించినప్పటికీ మార్కెట్లలో కనీసం జోష్ లేకపోవడం పరిశ్రమ వర్గాలను ఆందోళనకు గురి చేస్తోంది. మరోవైపు ఆర్బీఐ వడ్డీ రేట్లను తగ్గించినప్పటికీ.. బడ్జెట్‌లో మధ్య తరగతికి ఆదాయ పన్ను పరిమితిని పెంచినప్పటికీ ఆర్థిక వ్యవస్థ వృద్ధిపై పెరుగుతున్న అనుమానాలు ఇన్వెస్టర్లను అమ్మకాలకు మొగ్గు చూపేలా చేస్తోన్నాయని నిపుణులు భావిస్తున్నారు. ఇలాంటి క్లిష్ట సమయంలో రిటైల్ ఇన్వెస్టర్లు మార్కెట్లకు దూరంగా ఉండటమే మేలని అభిప్రాయపడుతోన్నారు.

జేఈఈ మెయిన్ ఫలితాల్లో తెలుగు విద్యార్థుల సత్తా

(మొదటిపేజీ తరువాయి)

వారిలో ఉన్నారు. దేశవ్యాప్తంగా 14 మంది విద్యార్థులు వంద పర్సెంటైల్ స్కోర్ సాధించారు. వారిలో రాజస్థాన్ నుంచి ఆయూష్ సింఘాల్, రజిత్ గుప్తా, సాక్షం జిందాల్, అర్నవ్ సింగ్, ఓం ప్రకాశ్ బెహెరా, కర్నాటక నుంచి కుషగ్ర గుప్తా, ఢిల్లీ నుంచి దక్ష్, హర్ష్ ఝా, ఉత్తరప్రదేశ్ నుంచి శ్రేయాస్ లోహియా, సౌరవ్, మహారాష్ట్ర నుంచి విషాద్ జైన్, గుజరాత్ నుంచి శివెన్ వికాస్ తోష్నివాల్, ఆంధ్రప్రదేశ్ నుంచి సాయి మనోజ్ఞ గుత్తికొండ, తెలంగాణ నుంచి బనిబ్రత మాజీ ఉన్నారు. దేశవ్యాప్తంగా జేఈఈ మెయిన్ మొదటి విడత పరీక్షలు ఆన్‌లైన్‌లో గతనెల 22 నుంచి 29 వరకు ఎన్టీఏ నిర్వహించింది. 13,11,544 మంది అభ్యర్థులు దరఖాస్తు చేయగా, 12,58,136 (95.93 శాతం) మంది పరీక్షలకు హాజరయ్యారు. హాజరైన వారిలో జనరల్ 4,66,358 మంది, ఈడబ్ల్యూఎస్ 1,38,699 మంది, ఎస్సీలు 1,22,845 మంది, ఎస్టీలు 39,959 మంది, ఓబీసీలు 4,90,275 మంది ఉన్నారు.

ఏప్రిల్ 1 నుంచి రెండో విడత పరీక్షలు

ఏప్రిల్ ఒకటి నుంచి ఎనిమిదో తేదీ వరకు రెండో విడత జేఈఈ మెయిన్ పరీక్షలను నిర్వహిస్తామని ఎన్టీఏ ప్రకటించింది. ఈనెల 24 వరకు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ఉంటుందని వెల్లడించింది. ఏప్రిల్ 17న జేఈఈ రెండో విడత ఫలితాలను ప్రకటిస్తుంది. జేఈఈ మెయిన్ మొదటి విడత, రెండో విడతలో రెండింటిలో వచ్చిన ఉత్తమ స్కోర్ ఆధారంగా అభ్యర్థులకు ర్యాంకులను కేటాయిస్తారు. జేఈఈ మెయిన్‌లో కనీస మార్కులు సాధించిన 2.50 లక్షల మంది అభ్యర్థులను జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు ఎంపిక చేస్తారు. మే 18న జేఈఈ అడ్వాన్స్‌డ్ రాతపరీక్షను ఎన్టీఏ నిర్వహిస్తుంది.

ఈవీఎంల డేటా జోలికి వెళ్లొద్దు

(మొదటిపేజీ తరువాయి)

కోరుతూ దాఖలైన పిటిషన్లపై కోర్టు మంగళవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా ఈ అంశంపై స్పందించాల్సిందిగా ఎన్నికల కమిషన్‌ను కోరింది. ఈ వెరిఫికేషన్ క్రమంలో డేటాను తుడిచివేయడం లేదా రీ లోడ్ చేయడం వంటి చర్యలకు దూరంగా వుండాల్సిందిగా ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపంకర్ దత్తాలతో కూడిన ప్రత్యేక బెంచ్ ఆదేశించింది. 15 రోజుల్లోగా తమ సమాధానాన్ని తెలియచేయాలని ఇసిని కోరింది. మార్చి 3వ తేదీతో ప్రారంభమయ్యే వారంలో విచారణకు వాయిదా వేసింది. ఎన్‌జీఓ అయిన అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) వేసిన పిటిషన్‌పై కోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. పాత కాగితపు బ్యాలెట్ పద్ధతికే తిరిగి మళ్లాలంటూ వచ్చిన డిమాండ్‌ను గతేగాది ఏప్రిల్ 26న సుప్రీం తిరస్కరించింది. పోలింగ్ పరికరాలన్నీ కూడా సురక్షితంగా వుంటాయని, బూత్‌ల స్వాధీనాన్ని, బోగస్ ఓటింగ్‌ను రద్దు చేస్తాయని పేర్కొంది. అయితే ఓడిపోయిన అభ్యర్థులు కావాలనుకుంటే ఇసికి ఫీజు చెలించి మైక్రో చిప్‌లను పరిశీలించుకోవడానికి అనుమతించింది. సింబల్ లోడింగ్‌యూనిట్లకు సీల్ వేయాలని వాటిని ఒక కంటైనర్‌లో పెట్టి స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరచాలని గతేడాది మే 1న కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఫలితాలు వెలువడిన 45రోజుల వరకు ఈవీఎంలను భద్రపరచాలని కోరింది. అయితే ఆ ఆదేశాలకు అనుగుణంగా ఇసి పద్ధతుల్లేవంటూ ఏడీఆర్ తన తాజా పిటిషన్‌ను దాఖలు చేసింది.

'పద్దు' కాదు.. 'పంచాయతే' ముందు..

(మొదటిపేజీ తరువాయి)

చేస్తున్నట్టు తెలిసింది. ఈ క్రమంలో అన్నీ కుదిరితే పంచాయతీ ఎన్నికలకు ఈనెల 16 లేదా 17 తేదీల్లో షెడ్యూల్ విడుదలయ్యే అవకాశముంది. వివిధ అభివృద్ధి పనులు, ఇతర రాష్ట్రాల పర్యటనలు, ఎన్నికల హడావుడితో బిజీగా ఉన్నప్పటికీ సీఎం రేవంత్ ఎన్నికల ప్రక్రియపైనా పూర్తి స్థాయిలో దృష్టి కేంద్రీకరించారని అధికారిక వర్గాలు తెలిపాయి. ఇప్పటికే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన కార్యనిర్వహక శాఖ పని పూర్తయిందని ఆయా వర్గాలు ఈ సందర్భంగా పేర్కొన్నాయి. సీఎం, మంత్రివర్గం నుంచి అనుమతిరాగానే పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలవుతుందని వివరించాయి. దీంతోపాటు స్థానిక సంస్థలకు సంబంధించిన కీలకమైన రిజర్వేషన్ల అంశం తుది దశకు వచ్చినట్టు తెలుస్తోంది. ఇటీవల మంత్రి సీతక్క నిర్వహించిన సమావేశంలో ఇదే విషయాన్ని అధికారులు స్పష్టం చేశారు. ప్రభుత్వ సూచనలు, ఆలోచనలకు అనుగుణంగా తుది జాబితాను రూపొందించేందుకు మరో నాలుగు రోజులు సమయమివ్వాలంటూ వారు కోరారు. ఈ నేపథ్యంలోనే సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించేందుకు నిర్ణయించారు. బుధవారం హైదరాబాద్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఆయన పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులతో భేటీ కానున్నారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణే ప్రధాన ఎజెండాగా ఈ సమావేశం కొనసాగనుంది.

గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్యం అందించాలి

- పీఏసీ చైర్మెన్ అరికపూడి గాంధీ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సదుపాయాలను మెరుగుపరచాలని ప్రజా పద్దుల సంఘం (పీఏసీ) చైర్మెన్ అరికపూడి గాంధీ అధికారులకు సూచించారు. ప్రజా ఆరోగ్యానికి సంబంధించి వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖకు ఎంతో ప్రాముఖ్యత ఉందని చెప్పారు. తద్వారా గ్రామీణ ప్రాంతాల్లో వైద్యం మరింత సమర్ధవంతంగా అందించాలని కోరారు. మంగళవారం హైదరాబాద్‌లోని అసెంబ్లీ కమిటీ హాల్‌లో రాష్ట్రంలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, నూతన ఆస్పత్రుల నిర్మాణం, ఆస్పత్రుల్లో మౌలిక వసతులు, నూతన మెడికల్ కాలేజీల నిర్మాణం, ఔషధాల పంపిణీ, డాక్టర్లు, సిబ్బంది సమస్యలు, పీజీ సీట్ల వివరాలు, మెడికల్ హెల్త్ తదితరాంశాలపై చర్చించారు. చైర్మెన్ అరికెపూడి గాంధీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి, గంగుల కమలాకర్, అహ్మద్ బిన్ అబ్దుల్ బలాల, టి.భానుప్రసాద్‌రావు, ఎల్. రమణ, సత్యవతి రాథోడ్, అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వి. నరసింహాచార్యులు, ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ పి. మాధవి, సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ రాకేశ్ సి. సజ్జన్, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ సెక్రటరీ క్రిస్టినా జడ్ చోంగ్తు, కమిషనర్ ఆర్.వి. కర్ణన్ తదితర ఉన్నతాధికారులు హాజరయ్యారు. వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి తగినంత సమాచారం లేదని బీఆర్ఎస్ సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనికి నిరసనగా పీఏసీ సమావేశం నుంచి బీఆర్ఎస్ సభ్యులు వాకౌట్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా వైద్యం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదని విమర్శించారు.

బర్డ్ ఫ్లూ నివారణ చర్యలు తీసుకోండి

- జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వ ఆదేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బర్డ్ ఫ్లూ బారిన పడి కోళ్లు చనిపోకుండా నివారణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను ప్రభుత్వం ఆదేశించింది. బర్డ్ ఫ్లూ (హైలీ పాథోజెనిక్ ఏవియన్ ఇన్ఫ్లుయెంజా-హెచ్‌పీఏ) వ్యాధి కోళ్లలో ప్రబలుతున్న నేపథ్యంలో జీవ భద్రత ప్రమాణాలు బలోపేతం చేసి కోళ్లను కాపాడాలని ఇది వరకే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను కోరిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్ర పశుసంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్ జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. వ్యాధిబారిన పడిన కోళ్ల రవాణాను నివారించాలనీ, అదే సమయంలో మరణించిన కోళ్ల నుంచి వ్యాధి మరింత ప్రబలకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అసాధారణంగా కోళ్లు మరణిస్తే ఆ సమాచారాన్ని వెంటనే పశు సంవర్ధక శాఖ అధికారులు, సిబ్బందికి తెలపాలని కోరారు. జిల్లా స్థాయిలో అటవీ శాఖ, పోలీస్, వైద్యారోగ్యశాఖ, పశుసంవర్ధక శాఖలతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి ఇతర రాష్ట్రాల నుంచి ఈ వ్యాధి మన రాష్ట్రంలో ప్రవేశించకుండా నివారణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈపీఎఫ్ 95 పెన్షనర్ల ధర్నా

- పెన్షన్ రూ.9 వేలతోపాటు డీఏ చెల్లించాలి



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

డీఏతో రూ.9 వేలు పెన్షన్ చెల్లించాలని ఈపీఎస్-95 పెన్షన్‌దారులు డిమాండ్ చేశారు. మంగళవారం నాడిక్కడ జంతర్ మంతర్ వద్ద ఆలిండియా ఈపీఎఫ్ పెన్షనర్స్ అసోసియేషన్ కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. హైయ్యర్ పెన్షన్ మజూరు చేయాలని, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్యానికి హెల్త్‌కార్డులు, సీనియర్ సిటిజన్‌లకు రైల్వే రాయితీ ఇవ్వాలనే డిమాండ్లతో ప్లకార్డులు చేబూని నినాదాల హోరెత్తించారు. ఈ ధర్నాకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కేరళ, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, హర్యానా, ఢిల్లీ, పుదుచ్చేరి రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి వేలాది మంది పెన్షనర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం ప్రధాన కార్యదర్శి అతుల్ దిఘే మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 75 లక్షల మంది ఈపీఎఫ్ పెన్షనర్లు ఉన్నారని, వారిలో 35 లక్షల మందికి కనీసం రూ.వెయ్యి కూడా పెన్షన్ అందని పరిస్థితులున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రూ.9 వేలు పెన్షన్ ఇవ్వాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా డీఏ ఇవ్వాలని డిమాండ్ చేశారు. జీవో 609ని రద్దు చేయాలని, మొత్తం వేతనానికి పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. వైద్య సదుపాయం కల్పించాలని, నిత్యావసర వస్తువులను రేషన్ షాపుల ద్వారా అందించాలని కోరారు. ఈపీఎఫ్ నిధిని ప్రయివేటీకరణ చేయొద్దన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ డి. మోహనన్, ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ ఏపీ ప్రధాన కార్యదర్శి కె. సత్తిరాజు, తెలంగాణా నుంచి జనార్దనరెడ్డి, తమిళనాడు నుంచి బాబు, ఏపీఆర్‌పీఏ రాష్ట్ర కార్యదర్శి సుధాకర్ రావు, ఆలిండియా ట్రాన్స్‌పోర్ట్ యూనియన్ నాయకులు ఆర్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఈ పెద్దోళ్లున్నా రే..!

(మొదటిపేజీ తరువాయి)

దానిని వాడకుండా వదిలేస్తున్న వృద్ధులు 20 శాతం మంది ఉన్నారట. ఉదాహరణకు మధుమేహ (చక్కెర) వ్యాధితో బాధపడుతున్న వారు, హృద్రోగ సమస్యలు ఉన్న వారు రక్తం పలచబడే మందులను (ఆస్ప్రిన్ లేదా క్లాపిడోగ్రెల్) విధిగా వాడాల్సి ఉంటుంది. అలాగే ఆస్టియో ఆర్థరైటిస్‌తో బాధ పడేవారు కాల్సియుమర్ విటమిన్ డీని వాడాలి. అయితే ప్రిస్కిప్షన్‌లో లేవన్న కారణంతో 20 శాతం మంది వృద్ధులు వీటిని వాడకుండా వదిలేస్తున్నారు.

వైద్యుల సూచనతో నిమిత్తం లేకుండా చాలా మంది విచక్షణారహితంగా నొప్పి నివారణ మందులు వాడుతుంటారు. జ్వరం వస్తే పారాసిటమాల్ మాత్ర వేసుకుంటారు. ఇన్‌ఫెక్షన్, డయేరియాతో బాధ పడేవారు యాంటీబయటిక్స్ వాడతారు. అయితే వైద్యుల సలహా తీసుకోకుండానే వీటిని వినియోగించడం నిత్యకృత్యమై పోయింది.

అందరికీ అందని 'ఉపశమన' మందులు


ఉండడం కూడా దీనికి కారణం. ఉదాహరణకు మార్ఫిన్ అనే మందు వినియోగంపై పలు ఆంక్షలు అమలులో ఉన్నాయి. ఎకాన్సర్ జర్నల్‌లో ప్రచురితమైన తాజా అధ్యయనం ప్రకారం దేశంలో ఉపశమన మందుల వినియోగ ఆవశ్యకత పెరుగుతోంది. కాబట్టి మార్ఫిన్ వంటి నొప్పి నివారణ మందుల లభ్యతను పెంచాల్సిన అవసరముందని పరిశోధకులు సూచించారు. ఒత్తిడి, నొప్పి, ఆందోళన, వాంతులు వంటి వ్యాధుల నుంచి ఉపశమనం కలిగించేందుకు ఐఏహెచ్‌పీసీ అనే అంతర్జాతీయ సంస్థ 22 అత్యవసర ఔషధాలను సూచించింది. కిడ్నీ, కాలేయం వంటి అవయవాలు విఫలం కాకుండా చేసే మందులు కూడా ఉంటాయి. అలాగే క్యాన్సర్ నివారణకూ మందులు ఉన్నాయి. ఇలాంటి ఉపశమన మందులను మరింతగా అందుబాటులోకి తేవాలని నిపుణులు సూచించారు.

మార్ఫిన్ వంటి నొప్పి నివారణ మందుల ఉత్పత్తిలో ప్రపంచంలోనే భారత్ రెండో స్థానంలో ఉంది. కానీ మన దేశంలో ఉత్పత్తి అవుతున్న మార్ఫిన్‌లో మూడు శాతం కంటే తక్కువగానే దేశీయంగా వినియోగం అవుతోంది. ప్రభుత్వం విధించిన కఠిన ఆంక్షలే దీనికి కారణం. మన దేశంలో కేరళలో అత్యుత్తమ 'ఉపశమన' చికిత్స అందుబాటులో ఉంది. దేశ సగటు కంటే కేరళలో మార్ఫిన్ వినియోగం 14 రెట్లు అధికం.

సెక్షన్ 3 వర్సెస్ సెక్షన్ 89

13న 'సుప్రీం'లో వాదనలు

- నీటి పంపకాలు సెక్షన్ 3 మేరకే జరగాలి : టీజీ
- సెక్షన్ 89తో ప్రాజెక్టుల వారిగా కేటాయింపులు : ఏపీ
- రసకందాయంలో జలవనరుల గొడవ



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

కృష్ణా జలాల పంపకాల పంచాయితీ రచ్చకెక్కింది. ట్రిబ్యునల్‌ను దాటి దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తలుపుతట్టింది. ఈ జలాల్లో ఒక్క బొట్టు కూడా వదులుకోరాదని తెలుగు రాష్ట్రాలు నిర్ణయించుకున్నాయి. ఢీ అంటే ఢీ అనేలా వ్యవహరిస్తున్నాయి. న్యాయ పోరాటానికి సంసిద్ధమయ్యాయి. నిర్దేశిత చట్టాలతో పాటు ఏపీ జలచౌర్యాన్ని శాటిలైట్ చిత్రాలతోసహా సుప్రీంకోర్టు దష్టికి తీసుకువచ్చేందుకు తెలంగాణ విశ్వప్రయత్నాలు చేస్తున్నది. రాష్ట్ర పునర్విభజన చట్టంలోని సెక్షన్ 89 మేరకు నీటి కేటాయింపులు జరగాలని ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్‌ను వ్యతిరేకిస్తూ ఈనెల 13న (శుక్రవారం) వాదనలు వినిపించాలని రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేసింది. కృష్ణా జలాలకు సంబంధించి సెక్షన్ 89 మేరకు వాదనలు విని ప్రాజెక్టుల వారిగా నీటిని కేటాయించాలని ఏపీ చేసిన విజ్ఞప్తులను కృష్ణా ట్రిబ్యునల్ రెండు నెలల క్రితం ఇచ్చిన తన తీర్పులో తోసిపుచ్చిన విషయం విదితమే. దీంతో తాజాగా ఏపీ సర్కారు సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

ఈమేరకు స్పెషల్ లీవ్ పిటిషన్(ఎస్‌ఎల్‌పీ) వేయగా శుక్రవారం ఆ పిటిషన్ కోర్టు బెంచ్ ముందుకు రానుంది. ఈ విషయంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వాదనలు వింటామని సుప్రీం చెప్పిన సంగతి తెలిసిందే. అంతరాష్ట్ర నదీ జలాల వివాద చట్టం 1956 సెక్షన్ 3 మేరకు వాదనలు ఉండాలని కృష్ణా ట్రిబ్యునల్‌లో తెలంగాణ వినిపించిన వాదనలకు ట్రిబ్యునల్ అంగీకరించింది. అయితే ఈ సెక్షన్ మేరకు అందుబాటులో ఉన్న నదిజలాలు, పరివాహక ప్రాంతాలను, ప్రజల అవసరాలను దష్టిలో పెట్టుకుని పంపిణీ చేయాల్సి ఉంటుంది. ఈ సెక్షన్ మేరకు నీటి పంపకాలు జరిగితే తెలంగాణలో 68 శాతం ఉన్న కృష్ణా పరివాహక ప్రాంతంతో సమూరు 789 టీఎంసీల నీటివాటా పొందే అవకాశాలున్నాయి.

అంతరాష్ట్ర నదీ జలాల వివాద చట్టం 1956 సెక్షన్ 3 మేరకు వాదనలు వినిపించేందుకు చట్టాలు అనుకూలంగా ఉన్నాయని సర్కారు అంచనా వేస్తున్నది. ఈ చట్టం పార్లమెంట్‌లో రూపొందించి రాజ్యాంగ సవరణతో రూపుదిద్దుకుంది. అయితే రాష్ట్ర పునర్విభజనలో పేర్కొన్న సెక్షన్ 89 తాత్కాలికమైందనీ, సెక్షన్ 3 అమల్లో ఉండగా 89కు విలువలేదంటూ వాదనలు వినిపించేందుకు తెలంగాణ సమాయత్తమైంది. జాతీయ స్థాయిలో సెక్షన్ 3 మేరకే వాదనలు జరుగుతున్నాయని తెలంగాణ చెబుతున్నది. నర్మద, కావేరి, పెరియార్, మహానది, మాండవి, రావి, బియాస్ నదుల నీటి పంపకాలపై సెక్షన్ 3, 1956 చట్టం మేరకే పరిష్కారాలు లభించాయంటూ తెలంగాణ పేర్కొంటూ వాదనలు చేయనుందని సమాచారం.

అఫిడవిట్ సైతం సుప్రీంలో దాఖలు చేసే అవకాశముంది. ఈ నేపథ్యంలో కృష్ణా, గోదావరి నదుల నీటివాటాలో ఏపీ చేసిన అన్యాయంతో తెలంగాణ జలప్రయోజనాలు తీవ్రంగా దెబ్బతిన్నాయనే ఆరోపణలు, విమర్శలు ఇప్పటికే ఉన్నాయి. అప్పట్లో కృష్ణా జలాలను పాత ట్రిబ్యునల్ కేవలం ఒక్క సంవత్సరానికే వాటాలు నిర్ణయిస్తే, అదే ఇప్పటికీ కొనసాగుతుండటంతో తెలంగాణ కేవలం 299 టీఎంసీల నీటిని మాత్రమే ఏండ్లుగా ఉపయోగించుకుంటున్నదనే అంశాన్ని కోర్టు దష్టికి తీసుకురానుంది.

ప్రాజెక్టుల వారిగా నీటి కేటాయింపులు చేస్తే నిర్మాణంలోని ప్రాజెక్టులు, నిర్మించబోయే ప్రాజెక్టులకు నీటి సమస్య ఏర్పడుతుందని తెలంగాణ అంటున్నది. తరతరాల నుంచి తెలంగాణకు నీటి వనరుల పంపకాల్లో జరిగిన అన్యాయాన్నీ, నష్టాన్ని అధిగమించాలంటే సెక్షన్ 3 మేరకు మొత్తం జలవనరుల్లో వాటాలు పంచాలని తెలంగాణ సుప్రీంకోర్టు దష్టికి తీసుకురానుంది.

వేసవి ప్రణాళిక పక్కా అమలు చేయండి

- కరెంటు సమస్యల పరిష్కారం కోసం 1912 ఫోన్ నెంబర్‌కు ప్రచారం కల్పించండి
- ఉత్తమ సేవలు అందించే సిబ్బందికి పురస్కారాలు
- అధికారులకు విద్యుత్‌శాఖ మంత్రి భట్టి ఆదేశం



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రానున్న వేసవిలో ఎలాంటి విద్యుత్ అంతరాయాలు లేకుండా పక్కా ప్రణాళికతో సరఫరా కొనసాగించాలని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్‌శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారుల్ని ఆదేశించారు. కరెంటు సమస్యల పరిష్కారం కోసం 1912 ఫోన్ నెంబర్‌కు విస్తృత ప్రచారం కల్పించి, వినియోగదారులకు సేవలు అందించాలని చెప్పారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచే విద్యుత్ ఉద్యోగులకు ప్రత్యేక అవార్డులు ఇస్తామన్నారు.

మంగళవారంనాడిక్కడి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో విద్యుత్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వచ్చే వేసవిలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరిగే అవకాశాలున్నాయని చెప్పారు. రాష్ట్రంలో ఇప్పటికే 16వేల మెగావాట్ల డిమాండ్‌ను దాటిపోయామనీ, అందువల్ల భవిష్యత్ అవసరాల ఏర్పాట్లు మరింత ప్రణాళికతో, పటిష్టంగా ఉండాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఏ సమస్య వచ్చినా వెంటనే పై అధికారికి ఫోన్ చేయాలనీ, ఆయన స్పందించని పక్షంలో ఆ పై అధికారికీ, అక్కడా స్పందన లేకుంటే నేరుగా తనకే ఫోన్ చేయవచ్చని తెలిపారు. సిబ్బందికి క్షేత్రస్థాయిలో అవసరమైన వసతులు, సౌకర్యాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

హైదరాబాద్ నగరంలో ఎమర్జెన్సీ వాహనాల ద్వారా కొనసాగుతున్న విద్యుత్ సేవలు, గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరింపచేయాలని ఆదేశించారు. మార్చి 1వ తేదీ నాటికి సబ్‌స్టేషన్ల నిర్మాణ పనులు పూర్తి చేసుకోవాలన్నారు. 1912 సేవల గురించి వినియోగదారులకు ఎస్‌ఎమ్‌ఎస్‌ల రూపంలో సమాచారం ఇవ్వాలనీ, కరెంటు బిల్లులపైనా ఆ వివరాలు ముద్రించాలని చెప్పారు. సమావేశంలో ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్‌కుమార్ సుల్తానియా, టీజీఎస్‌ట్రాన్స్‌కో సీఎమ్‌డీ కృష్ణభాస్కర్, టీజీఎస్పీడీసీఎల్ సీఎమ్‌డీ ముషారఫ్ అలీ, ఇంధనశాఖ ఓఎస్డీ సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి 2480 దరఖాస్తులు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణికి మొత్తం 2480 దరఖాస్తులు అందాయి. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు 139, విద్యుత్ శాఖకు 110, రెవెన్యూశాఖకు 36, ప్రవాసి ప్రజావాణికి 01, ఇందిరమ్మ ఇండ్ల పథకం కోసం 2130 దరఖాస్తులు వచ్చాయి, ఇతర శాఖలకు 64 దరఖాస్తులు అందినట్టు అధికారులు తెలిపారు.

ఈపీఎస్ పెన్షన్ స్కీంకు సవరణలు చేయాలి

ఆల్ ఇండియా కన్వీనింగ్ కమిటీ చైర్మెన్ ఎంఎన్ రెడ్డి, తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి



నవతెలంగాణ-అంబర్‌పేట

ఈపీఎస్ పెన్షన్ స్కీంకు సవరణలు చేయాలని, పెన్షనర్లు గౌరవంగా బతికేలా చూడటం ప్రభుత్వ బాధ్యత అని ఆల్ ఇండియా కన్వీనింగ్ కమిటీ చైర్మెన్ ఎంఎన్ రెడ్డి, తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పాలకుర్తి కృష్ణమూర్తి అన్నారు. పెన్షనర్స్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నేషనల్ కో ఆర్డినేషన్ కమిటీ ఆఫ్ ఈపీఎస్ పెన్షనర్స్ అసోసియేషన్ పిలుపు మేరకు తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ బర్కత్‌పురాలోని ఈపీఎఫ్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎన్ రెడ్డి మాట్లాడుతూ.. కరువు భత్యంతో కూడిన కనీస పెన్షన్ రూ.9వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల కష్టార్జితాన్ని కార్పొరేట్లపరం చేయొద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. హయ్యర్ పెన్షన్ మంజూరు చేయడంలో జాప్యాన్ని నివారించాలని, కొర్రీలు వేయొద్దని, హయ్యర్ పెన్షన్‌ను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పాలకుర్తి కృష్ణమూర్తి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం పెన్షన్‌లో లోపాలు పెట్టి ఆ సొమ్మును కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పాలని చూస్తోందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా తన ఆలోచనాబుద్ధిని మార్చుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం కూడా పెన్షనర్లకు ఇబ్బందులు లేకుండా సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఈపీఎఫ్‌ఓ హైదరాబాద్ ప్రాంతీయ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.నరహరి, కన్వీనర్ ఎస్.బ్రహ్మాచారి, ఎస్.సోమయ్య, నరహరి, కమతస్ నర్సప్ప, జి.రాజారాం ఎల్.అరుణ, యు.చెన్నకేశవులు, ఎం.శంకర్రావు, కె.రాధాకృష్ణ, బి.రామారావు, టి.బాల గంగాధర్, బిజేఎం రెడ్డి, మస్తాన్‌రావు, జి.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఏసీబీకి చిక్కిన ధరూర్ ఎస్ఐ

- ఓ కేసు నుంచి తప్పించేందుకు రూ.70వేలు డిమాండ్
- రూ.30వేలు తీసుకుంటుండగా పట్టుకున్న అధికారులు



నవతెలంగాణ-ధారూర్

ఓ వ్యక్తిని కేసు నుంచి తప్పించేందుకు రూ.30వేలు లంచం తీసుకుంటుండగా వికారాబాద్ జిల్లా ధరూర్ ఎస్ఐ వేణుగోపాల్‌గౌడ్‌ను ఏసీబీ అధికారులు మంగళవారం పట్టుకున్నారు. ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎస్ఐ వేణుగోపాల్‌గౌడ్ గతంలో బషీరాబాద్ ఎస్ఐగా విధులు నిర్వహించాడు. ఇటీవల బదిలీలో భాగంగా ధరూర్‌కు వచ్చాడు. మండల పరిధిలోని నాగసముందర్ గ్రామానికి సంబంధించిన భూ వివాదం కేసు పీఎస్‌కు వచ్చింది. ఈ కేసులో ఓ వర్గానికి మద్దతుగా మరో వర్గానికి చెందిన వ్యక్తిపై కేసు నమోదు చేస్తానని ఎస్ఐ బెదిరించాడు. అతన్ని రెండ్రోజుల పాటు పీఎస్‌కు రప్పించి, ఇబ్బంది పెట్టాడు. ఈ క్రమంలో అతన్ని కేసు నుంచి తప్పించాలంటే రూ.70వేలు లంచం ఇవ్వాలని ఎస్ఐ డిమాండ్ చేశాడు. దాంతో రూ.30వేలు ఇచ్చేందుకు బాధితుడు ఒప్పుకున్నాడు. అనంతరం ఈ విషయాన్ని బాధితుడు ఏసీబీ అధికారుల దృష్టికి తీసుకెళ్లాడు. మంగళవారం ధారూర్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐకి బాధితుడు రూ.30వేలు లంచం ఇస్తుండగా.. ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. పీఎస్‌లో ఎస్ఐని ఏసీబీ అధికారులు విచారించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు అధికారులు తెలిపారు. ఎస్ఐ వేణుగోపాల్‌గౌడ్.. జనవరి 26 గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఎస్ఐగా అవార్డు తీసుకోవడం గమనార్హం.

రైతుల సంక్షేమానికి రూ. 55,256 కోట్ల వ్యయం

- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మెన్ డాక్టర్ జి.చిన్నారెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం రైతులకు అన్ని రంగాల్లోనూ పెద్దపీట వేస్తున్నదనీ, రైతుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మెన్ డాక్టర్ జి.చిన్నారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే రైతుల సంక్షేమం కోసం రూ. 55,256 వేల కోట్లు వ్యయం చేసిందని తెలిపారు. రైతు భరోసా ద్వారా సుమారు రూ.40 వేల కోట్లను రైతుల ఖాతాలో నేరుగా జమ చేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుందని పేర్కొన్నారు. మొదటి పంట కాలంలో 25 లక్షల 36 వేల మంది రైతులకు రూ. 20,617 వేల కోట్లు రుణ మాఫీ చేసిందని గుర్తుచేశారు. రైతులకు మంచి చేయాలనే తపనతో రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం తపిస్తోందనీ, అందుకు అనుగుణంగా కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతున్నదని పేర్కొన్నారు. పదేళ్లపాటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ రైతులను పట్టించుకున్న పాపాన పోలేదని, రైతుల కోసం చేసింది ఏమీ లేదని విమర్శించారు.

విద్యుత్ వైర్లు తగిలి వృద్ధుడి మృతి

- కూరగాయల తోట చుట్టూ విద్యుత్ తీగలు

నవతెలంగాణ-కాసిపేట

మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం దేవాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కోనూర్ గ్రామంలో మంగళవారం కూరగాయల తోట చుట్టూ వేసిన విద్యుత్ వైర్లు తగిలి అంకటి మల్లయ్య(65) మృతిచెందాడు. ఎస్ఐ ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం.. అంకటి మల్లయ్య మంగళవారం గేదె కనిపించడం లేదని వెతుక్కుంటూ వెళ్లాడు. అదే గ్రామానికి చెందిన అంకటి రాజయ్య పెరట్లో కూరగాయలు పండిస్తున్నాడు. దాని చుట్టూ జీ వైర్ అమర్చి విద్యుత్ సరఫరా పెట్టాడు. అటుగా వెళ్లిన బర్రె విద్యుత్ షాక్‌కు గురై మృత్యువాతపడింది. అదే దారిలో గేదెను వెతుక్కుంటూ వెళ్లిన మల్లయ్య కూడా కరెంట్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందాడు. ఇందుకు కారణమైన వారిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని మృతుడి కుటుంబీకులు అధికారులను కోరారు. మందమర్రి సీఐ శశిధర్‌రెడ్డి సంఘటనా స్థలాన్ని పరిశీలించి విచారణ చేపట్టారు. మృతుడి కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టారు. అంకతి రాజయ్యను రిమాండ్‌కు పంపామని సీఐ వివరించారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనపై చర్చకు సిద్ధమా?

- కేటీఆర్‌కు మహేష్‌కుమార్‌గౌడ్ సవాల్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్



పదేండ్ల బీఆర్ఎస్ పాలన, ఏడాది కాంగ్రెస్ పాలనపై చర్చకు సిద్ధమా? అంటూ టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మాజీ మంత్రి కేటీఆర్‌కు సవాల్ విసిరారు. ఉత్తర కుమారుడి ప్రగల్భాలు పలకడం ఆపేసి... దమ్ముంటే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయాలని డిమాండ్ చేశారు. చెల్లి, బావ ఇచ్చిన షాక్‌తో కేటీఆర్‌కు మతిభ్రమించిందనీ, అందుకే ఇష్టమెచ్చినట్టు మాట్లాడుతున్నారని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ లోపాయికారీ ఒప్పందంపై చర్చకు సిద్ధం కావాలని కోరారు. బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ చర్చకు ఎక్కడికి రమ్మన్నా వస్తానని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి గురించి మాట్లాడే నైతిక అర్హత కేటీఆర్‌కు లేదని స్పష్టం చేశారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంలో ప్రజలు గుండు సున్నాతో బుద్ధి చెప్పిన విషయం మరిచిపోయారా? అని గుర్తు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ గాడిద గుడ్డు వస్తుందని తెలిసే... బీఆర్ఎస్ ఇప్పటివరకు అభ్యర్థులను ప్రకటించలేదని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పదేండ్ల విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని సీఎం రేవంత్, మంత్రుల బృందం పునర్వికాసం వైపు నడిపిస్తోందని చెప్పారు. మూడు ముక్కలుగా చీలిన బీఆర్ఎస్...వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి తెలంగాణ రాజకీయ ముఖ చిత్రంలో కనిపించబోదని ఆయన పేర్కొన్నారు.

ఆ డిమాండ్లు కోర్టు తీర్పునకు వ్యతిరేకం

- గిల్లి పంచాయితీ చేయడం మానుకో : మందకృష్ణకు సతీష్ మాదిగ కౌంటర్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ముందు ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పెట్టిన డిమాండ్లు సుప్రీంకోర్టు తీర్పునకు వ్యతిరేకమని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఎంఆర్‌పీఎస్ ఫౌండర్ నేత దేవని సతీష్ మాదిగ తెలిపారు. గిల్లి పంచాయితీ చేయడం మానుకోవాలని మందకృష్ణకు సూచించారు. ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారమే జరిగిందని ఒక ప్రకటనలో ఆయన అభిప్రాయపడ్డారు. దీన్ని స్వాగతిస్తూనే ఆయన బుడగ జంగాల జనాభా 1.1 లక్షలకు ఒక శాతం రిజర్వేషన్ ఇచ్చారని తెలిపారు. అదే విధంగా నేతకాని కులం 1.33 లక్షల జనాభాకు ఒక శాతం ఇచ్చి 'డీ' గ్రూప్ చేయమంటూ అడుగుతున్నారని పేర్కొన్నారు. ఇది సుప్రీం కోర్టు తీర్పుకు విరుద్ధమని తెలిపారు. ఆయన సూచన మేరకు 'డీ' గ్రూప్ చేస్తే సుప్రీం కోర్టు వర్గీకరణ అంశాన్ని పక్కపెడుతున్నట్టేనని ఆందోళన వ్యక్తం చేశారు. కుల జనాభా ప్రకారం వర్గీకరణ చేయమంటూ సుప్రీంకోర్టు చెప్పలేదని స్పష్టం చేశారు. ఇప్పటికిప్పుడు రిజర్వేషన్ల సంఖ్యను పెంచడం సాధ్యం కాదని తెలిపారు. రిజర్వేషన్ల స్లాబ్ 50 శాతం ఉన్నందున ఇప్పటికిప్పుడు పెంచడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. మందకృష్ణ మాటలు, డిమాండ్లు వర్గీకరణకు వ్యతిరేకంగా ఉన్నాయని విమర్శించారు.

డంపింగ్ యార్డ్ ఏర్పాటును రద్దుచేయాలి



గుమ్మడిదలలో పాడి పశువులతో ర్యాలీ

- కొత్తపల్లిలో ట్యాంక్ ఎక్కి నిరసన.. మోకాళ్లపై దీక్షలు
- ఊరూరా ర్యాలీలు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి/ గుమ్మడిదల

ప్యారానగర్ శివారులో చెత్త డంపింగ్ యార్డ్ ఏర్పాటును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలో రైతులు వినూత్న పద్ధతిలో నిరసన వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డ్‌ను ఏర్పాటు చేయడం వల్ల తమ బతుకులతో పాటు పాడి పరిశ్రమ, వ్యవసాయంలో కీలకంగా ఉన్న గేదెలు, పశువుల మనుగడ సైతం ప్రశ్నార్థకం అవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తూ మంగళవారం పాడి పశువులతో కలిసి నిరసన ర్యాలీ నిర్వహించారు. గేదెల శరీరంపై "డంప్ యార్డ్ వద్దు.. మా కడుపు కొట్టొద్దు" అనే నినాదాలు రాశారు. అట్టి గేదెలు ర్యాలీలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గేదెలు, పశువులు, ఇతర జీవాలను సైతం డంపింగ్ యార్డ్ వ్యతిరేక ర్యాలీకి తీసుకువచ్చారు.

మున్సిపల్ కేంద్రంలో భారీగా మోహరించిన ప్రత్యేక పోలీస్ బలగాలతో పాటు సివిల్ పోలీసుల పహారా మధ్య పాడి పశువులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. అదే విధంగా డంపింగ్ యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ చుట్టూ ఉన్న 13 గ్రామాల్లోనూ ఆందోళనలు మొదలవుతున్నాయి. కొత్తపల్లి, నల్లవల్ల, గుమ్మడిదల ఇతర గ్రామాల్లో ఎక్కడికక్కడ ఊరేగింపులు నిర్వహించారు. డంపింగ్‌యార్డ్ రద్దు చేయాలని నినాదాలు చేస్తూ మహిళలు, విద్యార్థులు, యువకులు, రైతులు, వృత్తిదారులు తదితరులు పెద్ద ఎత్తున నిరసన ర్యాలీల్లో పాల్గొన్నారు. కొత్తపల్లి గ్రామంలో మోకాళ్లపై నిల్చుండి దీక్షలో పాల్గొనగా, కొందరు నీళ్ల ట్యాంక్ ఎక్కి డంపింగ్ యార్డ్ రద్దు చేయాలని బ్యానర్ చూపుతూ నిరసన తెలిపారు. గుమ్మడిదలలో రైతుల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. డంపింగ్ యార్డ్ వ్యతిరేక ఉద్యమం 7వ రోజుకు చేరడంతో గ్రామాల్లో వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు ఊపందుకున్నాయి. గుమ్మడిదలలో సమావేశమైన జేఏసీ నేతలు డంపింగ్ యార్డ్ రద్దు కోసం చేపట్టిన ఆందోళన, పోరాట కార్యక్రమాల్ని ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఎలాంటి అసాంఘిక చర్యలకు పాల్పడొద్దని కోరారు. ప్రజా జీవనానికి విఘాతం కలిగించే ఆందోళనలు చేపట్టొద్దని తెలిపారు. ఆయా గ్రామాల్లో ప్రశాంతంగా ఆందోళనలు చేపట్టాలని జేఏసీ అధ్యక్షులు జైపాల్‌రెడ్డి కోరారు. గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో నాయకులు గోవర్ధన్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, రవిందర్‌రెడ్డి, నాగయ్య, అంజనే యులు, అనిల్, ఫయాజ్ షరీఫ్, చాలప మధు, బొడ్డు రాజశేఖర్, పెద్దంగాల మహేష్, హు సేన్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాల్లో నైతిక విలువలు పాటించాలి

- కులాల మధ్య విద్వేషాలు పెంచేలా మాట్లాడొద్దు
- మదర్ డెయిరీని కాపాడుకోవాలి : తెలంగాణ శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



అధికారంలో ఉన్నప్పుడు ఒకలా, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరోలా మాట్లాడటం మంచిది కాదు.. రాజకీయాల్లో నైతిక విలువలు పాటించాలి.. అని తెలంగాణ శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని తన నివాసంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా తెలంగాణలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల గణన సర్వే నిర్వహించడం చారిత్రాత్మక నిర్ణయమని చెప్పారు. ఈ సర్వేలో 97 శాతం మంది ప్రజలు తమ వివరాలను నమోదు చేసుకున్నారని తెలిపారు. ఓటర్ల జాబితా ఆధారంగా సర్వే లెక్కలు సరిగ్గా లేవనడం కరెక్ట్ కాదన్నారు. ఓటర్ లిస్ట్‌కి, సర్వే లెక్కలకు తేడా ఉంటుందని, ఒక వ్యక్తి రెండు చోట్లా ఓటు హక్కు కలిగి ఉన్నారని అన్నారు. ఓటర్ లిస్ట్‌ను ఆధార్‌కి అనుసంధానం చేస్తే కరెక్ట్‌గా లెక్కలు వచ్చేవన్నారు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం సర్వే లెక్కలు తప్పుల తడఖా అని విమర్శలు చేయడం సబబు కాదన్నారు. ప్రభుత్వం చేసిన కృషిని ఏ పార్టీ వారైనా అభినందించాలన్నారు. 3 లక్షల కుటుంబాలు సర్వే అధికారులకు వివరాలు ఇవ్వలేదన్నారు. వారు కూడా ఇప్పుడు వివరాలు ఇవ్వొచ్చన్నారు. పది సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డుల కోసం లబ్దిదారులు ఎదురుచూస్తూనే ఉన్నారని, ఇచ్చిన మాట ప్రకారం ప్రస్తుత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇచ్చేందుకు చర్యలు తీసుకుందని అన్నారు. అలాగే, బీపీఎల్, ఏపీఎల్ కార్డులు ఇవ్వాలని తాను ముఖ్యమంత్రికి లేఖ రాశానని, సీఎం సానుకూలం గా స్పందించారని తెలిపారు. ఆ కార్డులు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. నిన్నటి వరకు రెండు ఎకరాల వరకు రైతు భరోసాను సర్కారు వేసిందని, ఎకరాకు రూ.6 వేల చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేసిందని తెలిపారు. సేద్యం చేసే భూములన్నిటికీ రైతు భరోసా పథకాన్ని అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నానన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో సుప్రీం కోర్టు ప్రకటనపై తానేమీ మాట్లాడనన్నారు. రాజకీయాలకు తనకు సంబంధం లేదన్నారు. కుల , మతాల మధ్య చిచ్చుపెట్టే విధంగా ఎవరు మాట్లాడినా అది తప్పేనని, బీసీలు, అగ్ర కులాల మధ్య విద్వేషాలు పెంచే విధంగా మాట్లాడటం కరెక్ట్ కాదన్నారు. మదర్ డెయిరీ ఆస్తులు అమ్మడం సరికాదని, ఆస్తి అమ్మడమే పరిష్కారం కాదని, ఇతర మార్గాల ద్వారా సంస్థను కాపాడుకోవాలని సూచించారు.

అన్ని రంగాల్లోనూ మహిళలపై వివక్ష



- సైన్స్‌లో చదవడానికే పరిమితం.. శాస్త్రవేత్తలుగా రాణించడం లేదు : ఎన్ఐఎన్ మాజీ డైరెక్టర్ డాక్టర్ మెహతాబ్ ఎస్ బాంజి
- ఓయూలో జెవీవీ నేత ప్రొ.ఆదినారాయణ స్మారక సెమినార్

నవతెలంగాణ-ఓయూ

మహిళలు, యువతులు, బాలికలు అన్ని రంగాల్లోనూ వివక్షకు గురవుతున్నారని, అందులో సైన్స్ రంగం మినహాయింపు కాదని ఎన్ఐఎన్ మాజీ డైరెక్టర్ డాక్టర్ మెహతాబ్ ఎస్ బాంజి అన్నారు. సైన్స్ రంగంలో మహిళల సంఖ్య చాలా తక్కువ అని చెప్పారు. ప్రతిష్టాత్మక నోబెల్ బహుమతులను ఇప్పటివరకు వెయ్యి మందికి ఇవ్వగా.. అందులో మహిళలు 65 మంది మాత్రమేనని తెలిపారు. జనవిజ్ఞాన వేదిక సీనియర్ నాయకులు ప్రొఫెసర్ ఆదినారాయణ వర్ధంతి, అంతర్జాతీయ మహిళ, బాలికల సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించు కొని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ, ఆంధ్ర మహిళాసభ డిగ్రీ కళాశాల సంయుక్తంగా "సైన్స్‌లో మహిళల పాత్ర" అనే అంశంపై మంగళవారం ఓయూలో సెమినార్ నిర్వహించాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బాలికల్లో చిన్నప్పటి నుంచే సైన్స్‌పై జిజ్ఞాస పెంచేలా పాఠ్యాంశాలను మార్చాలని కోరారు. మహిళలు సైన్స్ చదవడం వరకే పరిమితం అవుతున్నారని, శాస్త్రవేత్తలుగా రాణించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులు తగిన ప్రోత్సాహం అందివ్వాలన్నారు. నేటికీ భ్రూణ హత్యలు జరుగుతుండటం ఆందోళన కలిగిస్తోందన్నారు. మహిళలు సైన్స్ రంగంలోనూ రాణిస్తే దేశం మరిన్ని అద్భుతాలను సృష్టిస్తుందని చెప్పారు. మహిళల విజయాలను ప్రపంచానికి చాటి చెప్పేందుకు ప్రభుత్వాలు కృషి చేయాలని కోరారు. యూనివర్సిటీ, కేంద్ర విద్యాలయాల్లోని పోస్టుల ఎంపికలోనూ మహిళలు లింగ వివక్ష ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సెలక్షన్స్ కమిటీలో మహిళలు ఉండాలని ఆమె సూచించారు.

ఎమ్మెల్సీ ప్రొ. కోదండరామ్ మాట్లాడుతూ.. సమాజంలో మహిళల పట్ల చిన్నచూపు ఉందని, అణచివేత కొనసాగుతోందని చెప్పారు. ఈ అసమానతలను బద్దలు కొడితేనే మరింత మెరుగైన సమాజం సాధ్యమన్నారు. సైన్స్ రంగంలో మహిళల పాత్ర మరింత పెరగాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. సైన్స్ చదివిన వారు.. పీహెచ్‌డీలు చేసిన వారు, సైన్స్‌ను బోధిస్తున్న వారు కూడా మూఢవిశ్వాసాలను నమ్ముతున్నారని, ఇది సమాజానికి ఏ మాత్రం మంచిది కాదన్నారు. వాస్తవాలను దాయకుండా నిజం చెప్పడం, అవసరమైతే ప్రభుత్వాన్ని ప్రశ్నించడం సైన్స్ చేయాల్సిన కర్తవ్యం అన్నారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజా మాట్లాడుతూ.. మహిళలపై లైంగికదాడులు, వివక్ష, అణచివేతలకు వ్యతిరేకంగా సైన్సు కార్యకర్తలు నిలబడాలన్నారు. బాలికలకు పాఠశాల స్థాయిలోనే సైన్స్‌పై ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆంధ్ర మహిళా సభ సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ పి.రజిని మాట్లాడుతూ.. పల్లెల్లో మూఢవిశ్వాసాలు కొనసాగుతున్నాయని, వాటికి మొదట బలయ్యేది మహిళలేనని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే గ్రామాల్లో సైన్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. జేవీవీ రాష్ట్ర నాయకులు ప్రొ. ఏ.రామచంద్రయ్య, ప్రొ.కట్టా సత్యప్రసాద్, ప్రొ. బి.యస్.రెడ్డి, డాక్టర్ కోయ వెంకటేశ్వరరావు, డాక్టర్ అందే సత్యం, శ్రీనాథ్, ఆనంద్ కుమార్, శ్రీనివాస్, లింగస్వామి, ఆంధ్ర మహిళా సభ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.కరుణాదేవి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వై.వసుంధర, డాక్టర్ ప్రమీల, డాక్టర్ సంధ్యారాణి, రాజ్యలక్ష్మి, సంధ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ తర్వాతే

స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

- మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు
- కోనాయిపల్లిలోని వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి హాజరు

నవతెలంగాణ-నంగునూరు



బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం కోనాయిపల్లి గ్రామంలో మంగళవారం జరిగిన పద్మావతి గోదా సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఆలయాలకు నిధులు మంజూరు చేయడం లేదన్నారు. కొత్తగా ఒక్క ఆలయాన్ని కూడా అభివృద్ధి చేయలేదని, గత ప్రభుత్వం మంజూరు చేసిన అభివృద్ధి పనులను కూడా నిలిపివేసిందని ఆరోపించారు. దేవుళ్ళ మీద ఒట్టు పెట్టి పంద్రాగస్టు కల్లా రైతు రుణమాఫీ చేస్తానని చెప్పిన రేవంత్‌రెడ్డి.. మాట ఇచ్చి మోసం చేశారన్నారు. చబ్బీస్ జనవరికి రైతులందరికీ రైతు భరోసా ఇస్తామని చెప్పినా.. ఇప్పటివరకు పూర్తి చేయలేదని విమర్శించారు. వానాకాలం రైతుబంధు ఎగబెట్టి రూ.8 వేల కోట్లు రైతులకు అందకుండా చేశారన్నారు. మహారాష్ట్ర, హర్యానా, ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించారని.. కర్నాటక, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని, రాబోయే ఎన్నికల్లో కూడా వారికి అవే ఫలితాలు ఇక్కడా వస్తాయని తెలిపారు. ఫిబ్రవరి 11 ప్రామిస్ డే నని.. ఈ ప్రామిస్ డే సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.



అన్ని వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్

- త్వరలో ఖమ్మంలో పర్యటిస్తా : కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో -హైదరాబాద్

అరచేతిలో స్వర్గం చూపించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అన్ని వర్గాలను మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. మోసగించిన కాంగ్రెస్ నాయకుల గల్లాలు పట్టుకుని ప్రజలు కొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు. మంగళవారం హైదరాబాద్‌లోని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ ఇంట్లో ఖమ్మం జిల్లా నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి కేటీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం, చేతకానితనానికి ఓ కుటుంబం ఖమ్మం వరదల్లో కొట్టుకుపోయిందని గుర్తుచేశారు. ఆ వరదల సమయంలోనూ, ఏడాది పొడవునా ఓడిపోయినా బీఆర్ఎస్ ప్రజలకు అండగా నిలబడింద న్నారు. ఖమ్మం జిల్లాలో ప్రత్యేక రాజకీయ సమీకరణాల కారణంగా బీఆర్ఎస్‌కు కొంత నష్టం జరిగిందన్నారు. వరదలో కుటుంబం కొట్టుకుపోతుంటే హెలికాప్టర్ పంపించి కాపాడలన్న సోయి లేని సర్కారులో పెద్దలు బర్త్ డే పార్టీలకు వాటిని వాడుతున్నారని విమర్శించారు. ప్రాణం విలువ తెలిసిన తాము బీఆర్ఎస్ హయాంలో భూపాలపల్లిలో వరదల్లో హెలికాప్టర్ పంపించి కాపాడినట్టు చెప్పారు. రాష్ట్రంలో ప్రతి పని కాంట్రాక్టు ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రికే దక్కుతుందనీ, కాంట్రాక్టు మంత్రి, ఆయన కమీషన్ల కోసమే సీఎం పని చేస్తున్నారని విమర్శించారు. డిప్యూటీ సీఎం 30 శాతం కమీషన్లు తీసుకుని పని చేస్తున్నారని సొంత పార్టీ ఎమ్మెల్యేలే చెబుతున్నారని తెలిపారు. రుణమాఫీ చేయకుండా రైతులను, జనాభాను తగ్గించి బీసీలను ..ఇలా ప్రతి వర్గాన్ని కాంగ్రెస్ మోసం చేసిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ హనీమూన్ అయిపోయిందని హెచ్చరించారు. పోలీసులను అడ్డం పెట్టుకొని ఖమ్మం జిల్లాలోని ముగ్గురు మంత్రులు స్థానిక సంస్థల్లో ఏకగ్రీవానికి కుట్రలు చేస్తున్నారనీ, ఈ కుతంత్రాలను గులాబీ దండు అడ్డుకుంటుందని తెలిపారు. తాను త్వరలోనే ఖమ్మం పర్యటనకు వస్తానని కేటీఆర్ వారితో చెప్పారు.

గంజాయి, డ్రగ్స్ అమ్మితే కఠినచర్యలే

- ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గంజాయి, డ్రగ్స్ అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్‌లోని అబ్కారీ భవన్‌లో ఎక్సైజ్ స్టేట్ టాస్క్‌ఫోర్స్(ఎస్‌టీఎఫ్) అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రాన్ని డ్రగ్‌ఫ్రీగా చేయాలని ఇచ్చిన ఆదేశాల మేరకు అందరూ నిబద్ధతతో పని చేయాలంటూ సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా గంజాయి అమ్మకాలు తగ్గుముఖం పట్టినా జీహెచ్‌ఎంసీ పరిధిలో అక్కడక్కడా దందా సాగుతోందని పేర్కొన్నారు. ధూల్‌పేట, శేరిలింగంపల్లి ప్రాంతంలో అమ్మకాలను కట్టడి చేయడంతో గంజాయి ముఠాలు నగర శివారు ప్రాంతాలను ఎంచుకుంటున్నాయని అన్నారు. గంజాయి, డ్రగ్స్ అమ్మకాలపై ఎస్‌టీఎఫ్ సిబ్బంది తనిఖీలను ముమ్మరం చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం వీటిపై సీరియస్‌గా ఉందనీ, ఆ క్రమంలో ఎవ్వరినీ ఉపేక్షించకుండా దాడులు నిర్వహించాలని ఎక్సైజ్ శాఖ అధికారులను ఆదేశించారు. వీటి కట్టడికి దందా నడుస్తున్న ప్రాంతాల్లోని ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, యువకులు, స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ ఖురేషి, అసిస్టెంట్ కమిషనర్ ప్రణవీ, అడిషనల్ ఎస్పీ భాస్కర్‌తోపాటు ఎస్‌టీఎఫ్ అధికారులు పాల్గొన్నారు.

అర్చకుడిపై దాడి హేయమైన చర్య

- నిందితులపై చర్యలు తీసుకుంటాం : పూజారిని పరామర్శించిన ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు



నవతెలంగాణ-మొయినాబాద్

రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు రంగరాజన్‌పై రామరాజ్యం పేరుతో పలువురు దుండుగులు దాడికి పాల్పడటం హేయమైన చర్య అని ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. మంగళవారం అర్చకులు రంగరాజన్‌ను ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, పార్టీ సీనియర్ నాయకులు వి.హనుమంతరావుతో కలిసి ఆయన నివాసంలో మంత్రి పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పూజారిపై దాడికి పాల్పడిన వారిపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందన్నారు. ఇప్పటికే పలువురిని అరెస్టు చేశామని, మిగతా వారిని కూడా అరెస్టు చేస్తామని తెలిపారు. పూజారి రంగరాజన్‌కు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

మహిళలకిచ్చిన హామీలు అమలు చేయకుంటే ప్రజాక్షేత్రంలో నిలదీస్తాం : కవిత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మహిళలకిచ్చిన హామీలు అమలు చేయకుంటే ప్రజాక్షేత్రంలో నిలదీస్తామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రేవంత్ సర్కారును హెచ్చరించారు. మంగళవారం తెలంగాణ జాగృతి మహిళా విభాగం కార్యకర్తలతో ఆమె హైదరాబాద్‌లోని తన నివాసంలో సమావేశమై మహిళలకిచ్చిన హామీలపై ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావడం విషయంలో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ ప్రతి మహిళకు నెలకు రూ.2500 చొప్పున ఇప్పటివరకు రూ.35 వేలు బాకీ పడిందని గుర్తుచేశారు. మరిన్ని బస్సులు పెంచి మహిళలకు ప్రజా రవాణాను సులభతరం చేయాలని కోరారు. తులం బంగారం, స్కూటీ హామీ ఏమయ్యాయని ప్రశ్నించారు. మహిళా దినోత్సవంలోపు హామీల అమలుపై కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. మహిళలను సీఎం రేవంత్ రెడ్డి మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు . అధికారంలోకి వచ్చి 14 నెలలైనా హామీలు అమలు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళల పేరుతో ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్న హామీ ఇంత వర కు మొదలు పెట్టనేలేదనీ, సంక్రాంతికి సన్నబియ్యం ఇస్తామని మోసం చేశారని తెలిపారు. వెంటనే పెన్షన్లను రూ.4 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్యకు రెండు సంఘాల మద్దతు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ ఉపాధ్యాయ నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్యకు రెండు సంఘాలు మద్దతు ప్రకటించాయి. మంగళవారం హైదరాబాద్‌లో కొమరయ్యను తెలంగాణ ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ (టీజీఏటీఏ) అధ్యక్ష, కార్యదర్శులు మేస్రం గంగారం, తెలంగాణ రీజినల్ టీచర్స్ యూనియన్ (టీఆర్టీయూ) ప్రధాన కార్యదర్శి నగేశ్ యాదవ్ కలిసి మద్దతు లేఖను అందజేశారు.

టీఎస్‌టీసీఈఏ మద్దతు

మల్క కొమరయ్యకు తెలంగాణ స్కూళ్ళు, సాంకేతిక కాలేజీల ఉద్యోగుల సంఘం (టీఎస్‌టీసీఈఏ) రాష్ట్ర అధ్యక్షులు అయినేని సంతోష్ కుమార్ మద్దతు ప్రకటించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం
బుధవారం | ఫిబ్రవరి 12, 2025 | www.navatelangana.com

అథ్లెటిక్స్‌లో 6 పతకాలు



నవతెలంగాణ-హయత్‌నగర్

అథ్లెటిక్స్ పోటీల్లో హయత్‌నగర్ సుధీర్ ఫౌండేషన్‌కు చెందిన విద్యార్థులు 6 పతకాలు సాధించినట్లు కోచ్ వినోద్ తెలిపారు. సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో రంగారెడ్డి జిల్లా అథ్లెటిక్స్ ఛాంపియన్స్ పోటీలు నిర్వహించగా.. కే.బన్నీ 400మీటర్ల బ్రాంజ్ మెడల్, లాంగ్ జంప్‌లో బంగారు పతకం సాధించిన పీ.సుబ్బు, 1000మీటర్ల బ్రాంజ్‌లో డీ.మోహన్ కుమార్, 400మీటర్లలో వెండి పతకం సాధించిన మోహన్ కుమార్, లాంగ్ జంప్‌లో సిల్వర్ మెడల్, 400మీటర్ల బంగారు పతకాలు సాధించిన ఆర్.విశేషలు.. వీరిలో సుబ్బు, విశేషలు రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు కోచ్ వెల్లడించారు. ఈ నెల 17,18వ తేదీల్లో ఉస్మానియా యూనివర్సిటీలో సింథటిక్ ట్రాక్లో రాష్ట్ర పోటీల్లో పాల్గొంటారని ఫౌండేషన్ నిర్వాహకులు రాజీవ్ తెలిపారు.

కరాటేలో 'హయత్‌నగర్'కు 17 పతకాలు



నవతెలంగాణ-హయత్‌నగర్

2వ ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ వైజాగ్ లో ని విశ్వనాథ్ స్పోర్ట్స్ క్లబ్ రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో ఈ నెల 6 నుండి 9వ తేదీ వరకు నిర్వహించిన కరాటేలో హయత్‌నగర్‌కు చెందిన విద్యార్థులు మొత్తం 17బంగారు పతకాలు సాధించినట్లు మాస్టర్ కృష్ణ గౌడ్ తెలిపారు. ఆయన వెంట పవన్ కుమార్, బాల శివుడు, కృష్ణ మూర్తి, జంగయ్య, సతీష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అసంపూర్తి పనులు పూర్తి చేయాలి

- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి
- బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో సమీక్ష



నవతెలంగాణ-బడంగ్‌పేట్

బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అసంపూర్తిగా నిలిచిపోయిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ సరస్వతి, ఇతర అధికారులతో కలిసి ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ నిర్మాణ పనులను అడ్డంకిగా ఇరువైపులా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించి.. రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. అల్మాస్‌గూడ పరిధిలో ఉన్న చెరువుల అభివృద్ధి పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. రానున్న కాలంలో ప్రభుత్వ సహకారంతో అనేక



సందర్భంగా ఎమ్మెల్యే సబితమ్మ మాట్లాడుతూ.. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా అసంపూర్తిగా నిలిచి పోయిన అభివృద్ధి పనులను అధికారులు గుర్తించి వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించి, త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కోరారు. ముఖ్యంగా బడంగ్‌పేట్ నుండి నాదర్‌గుల్ వరకు ప్రధాన రహదారికి రోడ్డు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాదర్‌గుల్ రైతు సహకార సంఘం బ్యాంకు చైర్మెన్ మర్రి నర్సింహారెడ్డి, మున్సిపల్ కమిషనర్ సరస్వతి, అసిస్టెంట్ కమిషనర్ శ్యాం సుందర్, ఆర్ఓ వేణుగోపాల్ రెడ్డి, డీఈఈలు యాదయ్య, జ్యోతి, ఏఈ వినీల్ గౌడ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలు వెంటనే అమలు చేయాలి



సీపీఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ నాయకుల డిమాండ్

నవతెలంగాణ-ఎల్బీనగర్

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలనీ సీపీఐ(ఎం-ఎల్) నాయకులు డిమాండ్ చేశారు. ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని, ప్రజాస్వామిక పాలన కోసం పోరాడుదామనే డిమాండ్స్‌తో ఈ నెల 20న సీపీఐ(ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. చైతన్యపురి, ఎల్బీనగర్ చౌరస్తా (కార్మికులు అడ్డా) లో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ ఎల్బీనగర్ డివిజన్ కార్యదర్శి మామిడికాయల పరశురాం మాట్లాడుతూ.. కోట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను హామీలతో మభ్య పెట్టి కాలయాపన చేస్తూ వస్తోందని అన్నారు. ఇంతవరకు రైతు భరోసా లేదు, ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన పేదలకు ఇళ్ల నిర్మాణం లేదు అన్నారు. చేయూతతో 4000 పింఛన్ లేదు, యువ వికాసం కింద 5 లక్షల విద్యా భరోసా కార్డ్ ఊసే లేదని అన్నారు. కేవలం ఫ్రీ బస్ పథకాన్ని చూపిస్తూ మిగిలిన వాటిని అమలు చేయడం లేదని విమర్శించారు. అదే విధంగా రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు తన పదవిని కాపాడుకోవడానికి ఢిల్లీ చుట్టూ తిరుగుతున్నారని ఆరోపించారు. వెంటనే ఆరు గ్యారెంటీల అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి వాటి అమలు కోసం పోరాడుదామని పిలుపునిచ్చారు. 20న నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ నాయకులు యాదయ్య, రియాజ్, మహేష్, స్థానిక నాయకులు సుభాష్, గోపి, సంతోష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి



- జల్‌పల్లిలో డ్రయినేజీ నిర్మాణ పనులు ప్రారంభం
- మాజీ కౌన్సిలర్ బుడుమాల యాదగిరి

నవతెలంగాణ-బడంగ్‌పేట్

ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని జల్‌పల్లి మున్సిపల్ 16వ వార్డు మాజీ కౌన్సిలర్ బుడుమాల యాదగిరి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి ప్రధాన గ్రామంలోని సన్ షైన్ కాలనీలో రూ.11లక్షల మున్సిపల్ సాదారణ నిధులతో చేపట్టిన డ్రైనేజీ నిర్మాణ పనులను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 5 సంవత్సరాల కాలంలో కోట్లాది రూపాయల నిధులతో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. ముఖ్యంగా పలు కాలనీలలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, మిషన్ భగీరథ పథకంలో ఇంటింటికీ తాగునీరు సౌకర్యం, వీధి దీపాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు యంజాల జగన్, సుదర్శన్, మహేందర్, నరసింహ, బాబయ్య అవుల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

పైన పటారం.. లోన లొటారం..



- బయట గోడలకు రంగులు, లోపటి గోడలకు మరకలు
- లోపల పాత సామానులతో అపరిశుభ్రత

నవతెలంగాణ-ఎల్బీనగర్

హయత్‌నగర్, ఎల్బీనగర్, సరూర్‌నగర్ సర్కిళ్ల పరిధిల్లో పనిచేస్తున్న అధికారులు తమ చాంబర్లకే పరిమితమయ్యారు. ఇతర సెక్షన్ల పరిస్థితిని పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. ఫలితంగా సర్కిల్ కార్యాలయాలు అపరిశుభ్రంగా చెత్త సామాన్లతో అస్తవ్యస్తంగా మారిపోయాయి. ప్రభుత్వ కార్యాలయాలు పరిశుభ్రంగా ఉంచాలన్న ధ్యాస డిప్యూటీ కమిషనర్లకు లేకపోవడంతో సర్కిల్ కార్యాలయాలన్నీ చేత సామానుతో నిండిపోయినాయి. ప్రభుత్వం మహానగరాన్ని అందంగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతో రహదారులను ముస్తాబ్ చేసి రంగులు వేశారు. ఫ్లైఓవర్ కు రంగులు అద్దారు. హైదరాబాద్ నగరాన్ని అందంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుంది. కానీ అధికారులు తమ చాంబర్లకే పరిమితమై ఇతర సెక్షన్ ఆఫీసులను పట్టించుకునే పరిస్థితి లేకుండా పోయింది. మూడు సర్కిళ్లు ఒకే భవనంలో ఉండడంతో పర్యవేక్షణ బాధ్యతను విస్మరించారు. ఉన్నతాధికారులు కల్పించుకోరు, అధికారులు పనిచేయరు. ఇది జీహెచ్ఎంసీ ఎల్బీనగర్ హయత్ నగర్, సరూర్ నగర్ సర్కిళ్ల కార్యాలయాల పరిస్థితి. మూడు సర్కిల్ కార్యాలయాల హౌస్ కీపింగ్ అధ్వానంగా ఉంది. గోడలకు మరకలు, ఉమ్మి మరకలతో అపరిశుభ్రంగా సర్కిల్ కార్యాలయాలు ఉన్నాయి. పట్టించుకునే అధికారులు లేరు. మున్సిపల్ కార్యాలయం పరారీ గోడకు రంగులు వేశారు.

సర్కిల్ కార్యాలయం లోపల మాత్రం నిర్వహణ అధ్వానంగా ఉంది. మున్సిపల్ కార్యాలయం ప్రహరీ గోడ చుట్టూ ప్రైవేట్ వాహనాలు పార్కు చేసి నెలలు గడుస్తున్నా పట్టించుకునే అధికారులు లేరు. సర్కిల్ కార్యాలయంలో కూడా వాహనాలు నిండిపోతున్నాయి. సర్కిల్ కార్యాలయంలో విజిటర్స్ లేకపోయినా కార్యాలయంలో వాహనాలు నిండుగా కనిపిస్తున్నాయి. సరూర్ ఇంజనీరింగ్ అధికారులు పట్టించుకోవడం లేదు. మూడు సర్కిల్ కార్యాలయం నిర్వహణ బాధ్యత సరూర్‌నగర్ సర్కిల్ కార్యాలయం అధికారులు చూడాలి. కానీ అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. లిఫ్ట్ గత కొంతకాలంగా పనిచేయడం లేదు. కార్యాలయం అస్తవ్యస్తంగా మారింది. ఉన్నతాధికారులు సర్కిల్ కార్యాలయాన్ని ప్రభుత్వ కార్యాలయంగా పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత ఉన్నది. సరూర్‌నగర్ సర్కిల్ అధికారులు కార్యాలయంను పరిశుభ్రంగా ఉంచాలని విజిటర్స్ కోరుతున్నారు.



జీహెచ్ఎంసీ సర్కిల్ కార్యాలయం బయట ప్రహరీ గోడలకు రంగులు వేశారు. సర్కిల్ ఆఫీస్‌లో అంతా చెత్త మయంగా ఉంది. బయట రంగులు.. లోపల చెత్త సామాన్లు ఇది జీహెచ్ఎంసీ హయత్ నగర్, ఎల్బీనగర్, సరూర్ నగర్ సర్కిల్స్‌ల పరిస్థితి.

ఐఎన్‌టీయూసీ
కార్మికుల సమావేశం

నవతెలంగాణ -ఎల్బీనగర్

ఎల్బీనగర్ జీహెచ్ఎంసీ సర్కిల్ ఎదుట ఐఎన్‌టీయూసీ కార్మికుల సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీ సంజీవ రెడ్డి హాజరై మాట్లాడారు. జీహెచ్ఎంసీ ఉద్యోగులకు జీతాలు



పెంచాలని కోరారు. 4 క్లాస్ ఉద్యోగులకు ప్రమోషన్ ఇవ్వాలని అన్నారు. తదితర విషయాలపై ప్రభుత్వంతో మాట్లాడుతున్నట్లు ఐఎన్‌టీయూసీ యూనియన్ జాతీయ అధ్యక్షులు సంజీవ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ కోదండరాం రెడ్డి, తెలంగాణ మినిమం వేజెస్ అడ్వైసరీ బోర్డు సభ్యులు జనక ప్రసాద్, సత్యజీత్ రెడ్డి, చంద్రశేఖర్, ఐఎన్‌టీయూసీ కార్యదర్శి విజయ్ కుమార్ యాదవ్, వైస్ ప్రెసిడెంట్, జగన్ మోహన్ రెడ్డి, అది శ్రీనివాస్, షరీఫ్, సింగ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పాక్సో కేసులో
నిందితుడికి జీవిత ఖైదు



నవతెలంగాణ-హయత్‌నగర్

పోక్సో కేసులో ఓ నిందితుడికి జీవిత ఖైదు విధించినట్లు ఎల్బీనగర్ ఇన్‌స్పెక్టర్ వినోద్ కుమార్ వెల్లడించారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ బాలికను మాయమాటలు చెప్పి 2013లో అపహరించిన కేసులో ఎల్బీనగర్ ఎన్‌టీఆర్ నగర్‌కు చెందిన నిందితుడు షేక్ జావిద్‌కు పోక్సో చట్ట ప్రకారం రంగారెడ్డి జిల్లా ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ పూర్తి ఆధారాలు పరిశీలించిన పిదప మంగళవారం నిందితుడికి జీవిత ఖైదు విధించింది. అంతేకాదు 25వేల రూపాయల జరిమానా కూడా విధించినట్లు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సునీత వెల్లడించారు. బాధిత బాలికకు రూ.10లక్షల పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని ఆదేశించారు.

నైపుణ్యతను పెంచుకోవాలి

ఎస్కి ఆధ్వర్యంలో ఏఐ మెషిన్ లెర్నింగ్‌పై నైపుణ్య అభివృద్ధి శిక్షణ

నవతెలంగాణ-సిటీబ్యూరో

గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మంగళవారం ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ మెషిన్ లెర్నింగ్‌పై మహాత్మాగాంధీ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలోని ఇంజనీరింగ్ విద్యార్థులకు నైపుణ్య అభివృద్ధి శిక్షణ అవుట్‌రీచ్ సెషన్‌ను నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన 90 మంది అభ్యర్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎస్కి డైరెక్టర్ డాక్టర్ .జీ. రామేశ్వర్ రావు మాట్లాడుతూ భారత ప్రభుత్వం పీఎం కౌశల్ వికాస్ యోజన 4.0 ద్వారా ఇస్తున్న అనేక శిక్షణా కార్యక్రమాల్లో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ మెషిన్ లెర్నింగ్ ప్రధానమైనదన్నారు. ఈ కోర్సు ప్రాధాన్యతను గుర్తించి విద్యార్థులు తమ నైపుణ్యతను పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నైపుణ్యాన్ని పెంచుకున్న విద్యార్థులకు ఇచ్చే సర్టిఫికేషన్ ప్రాముఖ్యతను డైరెక్టర్ వివరించారు. ఎమ్‌జీఐటీ ప్రిన్సిపల్ డా.జీ. చంద్ర మోహన్ రెడ్డి మాట్లాడుతూ అకడమియా, పరిశ్రమల మధ్య విద్యార్థులు తమ నైపుణ్యతను పెంచుకోవడానికి శిక్షణా కార్యక్రమాలు అవసరమన్నారు. ప్రమోద్ మాట్లాడుతూ ఇండస్ట్రీల్లో కృత్రిమ మేధస్సు వినియోగాలు, తద్వారా పొందే ప్రభావాన్ని విద్యార్థులకు డెమో ద్వారా వివరించారు. ఎమ్‌జీఐటీ వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుధాకర్ కె. రెడ్డి తమ కళాశాలలో ఏఐ-మెషీన్ లెర్నింగ్ సంబంధిత విభాగాలపై కల్పిస్తున్న అవగాహనను వివరించారు. ఎస్కి ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ సెల్ హెడ్ మరియు పీఎం కౌశల్ వికాస్ యోజన 4.0 నోడల్ అధికారి సాయి కిశోర్ మాట్లాడుతూ..ఈ పథకంలో ఫ్యూచర్ స్కిల్స్ కార్యక్రమాలు అనేకం ఉన్నాయన్నారు. వాటి మార్గదర్శకాలను, అభ్యర్థుల అర్హత ప్రమాణాలను, సర్టిఫికేషన్ ప్రక్రియను వివరించారు. సర్టిఫైడ్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ మెషిన్ లెర్నింగ్ ఇంజనీర్‌గా మారేందుకు అవసరమైన అంశాలను వివరించారు. సమావేశంలో డా.టీ.వీ. రజినికాంత్, ఇతర విభాగాలకు చెందిన ప్రొఫెసర్స్, కాలేజ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మహా దేవమణి
కవిత్వం దివ్యం సశాస్త్రీయం



నవతెలంగాణ-కల్చరల్

సమాజాన్ని చైతన్యపరచడం కవి లక్ష్యమైతే మహా దేవ మణి కవిత్వం దివ్యమైనది సశాస్త్రీయమైనదని ప్రఖ్యాత కవి జోన్నవిత్తుల రామలింగేశ్వర రావు కొనియడారు; శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదికపై గాన సభ సౌజన్యంతో ఉపాసన సంస్థ నిర్వహణలో బృహత్ శ్రీధరీయం కావ్య ఆవిష్కరణ సభ జరిగింది. ముఖ్య అతిథిగా జోన్నవిత్తుల కావ్యాన్ని ఆవిష్కరించి, మాట్లాడారు. కావ్యంలో ఎన్నో యజ్ఞాలు, యాగాలు ఎందరో స్వామీజీలు గుడులు వెలుస్తున్న సందర్భాన్ని మహా దేవ మణి వ్యంగంగా పద్యంలో చెప్పారని వివరించారు.

మహా దేవ మణి తాను రచనలు చేయడం కాకుండా ఎందరినో కవులు అవధానులు అయ్యేందుకు దోహదపడిన బ్రహ్మర్షి అని ప్రశంసించారు. తెలుగు భాష అంతరించి పోతున్న సందర్భంలో భాషా పరిరక్షణకు కంకణం కట్టుకున్న సంస్కృతీ మణి మహాదేవ మణి అని చెప్పారు. గ్రంథ సమీక్ష చేసిన సాహితీవేత్తలు ఎం.సూర్య నారాయణ మూర్తి గుండె మండినప్పుడు కవిత్వం వెలువడుతుంది అని ఛందస్సు కోసం పద్య రచన కాకుండా విషయ ప్రాధాన్యతతో మహాదేవ మణి రచన చేశారని అన్నారు.

భాషా పండితులు శ్రీరామ్ నాథ్ మాట్లాడుతూ.. అనుభూతి చెంది కవిత్వం రాస్తే మహాదేవ మణి కావ్యంలా ఉంటుందని అన్నారు. అనంతరం సంస్థ నిర్వాహకులు డాక్టర్ మహేశ్వరి డాక్టర్ సీతాపతి, కల్యాణి, దివాకర్ రావులు మహాదేవ మణిని ఉపాసన అవార్డ్‌తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సాహితీవేత్తలు ఏమ్ దత్తాత్రేయ శర్మ ఎం. వెంకట రమణ శర్మ, అవదాని బులుసు అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
బుధవారం | ఫిబ్రవరి 12, 2025 | www.navatelangana.com

ఫోటోగ్రాఫర్స్ అభివృద్ధికి కృషి చేస్తా : సతీష్

నవతెలంగాణ-కాప్రా



ఫోటోగ్రాఫర్స్ అభివృద్ధికి కృషి చేస్తానని ఫోకస్ ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షుడు సతీష్ అన్నారు. మంగళవారం కమలానగర్ లయన్స్ క్లబ్‌లో ఫోకస్ ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సతీష్, ప్రధానకార్యదర్శిగా నరేష్, కోశాధికారిగా శివనారాయణ, ఉపాధ్యక్షుడుగా రాజు సహాయ కార్యదర్శిగా కన్న, ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సతీష్ మాట్లాడుతూ అసోసియేషన్ సభ్యుల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్‌లోని ఫోటోగ్రాఫర్స్ సంజీవ్, రమణశ్రీ, ప్రకాష్, మదన్ కుమార్, మాధుసుధన్ రెడ్డి, రవికుమార్ గౌడ్, సాయి కుమార్ గౌడ్, రమేష్,భానుచందర్, రాముా, దశరథ్, హరి, రవి, సత్యం, మురళి, యాదిరెడ్డి, ఆంజనేయులు, నాగరాజు, లోవేష్, యాకయ్య, గౌస్, రాజు, సుధాకర్, పాల్గొన్నారు.

ఎంపీటీసీల వారీగా పోలింగ్ స్టేషన్ వివరాల ప్రదర్శన

నవతెలంగాణ -శామీర్‌పేట



శామీర్‌పేట ఎంపీడీఓ మమతా భాయి మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీల వారీగా పోలింగ్ స్టేషన్ వివరాలను నోటీసు బోర్డులో ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో 6ఎంపీటీసీ స్థానాలున్నాయని వాటికీ సంబంధించి మొత్తం 45పోలింగ్ స్టేషన్ల వివరాలను నోటీసు బోర్డులో ప్రదర్శనకు ఉంచామని తెలిపారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ సత్యప్రకాష్, జూనియర్ అసిస్టెంట్ చిత్ర పాల్గొన్నారు.

కీసరగుట్ట ఆలయ ట్రస్టు బోర్డు నియామకం

- ఈనెల 12న ప్రమాణ స్వీకారం
- ఆలయ అభివృద్ధికి ట్రస్టు బోర్డు సభ్యుల సహకారం తీసుకుంటాం
- ఆలయ చైర్మెన్ తటాకం నారాయణ శర్మ

నవతెలంగాణ-కీసర

కీసరగుట్ట శ్రీభవానీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం ట్రస్టు బోర్డు కొత్త కమిటీని దేవాదాయ శాఖ అధికారికంగా ప్రకటించింది. రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ ఉత్తర్వుల మేరకు ట్రస్ట్ బోర్డ్ సభ్యులుగా నల్ల మధుసూదన్ రెడ్డి, కౌకుంట్ల కృష్ణారెడ్డి, కందాడి రాజిరెడ్డి, పోచమైన రాజు, రెడ్డిబోయిన ప్రవీణ్ కుమార్, మొరుగు ముత్యాలు, జూపల్లి సాయిలు, దుందిగల్ల దుర్గాప్రసాద్ గౌడ్, సామల అమరేందర్, నల్లోల్ల కుమార్, సగ్గు అనిత, రాపోలు శంకరయ్య, పాముకుంట్ల ప్రభాకర్ గౌడ్ నియమితులయ్యారు. అలాగే దేవస్థానం ప్రధాన అర్చకుడు జి. వెనుతల బలరాం శర్మ ఎక్స్-అఫీషియో సభ్యుడిగా కొనసాగనున్నారు. ట్రస్టు బోర్డు సభ్యుల పదవీకాలం ఒక సంవత్సరం కాగా ఆలయ చైర్మెన్‌గా తటాకం నారాయణ శర్మ కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మెం మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధికి ట్రస్టు బోర్డు సభ్యులందరి సహకారంతో కృషి చేస్తామన్నారు. భక్తుల సౌకర్యాలను మెరుగుపరిచే దిశగా ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఈ నెల 12న ఉదయం 10.30 గంటలకు ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం జరగనున్నట్టు ఆయన తెలిపారు.

దొంతిరి హరిశంకర్ రెడ్డికి ఘన సన్మానం



నవతెలంగాణ-బోడుప్పల్

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ కార్పొరేటర్‌గా దొంతిరి హరిశంకర్ రెడ్డి ఐదేండ్ల పదవీ కాలం పూర్తయిన సందర్భంగా వెస్ట్ క్రాంతి కాలనీ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు భక్తేశ్వర్, కార్యదర్శి కల్యాణ్ కుమార్, కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో ఆత్మీయ గౌరవ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి దొంతిరి హరిశంకర్ రెడ్డిని, జక్క వెంకట్ రెడ్డిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం, డివిజన్ అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం ప్రజలందరికీ అందుబాటులోఉంటూ, డివిజన్ అభివృద్ధికి కృషి చేసిన హరిశంకర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో రాజకీయంగా మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి మాట్లాడుతూ.. భవిష్యత్‌లో 25వ డివిజన్ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్‌లోని సాయి హిల్స్, శ్రీసాయి నగర్, విహారిక, క్రాంతి కాలనీల అధ్యక్ష, కార్యదర్శులు, కాలనీల వాసులు, పెద్దలు, మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

స్ఫూర్తి గ్రూప్‌లో థామస్ ఆల్వా ఎడిసన్ జయంతి



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో ప్రముఖ శాస్త్రవేత్త థామస్ ఆల్వా ఎడిసన్ 187వ జయంతిని కమలానగర్ ఆఫీసులో స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత మంగళవారం వహించారు. ప్రారంభ సూచికగా థామస్ ఆల్వా ఎడిసన్ చిత్రపటానికి స్ఫూర్తి గ్రూప్ నాయకులు జి.శివరామకృష్ణ , ప్రముఖ కార్మిక నాయకుడు గణేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గొడుగు యాదగిరి రావు మాట్లాడుతూ థామస్ ఆల్వా ఎడిసన్ ఈనాడు ప్రపంచవ్యాప్తంగా వెలుగులు వీరాజిముతున్న కరెంటు బల్బులను కనుగొన్నారని తెలిపారు. టెలిగ్రాఫ్ లాంటి అనేక పరిశోధనలు జరిపి దాదాపు 11 పేటెంట్లు కలిగి ఉన్న గొప్ప శాస్త్రవేత్త అని కొనియాడారు. శ్రీమన్నారాయణ మాట్లాడుతూ థామస్ ఆల్వా ఎడిసన్ ఆయన 1874లో అమెరికాలో జన్మించారని తెలిపారు. ఆయన పరిశోధన రంగంలో గొప్ప విప్లవాన్ని తీసుకువచ్చారని చెప్పారు. పారిశ్రామిక రంగం అభివృద్ధి జరగడానికి ఆయన చేసిన కరెంటు బల్బులు ఉత్పత్తి చాలా ప్రయోజనంగా ఉందన్నారు. మూడు షిఫ్టుల పద్ధతిలో పారిశ్రామిక ఉత్పత్తులు అత్యధికంగా ప్రపంచానికి అందించిన ఘనత ఆయనదే అన్నారు. టెలిగ్రాఫ్‌ను కనుగొన్న తర్వాత దూరప్రాంతాలకు సందేశాలను పంపించేటువంటి వ్యవస్థ ఏర్పాటు అవ్వటానికి దోహదపడిందన్నారు. అనంతరం హాజరైన సభ్యులందరూ థామస్ ఆల్వా ఎడిసన్ చిత్రపటానికి పూలను వేసి నివాళులు అర్పించారు. ముఖ్యంగా చిన్నారి రిషి పుష్పగుచ్ఛాన్ని చిత్రపటం దగ్గర పెట్టి నమస్కరించడం అందరికీ ఆనందం కలిగించింది. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, శోభ, గౌస్య, ఎం. శ్రీనివాస్, శ్రీనివాసరావు, రుక్కయ్య ఋషి, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సాయిబాబా ఆలయ 30వ వార్షికోత్సవం



- హాజరైన కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్

నవతెలంగాణ-కాప్రా

మీర్ పేట హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ పరిధిలో గల వెంకటేశ్వరనగర్ షిరిడీ సాయిబాబా దేవాలయంలో షిరిడీ సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన సాయిబాబా ఆలయ 30వ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనను ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో సన్మానించారు. ఈ వార్షికోత్సవం సందర్భంగా వాసవీ క్లబ్ మీర్‌పేట్ వారు ఉచిత ఆరోగ్య క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ గవర్నర్ లయన్ సిహెచ్ రామచందర్, ప్రెసిడెంట్ లయన్ జగదీశ్వర్ రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు నాథంచారి, సెక్రటరీ పీవీజి రాజారావు, కోశాధికారి వీరభద్రరావు, ఆలయ కమిటీ కార్యవర్గ సభ్యులు, వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ వారు శ్రీనివాస్, టి.సత్యనారాయణ, ఎస్.కృష్ణమూర్తి, ఎం.నాగేందర్, టి.మల్లేశ్వర్, ఎన్.ఉమ తదితరులు పాల్గొన్నారు.



మీర్‌పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ నర్సింహనగర్ కాలనీలోని శ్రీ వాగ్దేవి హై స్కూల్ 13వ వార్షికోత్సవం వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, కార్పొరేటర్లు జెర్రిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డిలు హాజరయ్యారు. -నవతెలంగాణ,కాప్రా

అప్పుడే అడ్మిషన్ల దందా..!

- 'పది' పరీక్షలు ప్రారంభం కాకముందే ఇంటర్‌లో ప్రవేశాలు
- నిబంధనలకు విరుద్ధంగా రూ.లక్షల్లో ఫీజు వసూలు
- రాయితీల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులకు ఎర
- గ్రేటర్ పరిధిలో తిష్టవేసిన పీఆర్వోలు
- పట్టించుకోని జిల్లా ఇంటర్మీడియట్ అధికారులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

గ్రేటర్ హైదరాబాద్‌లో కార్పొరేట్ జూనియర్ కాలేజీల అడ్మిషన్ల దందా మొదలైంది. పదో తరగతి పరీక్షలు జరగకముందే ప్రవేశాల ప్రక్రియకు తెరలేపాయి. తల్లిదండ్రుల బలహీనతను ఆసరాగా చేసుకుని, నిబంధనలను తుంగలో తొక్కి 2025-26 విద్యాసంవత్సరం ప్రారంభానికి ఆరు నెలల ముందు నుంచే ప్రవేశాలు షురూ చేశారు. ముందే అడ్మిషన్లు తీసుకుంటే.. ఫీజులో రాయితీ ఉంటుందని మభ్య పెడుతూ.. పరీక్షలు రాయకముందే పై తరగతులకు ప్రవేశాలు కల్పిస్తున్నారు. చాలా కార్పొరేట్ ఇంటర్ కాలేజీలో ఈ తతంగం కొనసాగిస్తున్నట్టు జిల్లా ఇంటర్మీడియట్ అధికారులకు తెలిసినా పెద్దగా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. విద్యార్థుల తల్లితండ్రులు సైతం కొద్ది రోజుల తర్వాత ఎక్కడ అడ్మిషన్లు దొరకవేమోననే అయోమయంలో తొందరపడుతున్నారు.

ఫీజు రాయితీ ఆశ చూపుతూ..

రాష్ట్రంలో ఉన్న ఇంటర్ కార్పొరేట్ కాలేజీల్లో మెజార్టీగా గ్రేటర్ హైదరాబాద్ చుట్టు పక్కల్లోనే ఎక్కువగా ఉన్నాయి. ఇంటర్ అకాడమిక్ ఇయర్ జూన్‌లో మొదలై, మార్చిలో ముగుస్తుంది. కానీ.. ప్రస్తుత విద్యా సంవత్సరం ముగిసేందుకు ఇంకా గడువు ఉన్నా.. ఇప్పటి నుంచే అడ్మిషన్ల దందా చేపట్టడం గమనార్హం. గ్రేటర్‌లోని ఆయా కార్పొరేట్ కాలేజీలు పీఆర్‌వోలను నియమించుకుని జేఈఈ, నీట్‌లో స్పెషల్ కోచింగ్ ఇస్తామంటూ విద్యార్థుల తల్లిదండ్రులకు ఎర వేస్తున్నారు. దాదాపు రూ.4 లక్షల వరకు ఫీజు నిర్ణయించారు. ముందుస్తు అడ్మిషన్లు తీసుకుంటే.. రూ. 3 లక్షల వరకు ఉంటుందని తల్లిదండ్రులకు ఆశ చూపుతున్నారు. కృత్రిమ కొరతను సృష్టించి మరీ సీట్లను కట్టబెడుతున్నారు. కొన్ని చోట్ల ప్రయివేటు విద్యా సంస్థలను కలుస్తూ తమ కళాశాలకు అడ్మిషన్లు ఇప్పివ్వాలంటూ ఆఫర్లు ప్రకటిస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. చదువులో మెరుగ్గా ఉన్న విద్యార్థుల వివరాలను తీసుకుని వారి తల్లిదండ్రులను కలుస్తున్నారు.

నిబంధనలకు వ్యతిరేకం.. నిత్యం ఫోన్ కాల్స్..

అడ్మిషన్ల ప్రక్రియను ముందే చేపట్టడం నిబంధనలకు విరుద్ధమని విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. పరీక్షలు పూర్తయిన తర్వాత ఫలితాలు వెలువడిన తర్వాత మే, జూన్ సమయంలో ప్రవేశాల ప్రక్రియ ప్రారంభం కావాల్సి ఉంది. కానీ డిసెంబర్, జనవరి నుంచే ప్రక్రియను మొదలు పెట్టారు. నిబంధనలను గాలికి వదిలి అడ్మిషన్లు తీసుకుంటున్నా జిల్లా ఇంటర్మీడియట్ అధికారులు పట్టించుకోవడం లేదు. ఇంటర్‌లో అడ్మిషన్ల కోసం కార్పొరేట్ కాలేజీలు పీఆర్వో వ్యవస్థను ఏర్పాటు చేసుకుని ఆయా మండల, ఏరియాల్లోని ప్రయివేటు, సర్కారు స్కూళ్లలో పదో తరగతి చదివే విద్యార్థుల తల్లిదండ్రుల ఫోన్ నెంబర్లు సేకరిస్తున్నారు. తమ కళాశాలలో మెరుగ్గా సౌకర్యాలు ఉన్నాయనీ, ఫలితాలు బాగున్నాయని అడ్మిషన్లు తీసుకోవాలని చెబుతున్నారు. ముందే అడ్మిషన్లు తీసుకుంటే ఫీజులో రాయితీ ఉంటుందనీ, వివిధ విభాగాల్లో మంచి సీటు లభిస్తుందని పేర్కొంటున్నారు. ఇందుకుగాను స్కూల్ వారికి కార్పొరేట్ కాలేజీలు నగదు లేదంటే బహుమతులు ఇచ్చేందుకు మొగ్గు చూపుతున్నట్టు సమాచారం. ఏసీ, నాన్ ఏసీ పేర్లతో అడ్మిషన్ల ప్రక్రియను కొనసాగిస్తున్నారు. ఒక్కో పేరెంట్ నుంచి రూ.50వేల వరకు అడ్వాన్స్ తీసుకుని సీట్ రిజర్వు చేస్తున్నారు. అయితే, పదో తరగతి ఫలితాలు వచ్చాక ఆ కాలేజీలో చేరేందుకు విద్యార్థి నిరాకరిస్తే.. తిరిగి డబ్బులు ఇవ్వడంపై గతంలోనూ అనేక ఘటనలు వెలుగు చూశాయి. ఇప్పటికైనా ఇంటర్ బోర్డు, విద్యాశాఖ అధికారులు స్పందించి, కార్పొరేట్ కాలేజీల ముందస్తు అడ్మిషన్ల దందాకు చెక్ పెట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

మార్చి 21 నుంచి 'పది' పరీక్షలు

మార్చి 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు వరకు పదో తరగతి పరీక్షలు జరగనున్నాయి. హైదరాబాద్ జిల్లాలో 72,900, రంగారెడ్డిలో 51, 806, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 47,275 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. పరీక్షలకు ముందే గ్రేటర్‌లో పేరుమోసిన కార్పొరేట్ కాలేజీలు అడ్మిషన్ల దందాకు తెరలేపాయి. పదో తరగతి పరీక్షా తేదీలు ప్రకటించకంటే ముందే.. ఇంటర్ ఫస్టియర్ అడ్మిషన్ల ప్రక్రియను ప్రారంభించాయి. అక్టోబర్ నుంచే తల్లిదండ్రులతో సీట్ల బేరాలు మొదలు పెట్టాయి. ఇప్పటికే పలు సగానికిపైగా అడ్మిషన్లు పూర్తయినట్టు సమాచారం. ఇంటర్ బోర్డు అడ్మిషన్ నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాతే ప్రవేశాలు చేపట్టాలనే నిబంధన ఉన్నా.. కార్పొరేట్ కాలేజీలు అవేవీ పట్టించుకోవడం లేదు.

వెంటనే చర్యలు తీసుకోవాలి



నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ఇంటర్ కాలేజీలపై వెంటనే చర్యలు తీసుకోవాలి. 'పది' పరీక్షలు ప్రారంభం కాకముందే ఇంటర్మీడియట్ ప్రయివేటు కార్పొరేట్ విద్యాసంస్థలు అడ్మిషన్స్ ప్రారంభించడం సరికాదు. పదో తరగతి పరీక్షలకు ముందే రూ.లక్షల్లో ఫీజులను కూరగాయల బేరం లాగ దందా మొదలు పెడితే ఎలా..? అకాడమిక్ ఇయర్ ప్రారంభం కాకముందే నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్లు తీసుకుంటున్న కాలేజీలపై వెంటనే చర్యలు తీసుకోవాలి. ప్రయివేటు విద్యా సంస్థలకు చట్టం చుట్టంగా మారుతుంది. అధికారులు తొత్తులుగా మారుతున్నందుకే ఈ తతంగం జరుగుంది. ఇప్పటికైనా ఇంటర్మీడియట్ అధికారులు స్పందించాలి.

-రాథోడ్ సంతోష్, ఎస్ఎఫ్ఐ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి

ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌తో రైతులకు ఎంతో మేలు



- ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి
- రూ.4 కోట్ల 70 లక్షల కేంద్ర ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసినట్టుగా వెల్లడి
- ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఎమ్మెల్యే మర్రి కృషితోనే సాధ్యమైందని అభినందన

నవతెలంగాణ- మేడ్చల్

ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. రాష్ట్రంలోనే మొట్టమొదటి కూరగాయలు, పండ్లు ప్రాసెసింగ్ యూనిట్‌ను మండలంలోని పూడూరు రైతు సేవా సహకార సంఘంలో ఏర్పాటు చేసినట్టు తెలిపారు. మంగళవారం సొసైటీ చైర్మెన్ ఎన్.సుధాకర్ రెడ్డితో కలిసి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను ప్రారంభించారు. అనంతరం యూనిట్‌లోని మిషినరీల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ.. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ సహకారంతో రైతులకు ప్రయోజనాలు చేకూర్చేందుకు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కేంద్ర ప్రభుత్వ నిధులతో రూ.4కోట్ల 70లక్షల వ్యయంతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను నెలకొల్పినట్లు చెప్పారు. రైతును రాజు చేయడమే లక్ష్యంగా గత ప్రభుత్వం పని చేసిందన్నారు. ఎఫ్‌ఏస్ సీపీస్ చుట్టుపక్కల ఉన్న 18 గ్రామాల రైతుల నుంచి కూరగాయలు కొనుగోలు చేసి ప్రాసెసింగ్ చేసి విక్రయించడానికి వీలు కలుగుతుందని తెలియజేశా రు. ఈ ప్రాసెసింగ్ సెంటర్ రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మెన్ మధుకర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ రణదీప్ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మెన్ శ్యామ్ లాల్, డైరెక్టర్లు, మాజీ సర్పంచ్‌లు ఎన్ నర్సింహ రెడ్డి, బాబు యాదవ్, మాజీ చైర్మెన్ ప్రభాకర్ రెడ్డి, నాయకులు కోలా వెంకటేష్, సుదర్శన్, నడికొప్పు నాగరాజు, దప్పు కృష్ణ, టి కృష్ణ, మోహన్ రెడ్డి, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

రామరాజ్యం ముసుగులో అర్చకుడిపై దాడి హేయం

- ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి మూడు నెలల్లో నిందితులను శిక్షించాలి
- సీపీఐ(ఎం) మేడ్చల్ మండల కార్యదర్శి మందాపురం నరేష్

నవతెలంగాణ- మేడ్చల్



రామరాజ్యం ముసుగులో చిలుకూరు బాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకుడు రంగరాజన్ పై చేసిన దాడిని సీపీఐ(ఎం) మేడ్చల్ మండల కమిటీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నట్టుగా మండల కార్యదర్శి మందాపురం నరేష్ తెలిపారు. రంగరాజన్‌కు సీపీఐ(ఎం) తరఫున సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. రామరాజ్యం ముసుగులో రౌడీ మూకల దాడి హేయనీయమన్నారు. తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన బాలాజీ టెంపుల్ అతి ప్రసిద్ధమైనదని ఆ ఆలయ అభివృద్ధి కోసం రంగరాజన్ ఎంతో కృషి చేశారని చెప్పారు. రంగరాజన్ లౌకికవాది, పజాస్వామ్యవాదని పరమత సహనం కలిగిన వ్యక్తిని అలాంటి వ్యక్తిపై మతోన్మాదులు దాడి చేయడం సభ్య సమాజం తలదించుకునేలా ఉందన్నారు. రంగరాజన్‌పై దాడికి పాల్పడిన వారిని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి మూడు నెలలలోనే కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. పూజారులపై ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, మతోన్మాదం పేరుతో దాడులు చేస్తున్న వారిపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పారిశుధ్యం, దోమల నివారణపై ప్రజలకు అవగాహన

- పాల్గొన్న కార్పొరేటర్ శ్రవణ్
- జీహెచ్ఎంసీ మల్కాజిగిరి డీసీ రాజు

నవతెలంగాణ-నేరేడ్‌మెట్



మల్కాజిగిరి సర్కిల్ ఆనందబాగ్ చౌరస్తా అందుషీ టాయిలెట్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రత, డివిజన్ న్యూ విద్యానగర్ కాలనీలో పారిశుధ్యం, దోమల నివారణపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్పొరేటర్ ఊరపల్లి శ్రవణ్ సూచనల మేరకు పాదయాత్ర చేస్తూ ఇంటికి అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ.. దోమల అధికంగా ఉన్నదని అనేక ఫిర్యాదులు వస్తున్నాయని, మన పరిసరాలను మన నివాస ప్రాంతాలలో నిరుప యోగంగా ఉన్న సామాగ్రి పాత డబ్బాలు, టైర్లు, కూలర్లు, కొబ్బరి బోండాలు తొలగించి పరిశుభ్రత పాటించాలని సూచించారు. నివాస పరిసరాలలో చెత్త బహిరంగంగా చెత్త వేయరాదని జీహెచ్ఎంసీ వారు ఏర్పాటు చేసిన స్వచ్ఛ ఆటో టిప్పర్‌కు ఇవ్వాలని కోరారు. స్వచ్ఛ ఆటో టిప్పర్‌కు ప్రతినెలా రూ.100 ఇవ్వాలన్నారు. ఇండ్ల ముందుకు వచ్చే స్వచ్ఛ ఆటో టిప్పర్‌ను అందరూ ఉపయోగించుకోవాలన్నారు. బహిరంగంగా చెత్త వేస్తే వారికి రూ.1000 జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మంజుల, సర్కిల్ ఉపవైద్యాధికారిని మాట్లాడుతూ.. స్వచ్ఛ సర్వేక్షణ్ 2024లో భాగంగా సఫిల్ గూడలోని బస్ స్టాప్‌ల వద్ద బ్లాక్ పాయింట్స్ శుభ్రం చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సారిటరీ సూపర్వైజర్ సీహెచ్ శ్రీనివాస్, గోవిందమ్మ, బాలమణి, గిరి, ఎస్ఎఫ్ఏలు వనజ ఎండమాల జిస్టలు, స్థానిక కాలనీవాసులు, తదితరులున్నారు.

కష్టకాలంలో అండగా ఉండేవారే అసలైన నాయకులు



- మాజీమంత్రి కేటీఆర్
- పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి
- జన్మదినం సందర్భంగా కేటీఆర్ ఆశీర్వాదం తీసుకున్న బన్నాల ప్రవీణ్

నవతెలంగాణ ఉప్పల్

పార్టీకి కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా ఉండేవారే అసలైన నాయకులని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తన జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం కేటీఆర్ కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఆ భగవంతుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ బన్నాల ప్రవీణ్‌పై ఉండాలని, మంచి రాజకీయ భవిష్యత్తు ప్రసాదించాలని ఆకాంక్షించారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీకి అంకితభావంతో పనిచేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాగా బన్నాల ప్రవీణ్ కేటీఆర్‌కు తిరుపతి వెంకటేశ్వర స్వామి మహా ప్రసాదం లడ్డూ, ఏన్జీఆర్ఐ అభయాంజనేయ స్వామి చందనం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత, బీఆర్ఎస్ నాయకులు శ్యామ్, సంతోష్ నాయక్, సాయి, తదితరులున్నారు.

కో ఆర్డినేషన్ సమావేశంలో పాల్గొన్న మైనంపల్లి

నవతెలంగాణ-నేరేడ్‌మెట్



కాంగ్రెస్ నాయకుడు మోహన రాజు ఆధ్వర్యంలో మల్కాజిగిరి సర్కిల్ గౌతమ్ నగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు మంగళవారం గౌతమ్ నగర్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కో ఆర్డి నేషన్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిధిగా మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలని సూచించారు. అనంతరం మైనంపల్లి ని పాత కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీవాసన్, బాలు, రాబర్ట్, రాజశేఖర్, శంకర్, లడ్డూ, మహేష్, నాగరాజ్, మధు రెడ్డిలు కలిశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మల్కాజిగిరి బీ బ్లాక్ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, సీనియర్ నాయకులు జీఎస్‌వీ సతీష్ కుమార్, బోనగిరి పాండు, క్రాంతి, దాస్, మణి, కాంగ్రెస్ గౌతమ్ నగర్ డివిజన్ అధ్యక్షులు వైనాల ప్రవీణ్ కుమార్, నాయకులు రాంచందర్, సానాది శంకర్, ఫరీద్, నాగరాజు, లక్ష్మి కాంత్ రెడ్డి, కొమురయ్య, సంపత్ గౌడ్, జీవన్ రెడ్డి, రాందాస్ సంతోష్ ముదిరాజ్, ఇస్తారి, శ్రీరామ్, వినోద్ యాదవ్, సయ్యద్ మబ్బు, తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్‌లో డెక్కన్ స్ప్రింగ్స్ గ్లోబల్ స్కూల్ అద్భుత ప్రదర్శన



నవతెలంగాణ - చర్లపల్లి

విశాఖపట్నంలో నిర్వహించిన రెండో అంతర్జాతీయ ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్‌లో నాచారం డెక్కన్ స్ప్రింగ్స్ గ్లోబల్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రదర్శన చేసి పలు విభాగలలో బంగారం, వెండి, కాంస్య పతకాలు సాధించారు. ఈ పోటీల్లో భారత్, నేపాల్, శ్రీలంక, చైనా, సింగపూర్, మలేషియా నుంచి పాల్గొన్నారు. నాచారం డెక్కన్ స్ప్రింగ్స్ గ్లోబల్ స్కూల్, షిహాన్ నల్లా శివ ప్రసాద్ మార్గదర్శకత్వంలో శిక్షణ పొందిన వారు వివిధ విభాగాల్లో ప్రతిభను ప్రదర్శించారు. ఎ.సారా, ఎన్.కీర్తి, డి.కార్తీక, ఎ.యువన్, కె.తీయ, కె.చందన్, ఎన్.నితేష్, వి.సాకేత్, సాహితీ, అనిషా,ప్రణవ్ బంగారం, వెండి, కాంస్య పతకాలు సాధించారు. విజేతలకు పతకాలు సర్టిఫికేట్‌లతో సత్కరించి, గ్రాండ్ అవార్డు వేడుకతో కార్యక్రమం ముగిసింది. చాంపియన్‌షిప్‌ను విజయవంతానికి మద్దతు ఇచ్చినందుకు నిర్వాహకులు, కోచ్‌లు, వాలంటీర్లకు కృతజ్ఞతలు తెలిపారు.



శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే మర్రి

నవతెలంగాణ-నేరేడ్‌మెట్



యాదగిరి గుట్టలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామిని మంగళవారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులతో కలిసి మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణకు ఐఐఎం ఇవ్వండి : ఎంపీ అనిల్ కుమార్

● కేంద్ర మంత్రి ధర్మేంద్రకు వినతి పత్రం



నవతెలంగాణ-ముషీరాబాద్

తెలంగాణ రాష్ట్రానికి ఒక ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) ఇవ్వాలని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు రాజ్యసభ సభ్యుడు మందడి అనిల్‌కుమార్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం తన కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రానికి ఐఐఎం అవసరమని, రాజధాని హైదరా బాద్ స్టార్టప్ హబ్‌గా అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుందని, బహుళ జాతి సంస్థలకు అనుకూల మైన గ్లోబల్ కేపబులిటీ సెంటర్ అని కేంద్రమంత్రికి వివరించారు. తెలంగాణలో పరిశ్రమల ప్రగతి, పెరుగుతున్న ఆర్థిక వ్యవస్థ డిమాండ్‌కు అనుగుణంగా మానవ వనరుల అందుబాటు ఎంతో అవసర మన్నారు. అన్ని అంశాలు అవసరాలను గుర్తించి హైదరాబాద్‌లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఏర్పాటుకు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కేంద్రమంత్రికి ఎంపీ అనిల్ కుమార్ కోరారు.

తెలంగాణ తైక్వాండో చరిత్రలో గొప్ప ఘనత



నవతెలంగాణ-ముషీరాబాద్

మాస్టర్ విజయ్ కుమార్ సోమా తెలంగాణ రాష్ట్ర చరిత్రలో మొదటి ప్రపంచ తైక్వాండో ఇంటర్నేషనల్ రెఫరీ (ఐఆర్)గా, క్యోరుగి పూమ్సే విభాగాలలో అర్హత సాధించి ఒక గొప్ప ఘనత అని పలువురు వక్తలు అభిప్రాయ పడ్డారు. ఈ మేరకు అభినందన సభలో తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ మాజీ కోశాధికారి మహేశ్వర్, తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మీర్ వహాజ్ అలీ ఖాన్, వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం కృష్ణ, కోశాధికారి మారుతి వర ప్రసాద్, టెక్నికల్ కమిటీ చైర్మెన్ నరసింహ, ఆర్గనైజింగ్ సెక్రటరీ దారెల్లి సురేష్ ఈ అసాధారణమైన విజయాన్ని గుర్తించి, మాస్టర్ విజయ్ సోమా ను అభినందించారు. భవిష్యత్తులో తైక్వాండోలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ఆకాంక్షించారు.

'విద్యుత్ బస్సులతో ఆర్టీసీ ఉద్యోగుల భద్రతకు ముప్పు ఉండదు'

ఐఎన్‌టీయుసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.నాగన్న గౌడ్



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకం ఫేమ్-2 ద్వారా సమకూర్చుకునే విద్యుత్ బస్సుల నిర్వహణ ప్రయివేట్ సంస్థలకు అప్పగించకుండా నిర్వహణ మాత్రం ఆర్టీసీ స్వయంగా చేపట్టాలని, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంపై ఐఎన్‌టీయుసీ జాతీయ అధ్యక్షులు జి.సంజీవరెడ్డి ఒత్తిడి తీసుకు వస్తున్నారని, ఈ అంశంపై సీఎం ఎ.రేవంత్ రెడ్డి సానుకూలంగా ఉన్నారని, దీంతో విద్యుత్ బస్సులతో టీజీ ఆర్టీసీ ఉద్యోగుల భద్రతకు ఎలాంటి ముప్పు ఉండదని ఐఎన్‌టీయుసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.నాగన్న గౌడ్ తెలిపారు. మంగళవారం నారాయణగూడలోని ఐఎన్‌టీయుసీ రాష్ట్ర కార్యాలయంలో టీజీ ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఐఎన్‌టీయుసీ) తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.మహమూద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వై.నాగన్న గౌడ్ మాట్లాడుతూ విద్యుత్ బస్సులను ఆర్టీసీ కాకుండా ప్రైవేటు సంస్థలు నిర్వహించేలా కేంద్ర ప్రభుత్వ విధానాలు ఉండటం దుర్మార్గమన్నారు .రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఈ దుర్మార్గపు విధానాలను ఎట్టి పరిస్థితులలో అమలు చేయదని తెలిపారు. ఆర్టీసీ ఉద్యోగుల భద్రత, భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని జి.సంజీవరెడ్డి ప్రభుత్వంలో చర్చలు జరుపుతున్నారని తెలిపారు. అనంతరం ఐఎన్ టీయుసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.డి.చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యుత్ బస్సులను స్వాగతిస్తున్నామని, నిర్వహణ మాత్రం ప్రభుత్వ రంగ సంస్థగా ఉన్న ఆర్టీసీనే చేపట్టాలన్నారు. ఆర్టీసీ ప్రైవేటు గుప్పెట్లోకి వెళ్లకుండా ఉద్యోగుల భద్రత రక్షణకై ఐఎన్‌టీయుసీ రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాజిరెడ్డి, ఉపాధ్యక్షులు జి.అబ్రహం, డి.గోపాల్, ఉప ప్రధాన కార్యదర్శి జె.మల్లేష్, కార్యదర్శి ఎస్.సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్య రహిత సమాజాన్ని నిర్మిద్దాం



● తెలంగాణ యాంటీ నార్కోటిక్ డ్రగ్ డైరెక్టర్ సందీప్ శాండిల్య..

నవతెలంగాణ-ధూల్‌పేట్

మాదక ద్రవ్య రహిత సమాజాన్ని నిర్మిద్దామని చిన్నప్పటి నుండే అవగాహన కల్పించాలని తెలంగాణ యాంటీ నార్కోటిక్ డ్రగ్ డైరెక్టర్ సందీప్ శాండిల్య అన్నారు. మాదక ద్రవ్య వినియోగంతో జరిగే దుష్పరిమాణాలపై బండ్లగూడ గౌస్ నగర్‌లోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. సమాజంలో మాదకద్రవ్యాల వినియోగం ప్రమాదపు అంచులు దాటిపోతుందన్నారు. బంగారు భవిష్యత్తును వదిలి మత్తుకు బానిసలై భవిష్యత్తునే కోల్పోతున్నారన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం భారీగా పెరిగిపోతుందని, వీటిపై చిన్న వయస్సు విద్యార్థి దశ నుండే అరికట్టాలన్నారు. ఎప్పటికప్పుడు మాదక ద్రవ్య సరఫరా దారులు కొత్త ఎత్తుగడలతో సమాజంలోకి వాటిని తీసుకువస్తూనే ఉన్నారన్నారు. వాటిని కట్టడి చేయడానికి విద్యార్థులు సైతం పోలీసులకు సహకారం అందించాలని సూచించారు. మన చుట్టూ ఏదైనా తప్పులు జరిగితే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని నిర్దేశించారు. మాదకద్రవ్యలను అరికట్టి సామాజిక బాధ్యత కలిగిన రేపటి పౌరులుగా విద్యార్థులు వెలగాలని ఆకాంక్షిచారు. విద్యార్థులు నడుంబిగిస్తే ఊహించని స్థితిలో నివారించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ ఏసీపీ మనోజ్ కుమార్, నార్కోటిక్స్ ఏసీపీ సుబ్బరామిరెడ్డి, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసు, డీఐ శ్రీనివాస్, సబ్ ఇన్‌స్పెక్టర్ నాగరాజ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'13న యూత్ కన్వెన్షన్'

● మహబూబ్ కళాశాల నిర్వహణ కమిటీ గౌరవ అధ్యక్షులు పీఎల్.శ్రీనివాస్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

స్వామి వివేకానంద తొలి హైదరాబాద్ సందర్శనను గుర్తు చేసుకునేందుకు శ్రీ రామకృష్ణ మాథ్స్‌తో కలిసి ఈ నెల 13న మహబూబ్ కళాశాలలోని స్వామి వివేకానంద ఆడిటోరియంలో 'యూత్ కన్వెన్షన్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మహబూబ్ కళాశాల నిర్వహణ కమిటీ గౌరవ అధ్యక్షులు పిఎల్.శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కమిటీ ఉపాధ్యక్షులు నరేష్ కుమార్ యాదవ్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ సమాజానికి, యువతకు ప్రత్యేక సందేశాన్ని అందించడానికి ఈ కార్యక్రమం రూపొందించినట్లు తెలిపారు. స్వామి వివేకానంద ఫిబ్రవరి 13, 1893న మహబూబ్ కళాశాలలో అడుగుపెట్టి, ఆ అల్లకల్లోల రోజుల్లో హైదరాబాద్ పౌరులతో సంభాషించడానికి, ప్రపంచ మతాల శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనడానికి చికాగోకు బయలుదేరే ముందు, అక్కడ ఆయన హిందుత్వంపై అసాధారణ ప్రసంగం చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో యువత, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పాల్గొంటారని తెలిపారు.స్వామి ప్రభోదానందతో పాటు శ్రీ రామకృష్ణ మఠంలోని ఇతర సీనియర్ సన్యాసులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

నకిలీ వైద్యుల్ని ప్రోత్సహిస్తే రాష్ట్రంలో ఆరోగ్య సంక్షోభమే



● ఆందోళన వ్యక్తం చేసిన ఐఎంఏ రాష్ట్ర కమిటీ

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

వైద్య అర్హతలేని నకిలీ వైద్యులను రాజకీయ ప్రయోజనాల కోసం ప్రోత్సహించాలని భావిస్తే తెలంగాణ రాష్ట్రంలో ఆరోగ్య సంక్షోభానికి దారితీస్తుందని, ఇలాంటి చర్యలను పార్టీలు తక్షణం మానుకోవాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ దువ్వూరు ద్వారకానాథరెడ్డి, కార్యదర్శి డాక్టర్ అశోక్, యాక్షన్ కమిటీ చైర్మెన్ డాక్టర్ అశోక్ రెడ్డిలు ఒక ప్రకటనలో రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు. ఈ నకిలీ వైద్యులు కేవలం ఫస్ట్ ఎయిడ్ సేవలకు మాత్రమే అర్హులని, వీరి ప్రాక్టీసును తక్షణమే రాష్ట్రంలో నిషేధించి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని, రాజకీయ ప్రయోజనాల కోసం, ఓట్ల రాజకీయాల కోసం వైద్యానికి అర్హులుగా చట్టపరిధిలోకి తీసుకొచ్చే ప్రయత్నాలను మానుకోవాలని వారు డిమాండ్ చేశారు. నకిలీ వైద్యులు డాక్టర్లుగా పల్లెల్లో బోర్డులు పెట్టుకుని, తమ వద్దకు వచ్చిన ప్రజలకు మితిమీరిన స్టిరాయిడ్స్, మందుల మోతాదులను వయసుతో సంబంధం లేకుండా పిల్లలకు పెద్దలకు ఇస్తూ వారి ప్రాణాలను బలిగొటున్నారన్నారు. ఇది ఒక విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఆరోగ్య సంక్షోభానికి దారితీస్తోందన్నారు.ప్రభుత్వం అరికట్టే ప్రయత్నం చేయాలి తప్ప, వారికి చట్టపరంగా వైద్యం చేయడానికి అనుమతినిచ్చే ప్రయత్నాల వల్ల తెలంగాణ ప్రజల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లే అవకాశం ఉందన్నారు. ప్రజల ప్రాణాలను బలిగొంటున్న నకిలీ వైద్యులను రాజకీయ లబ్ధి కోసం వారిని ప్రోత్సహించే చర్యలకు దిగడాన్ని ఐఎంఏ తెలంగాణ శాఖ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. ఈ నకిలీ వైద్యులు ఎక్కడైనా బోర్డులు పెట్టుకున్నా చర్యలు తీసుకోవాలన్నారు. నేషనల్ మెడికల్ కౌన్సిల్ యొక్క 34వ సెక్షన్ ప్రకారం అర్హతలేని నకిలీ వైద్యుల ప్రాక్టీసును వెంటనే నిషేధించాలని, సెక్షన్ 54 ప్రకారం వారని నేరస్తులుగా పరిగణించి కఠినమైన చర్యలను తీసుకోవాలని ప్రభుత్వాన్ని, నేషనల్ మెడికల్ కౌన్సిల్‌ను డిమాండ్ చేస్తున్నట్లు వెల్లడించారు.

'22న రక్త శాస్త్రంలో పురోగతిపై సమావేశం'

యశోద హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ హెమటాలజిస్ట్ డాక్టర్ గణేష్ జైషేత్వార్



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

రక్త శాస్త్రంలో పురోగతిపై సమావేశం ఈ నెల 22, 23న హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్లు హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ హెమటాలజిస్ట్, హెమటో ఆంకాలజిస్ట్, బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంట్ ఫిజీషియన్ డాక్టర్ గణేష్ జైషేత్వార్ తెలిపారు. మంగళ వారం హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రక్త రుగ్మ తలతో పోరాడుతున్న ప్రతి రోగికి ప్రపంచ స్థాయి సంరక్షణ ను అందిస్తూ ఈ ఆవిష్కరణలలో తాము ముందంజలో ఉన్నామన్నారు. బ్లడ్ డిజార్డర్స్, బ్లడ్ క్యాన్సర్ నివారణకు నూతన ఆవిష్కరణ తీసుకువచ్చేందుకు 'డెక్కన్ హెమటో లింక్ 2.0-2025' పేరిట ఈ కార్యక్ర మాన్ని చేపట్టినట్లు తెలిపారు. 200కు పైగా జాతీయ, 10కి పైగా అంతర్జాతీ య నిపుణులతో నిర్వహించే ఈ కాన్ఫరెన్స్ రక్త టికిల్, ఎసెన్షియల్ హెమటాలజీ, అడ్వాన్స్‌డ్ హెమటో-ఆంకాలజీ, స్టెమ్ సెల్ ట్రాన్స్ ప్లాంటేషన్‌పై అత్యాధునిక చర్చలను తీసుకువస్తుందన్నారు. ఈ కార్యక్రమం లుకేమియా, లింఫోమా, తలసేమియా, అప్లాస్టిక్ అనీమియా, హిమోఫిలియా వంటి ప్రాణాంతక పరిస్థితులను నయం చేయడంలో కీలకమన్నారు. శాస్త్రీయ పురోగతితో ఒకప్పుడు నయం చేయలేని వ్యాధులను అత్యంత సునాయాసంగా నయం చేయగలదన్నారు. ఇమ్యునోథెరపీ, టార్గెటెడ్ థెరపీ, ప్రెసిషన్ మెడిసిన్, ఆధునాతన స్టెమ్ సెల్ ట్రాన్స్‌ప్లాంట్ లతో 2025లో హెమటాలజీ భవిష్యత్తు గతంలో కంటే ప్రకాశవంతంగా కనిపిస్తోందన్నారు. ఏఐ, మెషిన్ లెర్నింగ్ ఇప్పుడు డయాగ్నస్టిక్స్‌లో విప్లవాత్మక మార్పులు చేస్తున్నాయన్నారు.

వద్దన్నా వినరే..

● రెండోసారి పునరావృతమైన సమస్య
● స్పెషల్ డ్రైవ్‌లో డీ-సిల్టింగ్ నిర్వహించినా వ్యర్థాలు వేయడంతో తిరిగి సమస్యలు
● మ్యాన్‌హెూళ్లలో వ్యర్థాలు వేస్తే కఠిన చర్యలుంటాయన్న అధికారులు





నవతెలంగాణ-సిటీబ్యూరో

మ్యాన్‌హెూల్స్‌లో చెత్తాచెదారం, వ్యర్థాలు వేదయంతో మ్యాన్‌హెూల్స్ పొంగిపోర్లుతున్నాయి. నగరంలో మ్యాన్‌హెూల్స్‌లో చెత్తాచెదారం, సిల్ట్ పేరుకపోయి ఓవర్ ఫ్లో అవుతున్నాయని అధికారులు నగరవాసులకు అవగాహన కల్పిస్తున్నా వారు పెద్దగా పట్టించుకోవడం లేదు. ప్లాస్టిక్ వస్తువులు, ఇతర ఘన పదార్థాలను మ్యాన్‌హెూల్స్‌లో వేయవద్దని వినడం లేదు. ఫలితంగా నగరంలో సీవరేజ్ ఓవర్‌ఫ్లో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఓవర్‌ఫ్లో సమస్యలతోపాటు వినియోగదారుల ఇతర సమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశంతో జలమండలి ఏండీ అశోక్‌రెడ్డి స్పెషల్ డ్రైవ్ చేపట్టిన విషయం తెలిసిందే. జలమండలి చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌లో సీవరేజ్ పైపు లైన్లు, మ్యాన్ హెూళ్లలో డీ-సిల్టింగ్ పనులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మ్యాన్ హెూళ్ల నుంచి భారీగా వ్యర్థాలను (సిల్ట్) బయటికి తీశారు. ఎన్నో రోజుల నుంచి పేరుకుపోయిన వ్యర్థాలు, మురుగు నీటి ప్రవాహానికి అడ్డుగా మారి మ్యాన్ హెూళ్లను శుభ్రం చేశారు. స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా జలమండలి ఓ అండ్ ఎం డివిజన్ నం-4 రెడ్ హిల్స్ పరిధిలోని లక్డికపూల్‌లో జెట్టింగ్ యంత్రాన్ని ఉపయోగించి సిల్ట్‌ను బయటికి తీసి మురుగు నీటి ప్రవాహానికి ఆటంకం లేకుండా చేశారు. ఫలితంగా సీవరేజ్ ఓవర్ ఫ్లో సమస్య పరిష్కారం అయింది. కానీ మళ్లీ అందులో వ్యర్థాలు వేయడంతో తిరిగి చెత్తాచెదారం పేరుకుపోయి మళ్లీ ఓవర్ ఫ్లో అయింది. రెండో సారీకూడా ఓవర్‌ఫ్లో కావడంతో వెంటనే స్పందించిన అధికారులు మంగళవారం తిరిగి పనులు చేపట్టి సీవరేజ్ ఓవర్ ఫ్లోను అరికట్టారు.

ప్లాస్టికే కాదు మ్యాన్‌హెూళ్ల నుంచి దిండ్లు, పరుపులు బయటకు

ప్రజలు మ్యాన్ హెూళ్లలో ప్లాస్టిక్ వస్తువులు, కవర్లు, వాటర్ బాటిళ్లు, ఘన పదార్థాలు లాంటి వ్యర్థాలు వేస్తున్నారు. ఒకానొక దశలో అయితే మ్యాన్‌హెూళ్ల నుంచి దిండ్లు, పరుపులు తీసిన ఘటనలూ ఉన్నాయి. ఇవన్నీ వేయడం వల్ల అందులో ప్రవహించే మురుగు నీరుకు ఆటంకం ఏర్పడుతుంది. అది సాఫీగా లేకపోవడంతో మ్యాన్ హెూల్ మూతల నుంచి మురుగునీరు బయటికి వచ్చి ఓవర్ ఫ్లో అవుతుంది. ఇదిలావుండగా హెూటళ్లు, కార్యాలయాలు, బేకరీలు, ఫుడ్ కోర్టులు, వాణిజ్య భవనాల యజమానులు, బహుళ అంతస్తు భవన సముదాయాల నిర్వాహకులు, తమ సీవరేజ్ పైపు లైన్‌ను నేరుగా జలమండలి సీవరేజ్ నెట్ వర్క్‌కు అనుసంధానం చేయడంతో వాటి నుంచి వచ్చే ఆహార, వ్యర్థ పదార్థాలు మ్యాన్ హెూళ్లలో చేరుతున్నాయి. సిల్ట్ ఛాంబర్లు నిర్మించుకోకపోవడం వల్ల కూడా ఈ సమస్య వస్తుంది. ఫలితంగా సీవరేజ్ పైపు లైన్లపై ఒత్తిడి పెరిగి అవి ఓవర్ ఫ్లో అవుతున్నాయి.

సిల్ట్ ఛాంబర్లు నిర్మించుకునేలా నోటీసులు

సిల్ట్ ఛాంబర్లు ఏర్పాటు చేసుకుంటే ఘన వ్యర్థాలు అందులోనే ఆగి మ్యాన్ హెూళ్లలోకి మురుగు నీరు మాత్రమే ప్రవహిస్తుంది. తద్వారా వాటిలో నుంచి వచ్చే వ్యర్థాలు మ్యాన్ హెూళ్లలో కలవకుండా ఉంటాయి. ఫలితంగా మ్యాన్ హెూళ్లలో మురుగు ప్రవాహం సాఫీగా సాగి, ఓవర్ ఫ్లో వంటి సమస్యలు తలెత్తవు. ముఖ్యంగా వ్యాపార, వాణిజ్య యజమానులు సిల్ట్ ఛాంబర్లు నిర్మించుకునేలా నోటీసులు జారీ చేయాలని ఎండీ అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అర్హులైన వినియోగదారులందరూ సిల్ట్ ఛాంబర్లను నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిర్లక్ష్యం వహించిన వారి సీవరేజ్ పైపు లైన్ కనెక్షన్లను తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు.

కొనసాగుతున్న స్పెషల్ డ్రైవ్

సీవరేజ్ ఓవర్ ఫ్లో ఫ్రీ సిటీ- హైదరాబాద్, ఇంకుడు గుంతల నిర్మాణమే లక్ష్యంగా జలమండలి 180 రోజులు స్పెషల్ డ్రైవ్ చేపట్టింది. గాంధీ జయంతిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రవాణా, బీసీ సంక్షేమ శాఖ, హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా ఈ డ్రైవ్ ప్రారంభమైంది. అప్పటి నుంచి ఇప్పటి వరకు నగరంలోని ప్రాంతాల్లో నిర్విరామంగా డీ-సిల్టింగ్ పనులు నిర్వహిస్తున్నారు. ఫలితంగా ఇప్పటి వరకు ఈ డ్రైవ్ ద్వారా 21095 ప్రాంతాల్లో 2,762 కిలో మీటర్ల సీవరేజ్ పైపులైన్, 2.18 లక్షల మ్యాన్ హెూళ్లలో డీ-సిల్టింగ్ పనులు పూర్తి చేశారు. ఈ స్పెషల్ డ్రైవ్ ఫలితంగా రోజూ వచ్చే సీవరేజ్ ఫిర్యాదులు 30 శాతానికి తగ్గాయి.

ఎన్ని స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించినా...

నగరవాసుల్లో అవగాహన, వారి నుంచి సరైన సహకారం లేకుంటే ఇలాంటి స్పెషల్ డ్రైవ్‌లు ఎన్ని చేపట్టినా సమస్యలు వస్తూనే ఉంటాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. నగరవాసుల నుంచి సరైన భాగస్వామ్యం ఉంటే, ఓవర్ ఫ్లో సమస్యలు తగ్గుతాయని, ఇక నుంచి ఎవరైనా మ్యాన్ హెూళ్లలో చెత్త, వ్యర్థాలు వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

ఆదరాబాదరా నివేదికతో బీసీలకు మోసం..

తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ చైర్మెన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు



నవతెలంగాణ-అంబర్‌పేట

తొలి దశ నుంచి బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42శాతం రిజర్వేషన్లు ఎగవేతకు ప్రభుత్వం రహస్య ఎజెండాను అమలు చేసిందని తెలంగాణ రాష్ట్ర బీసీ కమీషన్ మాజీ చైర్మెన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు ఆరోపించారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం అధ్యక్షతన మంగళవారం కాచిగూడ అభినందన్ గ్రాండ్ హెూటల్‌లో బీసీ సంఘాల ప్రతినిధుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డెడీకేటెడ్ కమీషన్ రిపోర్టు స్వీకరించిన ప్రభుత్వం గోప్యత పాటించడం ఎందుకని ప్రశ్నించారు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్, కర్ణాటక, ఉత్తర ప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో డెడికేటెడ్ కమీషన్లు ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులకు, ప్రధానకార్యదర్శులకు నివేదికలు ఇచ్చాయని తెలిపారు. ఆ సందర్భాలలో వారి కార్యాలయాల నుండి మీడియాకు సమగ్రంగా సమాచారం పంపించాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నివేదిక అంశం అంత గోప్యంగా ఉంచాల్సిన అవసరం ఏముందన్నారు. ఆదరాబాదరా నివేదికతో బీసీలకు మోసమేనని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నివేదిక సిఫార్సులు పాక్షికంగా గ్రామీణ, స్థానిక ఎన్నికలకే పరిమితమా, మొత్తం గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించినవి స్పష్టం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లను నిర్ణయించటానికి ఏర్పాటైన భూసాని వెంకటేశ్వరరావు డెడికేటెడ్ కమీషన్ తన నివేదికను అత్యంత గోప్యంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి అందజేయడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని ప్రధానకార్యదర్శి కార్యాలయం కూడా అధికారికంగా తెలియజేయకపోవడం విస్మయాన్ని కలిగిస్తుందన్నారు. రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వేను రీ సర్వే చేయించాలన్నారు. లెక్కలు సమగ్రంగా శాస్త్రీయంగా సేకరించాలని, కులాల వారిగా జనాభాను ప్రకటించాలన్నారు. లేని పక్షంలో బీసీల ఆగ్రహానికి కాంగ్రెస్ ప్రభుత్వం గురి కావాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో బీసీ సంఘాల నేతలు కోల జనార్ధన్, నీల వెంకటేష్, తంగెళ్లముడి నందగోపాల్, సుధాకర్, ఉదయ్, మట్ట జయంతి గౌడ్, ఆర్యా యాదవ్, సూర్యనారాయణ, తదితరులున్నారు.

ఐపీఏ రాష్ట్ర అధ్యక్షుడిగా నాలుగోసారి శివకుమార్ తేజావత్



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

పట్టణానికి చెందిన డాక్టర్ శివకుమార్ తేజవత్‌ను నాలుగోసారి ఇండియన్ ఫార్మాసిస్ట్ అసోసియేషన్ (ఐపీఏ)తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా నియమితులైనట్లు ఢిల్లీ నుండి జాతీయ జనరల్ సెక్రటరీ భూపేంద్ర కుమార్, జాతీయ అధ్యక్షుడు అభయ్ కుమార్ ప్రకటించారు. ఈ సందర్భంగా డాక్టర్ శివకుమార్ తేజావత్ మాట్లాడుతూ.. తమకు లభించిన ఈ పదవి ద్వారా రాష్ట్ర స్థాయిలో డాక్టర్ ఆఫ్ ఫార్మసీ, ఫార్మసీ విభాగంలో చదువుతున్న విద్యార్థులు, ఫార్మాసిస్ట్‌లు, ఫార్మా కంపెనీల్లో పనిచేస్తున్న వివిధ రంగాల్లో పని చేస్తున్నటువంటి ఫార్మసిస్టుల వారి సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. అదే విధంగా రాష్ట్రంలో గల ఫార్మా కంపెనీల్లో ఫార్మసీ కోర్స్ స్థానికంగా చదివిన వారికి తప్పనిసరిగా ఉద్యోగ అవకాశం కలిపించేలా, ఫార్మసీ స్టోర్స్‌లో రిజిస్టర్డ్ ఫార్మాసిస్ట్ లే ప్రోపరేటర్‌గా ఉండే మెడికల్ షాప్‌లో అన్ని విధాలుగా సహాయ సహకారలు అందేలా కృషి చేస్తామని ఫార్మసీ వాళ్ళకి ఫార్మా కంపెనీలో ఎక్కువ శాతం ఉద్యోగ అవకాశం కలిపించేలా కృషి చేస్తాన న్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ శాసన సభ్యులు పద్మావతి, కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్, రాష్ట్రనాయకులు, జిల్లా నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు ప్రముఖులు అభినందించారు.

రంగరాజన్‌పై దాడి పట్ల అర్చక ఉద్యోగ జేఏసీ ఖండన..



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

అర్చకులు రంగరాజన్ పై జరిగిన దాడి పట్ల అర్చక ఉద్యోగ జేఏసీ ఖండిస్తుందన్నారు. మంగళవారం తెలంగాణ దేవాదాయ శాఖ అర్చక ఉద్యోగ జేఏసీ తుల్జా భవన్ ధర్మశాల లో జరిగినటువంటి అర్చక ఉద్యోగ జేఏసీ సమావేశంలో హైదరాబాదులోని చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకులు రంగరాజన్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఇలాంటి ఏమైనా చర్యలు ఎవరు చేసిన సనాతన వేదిక ధర్మంపై ఎవరు ఇటువంటి దాడికి పాల్పడిన దీన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామని ఇటువంటి దాడులు చేసే వారిని ఉపేక్షించేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి రంగరాజన్‌కి ఫోన్ చేసి విషయాన్ని కనుక్కొని ఇలాంటి దాడులు భవిష్యత్తులో పునరావతం కాకుండా చర్యలు తీసుకుంటామని ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదని నిందితులను కఠినంగా శిక్షిస్తామని చెప్పి నందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి అర్చకులు అందరూ సీఎం చెప్పినటువంటి ఈ విషయాన్ని అభినందిస్తూ వారికి మా దేవాదా యశాఖ అర్చక ఉద్యోగం చేసి ఎప్పుడు వెన్నంటి ఉంటుందని తెలి పారు. ఈ కార్యక్రమంలో అర్చక ఉద్యోగ జేఏసీ కన్వీనర్ పరాశరం రవీంద్ర చార్యులు, ఉద్యోగ సంఘం అధ్యక్షులు కాండూరి కృష్ణమా చార్యులు, హైదరాబాద్ గ్రేటర్ ఉద్యోగ శాఖ అధ్యక్షులు బండారు జగపతి, జేఏసీ చైర్మెన్ గంగు ఉపేంద్రశర్మ, అధ్యక్షులు చింతపట్ల బద్రీనాథ్ చార్యులు, అగ్నిహెూత్రం చంద్రశేఖర శర్మ, రామ్మోహన్ గారు ప్రచార కార్యదర్శి రిపొాజ శర్మ, ప్రధాన కార్యదర్శి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

శివాలయ స్థలాన్ని రక్షించాలని తహసీల్దార్‌కు వినతి



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

గోషామహల్ జోషి వాడిలోని శివాలయాన్ని కబ్జాదారుల కబంధ హస్తాల నుండి శివాలయాన్ని భూమిని రక్షించాలని మంగళవారం నాంపల్లి మండల తహసీల్దార్ ప్రేమ్ కుమార్‌కు ప్రజాఏక్తా పార్టీ జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్ వినతి పత్రం అంద జేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మహా శివరాత్రి పండుగ లోగా కబ్జాకు గురైన శివాలయాన్ని స్వాధీనం చేసుకొని, ఆలయంలో నిత్య పూజలు నిర్వహించేలా తగిన చర్యలు చేపట్టాలని తహసీల్దార్‌ను కోరారు. జోషివాడిలోని ఇంటి నెం.14-3-147 చిరునామాలో శతాబ్దాల చరిత్ర గల శివాలయంలో రామేశ్వర్ మిశ్రా తాత, ముత్తాత లు ఆ గుడిలో పూజలు చేశారని తెలిపారు. ఆలయ స్థలంపై కన్నేసిన కబ్జాదారులు గత కొన్నేండ్లుగా అక్రమంగా శివాల యాన్ని ఆక్రమించి, ఆలయ ద్వారానికి తాళం వేసి పూజలు నిర్వహించకుండా అడ్డుకుం టున్నారని ఆయన వివరిం చారు. దేవాదాయ శాఖకు చెందిన ఆలయ స్థలాన్ని కాజేసేందుకు ఫోర్జరీ పత్రాలు సృష్టించిన కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. మహాశివరాత్రి పండుగలోగా రెవెన్యూ శాఖ అధికారులు కబ్జాకు గురైన శివాలయాన్ని స్వాధీనం చేసుకొని సాధారణ భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు.

ఎస్సీ వర్గీకరణ చేయడం చారిత్రాత్మకం

● బంధు సొసైటీ గౌరవాధ్యక్షుడు, విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి భరత్ భూషణ్



నవతెలంగాణ-ముషీరాబాద్

ఎస్సీ వర్గీకరణకు అడ్డుపడే వారితో రాజకీయంగా ఎన్ని రకాల ఒత్తిడి ఉన్న అన్నింటిని తట్టుకొని ఎస్సీ వర్గీకరణ చేయడం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చారిత్రాత్మక నిర్ణయమని బంధు సొసైటీ గౌరవాధ్యక్షుడు, విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి భరత్ భూషణ్ అన్నారు. ఎస్సీల తరపున సీఎం, డిప్యూటీ సీఎంలతో పాటు ప్రత్యేక కమిటీ ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. బంధు సొసైటీ అధ్యక్షుడు పల్లెల వీరస్వామి అధ్యక్షతన మంగళవారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణలో జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు కేటాయించాలని కోరారు. అంతర్గత సమస్యలు పరిష్కరించుకుంటూ భవిష్యత్తులో హక్కుల సాధనకై ఐక్యంగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. వర్గీకరణ పద్ధతిలోనే గ్రూప్ 1, 2, 4 ఉద్యోగాలు భర్తీ చేయాలని కోరారు. రాష్ట్ర బడ్జెట్‌లో 20 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు నరసింహ, ఆంజనేయులు, కోలా జనార్ధన్, రాజగోపాల్, దయానంద్, లావణ్య, కృష్ణ, అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ రాజీనామా చెయ్ మా కార్యకర్తలతో నిన్ను ఓడిస్తాం

● కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకులు తేజ గౌడ్



నవతెలంగాణ-ముషీరాబాద్

కేటీఆర్ రాజీనామా చెయ్ మా కార్యకర్తలను నిలబెట్టి గెలిపించుకుంటామని కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకులు తేజగౌడ్ తెలిపారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి రాజీనామా చేసి కొడంగల్‌లో మళ్లీ గెలిస్తే తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఆయన పత్రికా ప్రకటన ద్వారా స్పందించారు. రాజీనామాకు తమ నాయకుడు రేవంత్ అవసరం లేదని మాపార్టీ కార్యకర్తలు చాలని ఎద్దేవా చేశారు. మీ పదేండ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచారన్నారు. కేటీఆర్‌కు దమ్ముంటే మా సవాల్‌ను స్వీకరించాలని కోరారు. ఇకనైనా కారుకూతలు మానుకొని ప్రజా సంక్షేమానికి అడ్డురావొద్దన్నారు.

విద్యార్థిని అదృశ్యం..



నవతెలంగాణ-ధూల్‌పేట్

ఓ విద్యార్థిని యువతి అదృశ్యమైన సంఘటన మంగ మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ రాజు తెలిపిన వివరాల ప్రకారం.. రాజస్థాన్ ప్రాంతానికి చెందిన సునీల్ భాటి కుటుంబంతో నగరంలోని మంగళ్ హాట్ రహీమ్ పురలో నివాసం ఉంటున్నారు. సునీల్ భాటి కుమార్తె చంచల్ బాటి (17) విద్యార్థిని. ఈ నెల 8న సాయం త్రం 3గంటల ప్రాంతంలో ఇంట్లో నుండి బయటకి వెళ్ళింది ఎంతకీ తిరిగి రాలేదు. దీంతో కుటుంబీకులు స్థానికంగా చుట్టూ పక్కల, బంధు మిత్రులతో వాకాబు చేశారు. ఫలితం లేకపోవడంతో స్థానిక పోలీసులకు పిర్యాదు చేశారు. పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

షాపింగ్ మాల్‌లో నిప్పంటించుకున్న వ్యక్తి మృతి

నవతెలంగాణ-బేగంపేట

భార్యతో గొడవ కారణంగా భార్య పనిచేసే షాపింగ్ మాల్‌కు వచ్చి పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్న భర్త చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మరణించాడు. దోమల్‌గూడకు చెందిన శ్రవణ్ కుమార్ (37), మౌనికలు దంపతులు. వీరికి ఒక కుమార్తె ఉంది. 8 ఏండ్ల నుంచి కుటుంబ గొడవలతో దంపతులిద్దరూ దూరంగా ఉంటున్నారు. ఈ నెల 9న భార్య మౌనిక పనిచేసే ప్యాట్నీ సెంటర్‌లోని కామాక్షి సిల్క్ షాపింగ్ మాల్‌కు వచ్చిన శ్రవణ్ కుమార్ తెచ్చుకున్న పెట్రోల్‌ను తనపై పోసుకుని లోపలికి వచ్చి ప్రధాన ద్వారం వద్ద మరికొంత పోశాడు. వెంటనే లైటర్‌తో నిప్పంటించుకోగా సిబ్బంది, పోలీసులు గాంధీ ఆస్పత్రికి తరలించిన సంగతి విధితమే. 98 శాతం గాయాలతో ఆ రోజు నుంచి గాంధీలో చికిత్స పొందుతున్న అతను మంగళవారం తెల్లవారు జామున 1 గంటలకు కన్నుమూశాడు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు మార్కెట్ పోలీసులు అప్పగించారు. షాపింగ్ మాల్ మేనేజర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసికున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఏఎంఎస్ ప్రిన్సిపాల్‌గా డా.కె.కరుణ దేవి

- మహిళ సాధికారతకు కృషి : ప్రిన్సిపాల్

నవతెలంగాణ-ఓయూ



ఆంధ్ర మహిళ సభ ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్సు కాలేజ్ ఫర్ ఉమెన్స్ 15వ ప్రిన్సిపాల్‌గా ఆంగ్ల భాష విభాగానికి చెందిన డా.కె.కరుణ దేవి నియమితులైనారు. 2000 సంవత్సరంలో ఆమె ఇక్కడ జాయిన్ అయిన ఆమె స్టూడెంట్స్ అడ్వైజర్‌గా, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్‌గా, ఐక్యూఏసీ కోఆర్డినేటర్‌గా, అకాడమీక్ కో ఆర్డినేటర్‌గా, వివిధ కమిటీలకు చైర్మెన్‌గా సభ్యురాలుగా సేవలు అందజేశారు. దుర్గాబాయ్ దేశముఖ్ ఆశయం మేరకు ఉన్నత అధికారుల ఆదేశాలు పాటిస్తూ మహిళల సాధికారత కోసం కృషి చేస్తానని చెప్పారు. సమయ పాలనకు పెద్దపీట వేస్తు విద్యార్థులు నిత్యం తరగతులకు హాజరయ్యేలా చొరవ తీసుకుంటానని, విద్యార్థుల్లో సైంటిఫిక్ టెంపర్ పెంపొందిస్తానన్నారు. పలువురు అధ్యాపకులు, ఉద్యోగులు డా.కరుణ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

మోడ్రన్ మార్కెట్‌గా రైతుబజార్..

- కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్
- అల్వాల్ రైతు బజార్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ కంటోన్మెంట్

రైతుబజార్‌ను మోడ్రన్ మార్కెట్ గా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు. అల్వాల్ రైతు బజార్‌ను మంగళవారం ఎమ్మెల్యే పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్మించబోతున్న జేబీఎస్ - శామీర్ పేట్ ఎలివేటెడ్ కారిడార్ లో భాగంగా చేపట్టనున్న రోడ్డు విస్తరణ భూసేకరణలో అల్వాల్ రైతు బజార్ భూములు కూడా ఉండడంతో తమ జీవనం పోతుందని రైతులు, వ్యాపారులు ఎమ్మెల్యేను కలిసి తమ గోడు వెళ్ళబోసుకున్నారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే వెంటనే మార్కెట్ అధికారులు, రైతులు, వ్యాపారులు, స్థానిక నాయకులతో కలిసి రైతు బజార్‌ను పరిశీలించారు. రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి, అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి కూడా ఈ సమస్యను తీసుకువెళ్లి పరిష్కరిస్తానని చెప్పారు ఇక్కడ కోల్పోతున్న భూమికి బదులుగా కంటోన్మెంట్ బోర్డు నుంచి వేరే భూమిని కానీ, లేదా రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందరికీ అనువైన చోట భూమిని తీసుకుని, అన్ని అనుమతులతో రైతు బజార్‌ను ఆదర్శవంతంగా తీర్చి దిద్దుతామని హామీ ఇచ్చారు రైతు బజార్లో వ్యాపారాలు చేసుకుంటున్న వారికి తాగునీటి సరఫరా మరుగుదొడ్లు, విశ్రాంత మందిరం తదితర వసతులను కూడా ఏర్పాటు చేసుకుని బోయిన్ పల్లి మార్కెట్ కు దీటుగా అల్వాల్ రైతు బజార్ ను తీర్చి దిద్దుతామని వారికి హామీ ఇచ్చారు. ఈ రైతు బజార్ పరిశీలనలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ నాయకులు నరసింహన్, వేణు గోపాల్ రెడ్డి, అరవింద్ ,బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామన్,శ్రీను తదితరులు ఉన్నారు.

ఫిషర్ పురను స్వాధీనం చేసుకోనున్న కంటోన్మెంట్ బోర్డు..!

- మాకు న్యాయం చేయండి : ఎమ్మెల్యేకు ఫిషర్ పుర ఎరుకల బస్తీ వాసులకు మొర
- లీజ్ ముగియడంతో స్వాధీనం చేసుకునే పనిలో కంటోన్మెంట్
- సీఎం దృష్టికి తీసుకెళ్తా : ఎమ్మెల్యే శ్రీ గణేష్

నవతెలంగాణ-కంటోన్మెంట్



కంటోన్మెంట్ నియోజకవర్గం 4వ వార్డు పికెట్ బజార్ పరిధిలోని ఫిషర్ పుర లీజ్ ముగియడంతో కంటోన్మెంట్ బోర్డ్ అధికారులు దాన్ని స్వాధీనం చేసుకునేందుకు రంగంలో దిగారు. ఈ మేరకు బస్తీలో ఉన్న ఎరుకల కులస్తులు ఖాళీ చేయాలని నోటీసులు ఇచ్చారు. దాంతో ఆందోళనకు గురైన ఎరుకల కులస్తులు మంగళవారం ఎమ్మెల్యే శ్రీ గణేష్‌ను కలిసి మొరపెట్టుకున్నారు. తాతల కాలం నుంచి సుమారు 200 కుటుంబాలు ఇక్కడ కంటోన్మెంట్ బోర్డు నుంచి లీజు పొంది ఉంటున్నట్టు చెప్పారు. ఎప్పటికప్పుడు, లీజును చెల్లిస్తూ నివసిస్తున్నట్టు పేర్కొన్నారు. కాగా 2023వ సంవత్సరంలో లీజు గడువు పూర్తి కావడంతో కంటోన్మెంట్ బోర్డ్ వారు ఆ కుటుంబీకులకు నోటీసులు పంపించి ఖాళీ చేయాలని డిమాండ్ చేస్తున్నారన్నారు. ఏండ్ల నుంచి స్థిర నివాసం ఏర్పరచుకున్న తమకు తమ పిల్లల భవిష్యత్తు దృష్ట్యా యాజమాన్య హక్కులు కల్పించాలని కోరారు. వారి నుంచి వినతిపత్రం స్వీకరించిన ఎమ్మెల్యే ఈ విషయంపై బోర్డు అధికారులతో, సీఎం రేవంత్ రెడ్డి తో చర్చించి తగిన న్యాయం చేస్తానని, హామీ ఇచ్చారు

మాలలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించాలి..



- అంసా విద్యార్థులు

నవతెలంగాణ-ఓయూ

మలాలకు జరుగుతున్న అన్యాయాన్ని విద్యార్థులు ,యువత ప్రశ్నించాలని అంసా విద్యార్థులు కోరారు.మంగళవారం ఓయూ ఆర్ట్స్ కాలేజ్ ప్రాంగణంలో తెలంగాణ మాల విద్యార్థి జేఏసీ, ఆల్ మాలా స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాల యూత్ ఫెడరేషన్ చైర్మెన్ మందాల భాస్కర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏక సభ్య కమిషన్ షమీమ్ అక్తర్ కమిషన్, జాయింట్ హౌస్ కమిటీ ఏర్పాటు చేయకుండా, పబ్లిక్ డొమైన్‌లో పెట్టకుండా, ప్రజలకు తెలియపరచకుండా చేసిన విధానాన్ని వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. నివేదిక సమర్పణలో మాల సామాజిక వర్గానికి సంబంధించిన డాక్టర్ మల్లురవి లేకుండానే మంత్రి దామోదర్ ఆధ్వర్యంలో జరిగిందని భావిస్తున్నామన్నారు. గతంలో చంద్రబాబు 1997లో వర్గీకరణ చేసినప్పుడు, 1981 జనాభా లెక్కలు ప్రకారం వర్గీకరణ చేస్తే సుప్రీంకోర్టు ఆ వర్గీకరణను కొట్టివేసిందని, 2004లో, ఇప్పుడు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం 2011 జనాభా లెక్కల ప్రకారం చేసిన ఈ వర్గీకరణ కొట్టివేస్తారని తెలిపారు. కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీలో తీర్మానం చేసి, కేంద్ర ప్రభుత్వం చేత కులగణన చేసిన తర్వాత 70 లక్షలు ఉన్న దళితుల రిజర్వేషన్లు పెంచి వర్గీకరణ చేస్తే కాంగ్రెస్‌కు గౌరవప్రదంగా ఉంటుండేనన్నారు. మీరు చేసిన లెక్కలు 52 లక్షల 17,684 జనాభా లెక్కలు అని చెప్పారు కానీ 2011 లెక్కల ప్రకారం 54 లక్షల 32,680 అయితే షమీం అక్తర్ లెక్కలు, 52 లక్షల 17,684 . 2014లో బీఆర్ఎస్ పార్టీ లెక్కల ప్రకారం, 6360508 లక్షల మంది ఉంటే , పది సంవత్సరాల తర్వాత 61 లక్షల 70,678 అంటే మీరు సరిగా లెక్కలు చేయలేదన్నారు.

ఈ విషయమై బీజేపీ ఆరుగురు ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రు లను కలవబోతున్నట్టు చెప్పారు. మంత్రుల ఉప కమిటీకి కూడా వినతి పత్రాలు ఇస్తామని, ముఖ్యమంత్రి ని, మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీ రాహుల్ గాంధీని కూడా కలవబోతున్నామని తెలిపారు. మాల సామాజిక వర్గానికి చెందిన మేధావులారా, ఉద్యోగస్తులారా, ప్రజలారా విద్యార్థులారా యువకులారా అన్యాయాన్ని ప్రశ్నించకపోతే భవిష్యత్తులో మీ రిజర్వేషన్లు తీసే పరిస్థితి ఉందన్నారు. కాబట్టి, మీరు ప్రజా ఉద్యమంలోకి రావలసినటువంటి అవసరముందన్నారు. తెలంగాణ మాల విద్యార్థి జేఏసీ మాదాసు రాహుల్, అంసా ఓయు అధ్యక్షుడు నామా సైదులు, ప్రొఫెసర్ సవీన్ సౌడ, వెంకటేశ్వర్లు, ఉదయ్ కుమార్, భాను తేజ , సంతోష్, ప్రవీణ్, అరుణ్, కిషోర్, రేణు,రవి మాల విద్యార్థులు పాల్గొన్నారు.

పనులు పరిశీలించిన కార్పొరేటర్

నవతెలంగాణ-ఓయూ



బౌద్ధ నగర్ డివిజన్ పరిధి ఏఆర్‌కే నగర్‌లో జరుగుతున్న నాల పనులను మంగళవారం డివిజన్ కార్పొరేటర్ కంది శైలజ పరిశీలించారు. డీఈ తిరుపతి, ఏఈ లావణ్య , బీఆర్ఎస్ నేతలు శ్రీకాంత్, జలసాయి , నగరాజ్ పాల్గొన్నారు.

రెండో రోజు అనుమతిలేని అంతస్తుల కూల్చివేత



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

అమీర్‌పేట డివిజన్ ఎస్సార్ నగర్ ఈడబ్ల్యూఎస్ హౌసింగ్ కాలనీలో రెండో రోజు అనుమతి లేని అంతస్తులను జీహెచ్ఎంసీ సర్కిల్ 17 టీపీఎస్ఓ మన్సూర్ తారిక్ ఆధ్వర్యంలో సిబ్బంది కూల్చివేశారు.జి ప్లస్ టు కు అనుమతి తీసుకొని జి ప్లస్ త్రీ పెంట్ హౌస్ ఏర్పాటు చేయగా నోటీసులు ఇచ్చారు. అయినప్పటికీ లెక్క చేయకపోవడంతో అనుమతి లేకుండా కట్టిన అంతస్తులను మంగళవారం కూలివేశారు. ఈ సందర్భంగా టీపీఎస్ఓ మాట్లాడుతూ ఇంటి యజమానులు, బిల్డర్లు అనుమతి లేకుండా ఎలాంటి అంతస్తులు ఏర్పాటు చేయవద్దని, కూల్చిన తర్వాత నష్టపోవద్దని తెలిపారు. చైన్ మాన్ మోహన్, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటి యజమాని రామకృష్ణ ఆవేదన



ఇదిలా ఉండగా ఇంటి యజమాని రామకృష్ణ మీడియాతో మాట్లాడుతూ తమ కాలనీలో అందరూ నాలుగు, ఐదు అంతస్తులు ఇల్లు నిర్మించారని తెలిపారు. అయితే తన ఇంటి నిర్మాణానికి తమ కాలనీలోని నాయకులు కొంతమంది రూ.5 లక్షల ఇస్తే ఇంటి నిర్మాణం పూర్తి సహకరిస్తామని, లేనియెడల అనుమతి లేకుండా వేసిన మూడో అంతస్తు పెంట్ హౌస్ కూల్చి వేయిస్తామని అనేకసార్లు బెదిరించారని ఆరోపించారు. వారికి భయపడి రెండుసార్లు 5000 రెండుసార్లు ఫోన్ పే చేశానని, రూ.40000 క్యాష్ ఇచ్చానని తెలిపారు. అయినా కూడా అన్యాయంగా తన ఇల్లు కూల్చి వేయించారని కన్నీరు పెట్టుకొని ఏడుస్తూ మీడియా ముందు ఆవేదన వెలిబుచ్చాడు. అందరికీ ఒక న్యాయం- పేదవాడినైన తనకు ఒక న్యాయమా? అని అన్నారు., తమ కాలనీలో తాము ఉంటున్న గల్లీలోనే ఆరు హాస్టల్స్ నడుపుతున్నారని, తాను మాత్రం హాస్టల్‌కు అద్దెకు ఇవ్వకూడదని, కాలనీ వాళ్లు తనపై కక్ష కట్టి ఇంటిని కూల్చి వేయించారని ఆవేదన వెలిబుచ్చారు.

నామినేషన్లు షురూ

- స్టాండింగ్ కమిటీ ఎన్నికలకు మొదలైన నామినేషన్లు
- తొలి రోజు నలుగురు నామినేషన్లు దాఖలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నకలకు నామినేషన్ల పర్వం మొదలైంది. జీహెచ్ఎంసీ ప్రస్తుత పాలక మండలికి నాలుగేండ్లు పూర్తి కావడంతో ఏ క్షణంలోనైన మేయర్, డిప్యూటీ మేయర్ పై అవిశ్వాసం పెట్టేందుకు బీఆర్ఎస్, బీజేపీ తమ ప్రయత్నాలను మొదులు పెట్టినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం, బీజేపీ తమ కార్పొరేటర్లకు దిశ నిర్దేశం చేయనున్నారు. ఇప్పటికే బీజేపీ కార్పొరేటర్లతో రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి సమావేశమైన సంగతి తెలిసిందే. నేడు మాజీ మంత్రి తలసాని బీఆర్ఎస్ కార్పొరేటర్లతో సమావేశం కానున్నారు. స్టాడింగ్ కమిటీలో పోటీ, మేయర్, డిప్యూటీ మేయర్ పై అవిశ్వాసంపై చర్చించే అవకాశముంది. ఇదిలావుండగా మంగళవారం స్టాండింగ్ కమిటీ ఎన్నికకు నలుగురు కార్పొరేటర్లు నామినేషన్లు దాఖలు చేశారు. కాంగ్రెస్ నుంచి ఇద్దరు, బీఆర్ఎస్ నుంచి ఇద్దరు కార్పొరేటర్లు నామినేషన్ వేశారు. బీఆర్ఎస్ నుంచి కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, అడ్డగుట్ట కార్పొరేటర్ ప్రసన్న లక్ష్మి నామినేషన్ దాఖలు చేయగా, కాంగ్రెస్ నుంచి హిమాయత్ నగర కార్పొరేటర్ మహాలక్ష్మి గౌడ్, రామచంద్రాపురం కాంగ్రెస్ కార్పొరేటర్ పుష్ప నామినేషన్ పత్రాలను జీహెచ్ఎంసీ రిటర్నింగ్ అధికారికి అందించారు. ఈ నెల 17 వరకు నామినేషన్ల స్వీకరణ కొనసాగనుంది.

రాష్ట్రంలో కుదేలవుతున్న క్రీడారంగం

- బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్
- ఓయూ రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం



నవతెలంగాణ-ఓయూ

మాజీ సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొంపల్లి నరేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగ బాలు సభ అధ్యక్షతన ఓయూలో నిర్వహించనున్న కేసీఆర్ కప్-2025ను మంగళవారం ఓయూ గ్రౌండ్‌లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో క్రీడారంగం కుదేలవుతుందని మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దూరదష్టితో రాష్ట్రంలో వందల క్రీడా అకాడమీలు నెలకొల్పడం జరిగింద న్నారు. వేల మంది క్రీడాకారులకు నగదు ప్రోత్సాహకాలు కూడా ఇచ్చినట్టు చెప్పారు. కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం జాతీయస్థాయిలో రకరకాల క్రీడలలో గొప్పగా రాణించిందన్నారు. కాళ్లకు చెప్పులేసుకోలేని కూలీ కుటుంబాల్లో పుట్టిన బిడ్డలు అత్యంత ప్రతిభా పాటవాలు కనబరిచారన్నారు. కాంగ్రెస్ దుష్ట పాలనలో రాష్ట్రం పూర్తిగా అనాధగా మిగిలిపోయిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలను పూర్తిగా విస్మరించిందని నేడు పాఠశాలల్లో క్రీడా మైదానాలు సరిగా లేవని ధ్వజమెత్తారు. ఒకరిద్దరికి డీఎస్పీ ఉద్యోగాలు, లక్ష రూపాయల నగదు ఇచ్చి చేతులు దులుపుకుంటుందన్నారు. తెలంగాణలో క్రీడారంగాన్ని అభివృద్ధి చేయాల్సిన బాధ్యతను కాంగ్రెస్ పూర్తిగా మర్చిపోయిందన్నారు. కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా క్రికెట్ పోటీలు నిర్వహించిన బీఆర్ఎస్వీ నాయకులను అభినందించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మెన్లు ఎర్రోళ్ల శ్రీనివాస్, చిలుమల రాకేష్, వాసుదేవ రెడ్డి, గజ్జెల నగేష్, ఆంజనేయ గౌడ్, బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్,బి.విద్యా సాగర్, బండారి వీర బాబు, కోతి విజయ్, జంగయ్య, కాటం శివ, బొల్లు నగరాజ్, పెద్దమ్మ రమేష్, శిశిపాల్, బోరుగు నవీన్, మంతెన మధు, భరత్ కుమార్,శశిపాల్, శివ, నాగరాజు, సురేష్, మల్లేష్, పృథ్వి, నాగరాజు, మధు, నాగేందర్, శ్రీకాంత్ విద్యార్థులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద సంస్థలు క్రీడాకారులను ప్రోత్సహించాలి

- ఆర్క్ ఫౌండేషన్ కార్యక్రమంలో వక్తలు



నవతెలంగాణ - బంజారాహిల్స్

స్వచ్ఛంద సంస్థలు క్రీడాకారులను ప్రోత్సహించాలని వక్తలు అన్నారు. అండర్-19 టీ 20 ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన కుమారి త్రిష విజయాలను గుర్తిస్తూ మంగళవారం బంజారా హిల్స్‌లోని హోటల్‌లో ఆర్క్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరై భారత బ్యాడ్మింటన్ లెజెండ్, మెంటర్ పుల్లెల గోపీచంద్, మాజీ భారత క్రికెటర్, చీఫ్ సెలెక్టర్ ఎంఎస్‌కే ప్రసాద్, మాజీ డీజీపీ ఎం మహేందర్ రెడ్డి, మాజీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రాజేశ్వర్ తివారీ, మాజీ జిహెచ్ఎంసి కమిషనర్ జనార్దన్ రెడ్డి, కలిదిండి వెంకట విష్ణు రాజు, చైర్మెన్- అంజనీ విష్ణు హెూల్డింగ్స్ అండ్ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ,ఇతర ప్రముఖుల సమక్షంలో ఏఆర్‌కే గ్రూప్ చైర్మెన్ మేనేజింగ్ డైరెక్టర్ గుమ్మి రామ్ రెడ్డి ఆమెను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు క్రీడలను క్రీడాకారులను ప్రోత్సహించడంతోపాటు అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను కనబరచడానికి పూర్తి సహాయ సహకారాలు అందించాలని అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. తెలంగాణలోని భద్రాచలం నుండి వచ్చిన కుమారి జి త్రిషకు ఏఆర్‌కే గ్రూప్ గత 6 సంవత్సరాలుగా మద్దతు ఇస్తోందనీ, క్రికెటర్‌గా ఆమె ప్రయాణంలో పూర్తి సన్నిహితంగా ఉందని తెలిపారు. త్రిష తల్లిదండ్రులు రామ్ రెడ్డి దంపతులను, ఆమె కోచ్ జాన్ మనోజ్‌ను సన్మానించి అభినందించారు.

మీర్‌పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ నర్సింహనగర్ కాలనీలోని శ్రీ వాగ్దేవి హై స్కూల్ 13వ వార్షికోత్సవం వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, కార్పొరేటర్లు జేరిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి. నవతెలంగాణ-కాప్రా



సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా యూజీసీ గైడ్ లైన్స్

ఏఐఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు విరాజ్ దేవాంగ్, జాతీయ ప్రధాన కార్యదర్శి దినేష్ సిరంగరాజ్



నవతెలంగాణ-ఓయూ

యూజీసీ చట్టబద్ధమైన స్వతంత్ర సంస్థ అని, కేంద్రం తన సొంత ఎజెండాను వర్సిటీలలో అమలుపరిచేందుకు కుట్రలు చేస్తున్నదని, యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని నిర్వీర్యం చేస్తూ తీసుకువచ్చిన యూజీసీ నూతన మార్గదర్శకాలు రాజ్యాంగ సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని వెంటనే దీనిని ఉపసంహరించుకోవాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు విరాజ్ దేవాంగ్, జాతీయ ప్రధాన కార్యదర్శి దినేష్ సిరంగరాజ్‌లు డిమాండ్ చేశారు. మంగళవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట ఏఐఎస్ఎఫ్ ఓయూ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం జాతీయ విద్యా విధానం పేరుతో విద్య కాషాయికరణకు పూనుకున్నదని ఆరోపించారు. సంస్కరణల పేరుతో ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తోందన్నారు. దేశంలోని వివిధ విశ్వవిద్యాలయాలు, కళాశాలల ఆచార్యుల నియామకాలు, పదోన్నతి కోసం కనీస అర్హతలు, ఉన్నత విద్యలో ప్రమాణాల పరిరక్షణ పేరిట యూజీసీ జనవరి 6న ముసాయిదా డ్రాఫ్టును విడుదల చేసిందని, విద్యలో కేంద్ర, రాష్ట్రాల అధికారాల విషయంలో రాజ్యాంగంలో స్పష్టంగా ఉన్నప్పటికీ దాని స్ఫూర్తికి విరుద్ధంగా ఈ ముసాయిదా ప్రతిపాదనలు ఉంటూ రాష్ట్రాల హక్కులను, నిర్ణయాధికారాన్ని బలహీన పరుస్తూ మొత్తంగా ఫెడరల్ స్ఫూర్తిని ఉల్లంఘిస్తూ రాజ్యాంగ మూల సూత్రాలకు వ్యతిరేకంగా ఉందని మండిపడ్డారు. పూర్తిగా గవర్నర్ చేతిలో వీసీల నియామకాలు రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఇది అత్యంత ప్రమాదకరమని తెలిపారు. ఈ యూజీసీ ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్ఏ స్టాలిన్, పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ యూజీసీ ముసాయిదా ప్రతిపాదనలు ఉన్నత విద్యలో పూర్తిస్థాయి కార్పొరేట్ సంస్కృతిని చొప్పిస్తుందని అలాగే ఉపాధ్యాయులకు నిర్దిష్ట బోధన సమయం ప్రస్తావించలేదని, 'నెట్' అవసరం లేకుండా 'మాస్టర్స్ డిగ్రీ' ఉంటే చాలు అంటూ 55 శాతం మార్కులతో మాస్టర్స్ సాధించిన వారిని యూజీసీ-నెట్‌లో అర్హత సాధించకపోయినా అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా నేరుగా నియమించుకోవచ్చని పేర్కొనడం బాధాకరమన్నారు. ఇప్పటికే తమిళనాడు, కేరళ వంటి అనేక ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలలో ప్రభుత్వాలు గవర్నర్‌లతో వీసీల నియామకంపై వ్యతిరేకంగా నిర్ణయం తీసుకున్నాయన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జాతీయ సమితి సభ్యులు గ్యార నరేష్, ఓయూ అధ్యక్ష కార్యదర్శులు లెనిన్,నెల్లి సత్య, నాయకులు ఆరెకంటి భగత్,ఉప్పల ఉదయ్, అశ్విన్ , ప్రసాద్, దిలీప్, గోపగోని ఉదయ్ సలీం, పేర్ల రాము పాల్గొన్నారు.



యూజీసీ డ్రాఫ్ట్ నిబంధనలను వెనక్కి తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు
- జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉన్నత విద్య- యూజీసీ నిబంధనలు అనే అంశంపై సెమినార్

నవతెలంగాణ-సిటీబ్యూరో

యూజీసీ డ్రాఫ్ట నిబంధనలు తక్షణం వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు డిమాండ్ చేశారు. మంగళవారం ఈ సంఘం హైదరాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖైరతాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్నత విద్య- యూజీసి నిబంధనలు అనే అంశంపై నిర్వహించిన సెమినార్‌కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్రం విడుదల చేసిన యూజీసీ డ్రాఫ్ట్‌లో వైస్ ఛాన్సలర్లకు కేంద్రం సర్వ అధికారాలు కట్టబెట్టి..రాష్ట్ర ప్రభుత్వాలకు ఎలాంటి అధికారాలను ఇవ్వలేదని విమర్శించారు. యూజీసీ డ్రాఫ్టులో వైస్ ఛాన్సలర్ల వ్యవస్థను నీరుగార్చిందని మండిపడ్డారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అశోక్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారనీ, అమ్మాయిలకు రక్షణ కల్పించాలన్నారు.

ఎస్ఎఫ్ఐ ఖైరతాబాద్ డిగ్రీ కాలేజీ నూతన కమిటీ ఎన్నిక

అనంతరం ఎస్ఎఫ్ఐ ఖైరతాబాద్ డిగ్రీ కాలేజీ కమిటీ నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా ప్రవీణ్, ఆంజనేయులు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా సతీష్, పవన్, రాహుల్, సహాయ కార్యదర్శిగా అశ్వక్ బస్వారాజు, మనోజ్, గర్ల్స్ కన్వీనర్‌గా నికిత, కో-కన్వీనర్‌గా అక్షిత, ఎస్ఎఫ్ఐ కళాశాల కమిటీ సభ్యులుగా శివరాం, కార్తీక్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీమాన్, ప్రశాంత్ పాల్గొన్నారు.



సెట్ 2024 హిస్టరీ పేపర్ పరీక్ష మళ్లీ నిర్వహించాలి..

- రిజిస్ట్రార్ ఎదుట ఆందోళనకు దిగిన అభ్యర్థులు

నవతెలంగాణ-ఓయూ

టీజీ సెట్ 2024 చరిత్ర పేపర్ తిరిగి నిర్వహించాలని మంగళవారం విద్యార్థులు ఓయూ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆందోళన వ్యక్తం చేస్తూ అక్కడే నేలపై బైఠాయించారు. అధికారుల సెట్ కన్వీనర్‌గా ఉన్న నేటి రిజిస్ట్రార్ అలసత్వంతోనే 39 ప్రశ్నలు తప్పుగా ఇవ్వడం, మళ్లీ దానిలో వారికి అనుకూలమైన వ్యక్తులకు మార్కులు కలిపారని వారు ఆరోపించారు. సెట్‌లో అవకతవకలు జరిగాయని వాటిపైన కమిటీ వేసి విచారణ జరపాలన్నారు. తిరిగి పరీక్ష నిర్వహించాలని, కమిటీ రిపోర్ట్ బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. సెట్ అధికారులు యూజీసీ ఎన్‌టీఏ నియమాలను అతిక్రమిస్తున్నారని, సెట్ అధికారుల పైన యూజీసీ కి.ఫిర్యాదు చేస్తామని విద్యార్థులు పేర్కొన్నారు. చరిత్రపై వేసిన కమిటీలో చరిత్ర సబ్జెక్టు సంబంధించిన నిపుణుల కన్నా ఇతర సబ్జెక్ట్ నిపుణులను ఎక్కువ మంది ఉండటం ఏమిటని ప్రశ్నించారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం రిజిస్ట్రార్‌కు వినతిపత్రం అందజేశారు.



బోరబండ మీసేవ సెంటర్‌లో రేషన్ కార్డుల అర్జీలు స్వీకరణ

- పరిశీలించిన కాంగ్రెస్ నాయకురాలు హబీబా సుల్తానా

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

రేషన్ కార్డు పంపిణీలో భాగంగా రేషన్ కార్డు అప్లికేషన్లను మీసేవ సెంటర్లలో స్వీకరిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మంగళవారం బొరబండ కార్పొరేటర్ మహమ్మద్ బాబా ఫసియుద్దీన్ సతిమణి, సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు హబీబాసుల్తానా మీ సేవ సెంటర్‌ను సందర్శించి అప్లికేషన్లను పరిశీలించి అర్జీదారులతో మీసేవ సర్వీసులపై అడిగి తెలుసుకున్నారు. రేషన్ కార్డుల అర్జీలు తీసుకుంటున్నందుకు, రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా మీసేవ సెంటర్ వారికి కొన్ని సూచనలు, సలహాలు ఇచ్చి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని కోరారు.



దశాబ్దాల పోరాటానికి తెరదించిన సర్కారు

- తెలంగాణ ఎస్సీ 57 ఉపకులాల ఐక్యవేదిక

నవతెలంగాణ-బంజారాహిల్స్

దశాబ్దాల పోరాటానికి తెరదించిన రేవంత్ రెడ్డి సర్కారు, ఏక సభ్య కమిషన్ సభ్యులు షమీర్ అక్తర్,జాతీయ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ , మల్లికార్జున్ ఖర్గే,మంత్రి దామోదర రాజనర్సింహలకు తెలంగాణ ఎస్సీ 57 ఉపకులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు చింతల రాజలింగం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వివిధ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు గోసంగి చక్రధర్,యాదయ్య బైండ్లలతో కలిసి ఆయన మాట్లాడారు. 30 ఎండ్లుగా ఉద్యమిస్తున్న మందకష్ణ మాదిగ పోరాటాన్ని గుర్తించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ పేరుతో 57 ఉప కులాలనూ విడగొట్టినట్టే తమను ఒక గూటికి చేర్చి 6 శాతం రిజర్వేషన్ కేటాయించాలని డిమాండ్ చేశారు. జనాభా లెక్కల ప్రక్రియ పూర్తి స్థాయిలో జరగలేదని, 30 లక్షలు వరకు ఉంటుందని, కేవలం 5 లక్షల మందినీ చూపించడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శంకర్, సంపత్, సాలమ్మ, తులసి రామ్, నరసింహ, రాములు, తిరుమల హరి తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో 2వస్థానంలో ఏఎంఎస్ విద్యార్థి



నవతెలంగాణ-ఓయూ

విశాఖపట్నంలో ఈ నెల 6 నుంచి 9 వరకు జరిగిన 2వ ఇంటర్నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ 2025లో ఆంధ్ర మహిళ సభ విద్యార్థిని ఉడతల అంజలి 2వ స్థానంలో గెలుపొందారు. అంజలీ ప్రస్తుతం ఆంధ్రమహిళ సభ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ఫర్ ఉమెన్ కాలేజ్ లో బి.కామ్ రెండో సంవత్సరం అభ్యసిస్తున్నారు.ఆమె రెండు సంవత్సరాల క్రితం బ్లాక్ బెల్ట్ పొందారు. గతంలో మలేషియా, నేపాల్‌లో జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయి పోటీల్లో బహుమతులు పొందారు. మంగళవారం కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.కరుణ దేవి ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న రోజుల్లో మరిన్ని పోటీల్లో రాణించాలని కోరారు. వైస్ ప్రిన్సిపాల్ డా.వై.వసుంధర, ఫిజికల్ ఎడ్యుకేషన్ హెడ్ డా.యం.శ్రీదేవి, సరిత పాల్గొన్నారు.

రంగరాజన్‌పై దాడిని ఖండించిన ఏఐసీఎఫ్

నవతెలంగాణ-బేగంపేట్

చిలుకూరి బాలాజీ దేవాలయ ప్రధాన అర్చకుడు రంగరాజన్‌పై దాడి చేయడాన్ని ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్(ఏఐసీఎఫ్) తీవ్రంగా ఖండించింది. రామరాజ్యం పేరుతో కొందరు సంఘ విద్రోహ శక్తులు రంగరాజన్‌పై దాడి చేయడం తీవ్రమైన చర్య అని మంగళవారం సంస్థ జాతీయ అధ్యక్షులు గద్దపాటి విజయరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఆధ్యాత్మికత, భక్తి పేరుతో వాము చెప్పినట్లు నడుచుకోవాలని ఇతరులపై దాడులు చేసే సంస్కృతిని ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. మతం పేరుతో గతంలో పాస్టర్లు, చర్చిలపై దాడులు చేసిన వారు ఇప్పుడు ఏకంగా దేవాలయాలు, అర్చకులపై దాడులకు తెగబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మతం ముసుగులో ఆధిపత్యం, ఆర్థిక ప్రయోజనాలే లక్ష్యంగా సంస్థలను స్థాపించుకుని దేశంలో కొంత మంది శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఉన్మాద చర్యలకు పాల్పడుతున్నారని ఆయన తెలిపారు. ఇలా యువతీ, యువకులను ఆకర్షిస్తూ అసాంఘీక కార్యకలాపాలకు ప్రోత్సహిస్తున్న సంస్థలను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, రంగరాజన్‌పై దాడికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.



70 ప్రయివేటు బస్సులకు సైరన్స్ తొలగింపు

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

అక్రమంగా సైరన్స్ కలిగి ఉండి వాహనదారులకు, పాదచారులకు, ప్రయాణికులకు ఇబ్బంది కలిగే విధంగా రకరకాల శబ్దము (సైరన్స్, పవర్ హారనులు)చేస్తూ తిరిగే వాహనాల(ప్రయివేటు బస్సులు, రవాణా వాహనాలు, లారీలు)ను ప్రత్యేక తనిఖీల ద్వారా ఆదివారం రాత్రి ఒక్క రోజు సుమారు 70 ప్రయివేటు బస్సులను గుర్తించి, వాటిని జప్తు చేసి చలానా విధించారు. ఈ ప్రత్యేక తనిఖీల్లోకొన్ని కార్లకు బ్లాక్ ఫిల్మ్‌లు కూడా తొలగించారు. ఎస్ఆర్ నగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సైదులు మాట్లాడుతూ ఈ ప్రత్యేక తనిఖీలు ఈ నెల రోజులు నిర్వహిస్తామని, సైరన్స్, బ్లాక్ ఫిల్మ్ ఉన్న వాహనదారులు, స్వచ్ఛందంగా వాటిని తొలగించుకోవాలని, తనిఖీల లో పట్టుకుంటే బండి సీజ్ చేసి చలాన్లు విధిస్తామని హెచ్చరించారు. రకరకాల శబ్దాలు చేస్తూ వాహ నాలు నడపడం వల్ల కలిగే నష్టాలను వివరించారు. నిబంధనలు పాటించాలని, ట్రాఫిక్ పోలీసులకు సహకరిం చాలని, కాలుష్యాన్ని నివారించాలని సూచించారు.



IN THE COURT OF THE HON'BLE ADDL. SENIOR CIVIL, JUDGE, YADARDRI BHUVANGAGIRI DIST AT : BHONGIR
I.A.NO. 2 OF 2021 IN O.S.NO.82 OF 2021

Between
Smt. Pabuthi Sulochana and ane ...Petitioner/Plaintiff
And
Smt. Vijaya and Ors
To,
Respondents/Defendants
Yadagirigutta Temple Development Authority (YTDA) 3 & 5th floor 640, Opp. P.T.I. Building,
A.C. Guards, Hyderabad-500 004
Rep.by its Chief Planning Officer.
....Respondent No.5/Defendant No.5

Please take notice that the Hon'ble Court vide orders dated 23-01-2025 was pleased to direct me to take out notice to you in L.A.No. 2 of 2021 in O.S.No.82 of 2021 on the file of Addi. Senior Civil Judge Court, Yadadri Bhuvanagiri District at Bhongir through paper publication while posting the matter to 21-02-2025 for your appearance.
You are required to be present before court on **21-02-2025** at 10.30 A.M. when the matter is called, failing which the matter will be decided as per law in your absence.

M.S. CHANDRESH
ADVOCATE
Room No.310, 3 floor
Raghava Ratna Towers,
Hyderabad-500 001
Mob.No.98488 13388

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE RANGAREDDY DISTRICT AT: CHEVELLA
I.A.NO.496 OF 2024 IN O.S.NO. 48 OF 2024

BETWEEN:
Smt. Sarikonda Yadamma &another ... Petitioners/Plaintiffs
A N D
Kummari Vittalaiah & others ... Respondents/Defendants
To,
R2. Smt. Kummari Prameela
W/o. Kummari Kistaiah, D/o Late Gandaiah,aged about 54 years, Occ: Housewife,R/o. H.No.1-99/1, Laxma reddyguda village,Shankerpally Mandal, Ranga Reddy Dist., T.S.
R8. Basa Venkata Ramana Prasad
S/o B. Narsing Rao, aged about 55 years,Occ: Govt. Employee, R/o. Flat No.E-414,Shanthi Gardens, Behind Vegetable Market, Nacharam, Secunderabad – 500076.
R9. Smt. D. Sandhya W/o A.K Srikanth, aged about 49 years, Occ: Govt. Employee,R/o. H. No. 10-4-35/9/A, Pochamma Basti,Humayun Nagar, Hyderabad – 500028

Please take notice that the Petitioners filed the above petition against you seeking not to alienate the Petition schedule property till disposal of main suit, wherein you are the Respondents No.2, 8 & 9 and the matter is posted to **27-02-2025** for your appearance.
Therefore make it convenient to attend before the Hon'ble court on the said date at 10-30 A.M either in person or through advocate or else the matter will be heard in your absence.

// By order of the Hon'ble Court//
Sd/-
G. MAHESH KUMAR
M.A., LL.M., MCJ., MSW
ADVOCATE
Shankerpally,Ranga Reddy Dist.
Cell: 9866416816

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE, MEDCHAL-MALIKAJGIRI DISTRICT AT: KUSHAIGUDA
E.P.NO. 169 0F 2024

BETWEEN
AVULA RATNA KUMARI ...DECREE HOLDER
AND
AJAY VAMSHI INFRATECH PVT LTD
And others . ....JUDGMENT DEBTOR NO.1
S.L. SUNDAR JOHN . JUDGMENT DEBTOR NO.2

NOTICE

Please take notice that the Decree Holder had filed the above Execution Petition in Arbitration Case No.6 of 2023 against Judgment Debtor Nos.I and
2. The Hon'ble Court was pleased to permit the Petitioners to takeout Paper Publication upon Judgment Debtor Nos. L and 2.
Hence make it convenient to appear either personally or through authorized counsel on O2.O4.2O25 for making any objections or otherwise the matter will be adjudicated in due process of law.
Hence, this NOTICE

MUPPU RAVINDER REDDY
ADVOCATE
IBY ORDER OF THE COURTI
#I-7 -317 /C-10, Kamala Nagar, ECIL Post, Hyderabad- 500062
Ph: +91 99127 37999,
Email: advocatemuppu@gmail.com

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE, R.R. DISTRICT,AT : L.B. NAGAR
L.A.O.P. No. 42 of 2011

Between:
B. Sathi Reddy &Others. ...Claimants
And
The Spl. Grade Deputy Collector
I.A.P., Shamshabad. .. Respondent

NOTICE FOR APPEARANCE

To
1. G. Maisaiah
2. M. Yellaiah R/o Sulthanpur Village.
3. B. Janga Reddy
4. V. Narsaiah R/o Sulthanpur Village.
5. Syed Samsamuddin Hussaini S/o Late Syed Hashim Hussaini.
6. Imtiyaz Banu W/o Syed Aqlaq Ahmed.
7. Naz Banu W/o Aleem Yar Khan.
8. Syed Etechamuddin Hussaini
Sl. 5 to 8 R/o are residents 5-6-530, Dargah Shah Khamoosh, Nampally , Ranga Reddy District.

That the above-named Claimant Nos. 1 to 8 in L.A.O.P. No. 42 of 2011.
It is submitted that the above LAOP is referred U/s. 30 of the Land Acquisition Act, in respect of the acquired lands covered under the above LAOP in Sy. No. 49 admeasuring Ac.: 3404 Sq.yards of Sulthanpur Village, erstwhile Saroornagar Mandal presently Balapur Mandal of Ranga Reddy District acquired by the Referring Officer in Procgs. No. D/189/1994 since there is a dispute with regard to the title between the Claimants and the same was referred to this Hon'ble Court under the above LAOP for adjudication. The case is posted to **27-02-2025** for hearing on the claim petition. The claimant No. 2 hereby informed to appear before the Hon'ble Court at 10.30 a.m., on 27-02-2025 either in person or through Advocate duly instructed by you to put forth the objection by you otherwise, the matter will be decided as per Law.

(BY ORDER OF THE COURT)
Sd/-
Government Pleader
M.RAJ KUMAR,
Flat No. 103, Sai Residency,
Sirinagar, LB Nagar, Hyderabad.
Mob. 9989525927/9848057170
Chambers at Room No. 27,
District Court Complex,
L.B. Nagar,Hyd.
Cell No.9912658614

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE, R.R. DISTRICT, AT : L.B. NAGAR
L.A.O.P. No. 43 of 2011

Between:
Syed Hashim Hussain & Others .. Claimants
And
The Spl. Grade Deputy Collector
I.A.P., Shamshabad. .. Respondent

NOTICE FOR APPEARANCE

To
1. Syed Hashim Hussain
2. V. Narsaiah
3. V. Venkaiah
4. V. Amarnath
5. N. Lalitha
6. N. Anasuya
7. K. Babaiah
All are residents of Mallapur Village, Saroornagar Mandal, Ranga Reddy District.

That the above-named Claimant Nos. 1 to 7 in L.A.O.P. No. 43 of 2011. It is submitted that the above LAOP is referred U/s. 30 of the Land Acquisition Act, in respect of the acquired lands covered under the above LAOP in Sy. No. 22 admeasuring 5082 Sq.Yards of Mallapur Village, erstwhile Saroornagar Mandal presently Balapur Mandal of Ranga Reddy District acquired by the Referring Officer in Procgs. No. D/189/1994 since there is a dispute with regard to the title between the Claimants and the same was referred to this Hon'ble Court under the above LAOP for adjudication. The case is posted to **24-02-2025** for hearing on the claim petition. The claimant No. 2 hereby informed to appear before the Hon'ble Court at 10.30 a.m., on 24-02-2025 either in person or through Advocate duly instructed by you to put forth the objection by you otherwise, the matter will be decided as per Law.

(BY ORDER OF THE COURT)
Sd/-
Government Pleader
M.RAJ KUMAR,
Flat No. 103, Sai Residency,
Sirinagar, LB Nagar, Hyderabad.
Mob. 9989525927/9848057170
Chambers at Room No. 27,
District Court Complex,
L.B. Nagar,Hyd.
Cell No.9912658614

IN THE COURT OF THE HONE'BLE II ADDL JUNIOR CIVIL JUDGE - CUM VI ADDL. J.M.F.C. MEDCHAL-MALKAJGIRI DISTIRCT: UPPAL AT LB NAGAR
O.S.No. 728 of 2024

Between:-
Basani Vikaram Preetham Reddy ...Plaintifff
AND
1. The Thahsildar, Uppal Mandal, Medchal-Malkajgiri District, at Uppal,
2. All Concerned .....Defendants
To
All Concerned,

Please take notice that the above named Plaintiff filed the above O.S. to declare the plaintiff as Legal Heirs of late Basani Bala Showri Reddy, who died on 21-05-2024 and the matter is posted to 05-03-2025 for appearance and counter if any of any concern, as such if any person/s is/are having any objections, they may appear before this Court on **05-03-2025** at 10-30 A.M. either in person or through an Advocate, duly instructed by you, failing which the matter will be decided by setting you ex-parte.

// By order of the Court //
M/s. Dr. A.NARASIMHA RAO
Advocate
Flat No.503, Sri Sai Residency,
Prashanthnagar, Vanasthalipuram
Hyderabad. Cell: 9848047426

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE, R.R. DISTRICT,AT : L.B. NAGAR
L.A.O.P. No. 41of 2011

Between:
V. Ramaiah &Others. .. Claimants
And
The Spl. Grade Deputy Collector
I.A.P., Shamshabad. .. Respondent

NOTICE FOR APPEARANCE

To,
1. B. Jayalaxmi W/o Pandu sagar R/o H.NO. 18-4-184, Aliyabad, Hyd.
2. Janabhoni Shobha W/o Yadaiah R/o H.No. 18-8-444/1/133, Ragavendra nagar,Uppuguda Hyderabad.
3. R. Sree Ramulu S/o late R. Pullaiah, H.No.18-8-444/1/176, Raghavendra nagar,Uppuguda, Hyderabad.
4. G. Ganeshwar S/o Mallaiah, R/o H.No. 18-8-44/1/193, Raghavendra nagar, Uppuguda, Hyderabad.
5. Madaraboina G. Lakshmamma W/o Mallesha,R/o H.No. 18-8-44/1/171, Raghavendra nagar, Uppuguda, Hyd.
6. Racha Damodar S/o late R. Pullaiah R/o H.No. 18-8-44/1/176, Raghavendra nagar, Uppuguda, Hydearabad.
7. Special officer and Competent Authority, ULC, HYD.

That the above-named Claimant Nos. 1 to 7 in L.A.O.P. No. 41 of 2011.
It is submitted that the above LAOP is referred U/s. 30 of the Land Acquisition Act, in respect of the acquired lands covered under the above LAOP in Sy. No. 23 admeasuring 1004 Sq.Yards of roshandowla Village, erstwhile Saroornagar Mandal presently Balapur Mandal of Ranga Reddy District acquired by the Referring Officer in Procgs. No. D/189/1994 since there is a dispute with regard to the title between the Claimants and the same was referred to this Hon'ble Court under the above LAOP for adjudication. The case is posted to 12-03-2025 for hearing on the claim petition. The claimant No. 2 hereby informed to appear before the Hon'ble Court at 10.30 a.m., on 12-03-2025 either in person or through Advocate duly instructed by you to put forth the objection by you otherwise, the matter will be decided as per Law.

(BY ORDER OF THE COURT)
Sd/-
Government Pleader
M.RAJ KUMAR,
Flat No. 103, Sai Residency,
Sirinagar, LB Nagar, Hyderabad.
Mob. 9989525927/9848057170
Chambers at Room No. 27,
District Court Complex,
L.B. Nagar,Hyd.
Cell No.9912658614

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE RANGAREDDY DISTRICT AT: CHEVELLA
O.S.NO. 48 OF 2024

BETWEEN:
Smt. Sarikonda Yadamma & another ... Plaintiffs
A N D
Kummari Vittalaiah & others ... Defendants
To,
D2. Smt. Kummari Prameela
W/o. Kummari Kistaiah, D/o Late Gandaiah,aged about 54 years, Occ: Housewife,R/o. H.No.1-99/1, Laxma reddyguda village,Shankerpally Mandal, Ranga Reddy Dist., T.S.
D8. Basa Venkata Ramana Prasad
S/o B. Narsing Rao, aged about 55 years,Occ: Govt. Employee, R/o. Flat No.E-414,Shanthi Gardens, Behind Vegetable Market,Nacharam, Secunderabad – 500076.
D9. Smt. D. Sandhya W/o A.K Srikanth, aged about 49 years, Occ: Govt. Employee,R/o. H. No. 10-4-35/9/A, Pochamma Basti,Humayun Nagar, Hyderabad – 500028

Please take notice that the Plaintiffs filed the suit for partition and separate possession in respect of the suit schedule property, wherein you are the Defendants No.2, 8 & 9 and the matter is posted to **27-02-2025** for your appearance. Therefore make it convenient to attend before the Hon'ble court on the said date at 10-30 A.M either in person or through advocate or else the matter will be heard in your absence.

// By order of the Hon'ble Court//
Sd/-
G. MAHESH KUMAR
M.A., LL.M., MCJ., MSW
ADVOCATE
Shankerpally,Ranga Reddy Dist.
Cell: 9866416816

IN THE COURT OF THE PRL. CIVIL JUDGE (SENIOR DIVISION): NARASARAOPET
O.S. No. 29 / 2024

Between :
Khaja Moinuddin ...Plaintiff
And
Pasupuleti Anjaneyulu & Others ...Defendants

ఇందు మూలముగా తెలియచేయునది ఏమనగా, పైన పేర్కొన్న ఖాజా మొయినుద్దీన్ అను అతను ఈ దిగువ తెలిపిన మీపై, పై కోర్టువారి ఎదుట పై నెంబరు దావా వేసినాడు.పై దావాలో 6వ ప్రతివాది అయిన రాణా సలీం, భర్త. మహమ్మద్ సలీముద్దీన్, ఆరవ ప్రతివాది అయిన ఒమర్ సలీమ్, తండ్రి. మహమ్మద్ సలీముద్దీన్, పదవ ప్రతివాది అయిన సయ్యద్ ఆఫ్రీన్ ఫాతిమా, భర్త. మహమ్మద్ అంజాదుద్దీన్ సిదిఖీ, పదకొండవ ప్రతివాది అయిన మహమ్మద్ ఒవైసుద్దీన్ సిద్దికీ, తండ్రి. అంజాదుద్దీన్ సిద్దికీ, పదమూడవ ప్రతివాది అయిన హనా సిద్దికీ, తండ్రి. అంజదుద్దీన్ సిద్దికీ అను మీరు అందరూ డోర్.నెం.17-8-659/39/1, చాంద్రాయని గుట్ట, దక్షీపురా, షా కాలనీ, హైదరాబాద్ సిటీ, తెలంగాణ స్టేట్ అను చిరునామాలో వుంటూ పై దావాకి సంబంధించి కోర్టువారు పంపిన నోటీసులు ఉద్దేశ్యపూర్వకంగా అందుకోక పోవడం వల్ల పత్రికా ప్రకటన చేయుటమైనది. పైన తెలిపిన మీరు అందరూ ది.**19-02-2025**వ తేది ఉ॥గం॥10-30ని॥లకు పై నెంబర్ దావాకి సంబంధించి పై కోర్టువారి ఎదుట స్వయముగా గాని, మీ తరపున వకీలు ద్వారా గాని హాజరు కావలెనని శ్రీ కోర్టు వారు ఆదేశించి యున్నారు.అటుల మీరు హాజరు కానిఎడల పై దావాను శ్రీ కోర్టువారు మీ పరోక్షములో తీర్మానించెదరని తెలియచేయడమైనది.
(శ్రీ కోర్టువారి అనుమతితో)

వై.వి. రమేష్ బాబు,
వాది తరపు అడ్వకేట్. సెల్: 9848130121

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE, R.R. DISTRICT,AT : L.B. NAGAR
L.A.O.P. No. 111 of 2010

Between:
P. Anantha Raju &Others. .. Claimants
And
The Spl. Grade Deputy Collector
I.A.P., Shamshabad. .. Respondent

NOTICE FOR APPEARANCE

To,
1. P. Anantha Raju
2. Shaik Jaffar-Bao-Vazar
3. Md. Aziz Laddiq
4. Shaik Ahmed Ayoola
5. Shaik Rukia
7. Ismail Bai
All are residents of Mamidipally Village, Saroornagar Mandal, Ranga Reddy District.

That the above-named Claimant Nos. 1 to 5 & 7 in L.A.O.P. No. 111 of 2010. It is submitted that the above LAOP is referred U/s. 30 of the Land Acquisition Act, in respect of the acquired lands covered under the above LAOP in Sy. No. 73 admeasuring Ac.: 0-0250 gts., of Mamidipally Village, erstwhile Saroornagar Mandal presently Balapur Mandal of Ranga Reddy District acquired by the Referring Officer in Procgs. No. C/17/2007 since there is a dispute with regard to the title between the Claimants and the same was referred to this Hon'ble Court under the above LAOP for adjudication. The case is posted to **24-02-2025** for hearing on the claim petition. The claimant No. 2 hereby informed to appear before the Hon'ble Court at 10.30 a.m. on 24-02-2025 either in person or through Advocate duly instructed by you to put forth the objection by you otherwise, the matter will be decided as per Law.

(BY ORDER OF THE COURT)
Sd/-
Government Pleader
M.RAJ KUMAR,
Flat No. 103, Sai Residency,
Sirinagar, LB Nagar, Hyderabad.
Mob. 9989525927/9848057170
Chambers at Room No. 27,
District Court Complex,
L.B. Nagar,Hyd.
Cell No.9912658614

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE cum XVII ADDL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, RANGA REDDY DISTRICT:: AT : MAHESHWARAM
I.A.No. 417 OF 2020 in O.S.NO. 168 OF 2020

Between:
P.Sudhakar ..Petitioner / Plaintiff
And
B.Renuka and another ...Respondents/Defendants
To,
1. Smt. Bathula Renuka W/o.Late D.Ashok Kumar, aged about 60 years, Occ: Retired Employ R/o. H.No.11-5-161, Fareed Enclave, 4th Floor, Red Hills, Hyderabad 500004.

Please take notice that the above suit is filed against defendants No.1 & 2 for specific performance and to declare the sale deed executed by defendant no.1 in favor of defendant no.2 vide sale deed bearing no. 5165 of 2020 dated 27-02-2020 registered on the file of SRO Maheshwaram is null and void and not binding on the plaintiff in respect of the suit schedule property i.e,. All that consisting of H.No.131, MIG in Sy.No.1/1 at Phase-I, Raviryal(V) Maheshwaram (M), R.R.District having plinth area of 400 Sq. Feets and plot area of 146.67 Sq. Yards or 122.63.Mtrs, and the above suit is posted to 21-02-2025 for your appearance. Hence you may appear before the said court on **21-02-2025** at 10:30 AM by person of through Advocate if any in the said Court at 10:30 A.M. if you fail to attend the above Court on the said date the matter will be decided in your absence.

(BY ORDER OF THE COURT)
P. SRINATH, B.Com., L.L.B
ADVOCATE
REGD. POST ACK. DUE
#103, Sunandha Apartments,
Opp. T.V. Tower, Malakpet, Hyd-36,
Ph: 040-29700196
E-mail: psnath5445@gmail.com

IN THE COURT OF THE HON'BLE, I A DDL. DISTRICT JUDGE AT: SANGAREDDY
IA NO. 234 OF 2024 IN O.S.NO. 181 OF 2022

Between:
Sri. Kotagiri Shankar .....Petitioner/ Plaintiff
AND
Sri. N. Narsimha & other, ...Respondents/ Defendants

NOTICE

To
R2. Sri. VVVS Krishna Murthy, S/o. Somashekara Rao, Aged 27 years, Occ: Software, R/o: Flat No. 112, Annapurna Apartments, Srinagar Colony, Hyderabad.
Whereas, the Petitioner/ Plaintiff is filed the above suit for Deceleration against Respondents / DefendantsNo. 1 to 5. The above suit is posted on 10-04-2025 at 10-30 am for your appearance, and your appearance is required on the said date and time you should appear in the said court either in person or through Advocate if you fail to appear before above said court in any reasons the Hon'ble court may be decide above said suit on merits.

//BY ORDER OF THE COURT//
M. Govardhan,
Advocate.
Sangareddy District

IN THE COURT OF THE HON'BLE IX JUNIOR CIVIL JUDGE,CITY CIVIL COURT, AT HYDERABAD
O.S. No. 547 OF 2025

BETWEEN:
1) C. Seetha Mahalakshmi wife of Chakravadhanulanula Venkata Ramana aged about 77 years resident of H. No. 12-2-830/33/1 & 1A Alapati Nagar, Mehdipatnam, Hyderabad, - 500 028.
2) CVLN Murthy S/o Chakravadhanula Venkata ramana, aged about 61 years, resident of H. No. 12-2-830/33/1 & 1A Alapati Nagar, Mehdipatnam, Hyderabad,- 500 028.
(Since man of unsound mind rep by plaintiff No 1 who is mother and Natural guardian)
3) CT. Venugopal S/o Chakravadhanula Venkata Ramana, aged about 51 years, H. No. 12-2-830/33/1 & 1A Alapati Nagar, Mehdipatnam, Hyderabad, Telangana State- 500 028.
4) Ponnapalli Annapurna @ P Gouri Annapurna W/o P. Madhusudan and Daughter of Chakravadhanula Venkata Ramana aged about 59 years resident of H.No 1-4-172/13, plot no. 13, lake view residency, Sainikpuri, Hyderabad-500094
5) M Venkata Naga Padmaja W/o Ravi P Mallampalli and Daughter of Chakra vadhanula Venkata Ramana aged about 54, resident of 12-2-830/33/1, Mehdi patnam, Hyderabad -500028 ...Plaintiffs
And
1) The Tahsildar Asif Nagar Mandal
2) All Concerned ...Defendants
Office at 3-6-128/3, Hyderguda, Hyderabad.Cell No. 9848082821
To,
All Concerned. ...Defendant No.2

Please take notice that the above named Plaintiffs filed suit for Declaration to declare the Plaintiffs herein are the legal heirs of Late Chakravadhanulanula Venkata Ramana and the same is stand posted to **13-03-2025** if anybody having any objection in the above suit, appear at 10:30 a.m. before this Hon'ble Court in person or by an Advocate, failing which the Hon'ble Court will proceed with the matter as per the law.

//By order of the Hon'ble Court//
M/s S. Raj Kumar
G.Nagesh,
Mirza Abbas Ali Khan
Advocates
Office at 3-6-128/3,
Hyderguda, Hyderabad.
Cell No. 9848082821

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE - CUM -XIV ADDITIONAL JUDICIAL MEGISTRATE OF FIRST CLASS: RANGA REDDY DISTRICT, AT: HAYATHNAGAR
O.S. NO: 89 OF 2025

Between:
1. N. SUVARNA W/o. Late N.S.V. Prasad Rao aged about 63 years, occupation: Household,
2. N. SAI SHANKAR S/o. Late N.S.V. Prasad Rao aged about 36 years, occupation: Pvt. Service
3. N. SAI IYSWARYA D/o. Late N.S.V. Prasad Rao aged about 35 years, occupation: Pvt. Service
All are R/o. H.No.6-3-2443/A5, Sachivalaya Nagar Opp: Vaidehi Nagar, Sai Baba Temple, Vanasthalipuram Ranga Reddy District, Telangana-500070 .....Plaintiff
AND
1. Tahsildar/MRO Hayathnagar Mandal, Ranga Reddy District
2.All concerned ....Defendants
To,
All concerned

Please take notice that the Plaintiffs filed the above suit for declaration to declare the plaintiffs as Legal heirs of Late N.S.V. Prasad Rao died on 20.12.2024
The above suit stands posted to 05-03-2025 for your appearance. before the Hon'ble Court. If any person or persons having interest or any objections for declaring the plaintiffs as Legal heirs, then they may appear in person/s or through their Counsel on **05-03-2025** at 10-30 a.m. before the Hon'ble Court and put forth their objections if any, failing which orders will be passed in their absence. Take notice accordingly

(BY ORDER OF THE HON'BLE COURT)
Srinivas Chamala Chandra
Sandeep Samudrala
Advocates
#1-7-1002/7/1, Ramnagar
HYDERABAD-500 020
Cell No. 9391022033

IN THE COURT OF THE HON'BLE, I ADDL. DISTRICT JUDGE AT: SANGAREDDY
O.S.NO. 181OF 2022

Between:
Sri. Kotagiri Shankar .....Plaintiff
AND
Sri. N. Narsimha & other, ...Defendants

NOTICE

To
D2. Sri. VVVS Krishna Murthy, S/o. Somashekara Rao, Aged 27 years, Occ: Software, R/o: Flat No. 112, Annapurna Apartments, Srinagar Colony, Hyderabad.
Whereas, the Plaintiff is filed the above suit for Deceleration against Defendants No. 1 to 5. The above suit is posted on 10-04-2025 at 10-30 am for your appearance, and your appearance is required on the said date and time you should appear in the said court either in person or through Advocate if you fail to appear before above said court in any reasons the Hon'ble court may be decide above said suit on merits.

//BY ORDER OF THE COURT//
M. Govardhan,
Advocate,
Sangareddy District

IN THE COURT OF THE HON'BLE VII JUNIOR CIVIL JUDGE :::: CITY CIVIL COURTS;; AT :HYDERABAD
OS NO. 3466 / 2024

Between:-
State Bank of India, Doordarshan Road Branch,H.No. 2-2-74, 2-2-75, OPP: Maruthi Service Station, Amberpet, Hyderabad, Telangana- 13Rep. by its Branch Manager, ...Plaintiff
And
Mr. Jeedala Sai Kumar .... Defendant
To,
Mr. Jeedala Sai Kumar S/o Jeedala Mallesh R/o H.No. 5-1-360, Jambagh Gowliguda, Ranga Reddy District, Telangana - 500012
O/o Office Bearer,National Police Academy Ranjendranagar, RR Dt, Telangana- 500052
Contact no. 8008472892

Please take notice that the above named plaintiff instituted the above suit against you as Defendant for recovery of Rs 5,61,476 -00 ps. You are hereby summoned to appear in this court in person or by pleader duly instructed and able to answer all material questions on **17-02-2025** at 10.30 AM. In default of your appearance the suit will be heard and decided in your absence.

By order of the Court.
D.K. Lakshmi Kumari,
Advocate
Flat no.304,
H.No. 8-90/34/5 & 8-90/35/5
Manikanta Paradise Apart.
Dwarakanagar, Phase-II,Uppal,
Hyderabad,Pin Code- 500 039
Cell No. 99488 68080
Counsel for the Plaintif

IN THE COURT OF THE HON'BLE IV ADDL. DISTRICT JUDGE COURT, RANGA REDDY DIST AT: L. B. NAGAR
O.S.NO. 99 OF 2024

Between:
M. Durga Prasad ...Plaintiff
AND
Rajannagari Muthyam Reddy & others ...Defendants
To,
1. R. Muthyam Reddy (Deft.No.1) S/o. R. Malla Reddy, R/o. Vignan nagar colony, IK pet, Sanga Reddy, 02] Galandi Ramappa (Deft.No.8) S/o Limbagi, Aged about 68 years, Occ: Business, 03]. Galandi Subhash (Deft.No.9), S/o Limbagi, Aged about 72 years, Occ: Business, 04]. Galandi Nagoba (Deft.No.10), S/o Limbagi, Aged about 64 years, Occ: Business, 05]. Thukku Bai (Deft.No.11), W/o Bharmaji, Aged about 80 years, 06]. Madappa (Deft.No.12) S/o Bharmaji, Age 68 years, 07]. Siddappa (Deft.No.13), S/o Bharmaji, Age 65 years, 2 to 7 are R/o Vattinagulapally village, Gandipeta Mandal, Ranga Reddy District, 08]. Pleasant Heights, A partnership Firm, Rep. By its Partner Nalla Surya Prakash, (Deft. No.23), R/o. 12-13-364, Balaji Nivas, Tarnaka, Secunderabad and 09]. Smt.Haritha Reddy (Deft.No.26) W/o. Vishuvardhan Reddy, R/o. Flat no. 502, Ektha basil Heights, Jubilee gardens, Seri Lingampally, Kondapur, Ranga Reddy District, Telangana-500084. .... Defendants

NOTICE

Please take notice that the above suit is filed for declaration of title and perpetual injunction of the suit schedule property. plot bearing no. 2452 and 2453 an extent of 1000 sq,. yards equivalent to 836 Sq. meters situated in Shankar Hills Gram Panchayath approved layout in an extent of Ac. 460.06 gts in Sy. Nos. 111, 134 to 139 and 146/A/1, 148 to 159/A/1 and 161, 162, 165, 166, 171, 178, 179, 180, 181, 183, 189, 190, 191, 181/A, of Vattinagulapally village, Gandipet Mandal, R.R District., bounded by North Plot no. 2451, South: 30ft, wide road, East: 30' feet wide road, West: Plot No.2454 and 2455.
The above matter is posted to 20-02-2025 for appearance of the above defendants in person or through an advocate on **20.02.2025** at 10.30 AM before the Hon'ble Court or else the matter will be decided on merits.

// BY ORDER OF THE COURT //
CH. LAKSHMI KUMARI
Advocate
H. No.1-1-336/112, Vivek Nagar,
Chikadpally Hyderabad
Cell: 9440495699

IN THE COURT OF THE HON'BLE XXI JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT : HYDERABAD
O.S. No. 964 OF 2024

BETWEEN : M/s. Union Bank India, Rep. by its Authorized Signatory Sri.P.Abhinav Manas ... Plaintiff
AND
M/s. Yakshith Industries, Rep.by its Proprietor, Smt.Chintapenta Venkata Jagath Jyothi, and another ... Defendants
To
1. M/s. Yakshith Industries, Rep.by its Proprietor, Smt.Chintapenta Venkata Jagath Jyothi, W/o. T.V.Amith Prakash, aged about 35 years, O/o. H.No. 2-2-1167/11/1, Tilak Nagar, Circle 23, Near Kishan Rao Hospital, Hyderabad-500044.
2. Smt.Chintapenta Venkata Jagath Jyothi, W/o. T.V.Amith Prakash,
aged about 35 years, **Proprietor of M/s. Yakshith Industries**, R/o. H.No.1-9-318/1, Shakuntala Nivas, Flat No.101, Vidyanagar, Hyderabad-500044 ... **Defendants**

NOTICE

Please take notice that the above Plaintiff Bank has filed the above suit in O.S.No. 964 of 2024 before the Hon'ble XXI Junior Civil Judge, City Civil Court at Hyderabad against you seeking for recovery of **Rs.10,14,965-84** along with interest and costs and the said suit is posted on **24.02.2025.** Therefore, you are hereby directed to attend personally or through Advocate before the above court on **24.02.2025 at 10.30 A.M.** and to file your objections, else the above matter will be decided by the Hon'ble Court in your absence.

BY ORDER OF THE COURT.
M/s. K.S.Srinivasa Baba, Advocate,
C/o. Flat No.401, Parimala Goutham Apartment, Beside Jain Mandir, Maruthi Nagar, Kothapet, Hyderabad-60.
Cell No. 9000422232.

IN THE COURT OF THE HON'BLE II ADDL. DISTRICT JUDGE: R.R.DISTRICT AT: L.B.NAGAR
E.A.No.239 of 2019 In E.P.NO.355 OF 2015 IN O.P.1428 OF 2008

BETWEEN:
D.Raj Kumar and others ...Petitioners/Decree Holders
And
K.Balchander and another ...Respondents/JudgmentDebtors.
To,
1.Sri K.Balchander. S/o Sri K.Bakanna, aged about: Major, Occupation: Driver, R/o.7-89, Kollapur Mahabubnagar,
2.Sri R.LOKANATHAM. S/O R.RAJU, Aged about: major, Occupation : Business, R/o. 1-122 Guttala Begumpet, Madhapur, Ranga Reddy.. ...J.D. No.1 and 2

Please take notice that the above petitioners/DHRs have filed the above application under section 5 of Limitation Act against you. The above application is stand posted to 19.02.2025 for your appearance. Therefore you are required to appear before the above mentioned Court on 19.02.2025 at 10:30 A.M in person or through your advocate, otherwise the matter will be decided in your absence.

//BY COURT ORDER//
Sd/-
L.Srinivas Rao,
Advocate,
Office: 6-5-519, New Bhoiguda,
Secunderabad - 500003,
Cell:9848996020.

PUBLIC NOTICE

I, do hereby giving this paper public caution notice in the said Telugu daily newspaper as per the instruction of my clients **ANKAMGARI RAVI GOUD, S/o. A.Laxmaiah Goud,** Age: 44 Years, Occ: Business, R/o. H.No.5-47, Nadargul Villagae,Badangpet Municipality, Balapur Mandal, Ranga Reddy District-501510.The above said my client is going to purchase the land bearing Plot No. 177,admeasuring 200 Sq.Yards, or equivalent to 167.23 Sq.Mtrs., in Sy.No.202 to 205 of REST OF AREA, situated at Nadargul Village, Badangpet Municipality, Balapur Mandal, Ranga Reddy District, Telanagana State, vide its registered Sale Deed document No.6882 of 2004 dated 19 th May 2004, registered at S.R.O. Champapet, from the land lord by name SMT.RAMIDI NIRMALA, W/o. R.Bhupathi Reddy, Age:42 Years, Occ: House Wife, R/o. H.No. 2023, Thirugandla Pally, VTC: Marriguda, Nalgonda District-508245, Cell No. 9440969554, (Aadhaar Card No.2941 08095210) and entered an Agreement of sale dated **10/02/2025** with the above said land lady by giving advance amount for the said property for registration.I demanding through this paper publication, if any third party or legal heirs or litigant persons having any Sale transactions or Links or Objections or Rights or Any pending court cases etc., in respect to the below mentioned schedule of the property pleased to appear before the above said address of me, along with all original and link documents within Seven days (7) from the date of paper publication, otherwise the schedule of property shall be treated as having clear title and genuine documents within the possession of the land lords, and no other claims in future after barred the notification period (7 days).

SCHEDULE OF THE PROPERTY

All that part and parcel of open plot land bearing Plot No. 177, admeasuring 200 Sq.Yards, or equivalent to 167.23 Sq.Mtrs., in Sy.No.202 to 205 of REST OF AREA, situated at Nadargul Village, Badang Municipality, Balapur Mandal, Ranga Reddy District, Telanagana State, bounded as follows:-
North : Plot No. 176.**South** : Plot No.177/1.**East** : 25'-0" wide Road.
West : Plot No. 178.
My client has going to purchase the above said schedule property as for the agreed condition of the Agreement of sale, after completion of the said period 7 days.

M/s. SREERAM LAW ASSOCIATES,
SREERAM MALLESH, ADVOCATE.
OFFICE: Plot No.14, Sriram Chandraiah Mansion, Opposite to Delhi Mithai Vatika, Nadargul road, Near M.V.S.R. Engineering Collage, Nadargul, Ranga Reddy District-501510
PHONE No: 9908577918.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT KUKATPALLY
O.S.NO. 44 OF 2023

Between:
M/s. Canara Bank, Kothaguda Whitefield Branch
Rep. by its Branch Manager ...PLAINTIFF
And
M/s Hotel Saharsh Grand and another ...DEFENDANTS
TO
1.M/s Hotel Saharsh Grand, Rep. by its Proprietor, Mr Paruchuri Suman, S/o Sri P Anjaiah, At Plot No.. 2-17, Survey No 35, Kothaguda, Kondapur-500084.
2.Mr Paruchuri Suman, S/o Sri P Anjaiah, R/o Flat No 402, Silicon Meadows, Guttala Begumpet, Kakatiya Hills, Madhapur, Hyderabad-500081. ...DEFENDANTS

Whereas, the Plaintiff Bank has instituted the suit for recovery of money against the above defendants for a sum of **Rs. 12,76,743/-** (Rupees Twelve Lakhs Seventy Six Thousand Seven Hundred and Forty Three Only) together with current and future interest, costs and for other reliefs. The above mentioned Defendants are therefore hereby directed to appear before the Hon'ble Court on **20-03-2025** at 10.30 AM in person or by a Pleader/Advocate duly instructed as to why the relief prayed for should not be granted. Take notice that in case of default the suit will be heard and determined ex-parte in your absence

//BY ORDER OF THE COURT//
M. SRINIVAS
COUNSEL FOR PLAINTIFF
Flat No. 501, 5th Floor, Maturi Bhavan, H.No. 3-4-764 & 499/4, Barkatpura, Hyderabad-500 027

IN THE COURT OF THE HON'BLE IV ADDL. JUNIOR CIVIL JUDGE, R.R.DISTRICT :: AT L.B.NAGAR
O.S.NO. 1306 of 2021

BETWEEN:-
Smt. S. Arundhathi and others ...Plaintiffs
And
B. Sridhar and others ..Defendants
To
Kalagiri Bapu Reddy S/o Late Kalagiri Linga Reddy R/o H.No.7-5-66, Vidya Nagar, Jagitial – 505 327 ..Defendant No.2

Please take notice that the above named Plaintiffs filed the above suit for Declaration to Declare that the Plaintiffs as the owners and possessors and that the Registered Sale Deed No. 5448/2019 dated 16-10-2019 as null and void and not binding on the Plaintiffs, Mandatory Injunction and for Perpetual Injunction in respect of the suit schedule property against you and others and the said suit is posted to **19-03-2025** at 10.30 a.m. before the above said Hon'ble Court for your appearance. You are required to appear in the above case on the above said date and time before the above said Hon'ble Court either in person or through Advocate. If you failed to appear in the above case on the above said date and time, the matter will be decided on merits in your absence.

SCHEDULE OF PROPERTY

All that open land on the Eastern side of House bearing No. 11-13-1097, admeasuring 16.6 sq. yards (50 x 3) in Sy.No.7, situated at Ward No.11, Block No.13, Green Hills Colony, Dwarakanagar Colony, Saroor Nagar Village and Mandal, L.B.Nagar Circle, GHMC, Ranga Reddy District and the same is bounded by:**North :** House on Plot No. 24/22.South : 40' feet wide road
East : House bearing No.11-13-1097 belongs To Defendant No.1
West : House bearing No.11-13-1096 belongs To Plaintiffs

//BY ORDER OF THE COURT//
(DEEKONDA RAVINDER)
Advocate
Counsel for the Plaintiffs
Flat No.104, Ist Floor,Lorven Complex,
Chaitanyapuri,Dilsukhnagar
Hyderabad – 60.
Phone No. 9848041225

IN THE HON'BLE COURT OF THE II ADDL. JUNIOR CIVIL JUDGE :: AT : MALKAJGIRI
OS NO.406 OF 2020

BETWEEN
STATE BANK OF INDIA,
RACPC MOULA ALI, HYDERABAD ...PLAINTIFF
AND
MR. HARI PRASAD ....DEFENDANT
To,
01. MR. HARI PRASAD S/O. MALAKONDAIAH ANAND AGED ABOUT 29 YEARS, OCC: EMPLOYEE
02. MR. ANAND STALIN S/O. MALAKONDAIAH ANAND AGED ABOUT34 YEARS, OCC: EMPLOYEE
BOTH ARE RESIDING AT : #24-200/1, SRI BADAMI RESIDENCY, VENKATAPURAM, NEAR SHAKINA CHURCH, VENKATAPURAM, ALWAL, RANGA REDDY - 500010.

Please take notice that as you are evading taking notices sent by the Hon'ble Court, notice to you in this daily has been ordered by the Hon'ble Court and you are hereby directed to appear either in person or
through duly instructed Advocate at 10.30 A.M on **19-02-2025** in the above mentioned Court or else the matter will be determined on the basis of the available material without any further notice to you as ordered

by the court.
Smt. Rapaka Aruna, BA, B.L,
Advocate
11-78, Flat No.203, Sri Sai Manssion,
Pragathinagar, Gaddiannaram,
Hyderabad-60.
cell: 9030617991.

నూతన అధ్యక్షుడు, కార్యవర్గానికి సన్మానం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని "గార్డెన్ బస్తీ"లో జరిగినటువంటి సంక్షేమ సంఘం ఎన్నికలలో అధ్యక్షునిగా గెలుపొందినటువంటి ఉప్పల హరి వేణుగోపాల్, బస్తీ వాసులతో కలిసి రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, పెద్దలు, కె.యం.ప్రతాప్‌ని, కలిసి, శాలువాతో సత్కరించి, బస్తీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రతాప్ నూతన అధ్యక్ష, కార్యవర్గానికి శుభాకాంక్షలను తెలియజేశారు. బస్తీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు.

అనుమానంతో భార్యను హతమార్చిన భర్త



నవతెలంగాణ-కూకట్‌పల్లి

భార్య పై అనుమానంతో భర్త తలపై బండ రాయితో కొట్టి చంపాడు. ఈ ఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. అనుమానమే పెను భూతమై భార్య ప్రాణాలు బలిగొన్న ఈ విషాదకర ఘటనపై, కూకట్‌పల్లి ఇన్‌స్పెక్టర్ రాజేష్ వెల్లడించిన వివరాలిలా ఉన్నాయి. కూకట్‌పల్లి రాజీవ్ గాంధీ నగర్, ప్రశాంత్ నగర్‌లో నివాసం ఉండే అబ్దుల్ రహీమ్‌కు ఐదేండ్ల కిందట నస్రీన్ బేగం (25) తో వివాహమైంది. నస్రీన్ బేగం గృహిణి, వీరికి ఒక అమ్మాయి, అబ్బాయి ఉన్నారు. అయితే భర్త రహీమ్‌కు భార్య నస్రీన్‌పై అనుమానం పెరిగిపోయి ఆమెను తన ఇంట్లోనే అతి కిరాతకంగా, బండ రాయితో తల పై కొట్టి చంపాడు. తరువాత తనే స్వయంగా కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ కు వెళ్లి తన భార్యను చంపినట్టుగా ఒప్పుకుని లొంగిపోయాడు. వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హాస్పిటల్‌కు తరలించారు. నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

వాకింగ్ ట్రాక్ పనులు పూర్తి చేయాలి

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

వాకింగ్ ట్రాక్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం బాలాజీ నగర్ డివిజన్‌లో స్థానికుల ఫిర్యాదు మేరకు భువన విజయం గ్రౌండ్స్‌లో ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా జీహెచ్‌ఎంసీ ద్వారా షటిల్ కోర్టు, టెన్నిస్ కోర్టు అభివృద్ధి పనులు చేయించారు. స్పోర్ట్స్ డిపార్ట్‌మెంట్ వారు క్రీడాకారులు దగ్గర డబ్బులు వసూలు చేస్తూ (మంచినీరు, బాత్ రూమ్స్, వాచ్‌మెన్, ఎలక్ట్రికల్) తగిన సదుపాయాలు కల్పించకపోవడంతో అక్కడికి వచ్చిన క్రీడాకారులు మీద భారం పడకుండా స్పోర్ట్స్ డిపార్ట్‌మెంట్ వారు బాధ్యత వహించాలన్నారు. వాకింగ్ ట్రాక్ పనులను త్వరితగతిన పూర్తి చేసి స్థానికులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. పార్కు మధ్యలో గ్రీనరీ ఏర్పాటు చేయాలన్నారు. చిన్నపిల్లలకు ఆట వస్తువులు ఏర్పాటు ఓపెన్ జిమ్ సామాగ్రి మొత్తం పాడైపోయిన కారణంగా వాటి స్థానంలో కొత్త ఏర్పాటు చేయాలన్నారు. పార్క్‌కు వాచ్ మెన్ పెట్టి పార్కు మెయింటినెన్స్ అసోసియేషన్ చూసుకోవాలని త్వరితగతిన పనులన్నీ పూర్తి చేసి స్థానికులకు అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగడాలు బాబురావు, డి.శంకర్, స్పోర్ట్స్ వీరానందం పవన్, రాజేష్, లక్ష్మీరాజు, సాయి, గోపి, రంగమోహన్, భువన్ విజయం గ్రౌండ్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాల కూల్చివేత



నవతెలంగాణ-దుండిగల్

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జర్నలిస్ట్ కాలనీ సమీపంలో మంగళవారం అక్రమ నిర్మాణాలు కూల్చివేశారు. సర్వే నెంబర్ 334 లోని ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మించినటువంటి నాలుగు ఇండ్ల ను బాచుపల్లి మండల తాసిల్దార్ పూల్ సింగ్ ఆదేశాల మేరకు.. ఆర్ఐ భాను నేతృత్వంలో బాచుపల్లి పోలీసుల సహకారంతో జేసీబీల సాయంతో కూల్చివేతలు చేపట్టారు. ఈ కూల్చివేతల సమయంలో నిర్మాణదారులు, అధికారుల మధ్య వాగ్వాదం నెలకొంది. మేము గత కొన్ని సంవత్సరాలుగా డబ్బులు చెల్లించి కొనుక్కొని ఇక్కడే స్థానికంగా నివసిస్తున్నామని నిర్మాణదారులు అన్నారు. ఎటువంటి సమాచారం ఇవ్వకుండా మా ఇండ్లు కూల్చి వేయడం దారుణమని, అధికారుల నిర్ణయంతో మా జీవితాలు రోడ్డున పడ్డాయని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అధికారులకు, ప్రజలకు వాగ్వాదం జరగగా.. నిజాంపేట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి అక్కడి కి చేసుకున్నారు. ఆయన అధికారులకు నచ్చడంతో అధికారులు కొంత సమయం ఇస్తున్నామని రెండు, మూడు రోజుల్లో ఆక్రమణలన్నీ ఖాళీ చేయాలని లేని పక్షంలో మళ్లీ కూల్చి వేస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, స్థానిక నాయకులున్నారు.

ప్రజల సమస్యలు పరిష్కరించేలా చర్యలు



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

మలేషియా టౌన్షిప్‌లో ప్రజల సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. మంగళవారం కేపీహెచ్‌బీ కాలనీలోని మల్లేషియా టౌన్షిప్‌ను ఆయన సందర్శించారు. అనంతరం టౌన్షిప్తో పాటు పార్కును పరిశీలించారు. ఈ సందర్భంగా పార్కులో వాకింగ్‌కు అనుమతించడం లేదని, ఒకవేళ తప్పనిసరిగా వెళ్లాలనుకుంటే అందుకు గంటల లెక్కన ఫీజు వసూలు చేస్తున్నారని వారు బండి రమేష్ దృష్టికి తీసుకువచ్చారు. పార్కు ప్రభుత్వ స్థలమైనా నిర్వహణ ప్రయివేటు వ్యక్తులకు ఇవ్వడంతో ఈ పరిస్థితి నెలకొందని ఆరోపించారు. దీంతో పాటు టౌన్షిప్ పరిసరాలన్నీ అపరిశుభ్రత తాండవిస్తోందని క్లీనింగ్ లేదన్నారు. వీధి దీపాలు లేకపోవడంతో దొంగతనాలు జరుగుతున్నాయని ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన రమేష్ వెంటనే జోనల్ కమిషనర్ డిప్యూటీ కమిషనర్‌లతో మాట్లాడారు. పార్క్ నిర్వహణ తీరు తెన్నులను అడిగి తెలుసుకున్నారు. సమస్య పరిష్కారం కోసం బుధవారం మధ్యాహ్నం 1 గంటలకు టౌన్షిప్ వాసులతో కలిసి జోనల్ కమిషనర్ ను మూసాపేట మున్సిపల్ కార్యాలయంలో కలవనున్నట్టు తెలిపారు. పారిశుధ్యం వీధిదీపాల ఏర్పాటు ఫుట్ పాత్‌లు నిర్మాణం, గ్రీనరీ వంటి అంశాలపై ఆ శాఖల అధికారులతో మాట్లాడి వెంటనే తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, శివ చౌదరి, టౌన్షిప్ అసోసియేషన్ ప్రతినిధులు సాయి చౌదరి, రవివర్మ, కాకర్ల సురేష్, బి బ్లాక్ అధ్యక్షురాలు సంధ్య తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ సదస్సులో


ప్రతిభ కనబరిచిన హైదరాబాద్ విద్యార్థి..



నవతెలంగాణ-బాలానగర్

మహీంద్రా యూనివర్శిటీ విద్యార్థి సుస్థిర స్మార్ట్ నగరాలపై అంతర్జాతీయ కాన్ఫరెన్స్‌లో టాప్ ఆనర్స్ గెలుచుకున్నాడని ప్రొఫెసర్ డా.సలాది ఎస్‌వీ.సుబ్బారావు తెలిపారు. ఈ సందర్భంగా ఇటీవల చండీఘఢ్‌లో జరిగిన సీఐఎస్ఎస్సీ - 2025 అమెరికన్ సొసైటీ ఆఫ్ సివిల్ ఇంజనీర్స్ (ఏఎస్సీఈ) భాగస్వామ్యంతో సివిల్ ఇంజనీరింగ్ వ్యవస్థాపక కార్యక్రమానికి ప్రసిద్ధి చెందిన పంజాబ్ ఇంజనీరింగ్ కళాశాల (పీఈసీ), సస్టైనబుల్ స్మార్ట్ సిటీస్ (సీఐఎస్ఎస్ - 2025) కోసం సవాళ్లు, ఆవిష్కరణలపై వార్షిక అంతర్జాతీయ సదస్సును ఇటీవల నిర్వహించింది. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 7-9 వరకు చండీఘఢ్‌లోని నోవాటెల్ హోటల్‌లో జరిగిన ఈ సదస్సులో స్థిరమైన పట్టణాభివృద్ధికి అత్యాధునిక పరిష్కారాలను చర్చించేందుకు ప్రపంచ నిపుణులు, పరిశోధకులు, విధాన నిర్ణేతలు అందరూ ఒకచోట సమావేశమయ్యారు. మూడు రోజుల ఈవెంట్‌లో విభిన్నమైన సాంకేతిక ప్రదర్శనలు, పోస్టర్ సెషన్‌లు ఉన్నాయి. స్థిరమైన స్మార్ట్ సిటీలను నిర్మించడంలో కీలకమైన బహుముఖ సవాళ్లు మరియు ఆవిష్కరణలపై దృష్టి సారించింది. మరింత స్థితిస్థాపకంగా మరియు పర్యావరణ స్పృహతో కూడిన పట్టణ వాతావరణాలను సృష్టించడం కోసం పాల్గొనే వారు సజీవ చర్చలు, ఉత్తమ అభ్యాసాలను నగరంలోని బాలానగర్‌కు చెందిన సొదదాసి రాహుల్‌తో పంచుకున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 296 మంది విద్యార్థులు పాల్గొన్న అత్యంత పోటీతత్వంతో కూడిన విద్యార్థి పేపర్ ప్రెజెంటేషన్ పోటీ ఈ సదస్సులో ముఖ్యాంశం. రాహుల్ సొదదాసి, మహీంద్రా విశ్వవిద్యాలయం నుంచి బీ. టెక్ విద్యార్థి, "ఐ-ట్రాకర్‌ని ఉపయోగించి ద్విచక్రవాహనాలలో డ్రైవర్ డిస్ట్రక్షన్‌లను అర్థం చేసుకోవడం" అనే అంశంతో పేపర్‌తో బెస్ట్ పేపర్ అవార్డును గెలుచుకున్నాడు. సొదదాసి రాహుల్ ప్రాజెక్ట్, సి.శామ్యూల్ పీటర్ (పరిశోధక పండితుడు)తో సహ-రచయిత, అసోసియేట్ ప్రొఫెసర్ డా.సలాది ఎస్‌వీ.సుబ్బారావు మార్గనిర్దేశం చేశారు. మహీంద్రా యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సలాది సుబ్బారావు రాహుల్, శామ్యూల్‌ల ఘనత పట్ల తన గర్వాన్ని వ్యక్తం చేశారు."ఈ అవార్డు మా విద్యార్థి యొక్క ప్రతిభ, అంకితభావం, వినూత్న స్ఫూర్తిని ప్రతిబింబిస్తుంది" అని అతను చెప్పాడు. "మహీంద్రా విశ్వవిద్యాలయంలో సృజనాత్మకత మరియు సమస్య పరిష్కారాన్ని ప్రోత్సహించే వ్యవస్థాపక వాతావరణాన్ని పెంపొందించడానికి మేము అంకితభావంతో ఉన్నామని స్పష్టం చేశారు. ఈ సదస్సు సొదదాసి రాహుల్ వంటి విద్యార్థులకు తమ పరిశోధనలను ప్రదర్శించడానికిస్థిరమైన పట్టణాభివృద్ధిపై ప్రపంచ సంభాషణకు సహకరించడానికి విలువైన వేదికను ఏర్పాటు చేయడం హర్షణీయం అన్నారు.

ఆధునిక కాలానికి తగినట్టు గాంధీజీ బుర్ర కథ గానం



నవతెలంగాణ-కల్చరల్

గతంలో బుర్ర కథలు పౌరాణిక చారిత్రక అంశాలు ఆధారంగా కథకులు చెప్పేవారు. శ్రీ త్యాగరాయ గానసభ లోని కళా సంగీత నాట్య వేదిక పై గాన సభ నిర్వహణలో జరుగుతున్న ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె వి రమణ జన్మదిన వేడుకల్లో భాగంగా ఎడ్ల ప్రేమేందర్ బృందం మహాత్మాగాంధీ జీ జీవిత చరిత్రను ఆధునిక కాలానికి తగినట్టు చెప్పారు. గాంధీ జననం నుంచి బారిస్టర్ చదువుకు దక్షిణ ఆఫ్రికా వెళ్ళటం అక్కడ తెల్లవారి చే వివక్షత ఎదుర్కోవటం భారత్‌కు రావటం అహింస సత్యము ఆయుధాలుగా బ్రిటిష్ వారిపై స్వాతంత్ర పోరాటం ఇలా శ్రోతలకు ఆసక్తి కలిగించే విధంగా చెప్పేరు చివరగా గాంధీజీ హత్యను మనస్సు కదిలించే విధంగా వర్ణించారు. అనంతరం గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి కథకులను సత్కరించారు. పాలక వర్గ సభ్యుడు బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్ ఫ్లైఓవర్ వద్ద

బాటసారుల ఇక్కట్లు...

- పట్టించుకోని అధికారులు
- రోడ్డు దాటాలంటే కిలో మీటర్ చుట్టూ తిరిగి రావాల్సిందే
- తరచూ ప్రమాదాల బారిన పడుతున్న పాదచారులు
- ఫిరోజ్ గూడ వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఉన్నా నిరుపయోగమే
- ఇబ్బందులు పడుతున్న వృద్ధులు, వికలాంగులు, మహిళలు, విద్యార్థుల పడరాని పాట్లు



నవతెలంగాణ-బాలానగర్

నిత్యం రద్దీగా ఉండే రోడ్డులో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం 387 కోట్లతో చేపట్టిన ఫ్లై ఓవర్ ఇప్పుడు బాటసారులకు ప్రమాదాల బారిన పడేస్తుంది. కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధి బాలానగర్, ఫతేనగర్ డివిజన్‌ల మధ్య నుంచి వెళ్తున్న జాతీయ రహదారిపై 2021 జులై 6న బాలానగర్ ఫ్లైఓవర్ బ్రిడ్జి అందుబాటులోకి వచ్చింది. రోడ్డు దాటాలంటే స్థానిక ప్రజలు అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, విద్యార్థులు ఫ్లై ఓవర్ వద్ద రోడ్డు దాటాలంటే జంకుతున్నారు. ఇప్పటికే పదుల సంఖ్యలో స్థానికులు ప్రమాదాల బారిన పడ్డి కొందరు గాయాలపాలయ్యారు. ఒక మరికొందరు మృత్యువాత పడ్డారు. శోభన సెంటర్‌లో రోడ్డు దాటేందుకు ఫుట్ ఓవర్ బ్రిడ్జిని నిర్మించాలని స్థానికులు ప్రభుత్వాన్ని, జీహెచ్ఎంసీ అధికారులను కోరారు. రూ.387 కోట్లతో బాలానగర్ ఫ్లైఓవర్ బ్రిడ్జి.. కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలానగర్ పారిశ్రామిక వాడ గుండా రోజు కొన్ని లక్షలాది వాహనాలు రాకపోకలు కొనసాగిస్తుంటాయి. నిత్యం రద్దీగా ఉండే రోడ్డులో ట్రాఫిక్ సమస్య పరిష్కరించేందుకు నాలుగు దశాబ్దాల తర్వాత బాలానగర్ వాసుల కల నెరవేరి బాలా నగర్ ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించి అందుబాటులోకి తీసుకొచ్చారు. 2017 ఆగస్టు 21న ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం, ఆస్తుల సేకరణకు సుమారు రూ.387 కోట్లు వెచ్చించి నిర్మాణ పనులను ప్రారంభించారు. కరోనా విజృంభణతో నిర్మాణ పనులు నెమ్మదిగా కొనసాగి 2021 జులై 6వ తేదీన మంత్రి కేటీఆర్ ఫ్లైఓవర్ ప్రారంభించారు.

పడరాని పాట్లు ... సర్కస్ ఫీట్లు...

బాలానగర్, ఫతేనగర్ రెండు డివిజన్ల మధ్య నుంచి వెళ్తున్న ఫ్లైఓవర్ బ్రిడ్జిని దాటేందుకు బాటసారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించిన తర్వాత ఫ్లైఓవర్ కిందికి దిగే చోట శోభన బస్టాప్ ముందు మితిమీరిన వేగంతో దిగుతున్న వాహనాలు ఢీకొని రోడ్డు దాటుతున్న వారు మృత్యువాత పడుతుండటంతో.. ఫ్లైఓవర్ బ్రిడ్జి డివైడర్పై గ్రిల్స్ ను ఏర్పాటు చేశారు. దీంతో రోడ్డు దాటే వారికి మరింత ఇబ్బంది ఏర్పాడింది. దీంతో గ్రిల్స్ ఎక్కి రోడ్డు దాటేందుకు మహిళలు, వృద్ధులు బాటసారులు సర్కస్ ఫీట్లు చేస్తున్నారు.

ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలి...

బాలానగర్ మండల కమిటీ ఐలాపురం రాజశేఖర్ ఆధ్వర్యంలో గత కొన్ని ఏండ్లుగా శోభన బస్‌స్టాప్‌లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని ఆందోళనలు, నిరసనలు, ధర్నాలు చేస్తున్నారు. అంతేకాకుండా సీపీఐ(ఎం) అనుబంధ సంఘాలు సైతం పోరాటాలు నిర్వహిస్తున్నాయి. కానీ జీహెచ్ఎంసీ గత ప్రభుత్వంలో బీఆర్ఎస్ ఏమి పట్టనట్టు వ్యవహరించింది. కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వమైనా స్పందించి ఫుట్ ఓవర్ బ్రీడ్జ్ ఏర్పాటు చేస్తారా! లేదా స్థానిక ప్రజలు ఫ్లై ఓవర్ బ్రిడ్జి దాటేందుకు బ్రిడ్జిపై నుంచి ఫుట్ ఓవర్ బ్రిడ్జిని నిర్మించాలని స్థానికులు, ప్రతి పక్ష నాయకులు డిమాండ్ చేశారు. ఇప్పటికే వందల సార్లు జీహెచ్ఎంసీ అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్నట్టు స్థానికులు తెలిపారు. ఈ విషయమై గత కొన్ని రోజుల క్రితం జరిగిన జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశంలో బాలానగర్ కార్పొరేటర్ రవీందర్ రెడ్డి, ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిరి నాయకులు డిమాండ్ చేశారు. ఈ విషయమై గతంలో జరిగిన జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశంలో బాలానగర్ కార్పొరేటర్ రవీందర్ రెడ్డి ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించినా ప్రతిపాదించినప్పటికీ మోక్షం లభించలేదు.

శోభన బస్ స్టాప్‌లో ఫుట్ ఓవర్ బ్రీడ్జికి మెక్షం ఎప్పుడు..?



బాలానగర్ మండలంలోని శోభన బస్టాప్‌లో ఫుట్ ఓవర్ బ్రీడ్జ్ లేకపోవడంతో అమాయక ప్రజలు రోడ్డు దాటే సమయంలో ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారు. మరి కొంత మంది గాయాలకు గురై అన్న వికలాంగులుగా మారుతున్నారు. అంతే కాకుండా బాలానగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువు తున్న శోభన కాలనీ, గౌతమ్ నగర్, ఫతేనగర్ నుంచి వచ్చే విద్యా ర్థులు రోడ్లు దాటి స్కూల్‌కు వెళ్లడం ఓ సవాలుగా మారింది. రోడ్డుకు ఇరు వైపులా వైన్స్, కల్లు కాంపౌండ్లు ఉండటంతో ప్రమా దలు ఎక్కువ జరుగుతున్నాయి. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించి వెంటనే ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వ అధికారులను, కాంగ్రెస్ నేతలను డిమాండ్ చేశారు. ఇదే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పక్షంలో ఉన్నప్పుడు సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలనే పోరాటాల్లో మద్దతుగా ఉందని, ప్రస్తుతం సమస్యను దృష్టిలో ఉంచుకుని వెంటనే ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) బాలా నగర్ మండల కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్, జీహెచ్ఎంసీ అధి కారులను, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ట్రాన్స్ జెండర్‌లకు అవగాహన సదస్సు



- సీఐ నరసింహ రాజు

నవతెలంగాణ-బాలానగర్

బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో ట్రాన్స్ జెండర్‌లకు అవగాహన సదస్సును బాలానగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నర్సింహరాజు నిర్వహించారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని బాలానగర్ పోలీసులు గూడెన్‌మెట్ ప్రాంతంలో నివసిస్తున్న ట్రాన్స్‌జెండర్, కమ్యూనిటీ సభ్యులకు దోపిడీ, బలవంతంగా భిక్షాటన చేయవద్దని హెచ్చరిక జారీ చేశారు. ట్రాన్స్‌జెండర్లమని చెప్పుకునే వ్యక్తులు ప్రయాణికులను ఆపి డబ్బు డిమాండ్ చేస్తూ.. ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. వారిపై వేధింపులకు పాల్పడుతున్నారని, ప్రజల నుంచి పోలీసులకు అనేక ఫిర్యాదులు వచ్చాయని సీఐ నర్సింహరాజు తెలిపారు. ప్రయివేటు కార్యక్రమాలు, వ్యాపార సంస్థలు, ఇతర వేడుకలలో అతిక్రమించడం గురించి కూడా ఆయన ఫిర్యాదులను హైలైట్ చేశారు. ఈ సెషన్‌లో సీఐ నర్సింహరాజు ఈ చట్టవిరుద్ధమైన పద్ధతుల వల్ల కలిగే చట్టపరమైన పరిణామాల గురించి ట్రాన్స్‌జెండర్ వ్యక్తులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా పౌరులుగా వారి హక్కులను వివరించారు. పోలీసులు అన్ని వ్యక్తుల హక్కులను గౌరవిస్తున్నప్పటికీ, ప్రజా శాంతికి భంగం కలిగించే, వేధింపులకు కారణమయ్యే కార్యకలాపాలను వారు సహించరని ఆయన నొక్కి చెప్పారు.

మృతదేహాలను బహిర్గతం చేయడం, పాటలు పాడటం లేదా ప్రజలను ఆకర్షించడానికి సైగలు చేయవద్దని సీఐ ప్రత్యేకంగా హెచ్చరించారు. అలాంటి చర్యలు ప్రజలకు ఇబ్బందిగా పరిణమిస్తాయని, అలాంటి చర్యలకు పాల్పడితే చట్టం ప్రకారం శిక్షార్హమైనవి అని ఆయన పేర్కొన్నారు. పదే పదే ఫిర్యాదులు చేస్తే సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేయబడతాయని ఆయన స్పష్టం చేశారు. సమాజంలో శాంతిభద్రతలను కాపాడటానికి పోలీసులు కట్టుబడి ఉన్నారని,ఈ సమస్యలను పరిష్కరించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని సీఐ నర్సింహ రాజు స్పష్టం చేశారు.

వ్యవసాయదారుల ద్వారా కూరగాయలు కొనుగోలు చేయాలి



- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

వ్యవసాయదారుల ద్వారా కూరగాయలు ఇతర ఉత్పత్తులు కొనుగోలు చేయాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హోటల్ పరిశ్రమ నిర్వాహకులకు సూచించారు. కేపీహెచ్‌బీ కాలనీ ఆరో ఫేస్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన లెమన్ రిడ్జ్ హోటల్, రెస్టారెంట్‌ను ఆయనతో పాటు కాంగ్రెస్ కూకట్‌పల్లి నియోజకవర్గం ఇన్‌చార్జి బండి రమేష్‌లు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో మహిళలు ఎవరు ఇంట్లో వంట చేసే పరిస్థితి లేదని అందరూ హోటల్స్ పైనే ఆధారపడే పరిస్థితి నెలకొందన్నారు. వ్యవసాయదారుల ద్వారా కూరగాయలు కొనుగోలు చేయడంతో ఇటు రైతులకు అటు హోటల్ యాజమాన్యాలకు ఎక్కువ లబ్ధి చేకూరడంతో పాటు కల్తీ లేని ఆహార పదార్థాలు లభిస్తాయని పేర్కొన్నారు. వినియోగదారుల మనసు చూర గొన్నపుడే ఏ వ్యాపారమైన విజయవంతమవుతుందన్నారు. వినియోగదారుల అభిరుచి మేరకు తమ వ్యాపార నిర్వహణ ఉంటుందని హోటల్ నిర్వాహకుడు వెంకటనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పుష్ప రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, ప్రవీణ్ కుమార్, సుధాకర్, ప్రకాష్, మద్దూరి రాము, అరుణ్, ఫణి కుమార్, శివ చౌదరి, అజాచ్, సంధ్యా, వనజ తదితరులు పాల్గొన్నారు.

ఘంటసాల వెంకటేశ్వరరావును

భారత రత్నగా గుర్తించాలి



నవతెలంగాణ-కల్చరల్

విఖ్యాత గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావును కేంద్ర ప్రభుత్వం భారత రత్నగా గుర్తించాలి అని వంశీ సంస్థల అధినేత వంశీ రామరాజు కోరారు. ఘంటసాల ఇంటర్నేషనల్ ఫౌండేషన్ నెలకొల్పిన ఘంటసాల దేవాలయంలో ఘంటసాల వర్ధంతి గిరి రాగ స్రవంతి నిర్వహణలో మంగళవారం జరిగింది. మానవుడే మహనీయుడు తెలుగు పాటకు పట్టాభిషేకం పేరిట గాయనీ గాయకులు రామకృష్ణ శ్రీ కాంత్ నాగభూషణం ఇందు నయన, వీణ తదితరులు ఘంటసాల సుశీల యుగళ గీతాలు మధురంగా ఆలపించారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో ఘంటసాల దేవాలయం ధర్మకర్త వంశీ రామరాజు మాట్లాడుతూ ఘంటసాల మతి చెంది అర్ధ శతాబ్ది దాటినా అయన పాటలు నేటికీ ప్రజలు ఆస్వాదిస్తున్నారన్నారు. అయన దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని జైలుకు వెళ్లిన దేశ భక్తుడు కూడా అని చెప్పారు. ముఖ్య అతిథిగా బీజేపీ నాయకులు వంశీ కృష్ణ మాట్లాడుతూ గాయకుడుకు దేవాలయం కట్టి నిత్యం పూజలు చేయటం దేశంలోనే అరుదైన గౌరవం అన్నారు వంశీ రామరాజుకు ఘంటసాల పట్ల వున్న అభిమానానికి దేవాలయం నిదర్శనం అన్నారు. మేనేజింగ్ ట్రస్టీ సుంకరపల్లి శైలజను సత్కరించారు.

27వ సారి నందగిరి సతీష్ రక్తదానం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన జనసేన పార్టీ ఇన్‌చార్జి నందగిరి సతీష్ 27వ సారి రక్తదానం చేశారు. ఇటీవల ఫిబ్రవరి 9వ తేదిన సోదరుడు అభిరామ్ బండ్రెడ్డి ఆధ్వర్యంలో.. నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొనలేక పోయినందున, ఆయనకు ఇచ్చిన మాట కోసం మంగళవారం చిరంజీవి బ్లడ్ బ్యాంకులో మిత్రుడు జీవన్ వడ్లకొండతో కలిసి మెగా అభిమానుల గురువు స్వామి నాయుడు సమక్షంలో రక్తదానం చేసినట్టుత తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అత్యవసర సమయాల్లో రక్తం అందక ఎంతోమంది మృతి చెందుతున్నారన్నారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ ఆరు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని కోరారు. రక్తదానం చేయడానికి తనతోపాటు తన మిత్రుడు జీవన్ ముందుకు వచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

బిందు వినోదన్... కార్పొరేట్ ప్రపంచంలో మంచి భవిష్యత్ ఉన్న కెరీర్‌ను విడిచిపెట్టారు. ఒక మారుమూల గ్రామంలో కోల్పోయిన నేత సంప్రదాయాన్ని పునరుద్ధరించడంలో లీనమయ్యారు. మౌనా ధ్వని ఫౌండేషన్ ద్వారా 800 మంది మహిళలకు సాధికారత కల్పిస్తున్నారు. ఆమె చేస్తున్న కృషికిగాను 2016లో ఫ్లోరిడాలోని డిస్నీ వరల్డ్ వేదికపై నిలబడి ప్రపంచ అవార్డును అందుకున్నారు. తన 22 ఏండ్ల కెరీర్‌లో ఇదెంతో గర్వకారణం అని అంటున్న ఆమె పరిచయం...



మరుగునపడ్డ కళను బతికిస్తూ...

ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం నుండి మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేసిన బిందు ముంబైలో పుట్టారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకునే తల్లిదండ్రుల పెంపకంలో పెరిగారు. తన కోసం ఓ పిలుపు వచ్చే వరకు ఆమె ఫ్లోరిడాలోని ఓ కార్పొరేట్ సంస్థలో ఇంజనీర్‌గా పని చేశారు. రెండు నెలలకే మంచి స్థాయికి వెళ్లగలిగే అవకాశం వచ్చినా ఉద్యోగానికి రాజీనామా చేసి తనకు తెలియని రంగంలోకి అడుగుపెట్టారు. ప్రారంభంలో ఎటువంటి నిర్దిష్ట ప్రణాళిక లేదు. ఏదో చేయాలనే బలమైన సంకల్పం తప్ప. ఇది ఆమెను ఒడిశాలోని లోతట్టు ప్రాంతాలకు ప్రయాణించేలా చేసింది. అక్కడ ఆమె వందలాది మంది అణగారిన మహిళల జీవితాలను మార్చేందుకు కృషి మొదలుపెట్టారు. మరచిపోయిన కళను పునరుజ్జీవింపజేస్తున్నారు. తన మౌనా ధ్వనితో సామాజిక నిబంధనలను సవాలు చేస్తున్నారు.



ఎలా ప్రారంభించాలి

సొంత వెంచర్‌ను ప్రారంభించే ముందు బిందు బెంగళూరుకు చెందిన స్వస్తి అనే స్వచ్ఛంద సంస్థతో పనిచేశారు. ఇది సెక్స్ వర్కర్లుగా ఉన్న మహిళలకు పునరావాసం కల్పిస్తుంది. ఇక్కడే ఆమె మహిళా సాధికారత కోసం పనిచేయాలనుకున్నారు. 2017లో తన సొంత సంస్థ అయిన మౌనా ధ్వనిని ప్రారంభించారు. 'మౌనా అంటే నిశ్శబ్దం. నిశ్శబ్దం నుండే ధ్వని పుడుతుందని నేను నమ్ముతాను. ముఖ్యంగా మహిళలకు వారిలోని స్వరాలు ఎప్పుడూ వారివి కావు' అంటూ ఆమె తన సంస్థ స్థాపన గురించి ఓ వెబ్‌సైట్‌తో పంచుకున్నారు. సెక్స్ వర్కర్లుగా ఉన్న మహిళలు సాధారణంగా అణగారిన వర్గాల నుండి వస్తారు. తరతరాలుగా పేదరికం, దోపిడీ స్త్రీలను, పిల్లలను అక్రమ రవాణా, నిర్బంధ కార్మికులు, అంతకంటే దారుణమైన పరిస్థితులలోకి నెట్టివేస్తోంది. దీన్ని తెలుసుకునేందుకు బిందు బయలుదేరారు. పని ఎక్కడ ప్రారంభించాలి, ఎలా వెళ్ళాలి అనే ప్రశ్నలు ముందుకు వచ్చాయి. 2018లో గూగుల్ శోధన ఆమెను ఉత్తర ఒడిశాలోని మయూర్భంజ్‌లోని చులియాపోషి అనే గ్రామానికి తీసుకెళ్లింది. ఇది భారతదేశంలోని బీపీఎల్ (దారిద్ర్యరేఖకు దిగువన) సూచికలో అట్టడుగున ఉంది. ఆ గ్రామానికి పాఠశాల, ఆసుపత్రి, నీరు, రోడ్లు, విద్యుత్ వంటి సౌకర్యాలు ఏమీ లేవు.

భవిష్యత్తు లేని గ్రామం

బిందు మొదటిసారి గ్రామాన్ని సందర్శించినప్పుడు ఆమెకు అది చాలా నిశ్శబ్దంగా అనిపించింది. 'అక్కడ కొంతమంది యువకులు ఉన్నారు. కొందరు పని కోసం వలస వెళితే కొందరు మద్యానికి బానిసలయ్యారు. మరికొందరు అప్పుల భారంతో ఆత్మహత్య చేసుకున్నారు" అని ఆమె చెప్పారు. ఒంటరిగా మిగిలిన మహిళలు భూస్వాముల పొలాల్లో నిర్బంధ కార్మికులుగా పనిచేస్తున్నారు. రోజులో ఒకపూట తినడానికి సరిపడ కూలీ ఇస్తారు. చుట్టుపక్కల 8 కిలోమీటర్ల పరిధిలో పిల్లలను పాఠశాల లేదు. అత్యంత భయంకరమైన వాస్తవం ఏమిటంటే? ఈ పిల్లల్లో చాలా మంది అదృశ్యమవుతున్నారు. నగరాలకు అక్రమ రవాణా చేయబడ్డారు. యువతులు గృహ కార్మికులుగా, లైంగిక కార్మికులుగా నిరంతరం అక్రమ రవాణాకు గురౌతున్నారు. ఎవరూ రేపటి గురించి మాట్లాడని ప్రదేశం అది. ఆ గ్రామంలో ఎక్కువ సమయం గడపడంతో 80 ఏండ్ల కిందట కనుమరుగైన మయూర్భంజ్ సంతాలి నేతలో నైపుణ్యం కలిగిన చేతివృత్తులవారికి ఇది నిలయం అని ఆమె గ్రహించారు. స్థానిక భాషను నేర్చుకొని, ఎంతో ఓపికతో ఉంటూ వారి బాగు కోసమే తాను వచ్చానని, తన వల్ల వారికి ఎలాంటి ప్రమాదం ఉండదని భరోసా ఇవ్వడం ఆమెకు ఓ సవాలుగా మారింది. వారికి సహకరించాలని స్థానిక ఎన్‌జీఓలను సంప్రదించారు. కానీ ఎవరూ స్పందించలేదు.



800 మంది మహిళా చేతివృత్తులవారు వారి చొరవలో భాగమయ్యారు, కోల్పోయిన వారసత్వాన్ని పునరుద్ధరించారు. నేడు మౌనా ధ్వనిలో 21 కేంద్రాలు ఉన్నాయి. ప్రతి కేంద్రం 2-3 గ్రామాలకు సేవలు అందిస్తుంది.

మొదట్లో పరిస్థితి దారుణం

'నేను బయటి వ్యక్తిని, బెంగళూరు నుండి వచ్చిన మహిళను, కార్పొరేట్ శిక్షణ పొంది, నగరంలో పెరిగినదాన్ని. మొదట నన్ను ఎవరూ నమ్మలేదు' అని ఆమె తన మొదటి అనుభవాలు పంచుకున్నారు. కానీ ఒక యువ సామాజిక కార్యకర్త గోవింద్ దలై ఆసక్తిగా ఉన్నాడు. అతను అక్కడి వారు ఆమెతో కలవడానికి సహాయం చేశాడు. బలమైన మద్దతు ఇచ్చాడు. తర్వాత అతనే సంస్థ బోర్డు సభ్యునిగా నియమించబడ్డాడు. మొదటి ఏడాది అత్యంత దారణంగా ఉంది. వారు ఆమెను ముప్పుగా చూశారు. పోలీసులు సైతం వేధించారు. ఆమె కారు ధ్వంసం చేశారు. 'నన్ను పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు, ప్రశ్నించారు, మావోయిస్టుగా అనుమానించారు. నేను ఇంతకు ముందు ఎప్పుడూ పోలీస్ స్టేషన్ చూడలేదు' అని పంచుకున్నారు. మొదటి ఏడాది చివరి నాటికి అలసిపోయి, ఓడిపోయి వెనక్కు వెళ్లేందుకు సిద్ధమయ్యారు. అప్పుడే గ్రామ పెద్ద మనిషి రఘుమాస ఆమె కారు కిటికీని తట్టాడు. 'జియా (ఒడియాలో కుమార్తె)' అతను అన్నాడు, 'నువ్వు తిరిగి వస్తావు కదా?' ఎనిమిది మంది యువతులు అతని వెనుక నిలబడి అతని మాటలను పునరావృతం చేశారు. 'నేను బయలుదేరబోతున్నానని వారికి తెలుసు. కానీ ఆ సమయంలో నేను అక్కడే ఉండాలని నాకు తెలుసు' అని ఆమె చెప్పారు.



వారసత్వాన్ని తిరిగి కనుగొనడం

తనను నమ్మిన మహిళలకు ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చడానికి బిందు వారు ఏం కోరుకుంటున్నారో అడిగాడు. వారి సాంప్రదాయ మయూర్భంజ్ సంతాలి నేత 80 ఏండ్ల కిందట కనుమరుగైంది. ఇప్పటికీ ఓ వృద్ధుడు మాత్రమే దాన్ని కొనసాగిస్తున్నాడు. 'నేను మహిళలను ఏం కావాలో అడిగినప్పుడు వారు ఆహారం, డబ్బు, ఉద్యోగాలు అడగలేదు. 'మా చేతిపనులను మాకు తిరిగి ఇవ్వండి' అన్నారు'. ఇక బిందు రెండేండ్లు జాతి శాస్త్ర పరిశోధనలో, మ్యూజియంలను సందర్శించడంలో, మరచిపోయిన రికార్డులను సేకరించడంలో గడిపారు. కోల్పోయిన చేతిపనులను తిరిగి తెచ్చేందుకు ఆమె వస్త్ర చరిత్రకారులు, ఢిల్లీ క్రాఫ్ట్ కౌన్సిల్‌తో కలిసి పనిచేశారు. ఆమె ఒక విషయం గ్రహించారు. మహిళలే ఎక్కువగా నేత పని చేస్తారు. కానీ గుర్తింపు మాత్రం పురుషులది. ఆమె దీన్ని భరించలేకపోయారు.



మొదటి విజయాలు

గ్రామస్తులలో ఒకరు విరాళంగా ఇచ్చిన పశువుల షెడ్‌లో ఎనిమిది మంది మహిళలతో ఆమె తన పని ప్రారంభించారు. ఒక వైపు మేకలు, మరోవైపు మగ్గాలు. తర్వాత ఆ బృందం గ్రామంలో మొట్టమొదటి టాయిలెట్‌ను నిర్మించింది. ఇది మహిళలకు మొదటిసారిగా గోప్యతను అందించింది. బిందు వారి పనికి మద్దతుగా స్టైఫండ్ కూడా ఇచ్చారు. ఈ పరివర్తన కేవలం ఆర్థికంగానే కాదు సామాజికంగానూ కనిపించింది. ఒక సాయంత్రం ఇద్దరు తాగుబోతులు మహిళలను వేధించేందుకు నేత కేంద్రంలోకి చొరబడ్డారు. మొదటిసారిగా మహిళలు చీపుర్లు, చెప్పులతో సమాధానం చెప్పారు. మహిళలు తమ గొంతులను కనుగొన్నారు. ఒడిశాలోని ఇతర ప్రాంతాల నుండి మాస్టర్ ట్రైనర్లు మహిళలకు బోధించడానికి వచ్చారు. కానీ మగ్గాలను నడపడానికి వారికి బలం లేదు. అందుకే ఆమె 500-600 మంది మహిళలకు ఆహారం వండడానికి నైవేద్య అనే కమ్యూనిటీ కిచెన్‌ను ప్రారంభించారు. తర్వాత ఒక పాఠశాల ప్రారంభించారు. మౌనా ధ్వనితో కలిసి పనిచేసిన అన్ని చేతివృత్తులవారు తమ పిల్లలను పాఠశాలకు పంపవలసి వచ్చింది. 800 మంది మహిళా చేతివృత్తులవారు వారి చొరవలో భాగమయ్యారు, కోల్పోయిన వారసత్వాన్ని పునరుద్ధరించారు. నేడు మౌనా ధ్వనిలో 21 కేంద్రాలు ఉన్నాయి. ప్రతి కేంద్రం 2-3 గ్రామాలకు సేవలు అందిస్తుంది.

సంతాలి చీరను ప్రపంచానికి తీసుకెళ్తుంది

మౌనా ధ్వని పర్యావరణ అనుకూలమైన బ్యాగులు, డైరీలు, ఉపకరణాలు ఉత్పత్తి చేస్తోంది. ప్లాస్టిక్ వ్యర్థాలను తగ్గించడం, కార్బన్ క్రెడిట్‌లను సంపాదించడం వల్ల పెద్ద కంపెనీలు వాటిని ఇష్టపడ్డాయి. దాని అతిపెద్ద భాగస్వాములలో ఒకటి షిప్పింగ్ కంపెనీ. ఇది దాని అన్ని ప్లాస్టిక్ ప్యాకేజింగ్‌లను చేతితో నేసిన జనపనార, కాటన్ బ్యాగులతో భర్తీ చేసింది. ఈ భాగస్వామ్యం మాత్రమే చాలా మంది చేతివృత్తులవారికి స్థిరమైన నెలవారీ ఆదాయాన్ని ఇస్తుందని బిందు చెప్పారు. మయూర్‌భంజ్ సంతాలి చీరకు కొత్త జీవితాన్ని ఇవ్వడంపై కూడా ఆమె దృష్టి సారించారు. 'మొదట ఈ చీర తెలుపు, ఎరుపు రంగులలో మాత్రమే వచ్చింది. కానీ మేము ఇప్పుడు వైవిధ్యాలను సృష్టిస్తున్నాం, రంగులను కలుపుతున్నాం' అని ఆమె జతచేశారు. మొదటిసారిగా మయూర్‌భంజ్ సంతాలి చీరల కలెక్షన్ ఢిల్లీలోని ఖైరీ సమ్మర్ టెక్స్‌టైల్ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించబడుతుంది. చీరలతో పాటు మహిళలు గృహ వస్త్రాలైన లినెన్, టేబుల్ రన్నర్లు, కుషన్ కవర్లు, ఎంబ్రాయిడరీ ఫాబ్రిక్‌లపై పని చేస్తారు. దాంతో క్రాఫ్ట్ చాలా మందికి చేరువయింది. 'ప్రస్తుతం నా ద్వారా ఈ పని నడుస్తోంది. వాళ్ళు సొంతంగా దాన్ని నడిపినప్పుడే నేను నిజమైన విజయం పొందినట్టు' అంటూ బిందు తన మాటలు ముగించారు. ■

వలసదారుల అణచివేత తగదు

ట్రంప్ 'డిపోర్టేషన్' సక్సెస్ కాదు..పోప్

వాటికన్ : అక్రమ వలసదారులను వెనక్కి పంపించేందుకు అమెరికా భారీ బహిష్కరణ కార్యక్రమం చేపట్టిన సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా పోప్ ఫ్రాన్సిస్ స్పందించారు. అక్రమంగా ఉన్నారనే కారణంతో వారిని బలవంతంగా పంపించి వేయడమనేది వారి గౌరవాన్ని తగ్గించినట్టే అవుతుందన్నారు. అమెరికా బిషప్‌లకు లేఖ రాసిన పోప్.. వలసదారుల అణచివేతకు ట్రంప్ యంత్రాంగం చేపట్టిన కార్యక్రమం విజయవంతం కాదని పేర్కొన్నారు.నేరస్థుల నుంచి తమ ప్రజలను రక్షించుకునే హక్కు ఆయా దేశాలకు ఉందని పోప్ ఫ్రాన్సిస్ పేర్కొన్నారు. అయితే, తీవ్ర పేదరికం, హింస, అభద్రత, దాడులు, వాతావరణ విపత్తుల కారణంగా సరిహద్దులు దాటి వచ్చే వారిని మాత్రం స్వాగతించాలని, వారికి రక్షణ కల్పించాలన్నారు. ఇందుకోసం తమ సామర్థ్యాల మేరకు ప్రభుత్వాలు క ృషి చేయాలన్నారు. అయితే, అమెరికాలో కొనసాగుతున్న ఆపరేషన్‌పై తీవ్ర ఆందోళన చెందుతున్నట్టు చెప్పిన పోప్.. అది సరైన ఫలితం ఇవ్వదన్నారు. అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత.. దాదాపు 8వేల మంది అక్రమ వలసదారులను అరెస్టు చేసినట్టు వైట్‌హౌస్ వెల్లడించింది. వీరిలో కొందరిని వెనక్కి పంపించగా.. మరికొందరు జైళ్లలో, ఇంకొందరు నిర్బంధ కేంద్రాల్లో ఉన్నట్లు తెలిపింది.

ప్రాథమిక భాష సంస్కృతం..

న్యూఢిల్లీ : ఇది భారత్, దీని ప్రాథమిక భాష సంస్కృతమని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా మంగళవారం సభలో స్పష్టం చేశారు. సభలో డీఎంకే ఎంపీ దయానిధి మారన్ లోక్‌సభ కార్యకలాపాలను ఆర్ఎస్ఎస్ భావజాలంతో ఏకకాలంలో సంస్కృతంలో కూడా ప్రసారం చేస్తున్నారని, దీని వల్ల పన్ను చెల్లింపుదారుల ధనం వృధా అవుతోందని ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో మాట్లాడుతూ దయానిధి మారన్ విమర్శించారు. దీనికి స్పీకర్ స్పందిస్తూ 'ఇది భారత్, దీని ప్రాథమిక భాష సంస్కృతం' అని తెలిపారు. లోకసభ కార్యక్రమాలను కేవలం హిందీలో మాత్రమే కాదని, ఇంగ్లీష్, గుర్తింపు పొందిన ఇతర స్థానిక భాషల్లోనూ ప్రసారం చేస్తున్నామని తెలిపారు. అస్సామీ, బెంగాల్, గుజరాతీ, కన్నడ, మళయాళం, మరాఠీ, ఒరియా, పంజాబ్, తమిళం, తెలుగు భాషల్లో ప్రసారం చేస్తున్నామని చెప్పారు. స్పీకర్ సమాధానికి వ్యతిరేకంగా డీఎంకే సభ్యులు నినాదాలు చేశారు. సంస్కృతమే ప్రాథమిక భాష అని స్పీకర్ స్పష్టం చేయడాన్ని మారన్ తప్పుపట్టారు. 2011 జనాభా లెక్కల ప్రకారం దేశంలో కేవలం 73 వేల మంది మాత్రమే సంస్కృతం మాట్లాడతారని తెలిపారు. ఆర్ఎస్ఎస్ భావజాలం కారణంగా పన్ను చెల్లింపుదారుల డబ్బును ఎందుకు వృధా చేయాలని మారన్ ప్రశ్నించారు. దీనికి బిర్లా రెచ్చిపోతూ 'మీరు ఏ దేశంలో నివసిస్తున్నారు' అని మారన్‌ను ప్రశ్నించారు. కేంద్రఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ మాంద్యం ప్రభావం ప్రపంచమంతా ఉన్నదని తెలిపారు. లోక్‌సభలోనూ ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి.

విదేశీ అవినీతి చర్యల చట్టానికి బ్రేక్

(మొదటిపేజీ తరువాయి)

సంబంధించి పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ, ఆయన బంధువు సాగర్ అదానీ, వ్యాపార భాగస్వామి సిరిల్ కాబేన్స్ తదితరులపై గత నవంబర్ 20న న్యూయార్క్ కోర్టులో అభియోగాలు మోపడం జరిగింది. సౌర విద్యుత్ కాంట్రాక్టులు పొందడానికి వీరందరూ భారతీయ అధికారులకు ముడుపులు ఇచ్చారని ప్రాసిక్యూషన్ ఆరోపించింది. దీనిపై అదానీ, సాగర్‌కు అరెస్ట్ వారంట్లు కూడా జారీ అయ్యాయి. అయితే ఎఫ్‌సీపీఏ కింద చేపట్టిన చర్యలన్నింటినీ సమీక్షిస్తామని శ్వేతసౌధం ఇప్పుడు ప్రకటించింది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న అమెరికన్లు నిర్దోషులుగా బయటపడితే గౌతమ్ అదానీ తదితరులకు ఊరట లభించినట్లే అవుతుంది. ఇదిలావుండగా జో బైడెన్ హయాంలో అదానీ గ్రూప్‌కు వ్యతిరేకంగా న్యాయ శాఖ తీసుకున్న 'ప్రశ్నించదగిన' నిర్ణయాలను ఆరుగురు కాంగ్రెస్ సభ్యులు తప్పుపట్టారు. వాటిని తిరిగి సమీక్షించాలని డిమాండ్ చేస్తూ అటార్నీ జనరల్‌కు లేఖ రాశారు. అదానీ గ్రూప్‌పై చేపట్టిన అభిశంసన చర్యలు భారత్‌తో సంబంధాలకు విఘాతం కలిగిస్తాయని వారు తెలిపారు. అవి ఇంటా బయటా అమెరికా ప్రయోజనాలను దెబ్బ తీస్తాయని కూడా అన్నారు.

ఇది 'లౌకిక' రాజ్యం



(మొదటిపేజీ తరువాయి)

పరిధిలోని చిలుకూరి బాలాజీ దేవాలయ ప్రధాన అర్చకులు రంగరాజన్‌ను సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా కమిటీతో కలిసి రాష్ట్ర బృందం పరామర్శించింది. ఈ సందర్భంగా రంగరాజన్‌పై జరిగిన దాడి గురించి ఆరా తీసింది. పూజారికి మద్దతు తెలిపి, అండగా ఉంటామని భరోసా నిచ్చింది. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జాన్‌వెస్లీ మాట్లాడారు. చిలుకూరు టెంపుల్‌కు ఓ ప్రత్యేకత ఉందని, ఇక్కడ మతసామరస్యంతో కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇక్కడి ప్రధాన అర్చకులు రంగరాజన్‌కు కూడా ప్రత్యేకత ఉందని, ప్రజాస్వామ్యవాది, పరమత సహనం కలిగిన వ్యక్తిపై మతోన్మాదులు దాడి చేయడం సభ్య సమాజం తలదించుకునేలా ఉందన్నారు. కేవీపీఎస్ ఆధ్వర్యంలో కులాల మధ్య అంతరాలను తొలగించాలని చేపట్టిన పోరాటాలకు ఊతం ఇచ్చేలా రంగరాజన్ దళితులను ప్రోత్సహించి, వేదాలు నేర్పించారని గుర్తు చేశారు. దళితులకు దేవాలయ ప్రవేశం కోసం కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు.

ఇలాంటి లౌకిక వాదులను టార్గెట్‌గా చేసుకుని దేశంలో మతోన్మాదులు దాడులకు పాల్పడుతున్నారన్నారు. దాడులతో ప్రజల్లో అశాంతిని సృష్టించి.. భయాందోళనకు గురిచేస్తున్నారని అన్నారు. రంగరాజన్‌పై దాడికి పాల్పడిన వ్యక్తులపై ప్రభుత్వ కఠినంగా వ్యవహరించాలన్నారు. ఇప్పటికే కొందరిపై చర్యలు తీసుకున్నట్టు తెలిసిందని.. కానీ ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి మూడు నెలల్లోనే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవిష్యత్‌లో ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చట్టాలు తీసుకురావాలని కోరారు. ఎవరైనా మతపరమైన కార్యక్రమాలు నిర్వహించాలనుకుంటే తప్పులేదని, కానీ ఇతరులపై ఉన్మాద చర్యలకు పాల్పడితే తమ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. ఇలాంటి ఘటనలను వ్యతిరేకిస్తూ.. ప్రజలను చైతన్యవంతం చేసేందుకు లౌకిక శక్తులు ముందుకు రావాలన్నారు. ఇందుకు సీపీఐ(ఎం) ముందుంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మెన్ డీజీ నరసింహారావు, రాష్ట్ర కమిటీ సభ్యులు హిమబిందు, ఆశయ్య, శ్రీరాంనాయక్, నాయకులు కోట రమేష్, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాడిగళ్ల భాస్కర్, సామేల్, జగదీష్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ప్రకాశ్ కారత్, నాయకులు అల్లి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఫార్మాకు మా భూములివ్వం



(మొదటిపేజీ తరువాయి)

సేకరించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

గత ప్రభుత్వం కందుకూరు, మహేశ్వరం, యాచారం మండలాల పరిధిలోని పలు గ్రామాల్లో 20వేల ఎకరాల భూములను ఫార్మా కోసం సేకరించిందన్నారు. ఆ భూములతో తమకు ఎలాంటి సంబంధమూ లేదని, గత ప్రభుత్వంలో ప్రతిపక్ష పాత్రలో ఉన్న నాయకులు తమ గ్రామాలను సందర్శించి.. ఫార్మాకు వ్యతిరేకంగా నిలిచారని చెప్పారు. 20వేల ఎకరాలు మినహా సెంటు భూమి కూడా ప్రభుత్వానికి ఇవ్వొద్దని గతంలో తమకు భరోసా ఇచ్చారని గుర్తు చేశారు. నాడు వాగ్దానం చేసిన నాయకులే నేడు అధికారంలో ఉన్నారని.. ఫార్మా సిటీని రద్దు చేయకపోగా.. ఆ భూములు రైతులకు తిరిగి ఇవ్వకపోగా.. మరో 2,500 ఎకరాలు సేకరిస్తున్నట్టు తమకు నోటీసులు జారీ చేశారని చెప్పారు. ఆన్‌లైన్ రికార్డుల నుంచి భూముల వివరాలు తొలగించడంతో ప్రభుత్వ పథకాలు అందడం లేదన్నారు. భూములు సర్వే చేస్తున్నారని, వాటిని అడ్డుకుంటున్నామని రైతులు తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ కేవీ రాజు, గ్రీన్ ఫార్మా పోలీస్ స్టేషన్ సీఐ కృష్ణంరాజు, ఇబ్రహీంపట్నం సీఐ జగదీశ్వర్, యాచారం సీఐ నర్సింహారావు, భూ నిర్వాసితులు పాల్గొన్నారు.

భూములు అమ్ముడుపోక బిడ్డ పెండ్లికి ఇస్తానన్న కట్నం ఇవ్వలేదు : లాలునాయక్, కుర్మిద్ద తండా

నా బిడ్డ పెండ్లికి కట్నం ఇవ్వాలి. భూమి అమ్ముడుపోతే కట్నం ఇస్తానని మాటిచ్చిన. అత్తింటి వారి వేధింపులు ఎక్కువయ్యాయి. భూమి అమ్ముడుపోవడం లేదు. కట్నం ఇచ్చే పరిస్థితి లేదు. వారి వేధింపులతో నా బిడ్డ ఆత్మహత్య చేసుకుంది. నేను ఎవరికీ చెప్పుకోవాలి. నా బిడ్డకు చిన్న కూతురు ఉంది. దాన్ని నేనే పోషించుకుంటున్న. ప్రభుత్వం వైఖరితో నా బిడ్డను కోల్పోయిన.

మా భూముల జోలికి రావొద్దు : వెంకట్‌రెడ్డి, నానక్‌నగర్, మాజీ సర్పంచ్

ఫార్మాకు మా భూమికి ఎలాంటి సంబంధమూ లేదు. నిషేధిత జాబితా నుంచి తొలగించాలి. 2500 ఎకరాలు సాగు యోగ్యమైన భూములే. మా అంగీకారం లేకుండా మా భూములను తీసుకునే హక్కు ప్రభుత్వానికి లేదు. మా భూముల జోలికి మాత్రం రావద్దు.

ఇదెక్కడి న్యాయం : కవుల సరస్వతి, ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట సమన్వయకర్త

ఎన్నికలకు ముందు ఫార్మాసిటీని రద్దు చేస్తామన్నారు. కొత్త రైతులు భూములు ఇవ్వొద్దన్నారు. వారే అధికారంలోకి వచ్చారు. ఫార్మా భూములు రద్దు చేయకపోగా.. మళ్ళీ అదనంగా 2,500 ఎకరాలు తీసుకుంటున్నారు. ఇదెక్కడి న్యాయం. మాకు వందల ఎకరాలు లేవు. ఎకరా, రెండు, మూడు ఎకరాలకు మించి లేవు. నాలుగు గ్రామాల రైతుల జోలికి రావొద్దు.

ప్రతి రైతూ అభిప్రాయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా : సునీతారెడ్డి, మహేశ్వరం డీసీపీ

భూములు కోల్పోతున్న రైతులు ఆందోళన వ్యక్తం చేయడం సహజం. ఆందోళన శాంతి యుతంగా చేసుకోవాలి. అశాంతికి తావు ఇవ్వొద్దు. రాచకొండ సీపీ సుధీర్ బాబు సూచనల మేరకు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం. ప్రభుత్వంపై నమ్మకంతో ఉండాలి. రైతుల నుంచి అభిప్రాయాన్ని సేకరించాం. ఈ వ్యవహారంలో నాకు అవగాహన ఉంది. కానీ రైతుల నుంచి నేరుగా మాట్లాడితే వారి సాధకబాధకాలు తెలుసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకు పోయేందుకే ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశాం.

15 లోగా బందీలను విడుదల చేయండి

హమాస్‌కు ట్రంప్ డెడ్‌లైన్

లేకుంటే కాల్పుల విరమణ ఒప్పందాన్ని రద్దు చేస్తామని హెచ్చరిక

వాషింగ్టన్ : గాజాలో తన వద్ద బందీలుగా ఉన్న వారందరినీ ఈ నెల 15వ తేదీ లోగా హమాస్ విడుదల చేయని పక్షంలో కాల్పుల విరమణ ఒప్పందాన్ని రద్దు చేస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. మూడు వారాల క్రితం కుదుర్చుకున్న ఒప్పందాన్ని ఇజ్రాయిల్ ఉల్లంఘిస్తోందని హమాస్ ఆరోపించింది. దీనివల్ల బందీల విడుదల ఆలస్యమవుతుందని తెలిపింది. ఈ నేపథ్యంలో ట్రంప్ తాజా హెచ్చరికలు జారీ చేశారు. బందీలందరినీ శనివారం మధ్యాహ్నానికి విడుదల చేయాలని ఇజ్రాయిల్ డిమాండ్ చేయాలని, లేకుంటే యుద్ధాన్ని తిరిగి ప్రారంభించాలని ఆయన సూచించారు. బందీలంతా విడుదల కాకపోతే ఇక రణం తప్పదని, కాల్పుల విరమణ ఒప్పందాన్ని రద్దు చేయడం అనివార్యమని చెప్పారు. అయితే తుది నిర్ణయం తీసుకోవాల్సింది ఇజ్రాయిలేనని ట్రంప్ ముక్తాయింపు ఇచ్చారు. 'నేను నా అభిప్రాయాన్ని చెప్పాను. తుది నిర్ణయం మాత్రం ఇజ్రాయిల్‌దే' అని ఆయన అన్నారు. బందీలను విడుదల చేయకపోతే హమాస్‌పై ప్రారంభించే చర్యల్లో మీరూ భాగస్వాములు అవుతారా అని విలేకరులు ప్రశ్నించగా 'నా అభిప్రాయాన్ని హమాస్ అర్థం చేసుకోవాలి' అని నర్మగర్భంగా చెప్పారు. గాజాను అమెరికా తన చేతుల్లోకి తీసుకున్న తర్వాత అక్కడికి తిరిగి వచ్చే హక్కు పాలస్తీనియన్లకు ఉండదని అంతకుముందు ఫాక్స్ న్యూస్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ తెగేసి చెప్పారు. గాజాలోని పాలస్తీనియన్లకు శాశ్వత నివాసం కల్పించాలని ఆయన తన మిత్రదేశాలైన జోర్డాన్, ఈజిప్ట్‌పై ఒత్తిడి పెంచుతున్నారు. గాజాలో రియల్ ఎస్టేట్‌ను అభివృద్ధి చేస్తానని ట్రంప్ చెబుతున్నారు.

కుంభమేళాకు వెళ్లొస్తూ..

(మొదటిపేజీ తరువాయి)

హైదరాబాద్ నాచారంలోని కార్తికేయనగర్‌కు చెందిన రాంపల్లి రవికుమార్(56), బోరంపేట సంతోష్(47), సురకంటి మల్లారెడ్డి(64), బాలక్రిష్ణ(62), రాఘవేంద్ర కాలనీకి చెందిన సోమవరం శశికాంత్(38), ముసరాంబాగ్‌కు చెందిన ఆనంద్ కుమార్(47), చైతన్యపురికి చెందిన నవీన్ చారి(49)గా గుర్తించారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే సంతాపం

ఏడుగురు మృతిచెందడం పట్ల ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌తో ఎమ్మెల్యే ఫోన్‌లో మాట్లాడారు. మృతదేహాలను మధ్యప్రదేశ్ నుంచి త్వరగా తీసుకురావడానికి చర్యలు తీసుకోవాలని, గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని కోరారు.

సీఎం రేవంత్ సంతాపం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో హైదరాబాద్ నాచారం ప్రాంతానికి చెందిన వారు చనిపోయినట్లు సమాచారం అందటంతో వెంటనే అధికారులను అప్రమత్తం చేశారు. అవసరమైన సహాయ చర్యలు చేపట్టాలనీ, గాయపడిన వారికి మెరుగైన వైద్య సాయం అందేలా ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. మృతుల కుటుంబాలకు తన సానుభూతిని తెలిపారు.

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి దిగ్భ్రాంతి

మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్ సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డుప్రమాద ఘటనలో ఏడుగురు తెలంగాణకు చెందిన వ్యక్తులు మృతి చెందడంపై కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సమాచారం తెలిసిన వెంటనే.. మధ్యప్రదేశ్ ప్రభుత్వ అధికారులతో మాట్లాడారు. మృతుల కుటుంబాలకు అవసరమైన అన్ని రకాల సహాయ, సహకారాలను అందించాలని, గాయపడిన ఇద్దరికి సరైన చికిత్సనందించాలని సూచించారు. రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల కలెక్టర్లతోనూ మాట్లాడి, ఆయా కుటుంబాలకు అవసరమైన సహాయాన్ని అందించాలని ఆదేశించారు.

కారు కంట్లో కారం

- అసలు విషయం తెలిసే సరికి కేటీఆర్ ట్వీట్ తొలగింపు
- 2018 నాటి వీడియోతో బీఆర్ఎస్ వైరల్
- చర్చనీయాంశంగా మిర్చి రేటు వ్యవహారం

ఈ ధరలపై నిక్కచ్చిగా పోరాడుతోంది సీపీఐ(ఎం) మాత్రమే..!

మిర్చి ధరల పతనంపై అ'రాజకీయానికి' యత్నం

'బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మిర్చి ధరలపై చేసిన ట్వీట్ సెల్ఫ్‌గోల్‌కు దారితీసింది. మిర్చి ధరల పతనంపై సిపిఐ(ఎం) రైతుల పక్షాన పోరాడుతోంది. ఆ సమస్యపై నేరుగా పోరాడాల్సిన ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్.. దానికి విరుద్ధంగా సోషల్ మీడియా పోస్టులకు పరిమితమవడం.. అది కాస్త బెడిసికొట్టడం.. విమర్శలకు దారితీసింది. తమ పాలనా కాలంలోని 2018 నాటి వీడియో 'కారు' పార్టీకి తలవంపులు తెచ్చింది.

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

మిర్చి ధరలు అత్యంత తక్కువగా ఉన్న మాట యదార్థం. గతేడాది ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో ఇదే సమయంలో క్వింటాల్ మిర్చి రూ.23వేలకు పైన పలికింది. కానీ ఈ ఏడాది దానిలో సగం రేటు మాత్రమే ఉంది. మార్క్‌ఫెడ్, నాఫెడ్ ద్వారా కొనుగోళ్లు చేపట్టి అవసరమైతే ఆంధ్రా-తెలంగాణ సరిహద్దులో ఉన్న ఖమ్మం కేంద్రంగా మిర్చి బోర్డును ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తోంది. క్వింటాల్ మిర్చికి రూ.25వేలకు తగ్గకుండా ధర నిర్ణయించాలని కోరుతోంది. అయితే ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్ మాత్రం ప్రత్యక్ష పోరాటాలకు బదులు సోషల్ మీడియాను నమ్ముకుంది. దానిలో భాగంగా సోమవారం కేటీఆర్ ఎక్స్‌లో పోస్టు చేసిన ట్వీట్, వీడియో సంచలనంగా మారింది. అదీ 2018లో బీఆర్ఎస్ పార్టీ పాలన కాలం నాటిదని తేలింది. అప్పటి వరకు ఖమ్మం జిల్లాకు చెందిన ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని తూలనాడిన మాజీ మంత్రి ఒక్కసారిగా నాలుక్కరుచుకుని అప్పటికప్పుడు తాను ఎక్స్‌లో చేసిన పోస్టులను తొలగించడంపై నెటిజన్లు, ప్రభుత్వ వర్గాలు, వివిధ పార్టీలు విమర్శలు గుప్పిస్తున్నాయి.

ఆ వీడియోలో ఏముంది..?

2018 బీఆర్ఎస్ కాలం నాటి ఆ వీడియోలో ఏముంది? అంటే.. ఆ ట్వీట్, ప్రసారమైన ఆ వీడియోలో ఖమ్మం జిల్లా చింతకాని మండలం నామవరం గ్రామానికి చెందిన చింతిర్యాల కోటేశ్వరరావు అనే రైతు అప్పట్లో తనకు ఎదురైన ఇబ్బందిని చెప్పుకొని కుమిలిపోయాడు. ఆ వీడియోలో 'రూ.2లక్షల బాకీ అయింది. మిర్చి


(ఫైల్)

అమ్మితే రూ.లక్ష కూడా రావు. క్వింటా రూ.3వేలకు అడుగుతున్నారు. మద్దతు ధర ప్రకటించాలి. లేదంటే మందు తాగాలా..? ఏంటో చెప్పండి.. నాకు ఇద్దరు ఆడపిల్లలు. నేను రెండు ఎకరాల మిరప తోట వేశా. ఇంతకుముందు 18 క్వింటాళ్లు అమ్మా.. ఇప్పుడు 25 క్వింటాళ్లు అవుతాయి. రూ.3 లక్షల పెట్టుబడి పెట్టా. కూలీల మందం కూడా వచ్చేలా లేవు..' అంటూ గుండెలు బాదుకుంటూ.. ఊపిరిపోయేలా ఉందని ఆ రైతు కంటనీరు పెట్టిన తీరుకు.. నేటి మిర్చి రైతు దుస్థితికి ఏమాత్రం తేడా లేదు. కాకపోతే ఆ వీడియో ఎప్పటిదనేది చూసుకోకపోవడం బీఆర్ఎస్ చేసిన పొరపాటుగా చర్చ జరుగుతోంది.

కాలం మారినా.. పాలన మారినా.. రైతు వ్యథలు అలాగే..

కాలం మారింది.. పాలనా మారింది.. కానీ మిర్చి రైతుల వ్యథలు అప్పుడూ ఇప్పుడూ అలాగే ఉన్నాయి. నాడు రూ.3వేలకు కొంటే నేడు రూ.13వేలకు కొనుగోలు చేస్తున్నారు. నాణ్యత లేదనే పేరుతో అధిక మొత్తం రూ.8వేల లోపు ధరలకే కొంటున్నారు. ఇటీవల ఖమ్మం జిల్లాలో ముగ్గురు మిర్చి రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. తాజాగా మరో రైతు ధరల దిగులుతో గుండె ఆగి మరణించాడు. 2018లో రెండు ఎకరాల మిర్చి వేసి మూడు లక్షలకు పైగా అప్పు అయిన ఆ వీడియోలోని కోటేశ్వరరావు.. తనకున్న 1.25 ఎకరాల భూమిలో ఆ అప్పు, వడ్డీలు తీర్చేందుకు 25 కుంటల భూమిని అమ్మాడు. ఇప్పుడు ఎకరం మాత్రమే ఉంది. అప్పుడు ఐదు ఎకరాల వరకు కౌలుకు తీసుకున్న ఆ రైతు ఇప్పుడు తనకున్న ఎకరంలోనే పంటలు వేస్తున్నాడు. కానీ నాటి నుంచి మిర్చి జోలికి పోవట్లేదు. ఖరీఫ్‌లో పత్తి సాగు చేసి, రబీలో మొక్కజొన్న వేస్తున్నాడు. గడ్డి పాకలో జీవించే ఆయన ప్రస్తుతం ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్నాడు. జాబితాలో తన పేరు ఉండే సరికి ఇల్లు వస్తుందనే ఆశతో ఉన్నాడు.

రైతులతో కలిసి ప్రత్యక్ష ఉద్యమం చేయాలి




ట్విట్టర్, ఎక్స్‌లో కాదు స్పందించాల్సింది.. జాతీయ స్థాయిలో ధరల స్థిరీకరణ కోసం పోరాడాలి. మార్క్‌ఫెడ్, నాఫెడ్ రంగంలోకి దిగేలా రైతుల పక్షాన ప్రత్యక్ష పోరాటాలు చేయాలి. అప్పుడు మిర్చి రైతులకు సంకెళ్లు వేసిన చరిత్ర బీఆర్ఎస్‌ది. ఇప్పుడు రైతుల విషయంలో మొసలి కన్నీరు కారిస్తే ఫలితం ఇలానే ఉంటుంది. ఇప్పటికైనా ప్రధాన ప్రతిపక్షం మిర్చి ధరలపై కార్యాచరణ చేపట్టాలి.

- నున్నా నాగేశ్వరరావు, తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర నాయకులు, బొంతు రాంబాబు, ఖమ్మం జిల్లా కార్యదర్శి

మిర్చి వేసి అప్పుల పాలై భూమి అమ్ముకున్నాం..

చూశారు కదా..! మేము ఉంటున్న ఇల్లు.. పూరిపాక. ప్రతి సంవత్సరం నాన్న మిర్చి వేసేవారు. ఈ యేడు కలిసిరాక పోతుందా..? ఆ యేడు కలిసిరాక పోతుందా? అని ఎదురుచూశాం. కానీ ఒక్క యేడూ కలిసిరాలేదు. మిర్చి బాగా పండితే ధర ఉండదు.. ధర ఉంటే దిగుబడి రాదు. 2018 దాకా మిర్చి వేశాం. ఉన్న భూమిలో 25 కుంటలు అమ్ముకున్నాం. ఇల్లు కూడా కట్టుకోలేకపోయాం. మిర్చితో పొజిషన్ మారుతుంది అనుకుంటే మా ఆర్థిక స్థితిగతులు



మెరుగు పడకపోగా మరింత దిగజారి పోయాం. మా తాత కూడా ఆ బెంగతోనే రెండేండ్ల క్రితం గుండెపోటుతో మరణించారు.

క్లీన్‌స్వీప్‌పై కన్నేసి..!

- 3-0 విజయంపై భారత్ గురి
- ఊరట కోసం ఇంగ్లాండ్ ఆరాటం
- అహ్మదాబాద్‌లో నేడు ఆఖరు వన్డే పోరు

మధ్యాహ్నం 1.30 నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో..

భారత్, ఇంగ్లాండ్ సమరం అంచనాలకు భిన్నంగా సాగింది. పొట్టి ఫార్మాట్‌లో ఊహించినట్టుగా పరుగుల వరద పారలేదు. వన్డే ఫార్మాట్‌లోనూ అంచనా వేసినట్టుగా అమీతుమీ ఉత్కంఠ కనిపించలేదు. 3-0 క్లీన్‌స్వీప్ విజయంపై కన్నేసిన టీమ్ ఇండియా నేడు అహ్మదాబాద్‌లో ఫేవరేట్‌గా బరిలోకి దిగుతోంది. ఏమాత్రం కలిసిరాని పరిస్థితుల్లో ఊరట విజయం కోసం ఇంగ్లాండ్ ఆరాటపడుతోంది. భారత్, ఇంగ్లాండ్ మూడో వన్డే నేడు. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ ముంగిట ఇరు జట్లు ఆడనున్న చివరి వన్డే మ్యాచ్ ఇదే.

నవతెలంగాణ-అహ్మదాబాద్

వన్డే సిరీస్‌లో ఇంగ్లాండ్‌కు ఏదీ కలిసి రాలేదు. స్పిన్ అనుకూల పిచ్‌లపై ఇంగ్లాండ్ పేసర్లను ఎంచుకుంది. వైవిధ్యంతో కూడిన భారత బౌలింగ్ దాడిని ఎదుర్కొని పరుగులు చేయటంలో ఇంగ్లీశ్ బ్యాటర్లు నిలకడగా విఫలం అయ్యారు. టీమ్ ఇండియా ఇటు బ్యాటింగ్‌లో, అటు బౌలింగ్‌లో ప్రత్యర్థిపై స్పష్టమైన పైచేయి సాధించింది. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ ముంగిట నామమాత్రపు మూడో వన్డేలో ప్రయోగాలు చేసేందుకు భారత్ సిద్ధపడుతుండగా... ఊరట విజయం వేటలో కీలక ఆటగాళ్లు గాయాల బారిన పడకుంటే చాలనే ఉద్దేశంతో ఇంగ్లాండ్ కనిపిస్తోంది. అహ్మదాబాద్ వేదికగా భారత్, ఇంగ్లాండ్ చివరి వన్డే పోరు నేడు.

అతడూ మెరిస్తే

ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్‌లో భారత్ మూడు లక్ష్యాలు పెట్టుకుంది. యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌ను టాప్ ఆర్డర్‌లో ప్రయోగించటం. సీనియర్ బ్యాటర్లు విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ ఫామ్‌లోకి రావటం. యశస్వి జైస్వాల్‌ను ఓపెనర్‌గా ప్రయోగించినా.. ఆశించిన ఫలితం రాలేదు. ఇక కెప్టెన్ రోహిత్ శర్మ నాగ్‌పూర్‌లో విఫలమైనా.. కటక్‌లో కదనోత్సాహంతో రెచ్చిపోయాడు. అదిరే సెంచరీతో పరుగుల వేటలో దూసుకొచ్చాడు. ఇక మిగిలింది స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి ఫామ్‌లోకి రావటమే. నాగ్‌పూర్‌లో గాయంతో దూరమైన విరాట్ కోహ్లి.. కటక్‌లో ఆడినా నిరాశపరిచాడు. చాంపియన్స్ ట్రోఫీ ముంగిట ఆఖరు మ్యాచ్‌లోనైనా కోహ్లి పరుగుల వేట మొదలెడితే జట్టు మేనేజ్‌మెంట్‌కు ఊరట దక్కనుంది. శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్ నిలకడగా రాణిస్తున్నారు. శుభ్‌మన్ సంప్రదాయ దూకుడు ప్రదర్శించగా.. అయ్యర్ ధనాధన్ జోరులోనే ఉన్నాడు. స్పిన్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ బ్యాట్‌తో అద్భుతంగా రాణిస్తున్నాడు. హార్దిక్ పాండ్య బంతితో, బ్యాట్‌తో మెప్పిస్తున్నాడు. పేస్ బౌలర్లలో



మహ్మద్ షమి ఫామ్ ఆందోళనగా ఉంది. అతడు ఆశించిన ప్రదర్శన చేయటం లేదు. చైనామన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ చివరి మ్యాచ్‌లో బరిలోకి దిగనున్నాడు. అర్షదీప్ సింగ్, హర్షిత్ రానాలలో ఒకరు తుది జట్టులో నిలువనున్నారు. మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తికి నేడు విశ్రాంతి లభించే అవకాశం ఉంది.

ఊరట దక్కేనా?

భారత పర్యటనలో ఇంగ్లాండ్‌కు ఏదీ కలిసి రాలేదు. ఆ జట్టు వ్యూహాత్మక తప్పిదాలు ప్రణాళికబద్దంగా చేయటం ఆసక్తి రేపుతోంది. స్పిన్ పిచ్‌లపై ఇంగ్లాండ్ పేసర్లను ఎంచుకుంది. వికెట్ల వేటలో ఇది ఇంగ్లాండ్‌కు ప్రతికూల ఫలితాలు అందించింది. ఇక వైవిధ్యంతో కూడిన భారత బౌలింగ్‌పై ఇంగ్లాండ్ బ్యాటర్లు పరుగులు చేయటంలో తడబాటుకు గురయ్యారు. పవర్‌ప్లేలో మెరుగ్గానే ఆడుతున్నా.. ఆ తర్వాత స్పిన్‌కు దాసోహం అవుతున్నారు. జో రూట్, హ్యారీ బ్రూక్, జోశ్ బట్లర్‌లు అంచనాలను అందుకోలేదు. ఫిల్ సాల్ట్, బెన్ డకెట్‌లు మంచి ఆరంభాలను భారీ స్కోర్లుగా మలచటంలో విఫలం అవుతున్నారు. బౌలింగ్ విభాగంలో ఆదిల్ రషీద్‌కు తోడుగా బ్యాటర్లపై ఒత్తిడి పెంచే బౌలర్ కరువయ్యాడు. లియాం లివింగ్‌స్టోన్, జో రూట్ పార్ట్ టైమ్ స్పిన్ భారత బ్యాటర్లను ఏమాత్రం ఇబ్బంది పెట్టలేకపోతుంది. అయినా, ఇంగ్లాండ్ మరో స్పెషలిస్ట్ స్పిన్నర్‌ను తుది జట్టులోకి తీసుకోవటం లేదు. నేడు అహ్మదాబాద్‌లోనూ పేసర్లతోనే ఆ జట్టు బరిలోకి దిగే అవకాశం ఉంది. ఇక్కడైనా ఫలితం మారుతుందా? లేదంటే నాగ్‌పూర్, కటక్ తరహాలోనే పరాజయం తప్పదా? వేచి చూడాలి.

పిచ్, వాతావరణం

అహ్మదాబాద్‌లో బుధవారం అధిక ఉష్ణోగ్రతలకు తోడు ఉక్కపోత వాతావరణం ఉండనుంది. ఇక్కడ విజయానికి రాచమార్గం రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేయటమే. భారత్, ఇంగ్లాండ్ కెప్టెన్లకు ఈ సంగతి బాగా తెలుసు. రాత్రి వేళ మంచు ప్రభావం ఉంటుంది. టాస్ నెగ్గిన జట్టు తొలుత బౌలింగ్ ఎంచుకోనుంది.

తుది జట్లు (అంచనా) :

భారత్ : రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యర్, కెఎల్ రాహుల్ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్య, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రానా, మహ్మద్ షమి.

ఇంగ్లాండ్ : బెన్ డకెట్, ఫిల్ సాల్ట్ (వికెట్ కీపర్), టామ్ బాంటన్, జో రూట్, హ్యారీ బ్రూక్, జోశ్ బట్లర్ (కెప్టెన్), లియాం లివింగ్‌స్టోన్, బ్రైడన్ కార్సె, సకిబ్ మహమూద్, ఆదిల్ రషీద్, మార్క్‌వుడ్.

నవచిత్రం

సరికొత్త ఫాంటసీ హర్రర్ థ్రిల్లర్



జీవా, అర్జున్ సర్జా లీడ్ రోల్స్‌లో నటిస్తున్న ఫాంటసీ హర్రర్ థ్రిల్లర్ 'అగత్యా'. వెల్స్ ఫిల్మ్ ఇంటర్నేషనల్, వామిండియా బ్యానర్స్ పై ఇషారి కే గణేష్, అనీష్ అర్జున్ దేవ్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి గీత రచయిత పా.విజయ్ దర్శకత్వం వహిస్తున్నారు. గ్రామీణ నేపథ్యంతో పాటు మంచి థ్రిల్లింగ్ కాన్సెప్ట్‌తో రూపొందుతున్న ఈ సినిమాలో రాశీఖన్నా హీరోయిన్‌గా నటిస్తోంది. తాజాగా మేకర్స్ సినిమా ట్రైలర్‌ని రిలీజ్ చేశారు.

'సుమారు 120 సంవత్సరాల క్రితం బతికిన ఆత్మలని మీరు ఇప్పుడు కలుసుకోబోతున్నారు' అనే వాయిస్‌తో మొదలైన ట్రైలర్ అద్భుతమైన విజువల్స్‌తో సర్‌ప్రైజ్ చేసింది. సినిమా కాన్సెప్ట్, హర్రర్, ఫాంటసీ ఎలిమెంట్స్, బ్యాక్‌డ్రాప్ నెవర్ బిఫోర్ ఎక్స్‌పీరియన్స్ అందించాయి. జీవా, అర్జున్ సర్జా ఎక్స్‌ట్రార్డినరీ ఫెర్ఫార్మెన్స్‌తో ఆకట్టుకున్నారు. రాశీఖన్నా ప్రజెన్స్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంది. దర్శకుడు పా.విజయ్ యూనిక్ కాన్సెప్ట్‌తో థ్రిల్ చేయబోతున్నాడని ట్రైలర్ ప్రామిస్ చేస్తోంది. యువన్ శంకర్ రాజా బీజీఎం మరో హైలెట్. బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ ఫాంటసీ, హర్రర్ ఎలిమెంట్స్‌ని మరింత ఎలివేట్ చేసింది. దీపక్ కుమార్ పాఢి కెమెరా వర్క్ కట్టిపడేసింది. నిర్మాణ విలువలు టాప్ క్లాస్‌లో ఉన్నాయి.

'అవేంజర్స్' తరహాలో ప్రేక్షకులను వేరే ప్రపంచానికి తీసుకెళ్లే ఫాంటసీ థ్రిల్లర్ ఇది. ప్రేక్షకులకు సీట్ ఎడ్జ్ థ్రిల్లర్ ఎక్స్‌పీరియన్స్‌ను అందిస్తుంది. సినిమాను చూసే ప్రతి ఒక్కరికీ సరికొత్త అనుభూతిని అందిస్తుంది' అని మేకర్స్ తెలియజేశారు. ట్రైలర్‌తో అంచనాలు పెంచిన ఈ చిత్రాన్ని ఈనెల 28న తమిళం, తెలుగు, హిందీ భాషలలో పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ చేయబోతున్నారు.

ఎడ్వర్డ్ సోన్నెన్‌బ్లిక్, యోగి బాబు, వీటీవీ గణేష్, రెడిన్ కింగ్స్లీ తదితరులు నటిస్తున్న ఈచిత్రానికి రచన, దర్శకత్వం: పా. విజయ్, సంగీతం: యువన్ శంకర్ రాజా, ఎడిటర్: షాన్ లోకేష్.

'శివా శివా శంకరా'..



హీరో విష్ణు మంచు నటిస్తున్న పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'కన్నప్ప'. ఈ చిత్రాన్ని అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్ల మీద మోహన్ బాబు నిర్మిస్తున్నారు. ముఖేష్ కుమార్ సింగ్ దర్శకుడు. ఏప్రిల్ 25న ఈ మూవీని ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో చిత్ర బృందం ప్రమోషన్స్‌ను మరింతగా పెంచింది.

మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా బెంగళూరులోని ఆర్ట్ ఆఫ్ లివింగ్‌లో శ్రీ శ్రీ రవి శంకర్ గురూజీ చేతుల మీదుగా ఈ చిత్రంలోని తొలి పాటను విడుదల చేశారు. మోహన్ బాబు, విష్ణు మంచు, దర్శకుడు ముఖేష్ కుమార్ సింగ్, కన్నడ డిస్ట్రిబ్యూటర్ రాక్‌లైన్ వెంకటేష్, సుమలత, భారతి విష్ణువర్ధన్, సంగీత దర్శకుడు స్టీఫెన్ దేవస్సీ, నటుడు అర్పిత్ రాంకా, రామజోగయ్య శాస్త్రితో సహా చిత్రబృందంతో ఈ పాటను రిలీజ్ చేశారు.

'రవిశంకర్ గురూజీ ఈ పవిత్ర గీతాన్ని ఆవిష్కరించడం గౌరవంగా భావిస్తున్నాను. 'కన్నప్ప' అనేది శివునితో మమేకం చేయబడిన చిత్రం. ఇదే మా ప్రయాణానికి అపారమైన ఆధ్యాత్మిక విలువను జోడిస్తుంది' అని నిర్మాత డా. మోహన్ బాబు అన్నారు.

'శివా శివా శంకరా' అంటూ సాగే ఈ పాటను విజయ్ ప్రకాష్ ఆలపించారు. స్టీఫెన్ దేవస్సీ ఆహ్లాదకరమైన బాణీకి.. రామజోగయ్య శాస్త్రి సాహిత్యం మరింత అందాన్ని తీసుకొచ్చింది. ప్రభుదేవా కొరియోగ్రఫీ పాటను మరింత అర్థవంతంగా మార్చింది. న్యూజిలాండ్ అందాలను చూసి ఆడియెన్స్ అబ్బురపోయేలా ఈ లిరికల్ వీడియో ఉంది. ఇక హిందీలో ఈ పాటను జావేద్ అలీ పాడగా.. శేఖర్ అస్తిత్వ సాహిత్యాన్ని అందించారు. ఈ చిత్రంలో రుద్రుడిగా ప్రభాస్, శివుడిగా అక్షయ్ కుమార్, పార్వతీ మాతగా కాజల్ నటిస్తున్న సంగతి తెలిసిందే. తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో ఏప్రిల్ 25న ఈ చిత్రాన్ని భారీ ఎత్తున విడుదల చేయనున్నారు.



మా ఊహలకు మించి ప్రేక్షకులకు చేరువైంది

'ఇండస్ట్రీ బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ 'సంక్రాంతికి వస్తున్నాం'ని సెలబ్రేట్ చేసుకోవడం ఆనందంగా ఉంది. ఓ మంచి దేవుడా.. నేను అడగకుండానే 'కలియుగ పాండవులు' సినిమా ఇచ్చావు. నేను అడగకుండానే చాలా హిట్లు ఇచ్చావు. 2025లో ఏం అడక్కుండానే సైలెంట్‌గా ఇంత పెద్ద బ్లాక్ బస్టర్ ఇచ్చావు. ఇది కలా.. నిజమా తెలియడం లేదు (నవ్వుతూ). అభిమానులు, ప్రేక్షకులు ఇండస్ట్రీలో ఉన్న అందరూ కోరుకోవడం వలనే ఇది సాధ్యపడిందని భావిస్తున్నాను' అని హీరో వెంకటేష్ అన్నారు. అనిల్ రావిపూడి, శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ కాంబోలో రూపొందిన చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం'. దిల్ రాజు సమర్పణలో శిరీష్ ఈ చిత్రాన్ని నిర్మించారు. సంక్రాంతి కానుకగా జనవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం అందరినీ అద్భుతంగా అలరించి, అత్యధిక వసూళ్ళు సాధించిన మొదటి తెలుగు రీజినల్ చిత్రంగా చరిత్ర సృష్టించింది. అంతేకాకుండా ఇంకా సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ విక్టరీ వేడుకని నిర్వహించింది. దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు, డైరెక్టర్లు హరీష్ శంకర్, వశిష్ట, వంశీపైడిపల్లి హాజరయ్యారు. ఈ వేడుకలో చిత్ర యూనిట్‌తో పాటు ఎగ్జిబిటర్స్, డిస్ట్రిబ్యూటర్స్‌కి నిర్మాతలు షీల్డ్స్ అందించారు.

కె.రాఘవేంద్రరావు మాట్లాడుతూ, 'ఈ సినిమాని వెంకటేష్ క్యారెక్టర్‌లో ఉండి చూశాను. హీరోయిన్స్ కోసం ఎక్కువ ఎంజాయ్ చేశాను (నవ్వుతూ). భీమ్స్ అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. ఇది వెంకటేష్ విక్టరీ. దిల్ రాజు, అనిల్ కాంబినేషన్ అన్ని హిట్స్. ఈ సినిమాతో అంతులేని ఆనందం ఇచ్చే అనిల్ అయ్యాడు. అనిల్ ఇలాంటి వినోదాత్మక సినిమాలు చేయాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

'మా గురువు రాఘవేంద్రరావు మంచి ఫ్యామిలీ ఫిల్మ్ చెయ్, పెద్ద హిట్ అవుతుందని చెప్పేవారు. ఆయన నమ్మకం నిజమైంది. అనిల్ అద్భుతమైన పనితీరు కనబరిచాడు. 2027లో మళ్ళీ సంక్రాంతికి వస్తాం. రికార్డులు కాదు.. మంచి ఎంటర్‌టైన్మెంట్ ఫిలిమ్స్‌తో ప్రేక్షకుల్ని ఎంజాయ్ చేసేలా చూడటం నాకు ఇష్టం' అని హీరో వెంకటేష్ చెప్పారు.

నిర్మాతలు దిల్ రాజు, శిరీష్ మాట్లాడుతూ,'వి ఫర్ విక్టరీ అనేది పాత సామెత. ఇప్పుడు వెంకటేష్ విక్టరీ అనేది కొత్త సామెత. ఈ సినిమాకి ఇంత పెద్ద విజయాన్ని అందించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు. డైరెక్టర్ అనిల్‌కి థ్యాంక్స్. మాకు ఇంత పెద్ద హిట్ ఇచ్చారు. ఇలాంటి ఫంక్షన్ చేసుకుని చాలా కాలమైంది' అని తెలిపారు.

ఇంత గొప్ప విజయాన్ని ఇచ్చిన ప్రేక్షకులకు ధన్యవాదాలు. ఈ సినిమా 300 కోట్ల గ్రాస్ సాధించింది. ఈ సినిమా ఇంత రెవెన్యూ చేస్తుందని ఎవరికీ అంత చిక్కలేదు. ప్రేక్షకాదరణ లేకపోతే ఈ విజయం లేదు. మా ఊహలకు మించి ఈ సినిమా ప్రేక్షకులకు చేరువైంది. వెంకటేష్‌తో మరో సినిమా చేస్తాను.

- దర్శకుడు అనిల్ రావిపూడి

'తకిట తదిమి తందాన'..

'తక్కువ బడ్జెట్ చిత్రమా?, కొత్త నటీనటులా? అనే విషయాన్ని పట్టించుకోకుండా మంచి కంటెంట్‌తో ఫీల్‌గుడ్‌గా నిలిచే చిత్రాలు మంచి విజయాలను అందుకొంటున్నాయి. కంటెంట్ ప్రధానంగా వచ్చే సినిమాలే ప్రేక్షకులకు మంచి అనుభూతిని పంచుతున్నాయి' అని తెలంగాణ రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.

'తకిట తదిమి తందాన' చిత్ర ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను ఆవిష్కరించిన అనంతరం ఆయన చిత్రబృందాన్ని అభినందించారు.

ఈ కార్యక్రమంలో నిర్మాత రామసత్యనారాయణ, సినీటేరియా మీడియా వర్క్స్ అధినేత వెంకట్ బులెమోని, చిత్ర దర్శకుడు రాజ్ లోహిత్, నిర్మాత చందన్ కుమార్ కొప్పులతోపాటు నటీనటులు, సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు.

'మర్డర్' మూవీలో హీరోగా నటించిన ఘన ఆదిత్య, నూతన తెలుగు అమ్మాయి ప్రియ జంటగా యువ దర్శకుడు రాజ్ లోహిత్ దర్శకత్వంలో ఎల్లో మాంగో ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై చందన్ కుమార్ కొప్పుల నిర్మించిన చిత్రం 'తకిట



తదిమి తందాన'. ఈ నెల 27వ తేదీన ఈ చిత్రాన్ని థియేటర్లలో విడుదల చేస్తున్నామని చిత్ర నిర్మాత చందన్ కుమార్ తెలిపారు. ఈ చిత్రం సినెటేరియా మీడియా వర్క్స్ ఆధ్వర్యంలో విడుదల కానుంది.

ఈ చిత్రానికి సంగీతం: నరేన్ రెడ్డి, ఎడిటర్: హరి శంకర్, సినిమాటోగ్రఫీ: పి.ఎస్.అంజన్, లిరిక్స్: శ్రేష్ఠ, కో-రైటర్: దిలీప్ అరుకొండ.

పర్‌ఫెక్ట్ ఎంటర్‌టైనర్

విశ్వక్‌సేన్ నటించిన యూనిక్ రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'లైలా'. రామ్ నారాయణ్ దర్శకుడు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించారు. ఆకాంక్ష శర్మ హీరోయిన్. ఈ సినిమా ఈనెల 14న బిగ్ స్క్రీన్స్‌లో విడుదల కానుంది.

ఈ సందర్భంగా డైరెక్టర్ రామ్ నారాయణ్ మీడియాతో పలు విశేషాలను షేర్ చేసుకున్నారు.


రామ్ నారాయణ్

- 'బట్టల రామస్వామి' బయోపిక్ సినిమా చేశాను. అది 2021లో రిలీజై, మంచి హిట్ అయ్యింది. ఆ తర్వాత ఓ యూనిక్ కథ చేయాలనకుని, హీరో లేడీ గెటప్‌తో ఉండే కథని ప్రిపేర్ చేశాను. ఓల్డ్ సిటీ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా బాగా కుదిరింది. ఇది పెర్ఫెక్ట్ ఎంటర్‌టైనర్.
- 'లైలా' క్యారెక్టర్ చేయడానికి చాలా గట్స్ కావాలి. లాస్ట్ హోప్‌గా విశ్వక్ ఓకే చేశారు. విశ్వక్ ఒప్పుకోవడం నిర్మాత సాహు గ్రేట్‌నెస్. ట్రైలర్ చూస్తే బోల్డ్‌నెస్ ఎక్కువైందని కామెంట్స్ నేనూ విన్నాను. అయితే ఇందులో ఎలాంటి వల్గారిటీ ఉండదు. నాటీనెస్ ఉంటుంది. ఈ కథకు ఆ నాటీనెస్ కావాలి.
- క్లాస్, మాస్, ఫ్యామిలీ ఆడియన్స్ అందరూ ఎంజాయ్ చేసేలా ఈ సినిమా ఉంటుంది. ఇందులో మదర్ ఎమోషన్ కూడా ఉంది. సోనూ మోడల్‌కి ఆ పార్లర్ అంటే ఎందుకు అంత ఇష్టం అనేది చాలా ఎమోషనల్‌గా ఉంటుంది.
- విశ్వక్ సినిమా నుంచి ఏం ఆశిస్తారో అందుకు పదిరెట్లు ఎక్కువగా ఈ సినిమా ఉంటుంది. ఇందులో విశ్వక్ రెండు పాటలు రాశారు. ట్యూన్ పంపిన తర్వాత తను ఓ పాట వినిపించారు. ఎవరు రాశారని అడిగాను. నేనే అని చెప్పారు. తను అప్పటికప్పుడే రాసేస్తాడు. లియోన్ జోన్స్ మంచి మ్యూజిక్ ఇచ్చాడు. తనకి విశ్వక్‌కి మంచి సింక్ ఉంది. అది ఈ సినిమాకి ప్లస్ అయ్యింది. రిచర్డ్ ప్రసాద్ బ్యూటీఫుల్ విజువల్స్ ఇచ్చారు. ఇందులో కామాక్షి క్యారెక్టర్ గురించి ఇప్పటి వరకు రివీల్ చేయలేదు. చాలా స్పెషల్ క్యారెక్టర్. సినిమా చూసి 'వావ్' అంటారు. అద్భుతంగా నటించింది.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

'మహాశివరాత్రి' ఏర్పాట్లు చేయండి

- హైదరాబాద్‌లో కంట్రోల్‌రూం ఏర్పాటు : దేవాదాయశాఖ అధికారులకు మంత్రి కొండా సురేఖ ఆదేశాలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

శైవ క్షేత్రాల్లో మహాశివరాత్రిని పురస్కరించుకొని భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేయాలని దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అధికారుల్ని ఆదేశించారు. దానికోసం పోలీసు, మున్సిపల్, విద్యుత్ శాఖలతో సమన్వయం చేసుకోవాలని చెప్పారు. ఉపవాసం ఉండే భక్తులకు ఉచితంగా పండ్లు, అల్పాహారం పంపిణీ చేయాలన్నారు. మంగళవారంనాడిక్కడి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో దేవాదాయశాఖ ఉన్నతాధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ నెల25 నుంచి 27వ తేదీ వరకు మూడురోజుల పాటు మహాశివరాత్రి పర్వదినం జరుగుతుందనీ, ఆలోపే శైవక్షేత్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని చెప్పారు. భక్తుల తాకిడి ఎక్కువగా ఉండే వేములవాడ, కాళేశ్వరం, కీసర రామలింగేశ్వర స్వామి, ఏడుపాయల వనదుర్గా భవానీ అమ్మవారు, రామప్ప, మేళ్ళచెరువు స్వయంభు శంభు లింగేశ్వరస్వామి దేవస్థానం, చాయా సోమేశ్వర ఆలయం పానగళ్ళు, సోమేశ్వర దేవస్థానం పాలకుర్తి, వెయ్యి స్థంభాల గుడి, మెట్టుగుట్ట దేవాలయం, కాశిబుగ్గ ఆలయం, భద్రకాళి తదితర దేవస్థానాల్లో అవసరమైన ఏర్పాట్లపై అధికారుల నుంచి సమాచారం సేకరించారు. దేవాలయాల దగ్గర మద్యం అమ్మకాలు చేయరాదనీ, అక్రమంగా విక్రయిస్తే పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, పారిశుధ్య పనులు చేపట్టాలనీ, మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని చెప్పారు. అన్ని దేవాలయాలను సమన్వయం చేస్తూ, హైదరాబాద్ ఎండోమెంట్ కమిషనరేట్ ఆఫీసులో ప్రత్యేకంగా కంట్రోల్ రూం ఏర్పాటు చేయాలని సూచించారు. సమావేశంలో దేవాదాయశాఖ ముఖ్యకార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ శ్రీధర్, అడిషనల్ కమిషనర్ కృష్ణవేణి, ఆర్జేసీ రామకృష్ణ, హైదరాబాద్ డీసీ కృష్ణ ప్రసాద్, వరంగల్ డీసీ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో శాంతికి మధ్యవర్తిత్వం అవసరం

- జస్టిస్ సుజోయ్ పాల్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సమాజంలో శాంతియుత వాతావరణం కొనసాగేందుకు ప్రజలు తమకున్న మధ్యవర్తిత్వ నైపుణ్యాలను సద్వినియోగం చేసుకోవాలని హైకోర్టు యాక్టింగ్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ సూచించారు. తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన మూడు రోజుల కమ్యూనిటీ మీడియేషన్ వాలంటీర్ల శిక్షణా కార్యక్రమం మంగళవారంతో ముగిసింది. ప్రజలు తమ కమ్యూనిటీలలో సమస్యలను పరిష్కరించేందుకు శిక్షణ ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు జడ్జి జస్టిస్ కె.లక్ష్మణ్, భోపాల్ జిల్లా నుంచి రిటైర్డ్ జడ్జి డాక్టర్ మహ్మద్ షమీమ్, మహమ్మద్ ఆసిఫ్, సీతాదేవి, తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్య కార్యదర్శి సీహెచ్. పంచాక్షరి తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో శ్రీచైతన్య రికార్డు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

జేఈఈ మెయిన్స్ మొదటి విడత ఫలితాల్లో శ్రీచైతన్య విద్యాసంస్థ సంచలన రికార్డును సృష్టించింది. సబ్జెక్టుల వారీగా వంద పర్సెంటైల్ స్కోర్ సాధించిన విద్యార్థులు 42 మంది ఉన్నారని శ్రీచైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ సుష్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మల్టిపుల్ సబ్జెక్టుల్లో వంద పర్సెంటైల్ సాధించిన విద్యార్థులు ఎనిమిది ఉన్నారని వివరించారు. మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టుల్లో అత్యధికంగా 42 మంది విద్యార్థులు వంద పర్సెంటైల్ సాధించారని పేర్కొన్నారు. రాబోయే ర్యాంకుల్లో కూడా శ్రీచైతన్య విద్యార్థులు మరోసారి సత్తా చాటుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

దోస్త్‌ను కొనసాగించాలి

- ఉన్నత విద్యామండలి చైర్మెన్ బాలకిష్టారెడ్డికి టీజీసీటీఏ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో డిగ్రీ ప్రవేశాల కోసం డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్)ను కొనసాగించాలని టీజీసీటీఏ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్‌లో ఉన్నత విద్యామండలి చైర్మెన్ వి బాలకిష్టారెడ్డిని ఆ సంఘం ప్రధాన కార్యదర్శి బ్రిజేష్, అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్ నేతృత్వంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. యూజీసీ పేస్కేళ్లు తీసుకుంటున్న డిగ్రీ అధ్యాపకులకు విశ్వవిద్యాలయాల అధ్యాపకులతో సమానంగా ఉద్యోగ విరమణ వయస్సును 65 ఏండ్లను పెంచాలని కోరారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజీల బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కాలేజీల ప్రిన్సిపాళ్ల సంఘం అధ్యక్షులు సంఘి రమేష్, ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాదిగ అమరవీరుల త్యాగాలను గుర్తించాలి

- సీఎంకు మంద కృష్ణ మాదిగ లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎస్సీ వర్గీకరణ కోసం అసువులు బాసిన మాదిగ అమరవీరులన త్యాగాలను గుర్తించి, వారి కుటుంబాలను ఆదుకోవాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్పీఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ కోరారు. ఈ మేరకు మంగళవారం సీఎం రేవంత్ రెడ్డికి ఆయన లేఖ రాశారు. సుదీర్ఘకాలంగా జరిగిన ఎంఆర్పీఎస్ ఉద్యమంలో అసువులు బాసిన వారి త్యాగాలు తరతరాలకు గుర్తిండిపోయేలా హైదరాబాద్ నడిబొడ్డున ఐదెకరాల స్థలం కేటాయించి అమరుల స్థూపాన్ని నిర్మించాలని కోరారు. అలాగే వారి జ్ఞాపకాలతో కూడిన ప్రత్యేక మ్యూజియంను ఏర్పాటు చేయాలన్నారు.

కల్వకుర్తి కాలువ భూసేకరణపై సర్వే చేయండి



నవతెలంగాణ -హైదరాబాద్

కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కాలువ నిర్మాణానికి చెందిన భూములపై సర్వే చేయాలని హైకోర్టు తీర్పు చెప్పింది. సర్వేలో ప్రయివేటు వ్యక్తుల భూములుంటే చట్టప్రకారం పరిహారం చెల్లించాలని ఆదేశించింది. ఆ ప్రక్రియ మూడు నెలల్లోగా పూర్తి చేయాలని జస్టిస్ లక్ష్మణ్ తీర్పు చెప్పారు. ఏడేండ్ల నాటి పిటిషన్లు, కోర్టు ఆదేశాలు అమలు కాలేదన్న కోర్టు ధిక్కరణ పిటిషన్లను రైతులు దాఖలు చేశారు. వీటిపై ఇటీవల హైకోర్టు తుది ఉత్తర్వులను జారీ చేసింది.

మెట్రో విస్తరణపై పిల్

ఎంజీబీఎస్ నుంచి శంషాబాద్ వరకు మెట్రో రైలు విస్తరణ పనులను ఆపాలంటూ హైకోర్టులో పిల్ దాఖలైంది. అనేక చారిత్రక కట్టడాలున్నప్పటికీ మెట్రో రైలు నిర్మాణాలు చేసేందుకు ప్రభుత్వం అనుమతి ఇవ్వడాన్ని తప్పుపడుతూ మహమ్మద్ రహీం ఖాన్ పిల్ దాఖలు చేశారు. యాక్టింగ్ చీఫ్ జస్టిస్ సుజయ్ పాల్, జస్టిస్ రేణుక యారాలతో కూడిన డివిజన్ బెంచ్ ఎదుట విచారణకు వచ్చినప్పుడు పిటిషనర్ న్యాయవాది వాయిదా కావాలని కోరడంతో విచారణ మార్చి 18వ తేదీకి వాయిదా పడింది. ఫలక్‌నుమా, చార్మినార్, పురానా హవేలి, దారుల్షేపా, అజాఖాన్ ఆయేజెహ్రా, ఇమామసీద్, మొగల్‌పురా, టూంబ్స్ వంటి చారిత్రక కట్టడాల భద్రతపై ఏవిధమైన చర్యలు లేకుండానే మెట్రో రైలు నిర్మాణాలకు అనుమతి ఇవ్వడం చెల్లదన్నారు. చీఫ్ సెక్రటరీ మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి, హెచ్ఎండీఏ కమిషనర్, మెట్రో ఎండీ, వక్ఫ్ బోర్డు సీఈఓలను ప్రతివాదులుగా చేశారు.

భూదాన్ భూములపై కేసు విచారణ వాయిదా

భూదాన్ భూములపై నివేదిక ఇచ్చేందుకు నాలుగు వారాల గడువు కావాలని చీఫ్ సెక్రటరీ శాంతికుమారి హైకోర్టులో కౌంటర్ దాఖలు చేశారు. భూములపై అధ్యయనానికి కమిటీ తుది విచారణ ఈనెల 15న జరుగుతుందన్నారు. ఫైనల్ రిపోర్టు ఇచ్చేందుకు సమయం ఇవ్వాలని సీఎస్ కోరడంతో విచారణను మార్చి పదో తేదీకి వాయిదా వేస్తూ జస్టిస్ భాస్కర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

సర్వే రిపోర్టు వచ్చే వరకు ఆగండి

సంగారెడ్డి జిల్లా గుమ్మడిదాల మండలం ప్యారానగర్‌లో మున్సిపల్ చెత్త డంపింగ్ సెంటర్ ఏర్పాటుపై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. గవర్నమెంట్ సర్వే మూడు రోజుల్లో పూర్తవుతుందని అధికారులు చెప్పిన విషయాన్ని హైకోర్టు నమోదు చేసుకున్నది. ఆ సర్వే రిపోర్టు వచ్చే వరకు అక్కడ పనులు చేయరాదని ఆదేశించింది.

చెత్త వ్యర్థాల సెంటర్ కోసం 86.13 ఎకరాల్లో చదును చేస్తున్నారనీ, అందులో ప్రయి వేటు భూములున్నాయంటూ ఈ ఉత్తర్వులను జారీ చేసింది.

దర్యాప్తునకు మేం సిద్ధం

వామనరావు దంపతుల హత్య కేసులో సుప్రీంకు దర్యాప్తు సంస్థ నివేదన

తదుపరి విచారణ రెండు వారాలకు వాయిదా

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

తెలంగాణలో సంచలనం సృష్టించిన న్యాయవాద దంపతులు గట్టు వామనరావు, నాగమణిల హత్య కేసును దర్యాప్తు చేయడానికి తాము సిద్ధమేనని సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) సర్వోన్నత న్యాయస్థానానికి నివేదించింది. 2021 ఫిబ్రవరి 17న కారులో వెళ్తున్న లాయర్ దంపతులను పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కలవచర్ల వద్ద నడిరోడ్డుపై కిరాతంగా దుండగులు హత్య చేశారు. ఈ హత్యపై ఉన్నత స్థాయి విచారణ జరిపించాలంటూ వామనరావు తండ్రి గట్టు కిషన్‌రావు అదే ఏడాది సెప్టెంబర్‌లో సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై గతంలో విచారణ జరిపిన ధర్మాసనం... కేసును సీబీఐకి అప్పగించడంపై తమ అభిప్రాయం తెలపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ విచారణ వాయిదా వేసింది. ఈ పిటిషన్ మంగళవారం మరోసారి జస్టిస్ సుందరేశ్, జస్టిస్ రాజేశ్ బిందల్‌తో కూడిన ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా... న్యాయస్థానం ఆదేశిస్తే దర్యాప్తుకు సిద్ధమని సీబీఐ తరపు న్యాయవాది నివేదించారు. పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది మేనకా గురుస్వామి.. 'అందరూ చూస్తుండగానే హత్య జరిగిందని, దీనికి సంబంధించిన వీడియోలన్నీ ఉన్నాయని' మరోసారి ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఆ వీడియోలు మీడియాల్లోనూ ప్రసారమయ్యాయని,మరణ వాంగ్మూలంలోనూ హంతకుల వివరాలు చెప్పినప్పటికీ, వారిని విచారించలేదని, కేసు దర్యాప్తు నిస్పక్షపాతంగా జరగలేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

మేనకా గురుస్వామి వాదనలకు పుట్టా మధుకర్ తరఫున సీనియర్ న్యాయవాది నిఖిల్ గోయల్ అభ్యంతరం తెలిపారు. మరణ వాంగ్మూలంలో దంపతులిద్దరు ఎవరి పేరును ప్రస్తావించలేదని, తమ వాదనలు వినిపించేందుకు అవకాశమివ్వాలని పుట్ట మధు కోరుతూ, ఇంటర్ లోక్యుటరీ అప్లికేషన్(ఐఏ) దాఖలు చేశారు. మరణ వాంగ్మూలాన్ని ట్రాన్స్ క్రిప్ట్ చేసి ధర్మాసనానికి అందిస్తామని, అందుకు సమయం కావాలని అభ్యర్థించారు. మధు పిటిషన్‌ను పరిగణలోకి తీసుకుని, తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేస్తున్నట్టు ధర్మాసనం వెల్లడించింది.

నైపుణ్య శిక్షణలో బహ్రెయిన్‌కు సహకరిస్తాం

ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నైపుణ్య శిక్షణలో బహ్రెయిన్‌కు తెలంగాణ పూర్తి సహకారం అందిస్తుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. మంగళవారం హైదరాబాద్ లోని సచివాలయంలో బహ్రెయిన్ రాయబారి అబ్దుల్ రహమాన్ అల్ గావుద్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కిల్ యూనివర్సిటీ, అంకుర సంస్థల ఆవిష్కరణ కేంద్రంగా ఉన్న టీహబ్, టీవర్క్స్ లాంటి సంస్థలను బహ్రెయిన్‌లో ఏర్పాటు చేసేందుకు సాంకేతిక సహకారం అందిస్తామని వారికి హామీ ఇచ్చారు. "రాష్ట్రంలో ఏటా 2 లక్షల మందికిపైగా ఇంజినీరింగ్, లక్ష మంది వరకు సాధారణ గ్రాడ్యుయేట్లు చదువులు పూర్తి చేసుకుంటున్నారు. వీరు తమకు ఇష్టమైన రంగంలో శిక్షణ పొంది ఉపాధి అవకాశాలు దక్కించుకునేలా స్కిల్ యూనివర్సిటీ సహకరిస్తుంది. ఈ తరహా ప్రయోగం దేశంలో మరే రాష్ట్రంలో జరగలేదు. సింగపూర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐటిఇ)తో విద్యార్థుల మార్పిడి, బోధనాంశాలను ప్రవేశపెట్టడంపై ఒప్పందాలు చేసుకున్నాం. ఫలితంగా రాష్ట్రంలోని 33 రంగాలకు శిక్షణ అందించేందుకు అవకాశం ఏర్పడింది. విద్యా సంస్థలకు, పరిశ్రమలకు మధ్య స్కిల్ యూనివర్సిటీ వారధిగా పనిచేస్తుంది" అని శ్రీధర్‌బాబు వారికి వివరించారు. విద్య, ఆరోగ్య రంగాలపై తెలంగాణా ప్రభుత్వం భారీగా నిధులు ఖర్చు చేస్తోందని తెలిపారు. బహ్రెయిన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఈ రంగాల్లో ఉన్న అవకాశాలపై పెట్టుబడులతో ముందుకు రావాలని ఆహ్వానించారు. బహ్రెయిన్ పర్యటనకు రావాల్సిందిగా ఆ దేశ రాయబారి కోరడం పట్ల మంత్రి ఈ సందర్భంగా వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బహ్రెయిన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షుడు మహ్మద్ అల్ కూహెజి, టీజీఐఐసీ సీఈఓ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో అశాంతి కారకులను గుర్తించాలి

- వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి : ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సమాజంలో అశాంతి కారకులను గుర్తించాలని ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ (ఏఐసీఎఫ్) ప్రభుత్వాన్ని కోరింది. అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించింది. ఈ మేరకు ఏఐసీఎఫ్ జాతీయ అధ్యక్షులు గద్దపాటి విజయరాజు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రామరాజ్యం పేరుతో కొందరు సంఘవిద్రోహ శక్తులు చిలుకూరి బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్‌పై దాడి చేయడాన్ని ఖండించారు. ఆధ్యాత్మికత, భక్తి పేరుతో తాము చెప్పినట్టు నడుచుకోవాలని ఇతరులపై దాడులు చేసే సంస్కృతిని ప్రతి ఒక్కరూ ఖండించాలని సూచించారు. అన్ని మతాల్లోని ప్రజాస్వామిక వాదులు, లౌకిక వాదులు ఒక్కటై మత ఉన్మాదుల దుశ్చర్యలను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. రంగరాజన్‌పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని పోలీసులను కోరారు. మతం పేరుతో గతంలో చర్చి పాస్టర్లపై దాడి చేసేవారు, ఇప్పుడు ఏకంగా దేవాలయ అర్చకులపై కూడా దాడులకు తెగబడుతున్నారని తెలిపారు. మతం ముసుగులో ఆధిపత్యం, ఆర్థిక ప్రయోజనాలే లక్ష్యంగా సంస్థలు స్థాపించుకుని దేశంలో, తెలుగు రాష్ట్రాల్లో శాంతి భద్రతలకు విఘాతం కల్పించేలా ఉన్మాద చర్యలకు పాల్పడుతున్నవారిపై ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాలని కోరారు. నిరక్షరాస్యులు, చదువు మధ్యలో మానేసినవారు, నిరుద్యోగులు, నేర ప్రవృత్తి, దుందుడుకు స్వభావం కలిగిన యువతీ యువకులను ఆకర్షిస్తూ రాష్ట్రంలో రహస్యంగా తమ కార్యకలాపాలను విస్తరించు కుంటూ వీరు సమాజంలో అశాంతికి కారణమ వుతున్నారని చెప్పారు. భవిష్యత్తులో దేవాలయ అర్చకులపై, చర్చి పాస్టర్లపై దాడులు జరుగకుండా వారికి వెంటనే భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.



క్రిస్ప్ సంస్థతో పంచాయతీరాజ్‌శాఖ ఎంఓయూ

పంచాయతీలు, మహిళా సంఘాల మధ్య సమన్వయంలో కేరళ మోడల్ సక్సెస్

అదే విధానాన్ని ఇక్కడ అమలు చేసే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం

కేరళ మాజీ సీఎస్ విజయానంద్ నేతృత్వంలో పనిచేస్తున్న క్రిస్ప్

14 రాష్ట్రాల్లో ఉచితంగా సేవలందిస్తున్న పది మంది రిటైర్డ్ ఐఏఎస్‌ల బృందం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రతిఊరిలోనూ విద్యా,వైద్య వ్యవస్థలను బలోపేతం చేసి అందరికీ అందుబాటులోకి తేవడం, మహిళా సాధికారతను సాధించడంపై రాష్ట్ర సర్కారు దృష్టి సారించింది. అందుకు కేరళ మోడల్‌ను అమలు చేసేందుకు కసరత్తు చేస్తున్నది. అందులో భాగంగా మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రి సీతక్క సమక్షంలో సెంటర్ ఫర్ రీసెర్చ్ ఇన్ స్కీమ్స్, పాలసీస్(సీఆర్ఐఎస్‌పీ) సంస్థ కార్యదర్శి, భారత ప్రభుత్వ మాజీ కార్యదర్శి, రిటైర్డ్ ఐఏఎస్ ఆర్. సుబ్రమణ్యం... సీఆర్‌డీ డైరెక్టర్ సృజనతో ఎంఓయూ చేసుకున్నారు. తమ సంస్థ కార్యకలాపాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రి సీతక్కకు సుబ్రమణ్యం వివరించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, విద్యా, వైద్య రంగాలను బలోపేతం చేయడంపైనా, మహిళా సాధికారికత సాధించడంపైనా ప్రధానంగా చర్చించారు. పేదరిక నిర్మూలన, గ్రామాల అభివృద్ధి విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు క్రిస్ప్ సంసిద్ధత వ్యక్తం చేసింది. గ్రామ సభల నిర్వహణ, గ్రామ పంచాయతీలను స్వయం సమృద్ధిగా మార్చే ప్రణాళికలు, స్థానిక ప్రభుత్వాల్లో సంస్కరణలు తెచ్చే దిశలో యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని మంత్రి సీతక్క కోరారు. స్థానిక ఎన్నికలు పూర్తయి కొత్త పాలకమండళ్ళు ఏర్పడే నాటికి యాక్షన్ ప్లాన్ ఖరారు చేయాలని సూచించారు. ఆయా రాష్ట్రాల్లో ఆయా రంగాల్లో తీసుకొచ్చిన సంస్కరణలు, ఫలితంగా సాధించిన పురోగతిని మంత్రికి సుబ్రమణ్యం వివరించారు. కేరళ మాజీ చీఫ్ సెక్రటరీ విజయానంద్ అధ్యక్షతన 10 మంది సీనియర్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారుల ఆధ్వర్యంలో క్రిస్ప్ పనిచేస్తున్నదనీ, 14 రాష్ట్రాల్లో గ్రామాల అభివృద్ధికి ఉచితంగా సేవలు అందిస్తున్నదని వివరించారు. కేరళ గ్రామ పంచాయతీల బలోపేతం కోసం విజయానంద్ కృషి చేసిన విషయాన్ని గుర్తుచేశారు.

విజయానంద్ అనుభవాలను తెలంగాణలో గ్రామపంచాయతీల బలోపేతం, గ్రామాల అభివృద్ధి కోసం వాడుకోవాలనే ఆలోచనలో ఉన్నట్టు మంత్రి సీతక్క తెలిపారు. గ్రామ పంచాయతీల కార్యకలాపాల్లో మహిళ స్వయం సహాయక బృందాల సహకారం తీసుకోవాలన్న ఆలోచనలో ఉన్నామన్నారు. మహిళా సంఘాలు, గ్రామపంచాయతీల మధ్య సమన్వయం సాధిస్తే గ్రామాల్లో అద్భుతాలు సృష్టించవచ్చునని కేరళ మోడల్ సక్సెస్ అయిందనే అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. ఆ దిశలో కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ఇవ్వాలని సుబ్రమణ్యంకు సూచించారు. యాక్షన్ ప్లాన్ తయారు చేసి ఇస్తే క్యాబినెట్ చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని మంత్రి సీతక్క హామీనిచ్చారు.

గిరిజనులను మోసగించిన కాంగ్రెస్

మాజీ మంత్రి సత్యవతి రాథోడ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో గిరిజనులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసగించిందని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ విమర్శించారు. మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆమె మీడియాతో మాట్లాడారు. ఈ నెల 15న సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా బీఆర్ఎస్ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్‌లో ప్రత్యేక వేడుకలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ వేడుకలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు, గిరిజన ప్రముఖులు హాజరవుతారని చెప్పారు. 16 కోట్ల మంది గిరిజనుల ఆరాధ్యుడు సేవాలాల్ మహారాజ్ కు ప్రత్యేక గుర్తింపు, ఆయన జంయతిని అధికారికంగా నిర్వహించడం, హైదరాబాద్‌లో ఆయన పేరుతో రూ.25 కోట్లతో సేవాలాల్ మహారాజ్ భవన్ నిర్మాణం, తండాలను గ్రామ పంచాయతీలుగా చేయడం అన్నీ కేసీఆర్, బీఆర్ఎస్ హయాంలోనే జరిగాయని గుర్తుచేశారు.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గిరిజన కార్పొరేషన్లకు నిధులు మంజూరు చేయడం లేదనీ, గిరిజనులకు ఓవర్సీస్ స్కాలర్ షిప్పులు ఇవ్వడం లేదనీ, గిరిజన మంత్రిత్వశాఖ గిరిజనులకు ఇవ్వకుండా తన వద్దే పెట్టుకున్నారని సత్యవతి రాథోడ్ విమర్శించారు. గిరిజనులు మాజీ సీఎం కేసీఆర్ పాలనకు, సీఎం రేవంత్ రెడ్డి పాలనకు మధ్య తేడాను గుర్తించాలని కోరారు. మాజీ ఎంపీ మాలోత్ కవిత మాట్లాడుతూ గిరిజనుల రిజర్వేషన్లను 10 శాతం పెంచిన ఘనత కేసీఆర్ దేనని తెలిపారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ పాల్గొన్నారు.

మణిపూర్ తదుపరి సీఎం ఎవరు?

బీజేపీ అధిష్టానానికి సవాలుగా మారిన ముఖ్యమంత్రి ఎంపిక

ఎమ్మెల్యేల మధ్య ఏకాభిప్రాయం కుదరటం కష్టమే

ఇప్పటికే వర్గాలు విడిపోయి పరస్పర ఫిర్యాదులు

కొన్ని రోజుల్లో గవర్నర్ నుంచి నివేదిక

కేంద్రం ముందు ఒక ఆప్షన్‌గా రాష్ట్రపతి పాలన

సమర్థిస్తున్న కుకీలు.. వ్యతిరేకిస్తున్న మెయితీలు





ఇంఫాల్ : ఈశాన్య రాష్ట్రం మణిపూర్ తదుపరి సీఎం ఎవరనేదానిపై సర్వత్రా ఆసక్తి నెలకొన్నది. జాతిహింసతో అట్టుడుకుతోన్న ఈ రాష్ట్రానికి కొత్త ముఖ్యమంత్రిని నియమించటం బీజేపీ అధిష్టానానికి ఒక సవాలుగా మారింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో విజయంతో అక్కడ ముఖ్యమంత్రి ఎంపికపై ఇంకా ప్రక్రియ జరగకముందే.. మణిపూర్ సీఎం పీఠం మీద నుంచి బీరెన్ సింగ్ దిగిపోవటం కాషాయ పార్టీకి తలనొప్పిగా మారిందని చెప్తున్నారు. తదుపరి సీఎంను ఎంపిక చేయటం బీజేపీ అధిష్టానానికి ఒక పెద్ద టాస్క్ అని అంటున్నారు. ఎందుకంటే.. మణిపూర్‌లో అధికార పార్టీ ఎమ్మెల్యేల మధ్య ఏకాభిప్రాయం లేదు. రాష్ట్రంలో గత కొన్ని నెలలుగా కొనసాగుతున్న జాతి హింస ప్రభావం కారణంగా.. మెయితీ, కుకీ వర్గాల మధ్య చీలిక ఏర్పడింది. స్వంత పార్టీ ఎమ్మెల్యేలు కూడా వర్గాలుగా విడిపోయారు. పలు సందర్భాల్లో పరస్పర ఫిర్యాదులు, ఆరోపణలు చేసుకున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న ఈ ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో సీఎం ఎంపికపై ఎమ్మెల్యేలలో ఏకాభిప్రాయం సాధ్యమయ్యేలా కనబడటం లేదు. దీంతో సీఎం ఎంపిక విషయంలో ఏకాభిప్రాయ సాధన కోసం బీజేపీ కేంద్ర అధినాయకత్వం మరింత సమయం తీసుకునే అవకాశమున్నదని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు.

రాష్ట్రంలో పాలనకు సంబంధించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసే వరకు సీఎంగా కొనసాగాలని ఎన్. బీరెన్ సింగ్‌ను మణిపూర్ రాష్ట్ర గవర్నర్ అజయ్ కుమార్ భల్లా అడిగినట్టు రాజ్‌భవన్ వర్గాలు అంటున్నాయి. ప్రస్తుతం మెజారిటీ ఎమ్మెల్యేల మద్దతు కలిగిన నాయకుడు ఎవరూ లేకపోవటంతో కేంద్రం.. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించే అవకాశాలున్నాయని కొందరు రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. బీరెన్‌సింగ్ రాజీనామా చేసిన కొన్ని గంటల తర్వాత.. సోమవారం అసెంబ్లీ సమావేశానికి ఆదేశిస్తూ అంతకుముందు జారీ చేసిన ఉత్తర్వు చెల్లదంటూ గవర్నర్ భల్లా ఒక నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. "అసెంబ్లీ కార్యకలాపాలను తాత్కాలికంగా వాయిదా వేయాలని సీఎం ప్రతి పాదించారు. ఈ అంశంలో కేంద్రం నిర్ణయం తీసుకునేవరకూ బీరెన్ సింగ్ ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగే అవకాశం ఉన్నది" అని రాష్ట్రానికి చెందిన బీజేపీ నాయకుడొకరు అన్నారు. కాగా, రాష్ట్ర గవర్నర్.. కొన్ని రోజులలో కేంద్రానికి ఒక నివేదిక సమర్పించనున్నట్టు తెలుస్తున్నది. ఒకవేళ సీఎం ఎంపికపై అధికార ఎమ్మెల్యేల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోతే రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించే అవకాశాలు కనిపిస్తున్నాయని విశ్లేషకులు చెప్తున్నారు.

పార్లమెంటు ముందుకు ప్రకటన అవసరం

రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలంటే రాజ్యాంగంలోని ఆర్టికల్ 356 ప్రకారం.. రాష్ట్రపతి పాలన ప్రకటనను రెండు నెలల్లోపు పార్లమెంటు ఉభయ సభల ముందుంచాలి. ఒకవేళ అలా చేయకపోతే, రాష్ట్రపతి పాలన గడువు ముగిసిపోతుంది. అయితే, ఈ విషయంలో కేంద్రం మరికొంత సమయాన్ని తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు.. ఈనెల 13 వరకు జరగనున్నాయి. ఆ తర్వాత మార్చి 10 నుంచి ఏప్రిల్ 4 వరకు కొనసాగనున్నాయి.

ఆ ఇద్దరిపై అంచనాలు

మణిపూర్ స్పీకర్ థోక్‌చోమ్ సత్యబ్రత సింగ్, పట్టణాభివృద్ధి మంత్రి యుమ్నమ్ ఖేమ్‌చంద్‌లు సీఎం పదవిని చేపట్టొచ్చనే అంచనాలు వినిపిస్తున్నాయి. అయితే, పూర్తి చర్చల తర్వాతే సీఎం ఎంపికపై నిర్ణయం ఉంటుందని బీజేపీ వర్గాలు చెప్తున్నాయి. తొలుత సీఎం ఎంపికపై ఏకాభిప్రాయం వచ్చే వరకు నాలుగైదు నెలలు కేంద్రం.. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించొచ్చని విశ్వసనీయ వర్గాలు చెప్తున్నాయి.

'రాష్ట్రపతి పాలన పెడితే బీజేపీకే చెడ్డపేరు'

రాష్ట్రపతి పాలన విధించాలని కేంద్రం నిర్ణయం తీసుకుంటే అది బీజేపీకి చెడ్డపేరును తీసుకొస్తుందని బీజేపీ ఎమ్మెల్యే ఒకరు అన్నారు. " అసెంబ్లీలోని 60 మంది ఎమ్మెల్యేలలో మాకు 37 మంది ఉన్నారు. మా భాగస్వాములు ఎన్‌పీఎఫ్, ఎన్‌పీపీలకు మొత్తం 11 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. మాకు పూర్తి మెజారిటీ ఉన్నది. రాష్ట్ర బీజేపీ ప్రభుత్వాన్ని నడపాలి. రాష్ట్రంలో రాజకీయ సంక్షోభం లేదు, గతంలో ఉన్న శాంతి భద్రతల సమస్యా లేదు" అని సదరు ఎమ్మెల్యే తెలిపారు.

ప్రస్తుతం మణిపూర్ అసెంబ్లీలో మొత్తం 60 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. 47 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉన్న బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ఇక్కడ అధికారంలో ఉన్నది. వీరిలో బీజేపీ ఎమ్మెల్యేలు 37 మంది ఉన్నారు. మిత్రపక్షాలైన ఎన్‌పీఎఫ్‌కు ఐదుగురు, జేడీ(యూ)కు ఇద్దరు, స్వతంత్రులు ముగ్గురు ఉన్నారు.

కేంద్రమే బాధ్యతలు తీసుకోవాలి

ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్రంలోని పాలనను కేంద్రం పూర్తిగా తన చేతుల్లోకి తీసుకోవాలని కుకీ-జో గ్రూపులు వాదిస్తున్నాయి. మెయితీ వర్గం నుంచి మరొక నాయకుడిని సీఎంగా చేస్తే అది కొత్త సీసాలో పాత సారా చందంగా ఉంటుందని కుకీ జో కౌన్సిల్ చైర్‌పర్సన్ హెన్లియన్‌తాంగ్ తాంగ్లియెట్ అన్నారు. ఈ కౌన్సిల్ చురాచాంద్‌పూర్ కేంద్రంగా పని చేసే ఒక సివిల్ సొసైటీ. "బీరెన్‌సింగ్ రాజీనామా చాలా ఆలస్యంగా వచ్చింది. రాష్ట్రంలో ఒకవేళ రాష్ట్రపతి పాలన ఉంటే అది మాకు శ్రేయస్కరం. వారు(బీజేపీ) ఇంఫాల్ లోయ నుంచి మరొక నాయకుడిని ఎంపిక చేస్తే, అది కేవలం కొత్త సీసాలో పాత సారాలా ఉంటుంది. ఒకవేళ కేంద్రమే బాధ్యతలు తీసుకుంటే, మేము నేరుగా గవర్నర్‌తో మాట్లాడొచ్చు" అని ఆయన అన్నారు.

- కుకీ-జో గ్రూపు

ప్రెసిడెంట్ రూల్ ఆమోదయోగ్యం కాదు

రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన వద్దని మెయితీ వర్గం వాదిస్తున్నది. ఇది ఆమోదయోగ్యం కాదని మెయితీ సివిల్ సొసైటీ లీడర్ జీతేంద్ర నింగోంబా అన్నారు. " మణిపూర్ ప్రజలు రాష్ట్రపతి పాలనలో చాలా కాలంగా ఇబ్బందులను ఎదుర్కొన్నారు. దానికి వ్యతిరేకంగా పోరాడారు. ఇక్కడి పౌరులకు ఇది ఆమోదం కాదు. ఒకవేళ కొత్త ముఖ్యమంత్రి వస్తే, మరిన్ని విభజనలు వస్తాయి. ఇది దురదృష్టకరం. మనకు ఐకమత్యం, సమగ్రత అవసరం" అని ఆయన చెప్పారు.

- మెయితీ గ్రూపు